కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# SOCIAL SCIENCE

@KTBS
NOT TO BE REPUBLISHED

## భాగం – 2

## 9

## తొమ్మిదవ తరగతి

## Ninth Standard

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి)
6వ క్రాస్, మల్లేశ్వరం,
బెంగళూరు – 560 003.

G5FZL3

# విషయ సూచిక


| అధ్యాయం సంఖ్య | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 17 | అహోం రాజవంశం, మొగలులు మరియు మరాఠులు | 1 |
| 18 | భక్తి మార్గం | 18 |
| 19 | యూరప్ : మధ్యయుగం మరియు ఆధునిక యుగం | 25 |
| 20 | విప్లవాలు మరియు జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం | 38 |
| | **రాజనీతి శాస్త్రం** | |
| 21 | ఎన్నికల వ్యవస్థ | 50 |
| 22 | దేశ రక్షణ | 60 |
| 23 | జాతీయ సమైక్యత | 77 |
| 24 | అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం ఒక పరిచయం | 82 |
| | **సమాజ శాస్త్రం** | |
| 25 | సాంఘికీకరణం మరియు కుటుంబ బాంధవ్యాలు | 88 |
| 26 | సముదాయం | 94 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 27 | కర్నాటక – ఖనిజ వనరులు | 100 |
| 28 | కర్నాటకలో రవాణా వ్యవస్థ | 105 |
| 29 | కర్నాటక – పరిశ్రమలు | 113 |
| 30 | కర్నాటక – ప్రముఖ పర్యాటక కేంద్రాలు | 120 |
| | **అర్థ శాస్త్రం** | |
| 31 | డబ్బు మరియు ఋణం | 126 |
| 32 | శ్రమ మరియు ఉద్యోగం | 137 |
| | **వాణిజ్య అధ్యయనం** | |
| 33 | మార్కెట్ నిర్వహణ | 146 |


@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 17

# అహోం రాజవంశం, మొఘలులు మరియు మరాఠులు

J4K9S2

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- అహోం రాజవంశం మరియు వారి సాధనలు
- మొఘలులు
- సాహిత్యం, కళలు మరియు వాస్తు శిల్పానికి మొఘలుల సేవలు.
- మరాఠ రాజ్య అవిర్భావం మరియు శివాజి పరిపాలన.

## అహోం రాజవంశం



అహోం రాజవంశం చిహ్నం

అహోమ్‌రాజవంశస్తులుమంగోల్‌కుచెందినశాన్‌గిరిగిజన జాతికి చెందిన ఒక వర్గం వారా 13 వ శతాబ్దం ప్రారంభంలో ఇప్పటి మయన్మార్ మరియు థాయిలాండ్ నుండి భారతదేశంలోని ప్రస్తుత అస్సాంలో వచ్చి స్థిరపడ్డారు. అహోం పేరునుండి ఈ ప్రదేశానికి అస్సాం అని పేరు వచ్చింది. అనిచెప్పబడుతున్నది. అహోం వంశస్థులు బయటినుండి వచ్చినా కానీ త్వరగా భారతీయ సంస్కృతిని తమదిగా చేసుకున్నారు. 1228లో వీరి సామ్రాజ్యం స్థాపించబడింది. సుకపా ఈ వంశ స్థాపకుడు. చెరాయ్‌డాయ్ ఈ రాజ్యానికి మొదటి రాజధాని ఢిల్లీ సుల్తానులైన ఖిల్జీలు వీరిపై ఆక్రమణ చేశారు. కానీ అహోం సైనికులు ఖిల్జీలు లోదీలు మరియు బెంగాల్ సుల్తానులదాడులను ఓడించి తరిమికొట్టారు. మొఘల్ రాజు ఔరంగజేబు అహోమ్ రాజ్యాన్ని వశపరచుకోవాలడాని మెరుపుదాడి చేశాడు. అతని సైన్యం మొదటి బెంగాల్ మీద దాడి (ముట్టడి) చేసి దానిని వశపరచుకొని తరువాత బ్రహ్మపుత్ర నది పొడవునా సాగి అహోమ్ రాజ్యాన్ని చేరింది. ఆ భీకర యుద్ధం వలన అహోమ్ సామ్రాజ్యం తన చాలా పెద్ద భాగాన్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది.



సుకపా

NOT TO BE REPUBLISHED @KTBS

అహోమ్ రాజైన జయధ్వజ సింహ అత్యంత అవమానకరమైన ఒప్పందానికి రావాల్సివచ్చింది.




జయధ్వజ మరణా నంతరం చక్రధ్వజ సింహ అహోమ్ రాజ్యానికి రాజు అయ్యారు. లచిత్ అనే వ్యక్తి అతని ప్రధాన సైన్యాధ్యక్షుడు అయ్యాడు. ఈ పదవికి బోర్ఫుకన్ అని పేరు. అప్పటి నుండి లచిత్, లచిత్ బోర్ఫుకన్ అయ్యాడు. అతడు అహోమ్ సైన్యాన్ని బలపరచడమేగాక ఆయుధాలను (శస్త్రాస్త్రాలు) ఆధునీకరించాడు. మొగలులను అహోమి భూభాగం నుండి ఓడించాలని మొదట ఇటకులి కోటను వశపరచుకున్నాడు. ఆ కోటను ముట్టడించి అక్కడున్న మొగల్ అధికారులు మరియు సైనికులను ఓడించాడు. ఆ విధంగా గౌహతి అహోమ్ రాజ్యానికి తిరిగి వచ్చింది.



వీర యోధుడు లచిత్

## అలబోయ్ యుద్ధం

ఆ తరువాత అలబోయ్ మైదానంలో మొగలులు మరియు అహోమ్ సైన్యాల మధ్య

NOT TO BE REPUBLISHED

భయంకర యుద్ధ జరిగింది. ఆ యుద్ధంలో అహోమ్ విజయం సాధించినప్పటికీ అనేక మంది సైనికులను పోగొట్టుకోవాల్సి వచ్చింది.

**సరాయ్ ఘాట్ సంగ్రామం :**

1670లో చక్రధ్వజ సింహ (సింగ్) మరణించిన తరువాత ఉదయాదిత్య సింహ అధికారం స్వీకరించాడు. అతను కూడా మొగలుల ఆక్రమణను ఎదుర్కోవలసి వచ్చింది. 1671లో సరాయ్‌ఘాట్ అనుచోట మొగలులు మరియు అహోమ్ సైన్యం ఎదురుపడ్డాయి. బ్రహ్మపుత్ర న దిమీద జరిగిన ఈ నౌకా యుద్ధంలో అహోమ్ సైన్యం బలమైన మొగల్ సైన్యం మీద విజయం సాధించింది. ఈ యుద్ధం ముగిసిన సంవత్సరంలోనే లచిత్ తీవ్ర అనారోగ్యంతో మరణించాడు.

**చివరి అహోమ్ – మొగల్ యుద్ధం :**

అహోమ్ – మొగలుల చివరి యుద్ధం 1682 లో జరిగింది అప్పుడు గదాధరసింహ రాజుగా ఉండేవాడు. మొగలుల సైన్యాన్ని అత్యంత విజయవంతంగా ఓడించిన గదాధర సింహ మొగలుల వశంలోనున్న అహోమ్ ప్రాంతాలన్నింటిని తన ఆధీనంలోనికి తీసుకుని, కామోద్దీపన (కామరూపం)ను గెలుచుకోవడమేగాక మొగలులను బ్రహ్మపుత్రకు చెందిన భూభాగాలన్నింటిని ఓడించి మానస నదివైపుకు తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు.

అహోమ్ రాజు మొత్తం ఆరు స్థలాలను తమ రాజధానిగా కాలకాలానికి అభివృద్ధి పరుచుకుంటూ వచ్చారు. భారతదేశానికి చెందిన మొత్తం ఈశాన్య భాగాన్ని కలుపుకొని పాలిం చడం వారి సాధన అయింది. మొగలులకు అహోమ్ రాజులు దశాబ్దాల పొడవునా బలంగా ప్రతిఘటిస్తూనే, వారిని 17 చిన్న – పెద్ద యుద్ధాలలో ఓడించారు. సా.శ. 1228లో స్థాపించ బడిన ఈ సామ్రాజ్యం 598 సంవతసరాల సుధీర్ఘ పాలన చేసి సా.శ. 1826లో అంతమైంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

## భారత దేశంలో మొఘలుల పరిపాలన (1526–1707)

**బాబర్**

భారత దేశంలో మొఘుల్ సామ్రాజ్యం స్థాపించిన బాబర్ తుర్కిస్థాన్‌కు చెందినవాడు. ఇతని తండ్రి ఉమర్‌షేక్ మిర్జా, ఆఫ్ఘానిస్తాన్‌లోని చిన్న రాజ్యం అయిన ఫర్ఘాన యొక్క అధికారిగా వుండేవాడు. తండ్రి మరిణించిన తరువాత బాబర్ తన పదకొండు సంవత్సరాల వయస్సులో ఫర్ఘాన సింహాసనాన్ని అదిష్టించాడు తరువాత కొంతకాలానికి రాజ్యాన్ని పొగొట్టుకొని దేశ దిమ్మరి జీవితం గడుపుతున్న సమయంలో భారత దేశం మీద దాడి చేయడానికి దొరకిన ప్రేరణతో భారత దేశం పై ఐదు సార్లు దాడి చేశాడు ఢిల్లీ సుల్తానుగా ఉన్న ఇబ్రహీం లోడిని సా.శ.

1526 లో జరిగిన పానిపట్టు యుద్ధంలో ఓడించి భారతదేశంలో మొఘలు సామ్రాజ్యాన్ని స్థాపించాడు దీనినే మొదటి పానిపట్టుయుద్ధమని పిలుస్తారు. ఢిల్లీ ఇతని రాజధాని అయ్యింది. ఇతను నాలుగు సంవత్సరాల పదవీకాలంలో మేవాడ రాజు రాణా సంగ్రామ సింగ్‌ని, రాజపుత్రరాజైన చాందేరి యొక్క మేదిని రాయుని మరియు ఇబ్రహీం లోడి సహోదరుడైన మహమ్మద్ లోడిని ఓడించాడు. బాబర్ పానిపట్, గోగ్రా మరియు కణ్వ అనే మూడు యుద్ధాలను గెలవడం ద్వారా ఉత్తర భారత దేశంలోని విశాలమైన ప్రాంతంలో మొఘల్ సామ్రాజ్య స్థాపన చేసాడు.

> **మీకిది తెలుసా?**
>
> **బాబర్ నామ (తుజాక్-ఇ-బాబరి)**
>
> బాబర్ నామ బాబర్ తన ఆత్మ చరిత్రను తుర్కి భాషలో రచించాడు. ఈ గ్రంథంలో రాజకీయ సంఘటనలతో పాటు వివిధ నాడుల ప్రాకృతిక స్వరూప సౌందర్యం అక్కడ జీవుల సంకుల స్వరూప సౌందర్యం అక్కడ జీవుల సమూహం సస్యవర్గం, పక్షుల తోటల గురించి వర్ణించాడు. బాబర్ కవి మరియు ఉత్తమ చిత్రకారుడు. అబ్దుల్ రహీమ్ ఖాన్ దీనిని పర్షియన్ భాషలోకి అనువాదించాడు.

### హుమాయున్

మొఘల్ సామ్రాజ్యం యొక్క రెండవ సుల్తాన్ హుమాయున్. బాబర్ యొక్క పెద్ద కుమారుడు. ఇతడు అధికారానికి వచ్చాక కఠిన సవాళ్ళను ఎదుర్కొన్నాడు. వీటిలో అస్థిర మరియు అసంఘటిత రాజ్యం, ఆఫ్గానిస్థానుల దాడులు, గుజరాత్ యొక్క బహద్దూర్ షా శత్రుత్వం, సోదరుల అవిధేయత ముఖ్యమైనవి. కాలింజర్ కోట, దౌరా, జాన్‌పురం, చునారకోట, మాండసర్ ప్రదేశాలను వశపరచుకొన్నాడు. షేర్‌షా చేతిలో పరాభవనం చెందిన హుమాయున్ సింధ్ ప్రాంతంలో ఆశ్రయం పొంది, షేర్‌షా చనిపోయిన తరువాత తిరిగి అధికారానికి వచ్చాడు.

### షేర్‌షా

సూర్ వంశ స్థాపకుడు షేర్‌షా అతని మొదటి పేరు ఫరీద్. ఇతని బాల్య జీవనం సుఖంగా వుండలేదు. తల్లి దండ్రుల వాత్సల్యానికి వంచితుడై తన భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి దిమ్మరి జీవనం గడపేవాడు. దక్షిణ బిహార్‌కు చెందిన బహార్‌ఖాన్ లోడి దగ్గర వున్న సందర్భంలో అతను ఒక్కడే పులిని వధించడంలో, ఫరీద్‌కు షేర్ ఖాన్ అనే బిరుదు వచ్చింది. బాబర్ భారతదేశంలో అధికారం చేపట్టిన తరువాత బాబర్ దగ్గర సేవకునిగా చేరి ప్రముఖ పాత్ర వహించాడు.

హుమాయూన్‌ను ఓడించిన షేర్‌షా పంజాబ్, సింధ్ , ముల్తాన్, గ్వాలియర్, మాళ్వా, రైసిన్‌దుర్గా, మార్వాడ మరియు కాళింజర్‌లను వశపరచుకున్నాడు.

NOT TO BE REPUBLISHED © KTBS

## షేర్‌షాయొక్క పరిపాలనా వ్యవస్థ

షేర్‌షా పరిపాలనా వ్యవస్థయొక్క ముఖ్యస్థుడు. అతడు సమర్థవంతమైన మంత్రిమండలి కలిగియుండేవాడు. రాజు పౌరులు మరియు సైనిక రంగాల రెండింటినీ అధికారం తనలోనే కేంద్రీకరించుకున్నాడు. అతని సైన్యంలో సుమారు 25,000 పదాతిదళం, 1,50,000 గుర్రాలు మరియు 500 ఏనుగులతో కూడిన సైన్యం అత్యంత బలీయమైనది. అతను సైన్యాన్ని అనేక విభాగాలుగా విభజించాడు మరియు వాటిని పర్యవేక్షించడానికి ఫౌజులను నియమించాడు. సైన్యం, సంఘటన యుద్ధ పరికరాలు మరియు సైనికుల క్రమ శిక్షణ విషయంలో షేర్‌షా స్వయంగా ఆసక్తి చూపించాడు. సైన్యం ప్రయాణించే సమయంలో రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చేది. ఢిల్లీ, రోహతాస్, కనోజ్ పాట్నాలలో కొత్తగా కోటలను నిర్మించాడు.

**మీకు తెలుసా?**

షేర్ షా కాలంలో పరిపాలనా వ్యవస్థ చూసుకోవడానికి దివాన్ – ఇ–ఇన్సా, దివాన్–ఇ–ఆరిజ్, దివాన్–ఇ–రసలత్, దివాన్–ఇ–వజరత్ అనే నాల్గు ప్రముఖ శాఖలు మరియు దివాన్–ఇ–ఖాజా, బరీద్ – ఇ – మమలిక్ అనే ఉప శాఖలు ఉండేవి.

సామ్రాజ్యంలోని భూమిని వాటి దిగుబడిని బట్టి ఉత్తమ, మధ్యమ, కనిష్ఠము అనే మూడు భాగాలుగా విభజించాడు. రైతులు తాము పండించిన పంటలో 1/3 వంతు పన్నును ప్రభుత్వానికి చెల్లించేవారు.

షేర్‌షా నిష్పక్షపాతి న్యాయ విధానంలో మంచి పేరు సంపాదించాడు. దీన్నుంచి అతనికి న్యాయనిష్ట సుల్తాన్ అనే బిరుదు లభించింది. సుల్తాన్ సామ్రాజ్యంలో గరిష్ట న్యాయాధీశుడిగా వుండేవాడు. అంతిమ తీర్పు చక్రవర్తిదే. ప్రతి బుధవారం సాయంకాలం న్యాయ దర్బారు నడిచేది.

షేర్‌షా 'దామ్' అనే కొత్త వెండి నాణ్యమును అమల్లోకి తెచ్చాడు. ఇతని వెండిరూపాయి న్యాణ్యాయొక్క తూకయు 180 గులగంజి విత్తనాల బరువు. దీనిని మొఘల్ చక్రవర్తులందరూ అమలు పరిచారు.

**మీకిది తెలిసుండనీ**

నాల్గు ప్రముఖ రాజమార్గాలు:

*1. సోనార్గాం నుంచి ప్రారంభించి :* ఆగ్రా, ఢిల్లీ మరియు లాహోర్ మీదనుంచి సిందూ నది తీరం వరకు గల మార్గాన్ని సడక్–ఇ అజం అని పిలిచేవారు.

2. ఆగ్రానుంచి బర్హాన్‌పుర్

3. ఆగ్రానుంచి చిత్తోడవరకు

4. లాహోర్ నుండి ముల్తాన్ వరకు,

రాజామార్గానికి ఇరువైపులా నీడ నిచ్చే చెట్లు మరియు పర్యాటకులకు సహాయం చేయడానికి 1700 విశ్రాంతి గృహాలను (సరాయి) నిర్మించబడ్డాయి.

## అక్బర్

మొఘల్ రాజులలో ప్రసిద్ధి చెందిన అక్బర్ సింధ్ ప్రాంతలోని అమర కోటలో జన్మించాడు హుమాయున్ ఇతని తండ్రి. అక్బర్ అధికారానికి వచ్చే సమయాన అతని వయస్సు కేవలం 14 సంవత్సరాలు. హుమాయున్ మరణానంతరం, బెంగాల్ రాజు మహామ్మద్‌షా అబ్దాలి యొక్క

©KTBS NOT TO BE REPUBLISHED

దండ నాయకుడైన హేము, ఢిల్లీ మరియు ఆగ్రాలను వశపరచుకున్నాడు. దీంతో 1556 లో హేము మరియు మొఘలుల మధ్య పానిపట్టులో భీకరమైన యుద్ధం నడిచింది. దీనికి రెండవ పానిపట్టు యుద్ధం అని పేరు. ఈ యుద్ధంలో అక్బర్ విజయశాలి అయ్యాడు. ఈ సందర్భంలో అక్బర్ సంరక్షణకు ఇతని రాజ ప్రతినిధి మరియు ప్రధాన మంత్రి అయిన బైరం ఖాన్ తోడుగా ఉన్నాడు. తన బలమైన సైన్య బలంతో మాళ్వ, జైపుర్, గొండవాన్, చిత్తోడ్, రణతంబోర్, కాలింజర్, గుజరాత్ బెంగాల్ రాజ్యాల మీద దాడి చేసి విజయం సాధించాడు. హళదిఘాట్ యుద్ధం మధ్యయుగ భారతదేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైనది. చిత్తోడ్ రాజు రాణా ఉదయ్ సింగ్ మరణానంతరం ఇతని పుత్రుడు రాణా ప్రతాప సింగ్ రాజైనాడు. అక్బర్, తన దండనాయకుడైన మాన్‌సింగ్ మరియు అసఫ్ ఖాన్ నేతృత్వంలో బలమైన సైన్యమును రాణా ప్రతాపకు విరుద్ధంగా పంపించాడు. ఉభయ సైన్యాల మధ్య హళదిఘాట్ పోరాటంలో మొఘల్ సైన్యం విజయం సాధించింది. మిగిలిన ప్రదేశాలు కాశ్మీర్, సింద్, ఒరిస్సా, బలూచిస్తాన్ కందహార్, అహమ్మద్ నగరాలు అక్బర్ వశమయ్యాయి. ఈ విధంగా మొదటి సారి మొఘల్ సామ్రాజ్యం విస్తరించబడింది.



అక్బర్




**దీన్-ఇ-ఇలాహి :** బాల్యంలో అక్బర్ ఉదార నీతి సంప్రదాయ తత్వాలతో ప్రభావం చెందాడు. అన్ని మతాలలోని ఉత్తమ విషయాలను తన జీవితానికి అలవరచుకున్నాడు. 1582లో దీన్-ఇ-ఇలాహి అనే కొత్త మతాన్ని స్థాపించాడు. ఈ మతము శాంతి (సల్-ఇ-కుల్) అనే తత్వాన్ని కల్గినది. ఈ మతం అన్ని మతాల ఉత్తమ అంశాలను కల్గివుండేది. అబుల్ ఫజల్ ఈ

@KTBS
NOT TO BE REPUBLISHED

మత గరిష్ట పురోహితుడై వుండేవాడు ఇది విచారశీలత శ్రద్ధ మరియు ప్రకృతి శక్తుల ఆరాధనల సమ్మిశ్రమై వుండేది.

**అక్బర్ యొక్క హిందూ వైఖరి :** అక్బర్ హిందువుల విషయంలో సహన రేఖను అనుసరించాడు. తన రాజపుత్ర భార్యలకు రాజభవనంలోనే దేవతారాధనకు అనుమతి నిచ్చాడు. హిందువుల పైవున్న జెజియా పన్నును రద్దు చేశాడు. హిందూ దేవాలయాల నిర్మాణం మరియు మరమ్మత్తులో సహాయం చేశాడు. హిందూ ధర్మ గ్రంథాలను పర్షియన్ భాషలోకి అనువదింప చేశాడు. హిందువులకు ఉన్నత పదవులిచ్చి గౌరవించాడు. రాజాతోడరుమల్లు ప్రసిద్ధ ఆర్థిక మంత్రి, భగవాన్ దాస్, మాన్ సింగ్, తోడరమల్లు, రాయసింగ్ రాజ్య పాలకులుగా వుండేవారు. పన్నెండు ప్రాంతీయ ఆర్థిక మంత్రులలో ఎనిమిది మంది హిందువులు ఉండేవారు. తన ఆస్థానంలో రాకి, దీపావళి, శివరాత్రి మొదలైన పండుగలు ఆచరించుటకు ఆదేశం ఇచ్చాడు.

**అక్బర్ పరిపాలనా పద్ధతి :** పరిపాలనకు అనుగణంగా అక్బర్ తన రాజ్యంను కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వం, పరగణాలు అని విభజించాడు. మున్సబదారి పద్ధతి అక్బర్ పరిపాలనలో విశిష్ఠమైనది. అక్బర్ విశాల సామ్రాజ్య చక్రవర్తిగా, సైన్య దండనాయకుడుగా, కార్యాంగ ముఖ్యస్థుడుగా మరియు న్యాయ విషయంలో వరిష్టుడిగా వుండేవాడు. అతని పరిపాలనలో వకీల్, దీవాన్, మీర్‌బక్షి, మరియు ముఖ్య సిర్దారు అనే నలుగురు మంత్రులుండేవారు. అతని విశాల సామ్రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగా విభజించెను. వానిని 'సుభా'లు అని పిలిచేవారు. ఈ విధంగా మొత్తం 15 సుభాలు అతని సామ్రాజ్యంలో ఉండేవి. ప్రతి ఒక 'సుభా' లో ''సిపహ-సలార్'' (గవర్నర్), దీవాన్, బక్షి, సదర్, ఖాజీ, కొత్వాల్, వకియ నవీస్ ఉండేవారు. ప్రతి ఒక్క జిల్లాలో ఫౌజుదారు అమల్ గుజార్, బటిక్షి వుండేవారు. పరిగణ పరిపాలనను శికదార్, అమిల్, పోత్‌దార్, కానుంగోలు చూచుకొనేవారు. అక్బర్ తన సైన్యాన్ని అనేక శ్రేణులుగా చేశాడు. వాటికి మన్సుబ్ అని, వాటి ముఖ్యస్థుని మన్సబ్‌దారు అని పిలిచేవారు. మొఘల్ సైన్యంలో అశ్వదళం,పదాతిదళం, ఫిరంగిదళం మరియు గజదళం వుండేవి. గుర్రాలకు ముద్రవేయడానికి దాగ్ మహలి అనే ప్రత్యేక సంస్థవుండేది.

> **మీకిది తెలిసుండనీ**
> అక్బర్ రాజ్యంలో మొత్తం పదహైదు విభాగా (సుభాగాలు)లుండేవి. ప్రతి విభాగంలో సిపాహసాలార (గవర్నర్), దీవాన్, భక్షి, సదర్, ఖాది, కొత్వాల్ మరియు వకీయానవీస్ ఉండేవారు. ప్రతి జిల్లాలో ఫౌజదార్, అమల్‌గుజార్, బతిక్చి ఉండేవారు. పరగణ యొక్క పరిపాలనను శికదార్, అమిల్, పోతదార్, కానుంగోలు చూసుకునేవారు.

**రెవెన్యూ (ఆదాయ) వ్యవస్థ :** అక్బర్ ప్రముఖ సాధనలలో ఇది ఒకటి జుబ్తి పద్ధతి (రైతువారి పద్ధతి) జారికి తెచ్చాడు భూమి కొలవడానికి ఇనుప కొండీలను ఉపయోగించేవారు. భూమి దిగుబడిని బట్టి వాటిని పోలజ్, పరౌతి, చచర్ మరియు బంజరు భూమి అని విభజించారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

బంజరు భూమిని వదిలి మిగిలిన భూమి ఉత్పత్తికి అనుగుణంగా ఉత్తమ, మధ్యమ మరియు కనిష్ఠమని విభజించారు. ప్రతి ఒక్క రైతుకు భూమి పట్టాలు ఇచ్చేవారు.

అక్బర్ కాలంలో పోలీస్ (కొత్వాలు) వ్యవస్థ సమర్థవంతంగా వుండేది. జిల్లాలో ఫౌజుదారులు, పరగణాల్లో భూమి శిస్తు అధికారులు, రక్షణను అందించేవారు. జిల్లా రాజ మార్గాల్లో మంచి బిగి భద్రతను ఏర్పాటు చేసేవారు. పరగణాలలో రక్షక భటుల నిలయం వుండేది. ఈ విధంగా మొదటి సారిగా మధ్య కాల చరిత్రలో అక్బర్ అత్యంత సమర్థవంతమైన ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు. అక్బర్ కళ మరియు వాస్తుశిల్పాన్ని కూడా ప్రోత్సహించాడు. ఫతేపూర్ సిక్రిలో వుండే ప్రముఖ స్మారకాలు దౌలత్ ఖానా, ఖ్వాజాహాభాగ, దఫ్తారా ఖానా, జోధాబాయి రాజభవనము, పంచమహల్, బీర్‌బల్ ఇల్లు, కబుతర్ ఖానా మొదలైనవి.

**మీకిది తెలుసుండనీ**

1) అబ్దుల్ రహీమ్, 2) అబ్దుల్ ఫజర్, 3) బీర్‌బల్, 4) ఫైజి, 5) షయీద్ హుమన్, 6) రాజా మాన్‌సింగ్, 7) శేబ్ ముబారక్, 8) తాన్‌సేన్, 9) తోడరమల్

అక్బరు తరవాత పెద్ద కుమారుడైన జహంగీర్ మొగల్ సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన అందించారు ఇతని తరువాత ఈయన కుమారుడైన షా-జహాన్ అధికారానికి వచ్చాడు.



**ఫతేపుర్ సిక్రిలోని పంచమహాల్**

### షాజహాన్

మొఘల్ సామ్రాజ్యంలో అధికారంలోకి వచ్చిన షాజహాన్ విలువైన ఆభరణమైన మయూర సంహాసనాన్ని వజ్రములతో నిర్మించాడు. ఇతని పుత్రుడు ఔరంగ జేబుని దక్కన్ రాజ ప్రతినిధిగా నియమించాడు. ఇతను 1636లో పోర్చుగీసులను ఓడించి అహమ్మద్ నగర్‌ను వశపరచుకొన్నాడు. దక్కన్ భూభాగంలో భూమాపన మరియు మౌల్యమాపన పద్ధతిని అమలులోనికి తెచ్చాడు. అనంతరం సంభవించిన తిరుగుబాటులలో ఔరంగజేబు సుల్తాను అయ్యాడు. షాజహాన్ కాలంలో భారత మరియు పశ్చిమ ఆసియా యూరప్ దేశాల నడుమ వ్యాపారం

అభివృద్ధి చెందింది. షాజహాన్ తన ప్రియమైన భార్య ముంతాజ్ జ్ఞాపకార్థం ఆగ్రాలో తాజ్ మహల్ నిర్మించాడు. ఢిల్లీలో ఎర్రకోట మరియు దానిలో వున్న కట్టడాలు షాజహాన్ యొక్క అద్భుత నిర్మాణాలు. అందుకే ఇతని కాలాన్ని మొఘలుల కళ మరియు వాస్తుశిల్పాల సువర్ణ యుగమని పిలుస్తారు.



తాజ్ మహల్

**తాజ్‌మహల్ :** తాజ్ మహల్‌ను మొఘల్ రాజు షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ గుర్తుగా, ఇప్పటి ఉత్తర ప్రదేశ రాష్ట్రంలో యమునా నది ఒడ్డున నిర్మించారు. సుమారు 1632లో దీని నిర్మాణం ప్రారంభమై సుమారు 1653 వరకు కొనసాగింది. దీనిని తెల్ల మార్బల్ రాళ్లతో నిర్మించారు. ఇది ప్రపంచలోవున్న ప్రముఖ స్మారకాలలో ఒకటిగా యునేస్కో ప్రపంచ వారసత్య జాబితాల్ చేర్చడం జరిగింది.

## ఔరంగజేబు

ఇతను బాల్యంలోనే ఉత్తమ సైనిక శిక్షణ తీసుకొని సమర్థవంతమైన సైనికుడయ్యాడు. తండ్రి షాజహానును బంధించి అధికారాన్ని స్వీకరించాడు. దీనికి గుర్తుగా అలంగీర్ అనే బిరుదును ధరించి సింహాసన్నాన్ని అధిష్టించాడు. ఔరంగజేబు ఖురాన్ యొక్క సూత్రాలను ఆచరణలోనికి తెచ్చాడు. ఔరంగజేబు ఖురాన్ నియమాలను ఆచరించడానికి, విచారణ చేయడానికి మహ్తసిబ్స్‌లను ప్రముఖ పట్టణాలలో నియమించాడు. సామ్రాజ్యంలో సతి సహగమనం, సంగీత కచేరీలను, జూదము, మద్యపానము మరిము గంజాయి పండించడాన్ని నిషేధించాడు.

ఔరంగజేబు అక్రమ పరిపాలన విరుద్ధంగా ఉత్తర భారతదేశంలో జాటులు, సత్నమిసులు, బుందేలురు, మరియు సిఖ్‌లు పోరాటం ప్రారంభించారు. సిఖ్‌ల తొమ్మిదవ గురువు అయిన గురుతేజ్ బహద్దుర్‌ను బంధించి చిత్రహింస చేసి చంపించాడు. భారత దేశంలో ప్రబల శక్తివంతులైన రాజ పుత్రులతో వైరిత్వం పెంపొందించుకొని తన మొఘలు పరిపాలన క్షీణించడానికి కారణమైనాడు. మరాఠా రాజ్య అస్థిత్వాన్ని సహించలేని ఇతను శివాజితో నిరంతర పోరాటం చేశాడు. శివాజి తరువాత శంభాజిని బంధించి చిత్రహింస చేసి చంపడం జరిగింది. దక్షిణ భారతదేశ రాజ్యాలయిన విజయాపుర. ఆదిల్ షాహి, గోల్కొండ నిజాం షాహీలతో పోరాడి వాటిని తన రాజ్యంలో విలీనం చేసుకొన్నాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

## మొఘలుల సేవలు

**పరిపాలన:** మొఘలుల పరిపాలన వంశ పారంపర్యంగా కొనసాగింది. నిరంకుశ రాజరికం అమలులో ఉండేది. వారు తమను సామ్రాట్‌లని చెప్పకొని ''బాద్‌శహ'' అనే బిరుదు కల్గివుండేవారు. పరిపాలనలో సలహాలు, సూచనలు ఇవ్వడానికి మంత్రులు మరియు అధికారులు వుండేవారు. పర్షియన్ భాష పరిపాలన బాష అయ్యి వుండేది. దక్ష పరిపాలన చేయడానికి సామ్రాజ్యంను ప్రాంతం, జిల్లా, నగరాలుగా విభజించారు. వీటి విచారణకు పరిపాలన అధికారులు వుండేవారు. సుల్తాను న్యాయమూర్తిగా వుండేవాడు. సేనాధిపతులను, మంత్రులను నియమించుట, తొలగించు అధికారము మొఘల్ రాజులకు, వుండేది. మున్సబ్ దారుల నియామకం, జాగీర్ ఇచ్చుట, చట్టాలను తయారు చేయుట రాజు కర్తవ్యం. వకీల్, దీవాన్, మీర్ బక్షి మరియు ముఖ్య సాదర్ కేంద్ర ప్రభుత్వంలోని ప్రముఖ మంత్రులై ఉండిరి. ప్రాంతాల పరిపాలనను రాజ్యపాలుడు, (గవర్నర్) దివాన్, బక్షి, వకీయా నవీస్, కోత్వాల్, ఫౌజుదారు, అమల్ గుజార్ మరియు బటిక్చి అనే అధికారులు చూచుకొనేవారు.

**రెవెన్యూ (ఆదాయ) వ్యవస్థ :** వ్యవసాయం మొఘల్ సామ్రాజ్య ప్రజల ముఖ్యవృత్తి. భూమి దిగుబడిని బట్టి భూమి శిస్తును వసూలు చేసేవారు. వ్యవసాయ భూమిని సంపూర్ణంగా కొలిచి పన్నును నిర్ణయించేవారు.

**సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ:** అప్పటి సమాజంలో రాజు, మంత్రులు, అధికారులు, ఉద్యోగులకు గౌరవ స్థాన ముండేది. వారి దుస్తులు చాలా ఖరీదైనవి. ఔరంగజేబు తప్ప మిగిలిన వారంత సంగీత కచేరి, మనోరంజనం, మద్యపానం, జూదం ఆటలలో సమయం వెచ్చించేయారు. రాజభవనంలో రాణుల యొగక్షేమం చూసుకోవడానికి అనేక మంది సేవకులుండేవారు. ప్రజలు ముత్యాలు, రత్నాలు మరియు లోహాలతో చేసిన ఆభరణాలను ధరించేవారు.

రాజాతోడరమల్లు భూకొలత మరియు భూవర్గీకరణం చేసే ఉత్తమ పద్ధతిని ఏర్పాటు చేశాడు. ఉత్తర భారత దేశంలో అనేక నదులు వుండుటవలన వ్యవసాయానికి యోగ్యమైన భూమి ప్రకృతి సహజంగా వుండేది. నీటి పారుదల వ్యవసాయా అభివృద్ధికి తోడ్పడెది.

**మీకిది తెలిసుండనీ**

లాహోర్, ఆగ్రా, ఫతేపూర్ సిక్రి మరియు అహమదా బాద్‌లలో ప్రభుత్వ ఖార్ఖానా లుండేవి. అక్కడ ప్రశిద్ధి చెందిన బట్ట పరిశ్రమలు, బనారస్, పాట్నా, ఢాకా, చాబాస్పుర, సోనార్, లాహోర్, ఫతేపూర్ సిక్రి, ఆగ్రాలలో ఉండేవి. అక్బర్ కాలంలో శాలువాలు మరియు తెరచాపలు అభివృద్ధి చేయబడ్డాయి. కాశ్మీర్ శాలువాలు. ప్రసిద్ధి చెందాయి, మొగల్ కాలంలో భారతదేశం ఆసియా మరియు ఐరోపాలోని అనేక దేశాలతో వాణిజ్య సంబంధాన్ని కలిగి వుండేది. ముడి పట్టు, లోహాలు, గుర్రాలు, పరిమళ ద్రవ్యాలు, బంగారం మరియు వెండి దిగుమతి కాగా, పత్తి, ఉన్ని, మిరియాలు, నల్లమందు, నార మరియు ఉన్ని బట్టలు ప్రధాన ఎగుమతులు.

© KTBS NOT TO BE REPUBLISHED

**సాహిత్యం :** మొఘలుల కాలంలో పర్షియన్, అరబిక్, టర్కి, హింది , సంస్కృత భాషలలో గ్రంథాలు రచించారు. బాబర్ మరియు జహంగీర్, విద్వాంసులై తమ ఆత్మకథలైన భాబర్ నామా మరియు తుజిక్-ఇ-జహంగీర్‌లను రచించారు. అక్బర్ ఆస్థానంలో అబుల ఫజల్ ఐన్-ఇ-అక్బరి మరియు అక్బర్ నామాలను పరిషయన్ భాషలోకి రచించాడు. బదౌని రామాయణంను, ఫైజి లీలావతి అనే గణిత గ్రంథాలను, రాజతోడరు మల్లు భాగవత పురాణంను పర్షియన్ భాషలోకి అన ువదించారు. తులసీదాస్ రాయచరిత మానస, సూర్‌దాస్ సూరసాగర మొదలైన గ్రంథాలను రచించారు.

**కళలు మరియు వాస్తు శిల్పం:** మొఘల్ యుగంలో కళ మరియు వాస్తు శిల్పానికి అక్బర్ మరియు షాజహాన్ అమోఘమైన సేవనిచ్చారు. వీరు నిర్మించిన అద్భుతమైన కట్టడాలు ఫతేపుర్ సిక్రి, ఆగ్రా మరియు ఢిల్లీలో వున్నాయి. ఇవి మొఘలుల రాజధానులు అయ్యివుండేవి. షాజహాన్ ఆగ్రాలో అక్బరిమహల్, తాజ్‌మహల్, జహంగీర్ మహల్ మరియు ఆగ్రా కోటలను నిర్మించారు. లాహోర్ మరియు అలహాబాద్‌లలో ఆగ్రా లాంటి కోటలను నిర్మించారు.



ఎర్రకోట

ఎర్రకోటను నిర్మించి దానిలో దివాన్-ఇ-ఖాన్, రంగమహల్, ముమ్‌తాజ మహల్, మోతి మసీదు, నక్కర్ ఖానా, ఖాసమహల్ మొదలగు కట్టడాలను నిర్మించడం జరిగింది. ఇవేకాక దేశంలో అత్యంత పెద్దజామియా మసీదును కూడా షాజహాన్ కాలంలో ఢిల్లీలో నిర్మించారు.

**చిత్రకళలు:** హుమాయున్ కాలంలో మొఘలుల చిత్రకళ ప్రారంభమైంది. పర్షియన్ దేశానికి చెందిన మీర్ సయ్యద్ అలి మరియు పర్షియా అబ్దుస్ సమద్‌ల సహాయంతో అనేక చిత్రకళ కాన్వాజులను రచించారు. అక్బర్ ఆస్థానంలో పదిపేడు చిత్రకారుళలో పదమూడు మంది చిత్రకారులు హిందువులు వారిలో ప్రసిద్ధుల దస్వంత్, బసవన్న, లాల మరియు ముకుంద. జహంగీర్ ఆస్థానంలో ఉస్తాద్ మన్సూర్ మరియు అబ్దుల్ హసన్ అనే చిత్రకారులుం డేవారు. వీరు ఎక్కువగా మొఘల్ రాజుల, రాణుల యొక్క చిత్రాలను పరిమాణంలో గీసారు.

## మరాఠులు

17 వ శతాబ్దంలో దక్కన్ భాగంలో మరాఠ రాజ్యం ఉదయించడం ఒక ప్రముఖ ఘట్టం. ఇది ఇప్పటి ఉత్తర భాగంలో విస్తరించింది. 17వ శతాబ్దంలో మహారాష్ట్రం అహ్మద్‌నగర నిజామ్‌షాహి మరియు విజయపురం (బీజాపురం) ఆదిల్ షాహి ఆధీనంలో వుండేది. ఈ సుల్తానులు స్థానిక



NOT TO BE REPUBLISHED KTBS




మరాఠులను సైన్యంలో నియమించుకొన్నారు. దేశపాండే మరియు దేశముఖ్‌లు భూమి శిస్తు వసూలు చేసేవారు వీరిలో షహాజి భోన్స్లే విజయపురం (బీజాపురం) సుల్తానుల పరిపాలన అధికారిగావుండి సుల్తానులనుండి కొన్ని జాగీరులను తీసుకున్నాడు. (భూమిని బహుమితిగా పొందడం)



శివాజి

**శివాజి**

మరాఠుల సామ్రాజ్య స్థాపన భారతదేశ చరిత్రలో ఒక కొత్త అధ్యాయమును ప్రారంభించింది. రాష్ట్రప్రేమ, జాతీయ ఐక్యతను పెంపొందించడానికి మరియు దేశాన్ని పరాయీకరణనుండి రక్షించడానికి మరాఠులు పోరాడారు. మరాఠులలో శివాజి మరాఠాల గొప్ప పాలకుడు, సామ్రాజ్య విస్తరణతో పాటు ఉత్తమ పరిపాలన చేయటంలో శివాజి

విజయం సాధించాడు. మహారాష్ట్రలోని సుప్రసిద్ధ సన్యాసుల భోధనలు, హిందూ మత రక్షణను మరియు మరాఠా రాజ్య స్థాపనను బాగా ప్రభావితం చేశాయి.

> **గెరిల్లా యుద్ధం**
> కొండలు–గుట్టలు, అడవి కొండల్లో దాక్కుని శత్రువులపై ఒక్కసారిగా దాడి చేసే యుద్ధకళ

శివాజి పుణే జిల్లాలోని శివనేరిలో జన్మించారు. ఇతని తండ్రి షహాజి భోన్స్లె విజయపురం (బీజాపురం) సుల్తానుల సేవలో ఉండేవాడు. అతని తల్లి. జీజాబాయి ధర్మం పై శ్రద్ధవున్న సద్గుణం గల స్త్రీ అయ్యివుండెను. కొడుకులో ధర్మ, శ్రద్ధ దైవ భక్తి, జీవితం పట్ల విధేయత మరియు ఉన్నత ఆదర్శాలను పెంచింది. దాదాజికొండ దేవ శివాజిగురువు, శస్త్రాస్త్ర మరియు శాస్త్రాలలో శిక్షణను ఇచ్చాడు. శివాజి అంగసాధన, ఖడ్గప్రయోగం, గుర్రపుస్వారి మొదలైన క్షేత్రకళల్లో పరిణితి సంపాదించాడు. శివాజి బాల్యం లోనే స్వతంత్ర్య రాజ్యమును పాలించాలనే కలలు కల్గివుండేయాడు. కావున పుణేను కేంద్రంగా చేసుకొని రాజ్యాన్ని విస్తరించే పనిలో వుండేవాడు. ఈ దశలో శివాజి తన స్వస్థల ములో మావళి యువకుల గుంపును ఏర్పాటు చేసి వారికి గెరిల్లా యుద్ధ తంత్రాలలో సైనిక శిక్షణ ఇచ్చాడు. శివాజి విజయపురం (బిజాపురం) సుల్తాన్ నుంచి తోరణగడ్ కోట, పురం దరగడ్‌కోట, చకన్ కోట, సింహగడ్, జవళికోటను వశపరచుకొన్నాడు. తోరణకోటకు దగ్గరగా వున్న హొసదుర్గాన్ని రాయఘడ్ అని పిలిచాడు ప్రతాప ఘడ్ అనే కొత్తకోటను నిర్మించాడు. ఈ విధంగా శివాజి విజయపురం సుల్తానుల విరుద్ధ పోరాటం జరపటంవల్ల ఇతని తండ్రి షాజి భోంస్లేను సుల్తాను బంధించాడు. మరల పోరాటం జరపను అనే ఆశ్వాసంతో షాజిని విడిచి పట్టడం జరిగింది.

**మొఘలులు మరియు శివాజి సంబంధం**

శివాజి అనేక సంవత్సరాలకాలం మొఘల్ సుల్తాన్ ఔరంగజేబుతో పోరాటం జరిపాడు. దక్షిణ భారత దేశంలో షియా రాజ్యాలను ఓడించడంతో పాటు మరాఠ రాజ్యాన్ని కూడా సంపూర్ణంగా నాశనం చెయాలని ఔరంగజేబు నిశ్చయించుకొన్నాడు. దీనికి షహిస్తాఖాన్, జైసిం గ్‌ను నియమించాడు. జైసింగ్ శివాజిని ఓడించి పురంధర్‌గడ్‌లో ఒప్పందం చేసుకున్నాడు. ఒప్పందానికి పరిహారంగా శివాజి తన 23 దుర్గాలను, దీంతోపాటు 16 లక్షల వరమానం వచ్చే ప్రదేశాలను ఇచ్చాడు. మొఘలులతో నిష్టావంతునిగా వుండమని చెప్పి తన పుత్రుడు శాంభాజి నేతృత్వంలో శివాజీని 5000 అశ్వదళంతో ఢిల్లీకి పంపాడు. బిజాపుర్ ఆదిల్‌షా, గోల్కొండ కుతుబ్ షాహి సుల్తాన్‌తో చేతులు కలపకూడదనే ఉద్దేశ్యంతో జైసింగ్ అతన్ని ఆగ్రాకు రమ్మని తెలిపాడు. ఔరంగజేబు తన దర్బారులో శివాజిని గౌరవించక అవమానం చేశాడు. దీనిని ప్రతిఘటిం చినందుకు శివాజిని అతని పుత్రుడు శంభాజిని ఆగ్రాలో బంధించాడు. అయితే కొన్ని దినాలలో

@KTBS NOT TO BE REPUBLISHED

శివాజి, తన పుత్రునితో పండ్ల బుట్టలో కూర్చొని చెరసాలనుండి తప్పించుకొని రాయఘడ్‌కు చేరుకున్నాడు. తన సైన్యంను శక్తివంతగా చేసుకొని తాను అప్పగించిన ప్రాంతాలను, కోటలను తిరిగి వశపరుచుకొన్నాడు. 1674లో రాయఘడ్‌లో శివాజి పట్టాభిషేకం జరిగింది. అక్కడ శివాజికి 'ఛత్రపతి' అని బిరుదు ఇచ్చి గౌరవించారు.

**శివాజి పరిపాలన :** శివాజి తన విశాల సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన సాగించాడు. తన సామ్రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగా విభజించాడు. వాటిని స్వరాజ్యం మరియు మొఘలుల రాజ్యాలని పిలిచేవారు. మరాఠి అధికార భాష, కేంద్ర ప్రభుత్వ అధిపతికి పరిపాలనలో సహాయం చేయడానికి అష్ట ప్రధానులు అనే మంత్రులుండటంతోపాటు సహాయం కొరకు ఇతర అధికారులుండేవారు ప్రాంతం, జిల్లా, గ్రామాలు పరిపాలనా కేంద్రాలుగా ఉండేవి.

**రెవెన్యూ వ్యవస్థ :** శివాజి శిస్తు పద్ధతి రైత్వారి పద్ధతి రైతులకు అనుకూలంగావుండేది. అతడు జాగీరుదారి శిస్తు పద్ధతిని రద్దు చేశాడు. శిస్తును డబ్బు మరియు వస్తు రూపంలో చెల్లించడానికి ఆదేశాన్నిచ్చాడు. చౌత్ మరియు సరదేశ్‌ముఖి అను భూశిస్తులుండేవి. శివాజి మొఘలులనుంచి చౌత (భూమి శిస్తు 1/4 వంతు) మరియు తన రాజ్యంలో సరదేశముఖి (భూమి 1/10 శిస్తువంతు) సంగ్రహించేవాడు.

**న్యాయ వ్యవస్థ :** శివాజి పరిపాలనలో పరంపరానుగత న్యాయ వ్యవస్థ అమల్లో వుండేది. గ్రామాలలో పంచాయతీలు ఉండేవి. బ్రాహ్మణ న్యాయ మూర్తులు స్మృతుల ఆధారంగా తీర్పులిచ్చేవారు.

**సైన్యం:** మరాఠా సైన్యంలో కాల్దళం, గజదళం, అశ్వదళం మరియు ఫిరంగి దళాలుండేవి. రాయగడ్, రాజగడ్, తారోనగధ ప్రతాపగడ్ మరియు సింహగడ్‌లలో ప్రముఖ కోటలుండేవి. హవాల్దార్ కోటయొక్క పర్యవేక్షకుడిగా ఉండేవాడు. సైన్యంలో అనేక చిన్న కేంద్రాలుండేవి. గెరిల్లా యుద్ధ తంత్రంలో శివాజి సైనికులు విశేష తర్ఫీదు పొంది ఉండిరి.

**శివాజి ఉత్తరాధికారులు :** శివాజీ మరణాంతరం సాంభాజి తన శక్తి సామర్థ్యంతో మరాఠ సామ్రాజ్య ఉత్తరాధికారి అయ్యాడు. రాజ్యాన్నిసంరక్షించడానికిబదులుఔరంగజేబుదాడికిలోనైచంపబడ్డాడు. అతని భార్య మరియు చిన్న కుమారుడు శాహును కారాగృహంలో బంధించడమైంది. ఇందువలన రాజారామ (సాంబాజి చిన్న తమ్ముడు) రాజప్రతినిధిగా పరిపాలనా నియమంవహించుకున్నాడు. రాజారామ మళ్ళీ మొగలులతో తిరిగి పోరాటం చేసి గుజరాత్, మాళ్వా, ఖానదేశ్, బిహార్‌లు మరియు కొన్ని కోటలను వశపరచుకున్నాడు. రాజారామ 1700లో మరణించినందున అతని భార్య తారాబాయి మొహితే తన పది సంవత్సరాల పుత్రుడు రెండవ శివాజీని పట్టాభిశక్తున్నిచేసి, అధికారం ప్రారంభించింది. ఆమె 1700 నుండి 1708 వరకు రాజప్రతినిధిగా పని చేసింది. ఆమెకూడా ఔరంగజేబుతో యుద్ధం ప్రారంభించింది. ప్రారంభంలో మొఘలులు విజయశాలులు

©KTBS NOT TO BE REPUBLISHED

కాగా, తరవాత మరాఠులు తాము పోగొట్టుకున్న కోటలను తిరిగి వశపరుచుకున్నారు. ఔరంగజేబు ఉత్తరాధికారియైన ఒకటవ బహదూర్‌షా సాంబాజి పుత్రుడు శాహును బంధనం నుండి విడుదల చేసి, దక్షిణంలోని మొఘలుల సుభాలనుండి చౌత మరియు సరదేశ్ ముఖం పన్నులను సేకరించడానికి అనుమతినిచ్చాడు. అధి తారాబాయి మరియు శాహుల మధ్య అంతర్గత కలహానికి కారణమై, తారాబాయి పరాభవం చెందింది. అయితే శాహు కూడా సామర్థ్యం కలిగి ఉండలేదు. దానివలన తన పరిపాలనను పేష్వాకు (ప్రధాన మంత్రి) అప్పగించవలసివచ్చింది. ఆ విధంగా మరాఠా రాజ్యంలో పేష్వాల పాలన ప్రారంభమైంది.

## పేష్వాలు

**బాలాజి విశ్వనాథుడు:** శాహుయొక్క సైన్యాధిపతిగా ప్రసిద్ధి చెందిన మరాఠా నాయకుడై, నిష్ఠావంతుడు మరియు సమర్థవంతంగా కార్య నిర్వహణ చేయగలిగిన బాలాజి విశ్వనాథుడిని పేష్వాగా పన్నుకోవడమైనది. ఇతడు శాహు మరియు అతని తల్లిని మొఘలుల బంధనం నుండి విడుదల చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడు. మొగల్ సుల్తాన్ సయ్యద్ సోదర స్నేహం సంపాదించి, శివాజి ఆధీనంలో ఉండి, మొఘలులు వశపరచుకున్న ప్రదేశాలలో భూశిస్తు సేకరించు అధికారం పొందాడు. మరాఠా కూటమి ముఖ్యస్థుడైన భోన్స్లే, గాయకవాడ్, హోళ్కర్, సింధియా మరియు పేష్వాలను కలిపి మరాఠుల కీర్తిని మళ్ళీ స్థాపించాడు.

**ఒకటవ బాజీరావ్:** బాలాజి విశ్వనాతుని మరణానంతరం అతని పెద్ద కుమారుడైన ఒకటవ బాజీరావ్ పేష్వాగా నియమించబడ్డాడు. కేవలం 19 సంవత్సరాల యువకుడైనప్పటికీ అతడు అప్రతిమ వీరుడైనాడు. మరాఠా రాజ్యాన్ని ఉత్తర భారతదేశంలో విస్తరించాలనే. ఉద్దేశ్యంతో గుజరాత్ మాళ్వాలను వశపరచుకొని చౌత మరియు సరదేశి ముఖిలను సేకరించు అధికారం పొందాడు. కర్నాటకలోని చిత్రదుర్గ, శ్రీరంగపట్టణం మీద దండయాత్ర చేశారు. బాజీరావ్ మొఘల్ దొరకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించనప్పుడు నిజామ్-ఉల్-ముల్క్ మొఘలులకు సహాయం చేయు ఉద్దేశ్యంతో తన సైన్యంతో ఢిల్లీకి బయలుదేరు సందర్భంలో భూపాల సమీపంలో జరిగిన యుద్ధంలో మరాఠులనుండి పరాభవం చెందాడు. దానివలన నర్మదా, చంబల్ నదుల మధ్య విశాలమైన ప్రదేశం మరియు యాభై లక్షల రూపాయలు యుద్ధ పరిహారంగా బాజీరావ్‌కు లభించింది. అంతేకాకుండా పోర్చుగీసువారినుండి సాల్సెట్, బేసిన మరియు సిద్దీల నుండి జంజిరాను వశపరచుకున్నాడు. పూనా అతని పరిపాలనా కేంద్రం అయింది. అదే సమయంలో మరాఠుల కూటమిలోనున్న గ్వాలియర్‌కు చెందిన సింధియా, ఇందోర్‌ల హోళ్కర్, నాగపురంలోని భోన్స్లే, బరోడాకు చెందిన గాయకవాడ్ గార్లు పరస్పరం స్వతంత్రులు కావాలని నిర్ణయించుకున్నారు. ఒకటవ బాజీరావ్ దక్షత వలన పరిపాలన చేయడమే గాక మరాఠా

NOT TO BE REPUBLISHED © KTBS

సామ్రాజ్య కీర్తిని తిరిగి స్థాపించడంలో విజయవంతుడైనాడు. దానివలన అతనికి రెండవ శివాజీగా పెరువచ్చింది.

**బాలాజి బాజీరావ్ :** ఇతడు తన ఇరవైయవ ఏట అధికారంలోనికి వచ్చినందున పరిపాలనలో మార్గదర్శకుడుగా సమీప బంధువైన సదాశివబావును నియమించుకున్నాడు. అతడు మరాఠుల కీర్తిని పెంచడానికి శ్రమించాడు. రాజ్యంలోని ఆర్థిక స్థితిని సంస్కరించడానికి చర్య చేపట్టాడు. బుందేల్ ఖండ్ మీద మరాఠుల సార్వభౌమత్వం స్థాపించడానికి 1742 లో హోళ్కర్ మరియు సింధియా సైన్యంతో ప్రయాణం సాగించాడు. ఆఫ్ఘనిస్తాన్ యొక్క అహ్మద్ షా అబ్దాలి, మొఘల్ ప్రదేశాల మీద ఆక్రమణ చేసి లాహోర్, ముల్తాన్, కాశ్మీర్‌లను వశపరచుకున్నాడు. అప్పుడు మొఘల్ రాజు సఫ్దర్‌జంగ్ అంతర్గత మరియు బాహ్యదాడులకు సంబంధించి మరాఠులతో ఒప్పందం చేసుకున్నాడు. నిరీక్షించి నట్లుగా అహ్మద్ షా అబ్దాలి భారతదేశం మీద దండయాత్ర చేశాడు. బాలాజి బాజీరావ్ తన సైన్యంతో పాణిపట్‌లో శత్రువులతో పోరాడి పరాభవం చెందాడు.

**ఒకటవ మాధవరావ్ :** బాలాజి బాజీరావ్ రెండవ కుమారుడైన ఇతడు, తండ్రి మరణానంతరం పేష్వా అయ్యాడు. (మైనర్) అప్రాప్త యువకుడైవందువలన తన చిన్నాన్నను రాజప్రతినిధిగా నియమించుకున్నాడు. మూడవ పానిపట్ యుద్ధంలో అతని పరాజయం తత్వాత ఆశ్చర్యకర రీతిలో అవమానంగా భావించి దక్షిణ మరియు ఉత్తర భారతదేశంలో బలమైన శక్తిని స్థాపించాడు. పానిపట్ ఓటమి వల్ల మాధవరావు పై లాభం పొందడానికి నిజాం ప్రయత్నించినప్పుడు అతనిని అహ్మద్ నగర్ సమీపంలో జరిగిన యుద్ధంలో మాధవరావ్ ఓడించాడు. మైసూరుకు చెందిన హైదర్ ఆలిని కూడా ఓడించాడు. రెండవసారి మైసూరు మీద యుద్ధం చేసి, శ్రీరంగ పట్టణం మీద విజయం సాధించి వశపరచుకున్న శివాజి ప్రదేశాలను పొందడమేగాక, అపారమైన యుద్ధ పరిహార డబ్బును పొందాడు. ఉత్తర భారత దేశంలో రాజపుత్రులు, జాటలు మరియు రోహిలులను ఓడించాడు. రాజు అవినీతిపరుడై పరిపాలిస్తున్న మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలమ్‌ను ఢిల్లీ సింహాసనం మీద నుండి దింపే యుద్ధంలో సహాయ పడ్డాడు. ఆ విధంగా అతను తక్కువ కాలంలోనే మరాఠా కీర్తిని పునరుద్ధరించాడు. మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధంలో బ్రిటీషువారు మరాఠాలను నిర్ణయాత్మకంగా ఓడించిన తర్వాత మరాఠా పాలన అంతమైంది.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి:**

1. అహోం సామ్రాజ్య స్థాపకడు ________ .
2. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు ________

3. మొఘులులలో ప్రసిద్ధ సుల్తాన్ _________

4. ఆగ్రాలో తాజ్‌మహాల్‌ను కట్టించిన వాడు _________

5. దిన్–ఇ–ఇలాహ అనే కొత్తమతాన్ని స్థాపించిన మొఘుల్ చక్రవర్తి _________

6. శివాజి తల్లి పేరు _________

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి జవాబులు రాయండి.**

7. అహోం రాజవంశం యొక్క ప్రముఖ సాధనలను సంక్షిప్తంగా రాయండి.

8. బాబర్ సైనిక సాధనను వివరించండి.

9. షేర్‌షా పరిపాలన పద్ధతిలో ఈ కాలంలోని పరిపాలన వ్యవస్థకు వ్యత్యాసం తెల్పండి.

10. అక్బర్ గెలిచిన ప్రదేశాలను రాయండి.

11. షాజహాన్ కాలంలో కళలు – వాస్తు శిల్పానికి చేసిన సేవను వివరించండి.

12. శివాజి పరిపాలన వ్యవస్థను రాయండి.

13. ఒకటవ బాజీరావు సాధనలను వివరించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

**III. కార్యాచరణాలు**

1. భారత దేశ పటంలో అక్బర్ గెలిచిన ప్రదేశాలను గుర్తించండి.

2. శివాజి దేశప్రేమ పెంచుకొనుటలో తల్లి జీజా బాయి ఏవిధంగా సహాయం చేశారు. దీని గురుంచి వ్యాసం రాయండి.

3. భారత దేశ చిత్రపటంలో అహోం రాజవంశపు ప్రాంతాలను గుర్తించండి.

**IV. యోజనా కార్యం :**

1. మీ ప్రదేశంలో పరిపాలన ఘటకం గురించి నివేదిక రాయండి.

* * * * *

అధ్యాయం – 18

# భక్తి మార్గం

**ఈ అధ్యాయంలో క్రింది విషయాలు తెలుసుకుంటారు.**

- భారతదేశం మరియు కర్నాటకలో భక్తిమార్గపు అభివృద్ధి
- ప్రముఖ భక్తికవుల సాధనల పరిచయం
- భక్తి మార్గపు పరిణామాలు

భక్తి ఉద్యమం యొక్క అభివృద్ధి మధ్య యుగం నాటి భారతదేశ ఒక ప్రముఖ లక్షణం. ఈ యుగానికి చెందిన మత సంస్కర్తలు మరియు తత్వవేత్తలు ఉదారమైన భక్తి మార్గాన్ని ప్రతిపాదించారు. వీరు భక్తి అనేది భగవంతునిపై స్వచ్ఛమైన నమ్మక వుంచుడమే భక్తి మరియు శరణాగతిని నొక్కి చెప్పారు. ప్రజలలో భ్రాతృత్వ భావన పెంచడానికి ప్రయత్నించారు మరియు సార్వత్రిక సమానత్వ సూత్రాన్ని ప్రతిపాదించారు. రాముడు, కృష్ణుడు మరియు అల్లా అను చాలా పేర్లతో గుర్తించబడిన భగవంతుణ్ణి ఆరాధించారు. వారు ముక్తిని పొందడానికి భక్తిమార్గంను సూచించారు. పరిశుద్ధ మనస్సు మరియు భగవంతునికి సంపూర్ణ శరణాగతియే భక్తి మార్గ మూల తత్వమే ఇస్లాంలో సూఫి సంప్రదాయంగా మారింది.

NOT TO BE REPUBLISHED @KTBS

**రమానందుడు (1360 – 1470)**

రమానందుడు ప్రయాగలోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. రామానుజ తత్వాలను అనుసరిస్తూ వుండేవారు. వారు భక్తి, ప్రేమ ఆధరంగా వైష్ణవ ధర్మ పాఠశాలను ప్రారంభించారు. ఉత్తర భారత దేశంలో కొన్ని ప్రాంతాలలో సంచరించి సీతా–రాములను పూజించడాన్ని ప్రచారం చేశారు. వారణాసి వారి కేంద్ర కార్యాలయం. వారు జాతి పద్ధతిని ఖండించి, అన్ని జాతులవారిని తమ మతంలోనికి చేర్చుకున్నారు. వారిలో ప్రసిద్ధి చెందిన వారు కబీరు.



రమానందుడు

**మీకిది తెలిసుండనీ**

*రమానందుడు ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని క్రింది విధంగా ఇచ్చారు :*

*కులం–మతం గందరగోళంనుండి బయటపడండి.*

*కుల గోత్రాలను ప్రశ్నించవద్దు హరిని స్మరించండి. హరిలో ఒక్కరుగా చేరండి.*

*ఏ జాతి వారని ప్రశ్నించరాదు. దేవున్ని ఎవరు స్మరిస్తారో వారిని దేవుడు ఆశీర్వదిస్తారు.*

**సాధువు కబీరు (1440 – 1510) :** ఉత్తర భారత దేశంలో ఈ కాలపు మరొక ప్రసిద్ధ సాధువు కబీర్ రమానందుని శిష్యునిగా వున్న వీరు అనేక సంవత్సరాల కాలం వారణాసిలో గడిపారు. ఈయన నూతన తత్వాలను బోధించడం ప్రారంభించారు. జాతివ్యవస్థ మరియు బహుదేవతారాధనను ఖండించారు మరియు దేవుడు ఒక్కడే అని, హిందూవులకు మరియు ముసల్మానులకు ఆ ఒక్కడే దేవుడు తప్ప మరొకరు కాదని ప్రచారించారు. ఈ రెండు మతాల వారిలో సౌహార్ధం, సమానతను పెంచడానికి ప్రయత్నించారు.


కబీరు

కబీరు ప్రజల వాడుక భాషమైన హిందీలో సాహిత్యం రాశారు. వారి పద్యాలను 'దోహాలు' అని అంటారు. దోహాలు అను పద్యాలను రచించారు. వాటిని హిందూ ముస్లింలు ఉత్తర భారత దేశంలో ఇప్పటికి పఠిస్తారు.కబీరు అను చరులను "కబీరు పంథులు" అని పిలుస్తారు. అనగా కబీరు మార్గంలోని అనుచరులు అని అర్థం. కబీర్ ప్రముఖమైన ధార్మిక, సామాజిక సంస్కర్తలుగా వుండిరి.


శ్రీ చైతన్యుడు

**శ్రీ చైతన్యుడు (1486–1533) :** భక్తి ఉద్యమంలో ప్రసిద్ధ సన్యాసులలో శ్రీ చైతన్యులు ఒకరు. శ్రద్ధతో జాతి మొదలైన బేదాలు పోతాయని భక్తి వలన మానవుడు పరిశుద్ధుడు అవుతాడని ఉపదేశాన్ని ఇచ్చారు. కృష్ణుని ఆరాధనను ప్రజాదరణ పొందునట్లు చేశాడు. కృష్ణుని గురించి అనేక భక్తి గీతాలను రచించారు వీరు ప్రజలలో జాతి పద్ధతిని విరోధించి సోదర భావాన్ని పెంపొందించడానికి ప్రయత్నించాడు. ఆయన ఆధ్యాత్మిక చింతన బోధనలు **"చైతన్య చరితామృతంలో"** సంగ్రహింప బడినవి.

© KTBS NOT TO BE REPUBLISHED

**గురునానక్ (1469 – 1539) :** ఈ భక్తి ఉద్యమ కాలంలోని మరొక భక్తి మార్గ ప్రతిపాదకుడు గురునానక్, చిన్న వయసులోనే ధార్మిక ప్రవృత్తిని కలిగి వుండేవాడు. దేవుడు ఒక్కడే అని బోధించడమే కాకుండా విగ్రహారాధనను ఖండించారు. మంచి పనులు, స్వచ్ఛమైన మరియు నీతియుక్తమైన బోధనకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చారు. వీరికి హిందూ, ముస్లింలు శిష్యులుగా వుండిరి. వారి శిష్యులను **"సిక్కులు"** అని పిలిచారు వారి బోధనలను **"గురుగ్రంథ సాహిబ్‌లో"** పొందుపరిచారు. ఇది సిక్కుల పవిత్ర గ్రంథం. సిక్కుల ప్రార్థనా మందిరాన్ని 'గురుద్వారం' అని అంటారు.


గురునానక్

## సంపన్న శంకర దేవ మరియు మాధవ దేవ :

అస్సాం సాంస్కృతిక మరియు మత చరిత్రల్లో సంపన్న శంకర భగవానుని పాత్ర ముఖ్యమైనది. వెనుకటి సంస్కృతి మరియు సంగీత వారసత్వాన్ని సంస్కరించడంలో పేరు ప్రఖ్యాతిని పొందారు. శంకరదేవుని భాగవతము సంస్కృతం, అస్సా మరియు బృజావళి భాషలలో ఉంది. అస్సాంలో శంకరదేవ ప్రారంభించిన భక్తి ఉద్యమం భారత దేశంలోని ఇతర ప్రాంతాలలో ప్రభావం చూపింది. ఆయన ప్రారంభించిన భక్తి ఉద్యమాన్ని సమైక్య ఉద్యమం-వైష్ణవ ఉద్యమం అని అంటారు. కృష్ణునిలో మనం స్వచ్ఛమైన భక్తిని చూపాలి. మంచి కీర్తనలను పాడటం మరియు వినడం ద్వారా మనం భక్తిని పొందవచ్చు. దేవుని సేవకుడు మంచి సద్భావనతో దాస్య వృత్తిని పొందాలి. ఇతర వైష్ణవుల వలె, కృష్ణుతో రాధను పూజించరు.



సంపన్న శంకర దేవ



మాధవ దేవ

©KTBS NOT TO BE REPUBLISHED

సంపన్న శంకర దేవుడు తమ పంథా (విభాగం)లో సర్నియా అను పద్ధతిని ప్రారంభించారు. ఆకాశంలో ఉన్న కులపద్ధతికి వ్యతిరేకంగా పెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికారు. అన్ని మతాలు మరియు కులాల వారిని తమ పంథాలో చేర్చుకున్నారు. ఈ పంథాలో చేరినవారికి ఖచ్చితంగా మతపరమైన చట్టాన్ని – ఏకదేవతాపూజ (ఏకేశ్వరోపాసన) భక్తి ప్రదర్శనను పాటించమని చెప్పారు. వారి శిష్యులైన మాధవ దేవుడు, శక్తి వర్గానికి చెందినవారైనప్పటికి, వారి ప్రభావంతో ఏకాభిప్రాయాన్ని ఒప్పుకొని చేరారు. బహుముఖ ప్రతిభ కల్గిన మాధవదేవుడు భక్తి ఉద్యమంలో అత్యంత ప్రసిద్ధి చెందారు.

**మీరాబాయి (1498 – 1569) :** భక్తి మార్గానికి పేరు గాంచిన మీరాబాయి మేవాడ రాజకుమారి. విలాసవంత జీవితానికి స్వస్తి చెప్పి శ్రీకృష్ణుని పరమభక్తురాలుగా మారింది. శ్రీ కృష్ణుని గురించి భక్తితో కీర్తనలు రచించారు. ఈ కీర్తనలు, '**భజనలు**' అన్ని జనప్రియ మయ్యాయి. భారత దేశమంతటా ఈ భజనలను పాడుచున్నారు.

భారత దేశంలోని అనేక భాగాలలో హిందూ – ముస్లిం మతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి అనేక సంస్కర్తలు ప్రయత్నించారు.

మహారాష్ట్రలోని భీమానది తీరంలో పండరాపురంలోని విఠోబా దేవాలయం భక్తి మార్గానికి కేంద్రంగా వుండేది. జ్ఞానేశ్వర, వాసుదేవ,



మీరాబాయి

ఏకనాథ, తుకారామ్ మరియు రామదాసులు కొత్త భక్తిమార్గపు ప్రముఖులైరి. పురందరదాసు మరియు కనకదాసు కర్నాటకలోని భక్తి ఉద్యమంలో ప్రముఖలయ్యారు.

**పురందర దాసు (1484 – 1564) :**



పురందర దాసు

దాసులు అనగా పురందరదాసులయ్య అని గురువులైన వ్యాసరాయల నుండి ప్రశంసకు పాత్రులైన పరందరదాసు వైష్ణవ భక్తి పారవశ్య హరి కీర్తనల ద్వారా కన్నడ సాహిత్యం, కర్నాటక సంగీతానికి మౌఖిక సేవచేసి, 'కర్నాటకి' సంగీత పితామహుడుగా కీర్తికెక్కాడు.

పురందరదాసు తమ సంకీర్తనలలో ముఖ్యంగా వైష్ణవ భక్తి పారవశ్య – ప్రపత్తుతోపాటు సామాజిక ఆందోళన, కపట భక్తికి అనుకరణ, జీవన తత్వాల గురించ వ్యక్తపరచడాన్ని చూడవచ్చు. వారు కుల–మతాలను ఖండించారు. యజ్ఞ యాగాదులను తిరస్కరించి, ఆత్మశోధనకు ప్రాముఖ్యతనిచ్చారు. అంతర్గత శుద్ధికాకుండా బహిరంగ శుద్ధి వ్యర్థమని చెప్పారు. మనవిని కడగకుండా బల్లళు కడగడం ద్వారా ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. నీటిలో కూర్చొని ధ్యానం చేయు కపట కొంగ (బక) పక్షులతో (బగల్) పోల్చాడు. మనసులో దృఢమైన భక్తిలేకుండా మోస్తున నీటి అడుగున ఉండటం వ్యర్థమని స్పష్టంచేశారు.

"ఈసబేకు ఇద్దు జైసబేకు (మోసుకెళ్ళాలి ఉండి తప్పకుండా చేయాలి); మానవుని జన్మ పెద్దది. దానిని హాని చేయవద్దు హుచ్చప్పగళిరా (పిచ్చిమనుషులారా)" అనెడి జీవన తత్వశాస్త్రాన్నిచ్చి మగతనాన్ని నిద్రకోసం (మంచానికేసి) అందరి గృహాలలో గోడను ఉపయోగించారు. పురందర దాసుగారి ఒక్కొక్క సంకీర్తన మానవ కులానికి జ్ఞాన దీపాలై మానవ బ్రతుకును సార్థకం చేసెడి పరిపాలంగా మారింది. వారి ఈ జ్ఞాన భండారమంతా కన్నడయొక్కపురందరోపనిషత్తుగా 'దాసులనగా పురందర దాసులయ్య' అనే కీర్తికి కారణమైంది.



కనకదాసు

**కనక దాసు (1509 – 1609) :**

బాడ మరియు బంకాపురపు స్థానిక నాయకుడైన కనకుడు చిన్నపటి నుండి యుద్ధ ప్రవీణుడయ్యాడు. ఒకసారి యుద్ధరంగంలో తీవ్రంగా గాయపడిన కనకుడు అధికారపు మరియు మొత్తానికి జీవితం లో అనిశ్చితం గురించి అత్యాశను పెంచవద్దు, ప్రాపంచికమైన సుఖాన్ని వదులుకొని దాస మార్గాన్ని అనుసరించి, కనకదాసుగా ఒక ప్రేమ చెప్పింది.

©KTBS NOT TO BE REPUBLISHED

ఒక భక్తి సాధువుగా కనకదాసు అప్పటి సమాజంలోనున్న మంచి–చెడు, ఉన్నత – నీచ పరిభావనలను నిర్మూలించడానికి పోరాడినారు. కపట భక్తిని తరలించారు. నిజమైన భక్తి మార్గంలో ప్రజలు దైవసాన్నిధ్యాన్ని పొందవచ్చువని బోధించారు. భక్తిమార్గపు సరళతను చూపించారు, ముఖ్యంగా దైవసాక్షాత్కారానికి ఉత్తమే కులంలోనే పుట్టిఉండాలనెడి అర్హతను ప్రతిపాదిసున్న పురోహిత వర్గాలను తమ కీర్తనుల ద్వారా పగలగొట్టాడు.

కనకదాసు ఒక భక్తి కవికూడా అయి, అసంఖ్యాతమైన సంకీర్తనలతోపాటు అనేక సాహిత్య గ్రంథాలు రాశాడు. అవి : 'మోహన తరంగిణి', 'నళచరిత్ర', 'రామధాన్య చరిత' మరియు 'హరిభక్తిసార' ముఖ్యమైనవి.

**శిశునాల శరీఫ్ (1819 – 1889) :**



శిశునాళ శరీఫ్

ఇమామ్ – హజూమా – వీరి తల్లిదండ్రులు ఇప్పటి హావేరి జిల్లాకు చెందిన శిగ్గాంలో తాలూకాలోని శిశునాళలో శరీఫ్ 1819లో జన్మించారు. ఖాజి సలహామేరకు తండ్రి ఇమామ్ సాహెబ్ కుమారునికి 'మహమ్మద్ శరీఫ్' అని నామకరణం చేశాడు.

'శరీఫ్' పార్సి శబ్దం. శరీఫ్ అనగా నోబుల్ మిషన్లు (కీర్తి ధ్యేయాలు) లేదా ఉత్తమ శీల స్వభావం కలిగి ఇతరుల నుండి గౌరవించబడు వ్యక్తి అని అర్థం. పేరుకు తగినట్లు గానే శరీఫ్ రూపుగొన్నారు.

శిశునాళ శరీఫ్‌గారు చిన్నప్పటినుండే ఇస్లాం, వీరశైవ మరియు వైదిక తత్వ సిద్ధాంతాలకు ప్రభావితులైయారు. త్రికాల జ్ఞానియైన గోవింద భట్‌గారు వీరి గురుపు. శిశునాళలోని పిల్లలకొరకు శరీఫ్ స్థానిక చంద్రేశ్వర దేవాలయంలో పాఠశాల ప్రారంభించడం ద్వారా వారిలో విశాలమైన ధార్మిక మనోభావం పెంచడానికి కారణమయ్యారు.

శరీఫ్ సంఘజీవియై శిశునాళ ప్రదేశంలో జరుగుతున్న జాతరలు, ఉత్సవాలు, బయలాట (మైదానాలాట), మోహరం నేపథ్యంగల చరిత్రాత్మక విషయాలను అనుసరించి కథనం జరపడం ద్వారా కథన (వచన) సాహిత్య హరికారుడయ్యాడు.

**సూఫి సన్యాసులు :** సూఫీ సన్యాసులు పర్షియా నుండి భారత దేశంలోని వివిధ భాగాలలో స్థిర పడ్డారు. వారిని **పీర్** (గురువు) అని పిలుస్తారు. **సూఫ్** అను సాదా ఉన్ని బట్టలు ధరిస్తున్నందున ముస్లిం సన్యాసులను సూఫి అని పిలిచారు. ప్రేమ, భక్తితో పరమాత్మను లేదా అల్లాను చేరుటకు సాధ్యమని బోధించారు. అన్ని వర్గాల ప్రజలను

> **కొందరు సూఫీసాధువులు**
> మొయిన్–ఉద్–దీన్ చిషీ, బా బా ఫరీద్, నిజామ్ ఉద్–దీన్ జాలియ మలిక్ మహమద్ మరియు ఖ్వాజా బంద్ నవాజ్ మొదలైనవారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

గౌరవించి జీవించండం అనే అంశాన్ని నొక్కి చెప్పారు. భక్తితో కూడిన ప్రవర్తన నాట్యం మరియు సంగీతం మనలను దేవుడి దగ్గరకు తీసుకొని పోతుంది, అని సూఫీ మతస్థులు భావిస్తారు. వారు ఉర్దూ, హిందీ బాషలలో భక్తి ప్రాముఖ్యతను తెలయ చెయడానికి అనేక కావ్యాలను రచించారు. కుతుబన్ అననతడు ''మృగావతి'' మరియు మాలిక్ మహమ్మద్ జయసే ''పద్మావత్'' అను గ్రంథాలు సూఫి కవి పరంపర ఉత్తమ ఉదాహరణలైనాయి.

భారతదేశ చాలా భాగాలలో హిందూ మరియు ఇస్లాం మతాల మధ్య దూరాన్ని తగ్గించడానికి చాలా మంది సంస్కర్తలు ప్రయత్నించారు.

**భక్తి మార్గపు పరిణామాలు :**

హిందూ ఆచారాల సంస్కరణలు మరియు హిందూ ముస్లింలలో మధుర బాంధవ్యాన్ని కల్పించడం. భక్తి మార్గపు రెండు ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉన్నవి. హిందూ సమాజంలో అనేక లోపాలను భక్త సంస్కర్తలు సరి చేసారు. భారత దేశ ప్రాంతీయ భాషలు వికాసం చెందాయి. వారు దేశ భాషలలో రచించి, వాటి అభివృద్ధికి సహాయ పడ్డారు. ఇది భారతీయ సంస్కృతి వికాసానికి కారణమైనది.

**మీకిది తెలిసుండనీ**

భక్తి మార్గాలలో సన్యాసులు వారు మాట్లాడే భాషలో కీర్తనలను, భజనలను రచించారు. దీనివలన భారతీయ భాషలలో దేశ సాహిత్యం అభివృద్ధి చెందింది. హిందీలో సూర్‌దాసులు ''సుర్ సాగర్'' తులసీదాసులు ''రామ చరిత మానస్''ను రచించారు. మరాఠి భాషలో అభంగాలు అను కీర్తనలతో పాటు ''జ్ఞానశ్వరి' అను కావ్యాన్ని జ్ఞానదేవుడు రచించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూర్తి చేయండి.**

1. భక్తి అంటే దేవుని పై శుద్ధ ________ .
2. రమానందుని శిష్యులలో ప్రసిద్ధ చెందినవారు ________ .
3. కబీరు అనుచరులను ________ అని పిలుస్తారు.
4. శ్రీ చైతన్యుడి ఆధ్యాత్మిక చింతన సంగ్రహణ ________ .
5. 'రామధ్యాన చరిత' గ్రంథ కర్త ________ .

**II. కింది ప్రశ్నలకు మిత్రులలో చర్చించి సమాధాన మివ్వండి.**

6. రాముడు – సీతా పూజను ప్రాచుర్యంలోకి తెచ్చింది ఎవరు? వారి సేవలు ఏమిటి?
7. సిక్కులు ఎవరు? వారి పవిత్ర గ్రంథం ఏది?
8. అస్సాం సాంస్కృతిక మరియు మత చరిత్రలో శ్రీశంకర భగవానుడి పాత్ర ముఖ్యమైనది. ఎలా చెప్పండి.
9. పురందరదాసు భక్తి గురించి ప్రస్తావించిన అంశాలను వివరించండి.
10. భక్తి ఉద్యమం యొక్క పరిణామాలు ఏమిటి?

**III. కార్యాచరణాలు :**

1. భక్తి సంస్కర్తల జీవిత చరిత్రలను తెలుసుకోండి.
2. మీ ఉపాధ్యాయులనుంచి సంస్కర్తల పూర్తి వివరాలను తెలుసుకోండి.

**IV. కార్య యోజనాలు :**

1. భక్తి ఉద్యమ సంస్కర్తలల్లో ఒకరి గురించి విపులంగా ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. విద్యార్థులను గుంపులుగా విభజించి భక్తి మార్గపు ప్రతి సంస్కర్త గురించి ప్రణాళికలు తయారు చేయండి.
3. కనకదాసు, పురందరదాసు కీర్తనలలో ఉన్న విలువలను గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.
4. కనకదాసు, పురందరదాసుల కీర్తనలను అభ్యసించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం - 19

# యూరప్ : మధ్యయుగం మరియు ఆధునిక యుగం

H3V9B5

**ఈ అధ్యాయంలో మనం క్రింది అంశాలను తెలుసుకుంటాము.**

- మధ్యయుగపు బానిసత్వ వ్యవస్థ
- పునరుజ్జీవనం యొక్క కారణాలు మరియు పరిణామాలు.
- భౌగోళిక అన్వేషణ మరియు పరిణామాలు.
- మతం అభివృద్ధి యొక్క కారణాలు మరియు పరిణామాలు.
- పారిశ్రామిక విప్లవం మరియు పరిణామాలు.

NOT TO BE REPUBLISHED ©KTBS

## మధ్యయుగపు యూరప్ :

5వ శతాబ్ధంనుండి 15వ శతాబ్ధంవరకు యూరోప్ యొక్క మధ్యయుగంగా గుర్తించబడింది. అనగా అది రోమన్ సామ్రాజ్య పతనంతో ప్రారంభమై 1453 నాటి కాన్‌స్టాంటినోపల్ పతనంతో ముగిసింది. రోమన్ సామ్రాజ్య పతనానంతరం యూరప్‌లో పుట్టుకొచ్చిన (కనబడ్డ) పద్ధతే 'ఫ్యూడలిజం' లేదా 'భూస్వామి వ్యవస్థ'. ఈ వ్యవస్థ రాజకీయ మరియు ఆర్థిక స్థిరత్వాన్ని ఏర్పరచింది. ఇది నిర్దిష్ట సేవలను కలిగి ఉండేందుకు పుట్టిన వ్యవస్థ. ఇది బలవంతులు మరియు బలహీనుల మధ్య ఒప్పందం. ఎవరికి భూమి కలిగి వున్నదో వారిని యజమాని అంటారు, భూమిని సాగు చేయడానికి తీసుకొన్న అశక్తివంతున్ని కౌలుదారులు అని పిలిచేవారు. మధ్య యుగంలో యూరోప్‌లోని అన్ని వర్గాలలో, సంఘ సంస్థలలో ఈ వ్యవస్థను అనుసరించారు. అయితే ఈ వ్యవస్థలో స్వరూపాలు, విధానాలు ఒకే విధంగా వుండలేదు. ఈ వ్యవస్థ పరిణామం నుండి ఉన్నత ప్రభువర్గాలు పుట్టాయి. ప్రభువర్గ కౌలుదార్లు మరియు ధనవంతుల మధ్య వాద-వివాదాలు ప్రారంభ మయ్యాయి. ఈ వివాదాల నుంచి భూస్వామ్య పద్ధతి ఒప్పందాలు రద్దయ్యాయి.

15 వ శతాబ్దం వరకు ఆనేక ఘటనలు ఈ వ్యవస్థ పతనానికి కారణయయ్యాయి. ఇంగ్లెండ్, ఫ్రాన్స్, స్పేయిన్ దేశాలో పుట్టిన శక్తివంతమైన రాజులవల్ల భూ స్వామ్య వ్యవస్థ విధానం (సౌద) కూలి పోవడానికి కారణమయింది. ప్రాతీయ భాషల అభివృద్ధి, జాతీయ మనోభావన, రాజుల నిరంకుశ పరిపాలన, ఆకాంక్ష, భూస్వామ్య వ్యవస్థ పతనానికి కారణమయినాయి. 16వ శతాబ్ధం నాటికి యూరోప్ కొత్త యుగంలోకి ప్రవేశించింది. ఐరోపా ఆధునిక యుగం ఒక ప్రధాన సంఘటనగా మారింది. తుర్కులు, కాన్‌స్టాంటినోపల్‌ను ఆక్రమించడం మరియు పెరిగిన వాణిజ్య

కార్యకలాపాలు, పునరుజ్జీవనం, భౌగోళిక అన్వేషణ, మత సంస్కరణ ఉద్యమం పారిశ్రామిక విప్లవాల అభివృద్ధికి కారణమయ్యాయి.

**ఆధునిక యూరప్ : పునరుజ్జీవనం (RENAISSANCE)**

పునరుజ్జీవనం అనే పదానికి అర్థం పునర్ జన్మ. ఇది యురోప్‌లో మధ్యయుగం చివరిలో ఏర్పడిన అన్ని భౌద్ధిక మార్పులను ఒక్కటిగా సూచించు పదం అని అనవచ్చు. 14, 15వ శతాబ్దం లో పశ్చిమ యూరోప్‌లో కళ, వాస్తుశిల్పం, మతం, తత్వశాస్త్రం, విజ్ఞానం మరియు రాజకీయ విషయాలు అభివృద్ధి చెందడం గమనించవచ్చు. ఇటలీలో జ్ఞాన పునరుజ్జీవన విప్లవం. మొదట ప్రారంభమైనది. తరువాత యూరోప్‌లోని ఇతర భాగాలకు వ్యాపించింది. అందువలన ఇటలీని **''పునరుజ్జీవపు పుట్టినిల్లు''** అనిపిలుస్తారు.

**పునరుజ్జీవనానికి కారణాలు**

1453 లో కాన్స్టాంటినోపల్ పతనం, భూ స్వామ్య పద్ధతి క్షీణించడం, జర్మనిలోని గుటన్ బర్గ్‌లో ముద్రణ యంత్రం ఆవిష్కరణ, భౌగోళిక అన్వేషణలు ముఖ్యమైనవి. యూరోపియన్ రాజకుమారులు శ్రీమంతులు, వ్యాపారులు మరియు మతాధికారుల చేపోషించబడిద పండితులు, కళాకారులు, శాస్త్రవేత్తలు తత్వవేత్తలు కూడా పునరుజ్జీవననాకి కారణమయ్యారు.

**పునరుజ్జీవనం యొక్క లక్షణాలు:**

1. పునరుజ్జీవన కాలంలో ప్రజల దృష్టి మధ్య యుగం కంటే భిన్నంగావుండేది. ప్రపంచం గురించి, మానవుల గురించి ప్రజల అభిప్రాయంలో మార్పు కలిగింది దీనినే ''మానవతావాదం'' అని పిలిచారు. మానవతావాదులు ఉత్కృష్ట సాహిత్యం అమితమైన ఆసక్తి కలిగి వుండిరి. మానవ జీవనానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యతను ఇచ్చు ప్రయత్నాలు నడిచాయి.

2. పునరుజ్జీవన కాలంలోని రచయితలు రచించిన, ఇంగ్లీష్, ఇటాలియన్, జర్మన్ భాషలలోని సాహిత్యం చాలా ప్రఖ్యాతి గాంచినవి.

3. ఆర్థిక, సామాజిక, జీవనంలో మార్పులు కలిగాయి. వ్యవసాయ జీవనం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాలకు స్థానాన్ని కల్గించింది. సామాజిక సంబంధాలలో మౌళికంగా మార్పులను కలిగించాయి.

4. పునరుజ్జీవన ముఖ్య లక్షణం ఏమటంటే ప్రజలు ప్రసిద్ధమైన సంస్కృతిని పొందుటలోఆసక్తి చూపడం, ఏది శ్రేష్టం అనిపించుకుంటుందో దానినే అనుకరించు ప్రవృత్తి పెంపొందించుకోవడం. దీనినే ''శ్రేషానుకరణం'' అని అంటారు.

5. గ్రీక్ మరియు రోమన్ విద్వాంసులు ఇటలికి వచ్చి స్థిరపడడం.

@KTBS NOT TO BE REPUBLISHED

## పునరుజ్జీవన సాహిత్యం

ఇటలీ అనేక సాహితీ వేత్తల పుట్టినిల్లుగా ఉండేది. ఫ్రాన్స్, ఇంగ్లాండు, జర్మనీ, స్పెయిన్ దేశాలు కూడా అనేక సాహిత్యాల సుధను ప్రోత్సాహించాయి. ఈ కాలపు సాహిత్యం ధర్మం నుంచి లౌకిక విషయాల వైపుకు మరలింది. మానవుని దేహం మొదలైన విషయాలను గురించి రచించారు. ల్యాటిన్ భాషకు బదులు యూరోపియనుల ప్రాదేశిక భాషలు ఆచరణలోనికి వచ్చాయి.

## పెట్రార్క్ (1304–1374)

పెట్రార్క్‌ను ''పునరుజ్జీవన పితామహుడు'' అని పిలుస్తారు. ఇతను సుమారు 200 ల్యాటిన్, గ్రీకు భాషలలో రచించిన హస్తప్రతులను సంగ్రహించారు. ''ఆఫ్రికా'' ఇతని ప్రసిద్ధ కావ్యం. ఇది ల్యాటిన్ భాషలో కలదు. అనేక గీతాలు, సానెట్‌ల రచనల్లో వారు ప్రఖ్యాతి చెందారు. మానవుడు భూలోకాలలో కనిపించు సుఖ దుఃఖాల దీర్ఘ చింతనను పెట్రార్క్ కవితలలో చూడవచ్చు.


పెట్రార్క్

బొక్కాచియా ఇటాలియన్ భాషలో రచించిన నూరు కథల సంగ్రహణమే ''డెకామెరాన్'', గ్రంథం డాంటే రచించిన ప్రసిద్ధ కృతి ''డివైన్ కామిడి'' ఇంగ్లండు ఛాసర్ రచించిన ''క్యాంటెర్ బరిటేల్స్'' స్పెయిన్ సర్వాంటిస్ రాసిన 'డాన్ కీ హౌటి' ఇంగ్లాండుకు చెందిన థామస్‌మోర్ రచించిన ''యుటోపియా''ల ప్రసిద్ధి కావ్యాలు. ఇదే విధంగా ఇంగ్లాండుకు చెందిన విలియమ్స్ షేక్స్‌పియర్ ఒక గొప్ప కవి నాటక రచయిత. అతను ప్రసిద్ధ దుఃఖ, సుఖాంత్యాల సాహిత్యాల రచించారు. లండన్‌లో స్థాపించిన సైంట్ పాల్ పాఠశాల నూతన జ్ఞాన అధ్యయనానికి కేటాయించ బడింది.

## పునరుజ్జీవనంలో కళలు (వాస్తుశిల్ప, శిల్పకళలు)

ఈ కాలంలో కళలు అత్యంత సరళంగానూ, స్వాభావికంగానూ ఉండేవి. పౌరాణిక వ్యక్తులు, దేవపుత్రుడు ఏసుక్రీస్తు, వారి శిష్యుల చిత్రాలను మానవ సహజ భావనలతో కూడిని శిల్ప చిత్రాలుగా కళాకారులు చిత్రించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

స16 వ శతాబ్దంలో ఇటలీలో అనేక కళాకారులు వుండిరి. మైఖతేంజత, రాఫెల్, కళాకారులు వుండిరి. మైఖేల్ ఆంజెలో, రాఫ్ఎల్, లియొనార్డ్-డ-విన్సి, టిటియాన్ అను ప్రముఖ కళారారులు వుండిరి. మైఖేత్ ఆంజెలో యొక్క "ఆ్యడం మరియు ఆఖరి తీర్మానం", లియోనార్డ్-డ-విన్సి యొక్క "లాస్ట్‌సప్పర్" మరియు "మొనాలిసా" రాఫెల్ యొక్క "సిస్టైన్ మడోన్న" టిటియాన్ యొక్క "అసంప్శన్ ఆఫ్ ది వర్జిన్" అనునవి ముఖ్యమైన వర్ణచిత్రాలు.


పునరుజ్జీవన కాలపు చిత్రం

## పునరుజ్జీవన కాలంలో విజ్ఞానం (ఆధునిక విజ్ఞాన పుట్టుక)

పునరుజ్జీవన కాలంనుండి ఆధునిక విజ్ఞానం ప్రారంభమయింది. విజ్ఞానం, మతము మూఢ నమ్మకాలను తోసి వుంచి కొత్త పరిశోధనలకు నాందిపలికింది. మానవుని గురించి తెలుసుకొను జ్ఞానపు అన్వేషణ ఈ కాలంలో నూతన ఆవిర్భవానికి నాంది పలికింది. మధ్యకాలం లో ప్రజలు దేనిని ప్రశ్నించకుండా అన్నింటిని ఒప్పుకున్నారు. అవశ్యకత మరియు ప్రశ్నించుట పెరిగే కొద్ది వైజ్ఞానిక పరిశోధనలు కూడా పెరిగాయి. ఫ్రాన్సిస్ బేకెన్, పురాతన వైజ్ఞానిక నిర్ణయాలు, వృత్తిపర విజ్ఞానాన్ని ఏ మాత్రమూ తెలుపవు అని ప్రతిపాదించారు. డెకార్తె సంశయవాదాన్ని ప్రోత్సహిస్తూ, దేన్నైనా విశ్వసించేముందు విభిన్న కోణాల్లో ప్రశ్నించి ఆమోదించడం ప్రతిపాదించారు. పోలెండుకు చెందిన కోపర్నికస్, గ్రీస్‌కు చెందిన టాలెమియా భూకేంద్ర వాదాన్ని అబద్ధమని చూపించి, సౌరకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

©KTBS NOT TO BE REPUBLISHED

### కెప్లర్

కెప్లర్ ఒక జర్మన్ విజ్ఞాని. గ్రహాలు సూర్యునెచుట్టా అండాకారంలో తిరుగుతాయని తెలియ చేశారు.


కెప్లర్

### గెలిలియో

గెలిలియో టెలిస్కోపును కనుగొన్నాడు. కోపర్నికస్ ఆలోచనలకు మద్దతు ఇచ్చారు. చర్చి ఒత్తిడికి తలొగ్గి తన వ్యాఖ్యానాన్ని వాపసు తీసుకున్నాడు.


గెలిలియో

న్యూటన్


న్యూటన్

న్యూటన్ గురుత్వాకర్షణకు నియమాలను కనిపెట్టాడు. అదే విధంగా అంతరిక్షంలో అన్ని గ్రహాలు గురుత్వాకర్షణకు లోబడి వున్నాయని తెలిపారు.

రసాయన శాస్త్రం, వైద్యశాస్త్రం, దేహరచనా శాస్త్రం గురించి ఎక్కువ ఆసక్తిని చూపించారు. ఆండ్యూవసాలియస్ శరీర శస్త్ర చికిత్సను చేసి మాంస కండరాలు, మెదడు, జీర్ణాశయం, జ్ఞానేంద్రియాలు బాగు చేయవచ్చన్న విషయాలను గురించి దేహరచనశాస్త్రం పై ఒక వైజ్ఞానిక గ్రంథాన్ని రచించారు.

**పునరుజ్జీవన పరిణామాలు :**

పునరుజ్జీవన కాలంలో ప్రపంచం గురించి వైజ్ఞానిక దృష్టి పెరిగింది. ఖగోళ అంశాల చలనాల గురించి జ్ఞానం విస్తరించ బడింది. సముద్ర మార్గాలు ఉపయోగించుకొని. భూమి యొక్క అన్వేషణలు చేయగలిగారు. వైజ్ఞానిక అన్వేషణలు, సాంకేతిక పరిజ్ఞాన పురోగతి వల్ల పారిశ్రామిక విప్లవం వాస్తావానికి రూపుదిద్దుకొన్నది. అంధ నమ్మకాలను ఖండించారు. కొత్త ఆలోచనలను ప్రోత్సాహించారు. కొత్త దృష్టి వచ్చినందువలన క్యాథలిక్ చర్చుల్లో మరియు మత సంస్కరణ ఉద్యయంలో మార్పుకు దారి తీసింది.

**భౌగోళిక అన్వేషణలు:** 16వ శతాబ్దాన్ని ''భౌగోళిక అన్వేషణల యుగం'' అని పిలుస్తారు. మధ్య యుగంలో చివరివరకు యూరోపియనులకు భౌగోళిక జ్ఞానం అంతగా లేదు. ఆ తరువాత జరిగిన మార్పులలో యూరోపియనులు ప్రపంచంలోని అనేక ప్రదేశాలకు సముద్ర మార్గాన్ని కనుగొన్నారు. కొత్త ఖండాలయిన ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియాలు వీరివల్ల ప్రపంచానికి తెలిశాయి.

**మీకిది తెలిసుండనీ**

అమెరిగో వాస్పుసి అనునతడు అమెజాన్ నది ముఖం శోధించి ఇదొక కొత్త ఖండం అని చూపించాడు. అందువలన దానికి అమెరికా అనే పేరు వచ్చింది.

©KTBS NOT TO BE REPUBLISHED

|  |  |
|---|---|
| **దిక్సూచి**<br>నావికులు చేరవలసిన ప్రదేశ దూరాన్ని మరియు చేరుకొనే దారిని మార్గాలను తెలుసుకొనడానికి ఉపయోగించు సాధనం | **ఆస్ట్రోలోబ్**<br>భూమినుండి సూర్యుడు, గ్రహాలు మరియు నక్షత్రాలు ఉన్న దూరం కాలాన్ని తెలియచేయు సాధనం |

**భౌగోళిక అన్వేషణకు కారణమైన అంశాలు :**

1. టర్కీవారు 1453లో కాన్స్టాంటినోపుల్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు తూర్పు మరియు పశ్చిమ వ్యాపార మార్గాలు తెరుచుకున్నాయి. ఫలితంగా, భారతదేశం నుండి దిగుమతి చేసుకొను మసాలా దినుసుల అధిక లాభం టర్కీవారి పాలయింది. దీనివలన యూరోపియన్లు భారత దేశానికి కొత్త సముద్ర మార్గాన్ని కనుగొన వలసి వచ్చింది.




ప్రపంచ భూపటం (కొత్త సముద్ర మార్గం)

©KTBS NOT TO BE REPUBLISHED

2. స్పెయిన్, పోర్చుగల్ దేశాలు, సముద్ర వ్యాపారంలో అరబ్బులకు విరుద్ధంగా పోరాడటానికి ఆసక్తి కలిగి వుండేవి.

3. కొత్త దేశాల అన్వేషణవల్ల అక్కడ క్రైస్తవ మతాన్ని ప్రచారం చేసే అవకాశం వారకిదక్కింది.

4. తూర్పు దేశాలవైపుకు సముద్రము నౌకాయాన సాహసంపై యూరోపియనులలో కుతూహలం మొదలవ్వడం.

5. నావికుల దిక్సూచి, అస్ట్రోలోబ్ పరికరాలు, నావికులకు సముద్రంలో ప్రయాణించడానికి సహాయకారిగా ఉండడం. దిక్సూచి, భూపటాలు నావికులకు సులభంగా లభించడం.

6. యూరోపియనులు లాభం పొందడానికి చైనాదేశం అనుకూలమైనదని భావించడం.

**భౌగోళిక పరిశోధనలు**

మధ్యయుగం తరువాత భౌగోళిక పరిశోధనలు చేసిన ముఖ్య దేశాలు పోర్చుగల్, స్పెయిన్. నావికుడైన హెన్రిచే పంపింబబడిన నావికులు దీర్ఘకాలం ప్రయాణించి ఆఫ్రికా ఖండం యొక్క పశ్చిమ తీర ప్రాంతాన్ని మరియు దక్షిణం భాగాన్ని అన్వేషించారు. బార్థలోమియా డయాస్ అను నావికుడు ఆఫ్రికా దక్షిణ భాగాన్ని చేరి దానికి కేప్ ఆఫ్ గుడ్‌హోప్ అని పిలిచాడు. 1498లో వాస్కోడిగామా ఆఫ్రికాలోని కేప్ ఆఫ్ గుడ్‌హోప్‌ను చుట్టి హిందూ మహా సముద్రాన్ని దాటి. భారత దేశంలోని క్యాలికట్‌ను చేరాడు. సముద్ర మార్గం ద్వారా భారత దేశాన్ని చేరాలన్న యూరోపియనుల కల నిజమయింది.

జెనోవ నగర నావికుడు క్రిస్టోఫర్ కొలంబస్ స్పెయిన్ రాజు సహాయంతో 1492లో అట్లాంటిక్ సాగరాన్ని దాటి వెస్ట్ ఇండీస్ రేబియన్ ద్వీపాలకు చెందిన బహామ ద్వీపాన్ని చేరాడు.

పోర్చుగీసు దేశస్తుడైయిన కబ్రాల్ 1500 లో బ్రెజిల్ చేరుకున్నాడు. బల్బోవా, పనామా జలసంధి దగ్గర పర్వతాన్ని ఎక్కి పశ్చిమ వైపు విశాల మహాసముద్రాన్ని చూసాడు. అదే పెసిఫిక్ మహాసముద్రం అని కనుగొన్నాడు మరొక పోర్చుగీసు నావికుడు ఫర్డినాండ్ మెగల్లన్ కేప్ భూ భాగాన్ని చుట్టి వచ్చిన మొదటివాడు. సుమారు 5 నెలలు ప్రయాణించి 1520లో దక్షిణ అమెరికాను చేరాడు. అక్కడ నుండి హిందూ మహాసముద్రాన్ని ఫిలిపైన్స్ మూలంగా చేరాడు. ఒక పడవ ఇప్పటి ఇండోనేషియా ద్వీపాల మధ్యనుంచి ప్రయాణించి భూ ప్రదక్షిణ చేసి కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం ద్వారా స్పెయిన్‌ను చేరుకున్నాడు.

NOT TO BE REPUBLISHED @KTBS

**భౌగోళిక పరిశోధనల పరిణామాలు :**

1. కొత్తగా అన్వేషించిన ప్రాంతాలలో కాలనీలు నిర్మించడానికి మరియు సామ్రాజ్య స్థాపక కోసం యూరోపియన్ దేశాల మధ్య పోటీ ప్రారంభమైంది. అమెరికా, ఆఫ్రికా మరియు ఆసియా దేశాలతో వాణిజ్యం కోసం పోటీ తీవ్రమైనది. ఇదివారు స్వాధీనం చేసుకున్న దేశాలపై వాణిజ్య ఏకాధిపత్యాన్ని పొందడానికి సహాయంచేసింది.
2. కొత్తగా అన్వేషించిన ప్రాంతాల యొక్క ముడి పదార్థాల కారణంగా యూరోపియన్ కంపెనీలు ధనవంతులుగా మారాయి.
3. ఐరోపా దేశాలలో పెట్టుబడిదారీ విధానం పెరిగింది మరియు పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది.
4. క్రైస్తవ మత ప్రచారకులు ప్రపంచంలోని అన్ని దేశాలకు వెళ్ళి మత ప్రచారాన్ని ప్రారంభించారు.
5. కొత్తగా అన్వేషించిన స్థావరాలలో  సామ్రాజ్యం విస్తరించడానికి ఏర్పడిన పోటీ, దేశీయ విదేశీయుల మధ్య మనస్పర్ధలకు కారణమైంది.
6. ఉత్తర అమెరికా ఆర్థికాభివృద్ధికి ఆఫ్రికాకు చెందిన బానిసలను ఉపయోగించడం ప్రారంభించినందున బానిసల వ్యాపారం ఉనికిలోనికి వచ్చింది.

**మత సంస్కరణలు :**

16వ శతాబ్దంలో యూరప్‌లో క్యాథొలిక్ చర్చి అధికారం మరియు గుత్తాదిపత్యాన్ని ప్రశ్నిస్తూ జరిగిన ఉద్యమవే  మత సంస్కరణలను కారణమైంది. ఈ ఉద్యమాన్ని మార్టిన్ లూథర్ జర్మనీలో ప్రారంభించాడు.

**మత సంస్కరణోద్యమానికి కారణాలు :**

1. క్రైస్తవ సన్యాసులు మరియు పోప్‌ల విలాసవంతమైన జీవితం మరియు రాజకీయ ఆసక్తి.
2. పాపక్షమా పత్రాల పేరుతో చర్చినుండి అవినీతి.
3. రాజభవనం మరియు చర్చి మధ్య అధికారం కొరకు మనస్పర్థలు
4. వైజ్ఞానిక దృష్టికోణపు పుట్టుట.
5. బైబిల్‌ను మూల హిబ్రూ భాషనుండి ఇతర భాషలకు అనువాదం చేయడాన్ని చర్చి వ్యతిరేకించింది.
6. నూతన జాతీయ ప్రభుత్వాల పుట్టుక మరియు మతాభిమానం కంటే దేశాభిమానం పెద్దది అని అవగాహనం.

@KTBS NOT TO BE REPUBLISHED

## మార్టిన్ లూథర్ (1483-1546)



మార్టిన్ లూథర్

మార్టిన్ లూథర్ ప్రారంభించిన మత ఉద్యమానికి **''మత సంస్కరణ''** అని పేరు వచ్చింది. మార్టిన్ లూథర్, క్యాథలిక్ చర్చి వారి బోధనని తిరస్కరించారు. 1517లో చర్చ్ పాపక్షయం పత్రాలను అమ్మడం వల్ల చర్చిని వీరు వ్యతిరేకించారు. ప్రజలు చేసిన పాపాలకు శిక్షను తగ్గించు అధికారం పోపులకు దేవుని నుంచి లభించినదని క్యాథలిక్ చర్చి చూపించేది. మత ప్రచారకులు చేసిన మంచి పనులకు బదులగా ఈ అధికారం పోపులకు భగవంతునిచే లభించింది. అని క్యాథలిక్ చర్చివారి అభిప్రాయంగా ఉండేది. ఈ విధంగా పాపక్షయం పొందడానికి వ్యక్తులు తనంతట తానుగా మంచి పనులు చేయాలిసిన సందర్భంలో చాలాసార్లు మంచి పనులు చేయడానికి బదులుగా, చెడ్డపనులు చేసిన వ్యక్తులు చర్చులకు డబ్బులు చెల్లించి పాపక్షయ పత్రాలను పోపులనుండి చాలా సులభంగా పొందేవారు. ఈ విధానాన్ని మార్టిన్ లూథర్ కఠినంగా వెరోధించారు. ఈ విధంగా మార్టిన్ లూథర్‌ను అనుసరించిన అనుచరులకు ప్రొటెస్టెంట్‌లు అనే పేరు వచ్చింది. జర్మన్ జనాభాలో సుమారు అర్ధం వరకు ప్రజలు ప్రొటెస్టెంట్‌లుగా మారారు.

మత సంస్కరణ యూరోప్‌లో కొత్తమార్గాన్ని అనుసరించింది. మతం యొక్క పరిస్థితి చాలా బలహీన మయ్యెను. యూరోప్‌లోని ప్రజలందరు మత నమ్మకాలకొరకు ప్రాణం అర్పించారు. వీరందరని జైలులో బంధించ బడ్డారు లేదా ఆస్తులను కోల్పోయారు. రోమన్ క్యాథలిక్‌లు తమ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ప్రొటెస్టెంట్‌లకు కష్టాలను కల్పించ సాగారు. దీనికి ప్రతీకారగా ప్రభుత్వ మద్దతు దొరికిన చోట ప్రొటెస్టెంట్‌లు క్యాథలిక్ వారికి కష్టాలను ఇస్తుం డేవాళ్ళు. క్యాథలక్, ప్రొటెస్టెంట్‌ల ద్వేషం, పోరాటాల ఫలంగా ముప్పై సంవత్సరాల యుద్ధం జరిగింది.

**మత సంస్కరణల పరిణామాలు:**

1. మత సంస్కరణ పరిణామంగా క్రైస్తవ మత ఐక్యత దెబ్బ తీసింది. క్రైస్తవ మతం ముఖ్యం గా మూడు శాఖలుగా విభజించబడింది. అవి ఏవనగా క్యాథలిక్ చర్చి, ఆర్థోడాక్స్ చర్చి మరియు ప్రొటెస్టెంట్ చర్చి.
2. యురోప్‌లోని అనేక దేశాల రాజులు పోపు అధికారంనుంచి స్వాతంత్ర్యాన్ని పొందారు.
3. మత సంస్కరణలు జాతీయోద్యమానికి దారి తీసింది.

@KTRS NOT TO BE REPUBLISHED

4. తమ అధీనంలోనికి తీసుకొన్న చర్చి ఆస్తిని జప్తు చేసి ఆర్థికాభివృద్ధి కోసం వినియోగించారు.

5. దేశీయ భావనలు మరింత బలపడ్డాయి. యురోప్ రాజులు మత సహనాన్ని అలవరచుకొన్నారు.

6. ఈ ఉద్యమం వలన సాహిత్యం కూడా అభివృద్ధి చెందింది. ప్రాంతీయ భాషలు యూరోప్, ఆసియా ప్రజల మనస్సు పై ప్రభావాన్ని చూపాయి.

7. క్యాథొలిక్ చర్చి అంతర్గతంగా సంస్కరణలు చెందింది. దీనినే ''ప్రతి సంస్కరణ'' అంటారు.

**ప్రతి సంస్కరణోద్యమం:**

ప్రొటెస్టెంట్‌ల మార్గం చురుకుగా ప్రభావాన్ని చూపాయి. అన్ని వైపుల వ్యాపించడం ప్రారంభమైంది. దీనివలన క్యాథలిక్కులు మేలుకొన్నారు. తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి సంస్కరణలు అవసరమని తెలుసుకున్నారు ప్రొటెస్టెంట్ వాదం ప్రజల దృష్టిలో అత్యంత ప్రభావాన్ని చూపింది. ఈ ఘటన చర్చి, ఉనికికి అస్తిత్వానికి పెద్ద నష్టాన్ని కలిగించింది. చర్చిల రక్షణకు వెంటనే ఏదైనా చేయవలసి వచ్చింది. ఇటువంటి పరిస్థితి ప్రతి సంస్కరణోద్యమానికి జన్మనిచ్చింది. ప్రొటెస్టెంట్‌ల అభివృద్ధిని అడ్డుకొని రోమన్ చర్చిలకు అయిన నష్టాన్ని సాధ్యమైనంత వరకు సరిచేయాలన్నదే ఈ ఉద్యమ ఉద్దేశ్యంగా వుండేది. అందువలన చర్చిలలో అంతర్గత మార్పులను చేసి కొన్ని సమస్యలకు అరికట్టు ప్రయత్నం జరిగింది. అదికార దురుపయోగాన్ని అడ్డుకొనడమైంది. చర్చిల పరిపాలన విధానాన్ని సరిచేయడమైనది.

ఈ ప్రతి సంస్కరణోధ్యమ నాయకుడు స్పానిష్ శ్రీమంతుడు అయిన ఇగ్నేషియస్ లయోలా, ఇతడు 1540లో జీసస్ సొసైటీని ప్రారంభించారు. ఇతని ముఖ్య గురి రోమన్ క్యాథలిక్ చర్చికి తన అధికారాన్ని, గతించిన దాని వైభవాన్ని పునః స్థాపించడంగా వుండేది. ఈ సంఘం అనుచరులకు తర్ఫీదును ఇచ్చి, సమాజ సేవకు తమ జీవితాలను అర్పించడమేవారి ఉద్దేశంగా ఉండేది.

చర్చి నియమాలను ఉల్లంఘుంచే వారి పై విచారణ జరపి శిక్షించుటను ''ఇంక్విజిషన్'' అను మత విచారణా పద్ధతిని అమలు చేశారు. 1542 నుంచి ఇది అమలులోనికి వచ్చింది. అంతేకాకుండా ఇది క్యాథలిక్కులు ప్రొటెస్టెంట్ మతాన్ని స్వీకరించడాన్ని అరికట్టింది.

## పారిశ్రామిక విప్లవం

యూరప్‌లో 18వ శతాబ్దంలో యంత్రాధారిత పరిశ్రమలు పెరిగి ఉత్పాదనా ప్రమాణంలో విస్తారమైన పెరుగుదల ఏర్పడింది. దానిని 'పారిశ్రామిక విప్లవం' అంటారు. అది మొట్టమొదట ఇంగ్లాండులో ప్రారంభమయింది.

NOT TO BE REPUBLISHED ©TBS

పారిశ్రామిక విప్లవానికి కారణాలు :

1. పునరుజ్జీవన ప్రభావం వలన ఇంగ్లాండులో వైజ్ఞానిక ఆవిష్కరణలుగా పారిశ్రామిక విప్లవానికి కారణమైంది.

2. భౌగోళిక అన్వేషణలవలన యూరప్‌కు చెందిన బలమైన దేశాలు తమ వలస స్థావరాల (కాలోనీలు) నుండి పొందిన అధిక లాభాలను పరిశ్రమలలో పెట్టుబడుల విప్లవానికి కారణమయ్యారు.

3. యూరప్‌లో జనాభా మరియు వినియోగ అభిరుచులు పెరిగేకొద్దీ అవసరమైన వస్తువుల డిమ్యాండ్ పెరిగి వైజ్ఞానిక పరిశోధనలు అనివార్యమయ్యాయి.

4. ఇంగ్లాండులోగల రాజకీయ స్థిరత్వం ఉత్తమ జలమార్గాల సంపర్కం, సహజ వనరులు పారిశ్రామిక విప్లవానికి కారణమైయాయి.

5. మూళధనం పెట్టుబడిలో పెరుగుదల

6. ఇంగ్లాండులోగల రాజకీయ స్థిరత్వం

1760 కు పూర్వం ఇంగ్లాండు ప్రాథమికంగా వ్యవసాయ దేశంగా ఉండినా కూడా ఉన్నిబట్టలు, ప్రత్తితో తయారైన వస్త్రాల పరిశ్రమలుబాగా అభివృద్ధి చెంది ఉండినవి వ్యాపారం అభివృద్ధి చెందడం వలన వస్తువులకు గిరాకి ఎక్కువయింది అయితే గిరాకికి తగిన విధంగా ఉత్పాదన జరగలేదు. నైపుణ్యంగల చేతిపని వారికి ముడిపదార్థాలపై ఎక్కువ పెట్టుబడి పెట్టి ఉత్పాదనా విధానాన్ని త్వరితగతిలో అభివృద్ధిని సాధించడం సాధ్యంకాలేదు. అందువలన కొంతమంది శ్రీమంతులు ఈ చేతిపనివారిని కూలీలుగా నియమించుకొని వారికి ముడి పదార్థాలను ఇచ్చి, వారు "పరిశ్రమలు అనే పెద్ద భవనాలలో" పని చేయునట్లు చేశారు. ఇది కర్మాగార పద్ధతి స్థాపనకు నాంది అయింది. ఈ పరిశ్రమల యజమానులు కర్మాగారాలలో తయారైన వస్తువులను అమ్మి, అదిక లాభాన్ని గడించినమా చేతి పనివారు, ఇతర కార్మికులు పేదవారిగావే మిగిలిపోయారు.



స్పిన్నింగ్‌జెన్నీ అను యంత్రం

1760 నుండి 1830 కాలంలో ఇంగ్లాండులో బట్టలు తయారు చేయు పరిశ్రమలలో గొప్ప మార్పులు సంభవించాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

**మీకివి తెలిసుండనీ :**

1764 లో జేమ్స్ హార్‌గ్రీవ్స్ అనునతడు స్పిన్నింగ్ జెన్ని అను నూలు యంత్రాన్ని కనుగొన్నాడు. కొన్ని సంవత్సరాల తరువాత రిచర్డ్ ఆర్క్‌రైట్ అనునతడు స్పిన్నింగ్ జెన్నీని అభివృద్ధి చేశాడు. 1769 లో నీటి చక్రాన్ని కని పెట్టాడు.

1779లో స్యామ్యూల్ క్రాంప్టన్ అనునతడు "మ్యూల్" అను యంత్రాన్ని కనుగొన్నాడు. జాన్‌కే అనునతడు ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు జరుగు కాండెను కనుగొన్నాడు. దీనివలన ఎక్కువ బట్టలను తక్కువ సమయంలో ఉత్పాదించుటకు సాధ్యమయింది.

1793లో ఎలి విట్నీ అనునతడు కాటన్ జిన్ అను యంత్రాన్ని కనుగొన్నాడు. ఈ యంత్రాలను కనుగొనుట వలన నూలు తీయుట, నేయుట, పత్తినుంచి గింజలను వేరుపరచటయే కాకుండా త్వరితగతిలో వస్త్రాల ఉత్పాదనకు కారణమయ్యాయి.

ఆవిరి యంత్రాన్ని కనుగొనడం పారిశ్రామిక విప్లవంలో మరొక మైలురాయి అయింది. 1705లో థామస్ మ్యాల్కోమస్ ఒక ఆవిరి యంత్రాన్ని కనుగొన్నారు. 1774లో జేమ్స్‌వాట్ అనువతడు ఈ ఆవిరి యంత్రాన్ని అభివృద్ధి చేశాడు. 1801లో రిచర్డ్ ట్రెవెథిక్ అనునతడు వ్యాట్ ఆవిరి యంత్రాన్ని రైలు బండికి జతపరచి నడుచునట్లు చేశాడు. తరువాత కమ్మిలపై చలించు ఆవిరి ఇంజిన్‌ను కనుగొన్నారు. జార్జ్ స్టీవెన్‌సన్ అనునతడు 1815లో గూడ్సు బండిని కనుగొన్నారు. ఇంగ్లాండుకు చెందిన స్టాక్‌టన్, డార్లింగ్‌టన్ పట్టణాల మధ్య ప్రయాణికులను చేరవేయు ఒక రైలును, లివర్‌పూల్, మ్యాంచెస్టరల మధ్య పారిశ్రామిక ఉత్పాదనలను రవాణా చేయు మరొక రైలును తయారు చేయడమైనది.

1801లో విలియం సిమింగ్టన్ అను అమెరికా దేశస్థుడు వాట్స్‌న్ అను ఇంజనును ఒక పడవకు జోడించి అది నడచునట్లు చేశాడు. రాబర్ట్‌ఫుల్టన్ అను మరొక అమెరిక దేశస్థుడు మరొక ఆవిరి పడవను కనుగొన్నారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**చర్చించండి**

నేటి ఆర్థికాభివృద్ధికి ఆనాటి "పారిశ్రామీక విప్ల వానికి" గల అనుబంధం ఏమి? చర్చించండి.

**పరిణామాలు :** పరిశ్రమలలో అనేక మార్పులు కలిగి యంత్రాల కోసం ఆవశ్యకత ఎక్కువయింది. పారిశ్రామిక విప్లవం వలన ఆర్థిక, సామాజిక రంగాలలో అనేక మార్పులు కలిగాయి. కొత్త పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఉత్పాదన ఖర్చు తక్కువయి జీవనానికి అవసరమైన వస్తువులు తక్కువ ధరకు లభించాయి. గృహపరిశ్రమలు భారీ పరిశ్రమలతో పోటీ పడలేక నశించాయి. ధనవంతులు శ్రీమంతులయ్యారు. పేదవారు పేదవారిగానే ఉండిపోయారు. పల్లెలనుంచి పట్టణాలకు వలస రావలసిన పరిస్థితి ఏర్పడింది. సమాజంలో పెట్టుబడిదార్ల వర్గం ఒకటి ప్రారంభమయింది.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. పునరుజ్జీవనం అనగా ________ .
2. పునరుజ్జీవన పితామహుడు అని ________ ను పిలుస్తారు.
3. మార్టిన్ లూథర్ అనుచరులు ________ .
4. ప్రతి సంస్కరణోద్యమ నాయకులు ________ .
5. పారిశ్రామిక విప్లవం మొట్టమొదట ________ లో ప్రారంభమయింది.

**II. క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానమివ్వండి.**

6. మత సంస్కరణల పరిణామాలు ఏవి?
7. భౌగోళిక అన్వేషణలకు కారణమయిన అంశాలను రాయండి.
8. లియోనార్డో – డావిన్సి ముఖ్యమైన రంగుల చిత్రాలు ఏవి?
9. పునరుజ్జీవన కాలంలో సాహిత్యాభివృద్ధిని ఉదాహరణలతో వివరించండి.
10. పారిశ్రామిక విప్లవం పరిణామాలను తెల్పండి.

**III. కృత్యాలు :**

1. పునరుజ్జీవన కాలంలోని శాస్త్రవేత్తల గురించి మీ ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.
2. పారిశ్రామిక విప్లవంలో కనిపెట్టిన యంత్రాల చిత్రాలను సంగ్రహించండి.

**IV. కార్యాచరణాలు :**

1. పునరుజ్జీవన కాలంలోని కళాకారులు వారి రచనలను సంగ్రహించి, ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. పునరుజ్జీవ కాలపు శాస్త్రవేత్తలు, వారి పరిశోధనలను పట్టీ చేయండి.
3. మీ పాఠశాల సమాజ విజ్ఞానం ఉపాధ్యాయునిలో చర్చించి వివిధ కళాకారుల జీవన చరిత్రను సంగ్రహించండి.
4. యూరోప్‌లోని శాస్త్రవేత్తల కన్నా ముందు గల భారత శాస్త్రవేత్తల పేర్లను వారి పరిశోధనలను పట్టీని చేయండి.

* * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 20

# విప్లవాలు మరియు జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం

Q6J2T2

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటారు.**
- జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం, అభివృద్ధి.
- అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు పరిణామాలు.
- ఫ్రెంచి విప్లవానికి కారణాలు.
- ఇటలీ మరియు జర్మనీ ఏకీకరణం.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆధునిక యుగం ప్రారంభాన్ని సూచించు అతి ముఖ్యమైన అంశం ఏదనగా జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం రాజకీయ నిర్వీర్యం. సామాన్యంగా 15, 16, 17వ శతాబ్దంలో రాజ్యాల ఏర్పాటుకు హేతుబద్ధమైవ ఆధారాలు లేవు అవి ఏకచక్రాధిపత్యానుండి నగర రాజ్యాల వరకు భిన్నత్వాన్ని కలిగి వుండేవి. ఈ రాజ్యాలలో నివసించుచున్న ప్రజలు ఒకే జాతికి చెందిన వారు లేరు. వారు వేర్వేరు జాతీయతను పొందివుండిరి. వేర్వేరు భాషలను మాట్లాడు చుండిరి. వివిధ సంస్కృతులను కలిగివుండిరి.

భూస్వామ్య పద్ధతి పతనంతో వలస జమీందారుల రాజకీయ శక్తి కూడ తగ్గింది. దీనివలన యూరోపియనుల అనేక రాజులు వలస జమీందారులపై ఆధార పడటాన్ని తగ్గించడానికి అన్ని అధికారాలను తమ ఆధీనంలో వుంచుకున్నారు. అనేక రాజులు దైవదత్తాధికారం (Divine Right) అని భావించి, వారు ప్రజలకు సమాధానం ఇవ్వ వలసిన అవసరం లేదని భావించారు.

మధ్యమ వర్గం తమ హితదృష్టితో రాజులకు మద్దతునిచ్చారు. జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావానికి అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించారు. చాల తీవ్రమైన జాతీయ భావన లేదా దేశ ప్రేమ తనదే అయిన మంచి, చెడ్డ పరిణామాలను కలిగివుండేది. ఈ దేశాలు భూస్వామ్య వ్యవస్థ కాలంలోని నిరంకుశ అధికారాన్ని అంత్యం చేసింది. అవి ఒకే సంస్కృతిని కలిగిన ప్రజలు ఒక పరిపాలన క్రింది ఉండేటట్లు ఉత్తేజింపు జేశాయి.

దేశ–దేశాల మధ్య ఘర్షణ మరియు పైపోటి ప్రారంభమయింది. అమెరికా, ఆసియా ఖండాలలో వ్యాపారం, కాలనీ ఆక్రమణ కోసం ఘర్షణ, యుద్ధాలకు అవకాశాన్ని కల్పించింది.

## అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం :

అమెరికా ఖండాలన్ని కనుగొన్న తరువాత యూరోప్‌లోని అనేక దేశాలు అక్కడ వలస స్థావరాలను స్థాపించడం ప్రారంభించాయి. ఉత్తర అమెరికాలో వలస కాలనీలు స్థాపించిన దేశాలలో ఫ్రాన్సు, స్పెయిన్, హాలెండ్, ఇంగ్లాండ్ ముఖ్యమైనవి. ఉత్తర అమెరికాలోని అట్లాంటిక్ తీరం పొడవునా ఇంగ్లాండు 13 కాలనీలను స్థాపించింది. ఇవి ''నూతన ఇంగ్లీషు కాలనీ స్థావరాలు'' అని పిలువ బడ్డాయి. ఉత్తర అమెరికాలోని వలస స్థావరాల స్థాపనకు ముఖ్యంగా ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశాలు పోటీపడ్డాయి. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే భావన అమెరికాలోని కాలనీలు బ్రిటీష్ వారికి విరుద్ధంగా తిరుగుబాటు చేయునట్లు చేసింది.

**ఉత్తర అమెరికాలోని 13 బ్రిటిష్ కాలనీ రాజ్యాలు**

1. న్యూ హ్యాంప్‌షైర్
2. న్యూయార్క్
3. పెన్సిల్వేనియా
4. మస్సాచుసెట్స్
5. రోడ్స్ ఐలాండ్
6. కనెక్టికట్
7. న్యూజెర్సి
8. దిలావేర్
9. మేరిల్యాండ్
10. వర్జీనియా
11. ఉత్తర కెరోలిన
12. దక్షిణ కెరోలిన
13. జార్జియా

**కారణాలు :** కాలనీల ప్రజల్లో పెరిగిన మాతృదేశ ధోరణి, వలసల స్వాతంత్ర్య ప్రేమ, సప్తవార్షిక యుద్ధం పరిణామాలు, నౌకా చట్టాలు, థామస్ పైన్, జాన్ ఆడమ్స్, స్యామ్యూల్ ఆడమ్స్, జాన్ ఎడ్వర్డ్ కోక్, బెంజమిన్ ఫ్రాంక్లిన్, మొదలైన రచయితల ప్రభావం, క్యుబెక్ చట్టం, టౌన్ శెండ్ పన్నులు, బాస్టన్ టీపార్టీ మొదలైన కారణాలు అమెరికాలో విప్లవానికి కారణమయ్యాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

**మీకిది తెలిసుండనీ :**

***సప్తవార్షిక యుద్ధం (1756–63) :*** *ఫ్రాన్స్, ఇంగ్లాండు మధ్య జరిగింది. నౌకా చట్టం 1760లో అమలు చేయబడింది. ఇంగ్లాండు కాలనీలు సముద్ర వ్యాపారంలో ఏకస్వామ్యాన్ని అనుభవించాయి. 1764లో అమలు లోనికి వచ్చిన మోలాసిన్ (కాకంబి) చట్టం అమెరికాలో మద్యం తయారు చేయువారికి మొలాసిస్ రవాణా చేయడానికి అధికారాన్ని కల్పించింది. 1774లో క్యుబెక్ చట్టం కాలనీల అసంతృప్తికి కారణం అయిందు. 1765లో స్టాంప్ చట్టం అమలు పరచడం వలన 1767లో టీ, కాగితం, గాజు మొదలైన వస్తువుల పైన పన్నులను విధించడానికి సాధ్యమైంది.*

***బాస్టన్ టీ పార్టీ (1773) :*** *వ్యతిరేకతవున్నా కూడా బ్రిటన్ తేయాకు పొడి నింపిన ఒక పడవను బాస్టన్ నౌకాశ్రయానికి పంపించింది. ఇది వలస స్థానికుల ఆగ్రహానికి కారణమయింది. 50 మందితో కూడిన ఒక గుంపు రెడ్ ఇండియన్ వేషాన్ని ధరించి తేయాకు నిండిన పడవలోనికి ప్రవేశించి, అందులోవున్న 340 కార్పన్ల తేయాకును సముద్రంలోనికి విసిరివేశారు.*

**స్వాతంత్ర్యం ప్రకటన:** పరిస్థితిని సమీక్షించడానికి 1774లో అమెరికాలోని 13 ఇంగ్లీషు కాలనీ ప్రతినిధులు ఫిలాడెల్ఫియా నగరంలో సభచేశారు. వారు స్థానికుల స్వాతంత్ర్యాన్ని భోదాలు కలిగిన

మాతృభూమి ప్రయత్నాలను సశస్త్ర బలంద్వారా ప్రతిఘటించాలని నిర్ణయించారు. బ్రిటీష్ రాజు ఈ చర్యను తిరుగుబాటుగా ప్రకటించాడు మరియు కాలనీల ప్రతిఘటనను ఆణచి వేయడానికి సైన్యాన్ని పంపించారు. కాలనీ ఇప్పుడు అక్కడి సైన్యంలోని బ్రిటీష్‌వారిని ఎదురించడం తప్ప వేరే మార్గం లేకుండెను. ఈ విధంగా 1775 ఏప్రిల్ 19న ''**లెక్సింగ్‌టన్**'' అనుబోట కాలనీల ఒక సైన్యం బ్రిటిష్ వారిపై దాడి చేయడంవల్ల అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమయింది. ఫిలాడెల్ఫియా సభ ఈ సమయంలో **జార్జ్ వాషింగ్టన్‌ను** కాలనీ సైన్య ప్రధానాధికారిగా నియమించింది.

**జార్జ్ వాషింగ్టన్ :** జార్జ్ వాషింగ్టన్, వర్జీనియంకు చెందిన ఒక తోట పనివాడు. ఇతను ఫ్రెంచివారికి విరుద్ధంగా నడిచిన సప్త వార్షిక యుద్ధంలో ప్రముఖ పాత్ర వహించి సైన్యాధికారిగా కీర్తి గడించాడు. అతను శిక్షణ లేని సైనికుల్లో, అవ్యవస్థిత సైనికులలో ధైర్యం ఉత్సాహం నింపి ప్రోత్సహించాడు. వారు బ్రిటీష్‌వారితో ధైర్యంగా పోరాడారు. జులై 4, 1776న ఫిలడెల్ఫియాలోని జాతీయ సభ ప్రఖ్యాతమైన ''స్వాతంత్ర ప్రకటనను'' ఆమోదించింది. మరియు అన్ని పదమూడు బ్రిటిష్ కాలనీల మాతృదేశం నుండి రాజకీయ సంబంధాలన్నీ తెగగొట్టుకొని స్వతంత్రమయ్యాయి అని ప్రకటించింది.


జార్జ్ వాషింగ్టన్

**యుద్ధం :** ఇంగ్లాండు కాలనీ స్థావరాల మధ్య యుద్ధం ఐదు సంవత్సరాల కాలం జరిగింది. ప్రారంభంలో కాలనీకు ఓటమి కలిగింది. జార్జ్‌వాషింగ్టన్ అనేక సమస్యలను ఎదురించ వలసి వచ్చింది. అయితే ''సారటోగ'' యుద్ధంలో బ్రిటిషు సైన్యం ఓడిపోయింది. ఫ్రెంచ్ సైన్యం సహాయంతో జార్జ్ వాషింగటన్ యార్క్‌టౌన్ యుద్ధంలో బ్రిటిష్ సైన్యాన్ని సంపూర్ణంగా ఓడించాడు. బ్రిటిష్ సేనాని కార్న్‌వాలిస్ తన సైన్యంతో సహా లొంగిపోయాడు. 1783లో ప్యారిస్ ఒప్పందంలో పదమూడు కాలనీలు స్వతంత్రం అని బ్రిటిష్ అంగీకరించింది. జులై 4 న బ్రిటిష్ ప్రభుత్వం చేసిన స్వాతంత్ర్య పకటనవలన అమెరికటన్లకు అది ప్రముఖమైన రోజు అయింది. ఇప్పటికి కూడ జులై 4 అమెరికనులు స్వాతంత్ర్య దినంగా ఆచరిస్తారు.

1787లో ఫిలడెల్ఫియాలో స్వాతంత్ర్యం పొందిన అన్ని కాలనీల ప్రతినిధులు సభ చేసి, జార్జ్ వాషింగ్టన్‌ను అమెరికా, సంయుక్త రాష్ట్రాల అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. వారు ఒక రాజ్యాంగాన్ని రచించారు. అదే ప్రపంచంలో ప్రథమ లిఖిత రాజ్యాంగం అయింది.

**అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాలు:** ఇది ఫ్రెంచి విప్లవానికి ప్రేరణనిచ్చింది. కాలనీవారి పక్షం వహించి పోరాడిన అనేక ఫ్రెంచ్ వారు ఫ్రాన్స్ విప్లవానికి నాయకులయ్యారు. అమెరికాలో

©KTBS NOT TO BE REPUBLISHED

అనేక స్పెయిన్, పోర్చుగల్ కాలనీలు తమ మాతృదేశానికి విరుద్ధంగా తిరుగుబాటు చేసి, స్వతంత్రంగా వుండడానికి ప్రేరణపొందారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు అను కొత్తదేశం ఆవిర్భవించింది.

## ఫ్రెంచి విప్లవం

తమ ప్రభువుల నిరంకుశ ప్రభుత్వాన్ని అంత్యం చేసి, సమానత్వం మరియు ప్రజాప్రభుత్వ పునాదిపై కొత్త సామాజిక రాజకీయ వ్యవస్థను స్థాపించడమే ఫ్రెంచి విప్లవ ముఖ్య ఉద్దేశ్యంగా వుండేది. అది ప్రపంచంలోని ఇతర దేశాల రాజకీయ పోరాటాల పైననూ తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఫ్రాన్స్ విప్లవానికి ఈ క్రింది అంశాలు కారణమయ్యాలు.

**సామాజిక కారణాలు :** ఫ్రెంచ్ సమాజంలో అసమానత అన్ని రంగాలలోను ప్రబలంగా వుండెది. ఇది భరించలేనిది మరియు అమానవీయమైనది. ఈ ఆసమానతల బాధ ప్రజల హృదయాలలోని రోషమై విప్లవానికి దారి తీసింది. విప్లవానికి ముందు ఫ్రెంచ్ సమాజంలో మూడు వర్గాలుండేవి. మొదటి వర్గంలో మత ప్రచారకులు, రెండవ వర్గంలో శ్రీమంతులు మరియు మిగిలిన సామాన్య ప్రజలు మూడవ వర్గంలో మిగిలిపోయారు.

> **మీకు తెలిసుండనీ**
>
> ఒక చరిత్రకారుని అభిప్రాయంలో ఫ్రాన్స్‌లో విప్లవంతో బాటు యూరోపీయను చరిత్ర ఒక దేశం, ఒక ఘటన, ఒక వ్యక్తితో లీనమయింది. ఆ దేశమే ఫ్రాన్స్, ఘటననే ఫ్రెంచి విప్లవం మరియు ఆ వ్యక్తియే నెపోలియన్.

©KTBS NOT TO BE REPUBLISHED

చాలా తక్కువ సంఖ్యలోగల మొదటి రెండు వర్గాలవారు. అన్ని విధాలుగా అనుకూలాలను పొందేవారు, వారు అత్యంత తక్కువ సంఖ్యలో వుండేవారు. అన్ని రకాల పన్నుల నుంచి మినహాయింపును పొంది ఐశ్వర్య వంతమైన జీవనాన్ని సాగించేవారు.

మూడవ వర్గానికి చెందినవారు అన్ని సౌలభ్యాలకు వంచితులైరి. జ్ఞానవంతులు వ్యవసాయదారులు, కార్మికులు, వృత్తిపరులు ఈ వర్గానికి చెందినవారు. వారి ఆదాయం చాలా తక్కువ. పన్నులు విపరీతం. వారి జీవనం దుఃఖ స్థితిలో వుండేది. ఈ ప్రజలందరికి సమాజంలో గౌరవస్థానం లేకుండెను. రాజకీయ హక్కులు లేక, అవమానాలను భరించవలనసివచ్చేది. వారికి మతం విషయంలోకాని, రాజకీయ విషయంలోకాని, ఏ విధమైన స్వాతంత్ర్యం లేకుండెను. ఫ్రాన్స్‌లోని ప్రజలలో వారి అత్యంత దయనీయ స్థితికి, వారి పాత వ్యవస్థలకు తొలగించడానికి సమయం కోసం వేచివుండిరి.

**ఆర్థిక కారణాలు:** ఫ్యాన్స్ వ్యవసాయ ప్రధాన దేశంగా వుండేది. వ్యవసాయం చాలా వెనుకబడివుండేది. భూమి ఉత్పత్తి చాలా తక్కువగావుండేది. రైతులు అనేక సమస్యలకు లోనవుతుండిరి. కరువు సామాన్యంగావుండేది. అందువలన ఆహారం కోసం తిరుగు బాట్లు జరుగు

తుండేవి. పరిశ్రమలు వృత్తి సంఘాల అధీనంలో వుండేవి. అంతరిక అడ్డంకుల వలననూ అధికారులు ఎక్కువగా మధ్య ప్రవేశం చేయుట వలననూ వాటి అభివృద్ధి దెబ్బతీసింది. దీని ఫలితంగా ఉత్పత్తి చాలా తక్కువగా వుండేది.

**రాజకీయ కారణాలు :** ఫ్రాన్స్‌ను బోర్బన్ వంశస్తులు పరిపాలించేవారు. ఈ సంతతికి చెందిన 16వ లూయిస్ భవ్య రాజభవనంలో రాజవంశస్థుల జతతోను గొప్ప సుఖ భోగాలతో కూడిన విలాసవంతమైన జీవనాన్ని సాగించేవాడు. ప్రభుత్వ కార్య కలాపాలపై ఆనక్తి లేకుండెను. అతనికి మేరి అంటానియట్ అను రాణివుండేది. ఆమె ఆస్ట్రియన్ దేశపు రాజకుమారి. ఆమె తన సుఖ భోగాలకు పండుగలకు డబ్బును విపరీతంగా ఖర్చు చేసేది.

ప్రజల కష్టాలను ఆలోచించేవారు కాదు. ఆమె దేశ పరిపాలన వ్యవహారాలలో తలదూర్చేవారు. విదేశీయులు, తమ విషయంలో ప్రేమ లేదన్న కారణంతో ప్రజలు ఆమెను ద్వేషించేవారు. రాజుకు ఆమెను నియంత్రించ డానికి సాధ్యం కాలేదు. క్రమంగా పరిస్థితి అతని చేయి దాటిపోయి విప్లవంగా పరిణమించింది.

**ఫ్రెంచ్ చింతనాకారుల ప్రభావం:** ప్రసిద్ధ తత్వవేత్తలు విద్వాంసులు అయిన మాంటెస్క్యూ, రూసో, వాల్టైర్‌లు తమ ప్రభావితమైన రచనల ద్వారా విప్లవకారులకు ప్రేరణనిచ్చారు.

**మాంటెస్క్యూ :** మాంటె స్క్యూ తన 'Spirit of Law's' అను పుస్తకంలో రాజుల దైవదత్తమైన అధికారం (Divine Right of kings) నిరాధారమైనదని విమర్శించి రాజ్యాంగ రాజ ప్రభుత్వానికి మద్దతునిచ్చాడు.

**రూసో :** రూసో తన రచన "సామాజిక ఒప్పందం" లో (Social Contract) మానవుడు స్వతంత్రంగా జన్మించాడు. అయితే అన్ని చోట్లు సంకెళ్ళతో బంధింప పడ్డారు" అని చెప్పారు.

**వాల్టైర్ :** వాల్టైర్ ఫ్రాన్స్‌లోని సంప్రదాయాలను, ఏక చత్రాధిపత్యం మరియు అంధత్వాన్ని ఖండించారు. అంతేకాకుండా రోమన్ క్యాథలిక్ చర్చిని ఖండించారు.



మాంటెస్క్యూ



రూసో



వాల్టైర్

NOT TO BE REPUBLISHED ©KTBS

**అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ ప్రభావం :** అమెరికా స్వాతంత్ర సంగ్రామం కూడా ఫ్రెంచ్ వారిపై ప్రభావాన్ని కలిగించింది. అమెరికాలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన అనేక ఫ్రెంచ్ సైనికులు మాతృదేశానికి వెను తిరిగారు. వారు విప్లవ కారులకు అవసరమైన బలం మరియు ఉత్సాహాన్ని కల్పించి విప్లవంలో మహత్తర పాత్రను వహించారు.

ఈ సంఘటనలన్నింటి వలన ఫ్రెంచ్ రాజు 175 సంవత్సరాలుగా ఏర్పరచని "స్టేట్స్ జనరల్" అను ఫ్రాన్స్ శాసన సభను ఏర్పంచ వలసి వచ్చింది. తృతీయ వర్గపు సభ్యులు తామే "జాతీయ సభ అని" ప్రకటించుకొన్నారు. వీరు మిగిలిన రెండు వర్గాల సభ్యులను తమలో చేరమని ఆహ్వానించారు.

1789 జులై 14లో "బ్యాస్టిల్లె" అను రాజ్య యొక్క బందీఖానా మీద దాడి జరిపి, ఖైదీలను విడుదల చేసి నిరంకుశ ప్రభుత్వాన్ని అంతమొందించారు. క్రమేణ ఈ విప్లవం దేశంలోని ఇతర భాగాలకు వ్యాపించింది. రాజు పేరుకు మాత్రమే రాజుగా వుండిరి. "జాతీయ సభ" అన్ని చట్టాలను రచిస్తూ ఆజ్ఞలను జారీ చేసింది. 1789 ఆగస్టు 27 న మానవ మరియు పౌరహక్కుల ప్రకటన ఆమోందిచబడింది. రాచరికాన్ని తొలగించి గణతంత్రాన్ని స్థాపించారు.

ఈ క్రియ హింసాత్మక రూపాన్ని దాల్చింది. తీవ్రమైన సంస్కరణలు కోరినటువంటి "జాకోబియన్‌లు" అను ఒక గుంపు అధికారానికి వచ్చింది. దీని నాయకులు రోబి స్పియర్ రాజులకు మద్ధతునిచ్చిని వారిని అనుమాన వ్యక్తులను హత్య చేయడానికోసమే తయారు చేసిన గిలోటిన్ యంత్రానికి వేసి బలిచేశారు.

©TRS NOT TO BE REPUBLISHED

**పరిణామాలు**

ఫ్రెంచి విప్లవం ప్రముఖమైన సంఘటనలకు నాంది అయింది. ఫ్యూడల్ పద్ధతి నాశనం అయింది. మతాధికారులు మరియు శ్రీమంతులు పొందిన విశేష అధికారం, సౌలభ్యాలు రద్దు చేయబడ్డాయి. శ్రీమంతులు భూమిని పోగొట్టుకున్నారు. చర్చ్ రాజ్య ఆధీనంలోనికి వచ్చింది. దేశమంతటా ఒకే రీతిలో పరిపాలనా విధానం అమలు లోనికి వచ్చింది. ప్రజలకు స్వాతంత్ర్య సమానత్వ, సోదర భావ తత్వాలకు హామి ఇవ్వడమైంది.

## ఏకీకరణ ఉద్యమాలు

**ఇటలీ ఏకీకరణం**

ఇటలీ, ప్రాచీన రోమన్ సామ్రాజ్య వైభవాన్ని పొందిఉండి. ఒకే భాష కలిగిన ప్రజలున్ననూ అంతర్గత విభేదాలను కలిగి ఉండేది. రోమన్ క్యాథలిక్ మత్రమే ఇటలీలో అందరి మతంగా వుం డేది. ఒకే జాతీయ ప్రభుత్వం పొందడానికి అర్హతలు కలిగి వుండిననూ ఇటువంటి ఏకీకరణ సాధ్యం కాలేదు.




@KTBS
NOT TO BE REPUBLISHED

19వ శతాబ్దంలోని మొదటి భాగంలో ఇటలీ అనేక చిన్న చిన్న రాజ్యాలుగా విభజించబడింది. వాటిలో లోంబార్డి, వెనీషియా, సిసిలి, నేపల్స్ (రెండు సిసిలియన్ రార్చాలే) పోపుల రాజ్యాలు, టస్కని, ఫార్మా మరియు మొడేనా ప్రముఖమైనవి. పిడ్మంట్ రాజ్యం సార్డీనియా, పిడంట్ జేనోవాలను కలిగివుండేది.

1815 మరియు 1848ల మధ్య ఇటలీ దేశంలోని అనేక రాజ్యాలలో పోరాటాలు ప్రారంభమయ్యాయి. అన్ని రాజ్యాల తిరుగుబాట్ల ముఖ్య గురి దేశస్వాతంత్ర్యం, ఏకీకరణ, జోసెఫ్ మ్యాజని, కాంట్ కపూర్, గ్యారి బాల్డీ ఇటలీ ఏకీకరణ శిల్పులుగా ఉండరి.



మ్యాజిని

మాజిని పేరుపొందిన విప్లవాత్మక, ఆలోచనాపరుడు మరియు రచయిత. అతను ''ఇటలి, ఆస్ట్రియా ప్యాపసి'' అను తన రచనల ద్వారా ఇటలీ దేశంలోని యువకులను ప్రేరేపించారు. అతను దేశం ఏకీకరణ, స్వాతంత్ర్యం మొదలైన విప్లవాత్మక అభిప్రాయాలను మనస్సులో కలుగ చేసి అప్పటి రాజకీయ వ్యవస్థకు విరుద్ధంగా తిరుగుబాటు చేయునట్ల ప్రేరేపించారు. ''యువ ఇటలీ'' (Young Italy) అను ఒక పక్షాన్ని ఏర్పరచి జాతీయ స్వాతంత్ర్య మరియు ఇటలీ ఏకీరకణ లక్ష్యాలను కలిగింప జేశాడు.



గ్యారిబాల్డి

గ్యారిబాల్డి ఒక యోధుడు, పోరాటదారుడు. ఇతను ''యువ ఇటలీ'' పక్షాన్ని చేరి అనేక సార్లు దానికి తిరుగుబాటు నాయకత్వాన్ని వహించాడు. తరువాత ''ఎర్రచొక్కాలు'' అను సైన్యాన్ని ఏర్పాటు చేసి సార్డీనియా తోచేరి ఆస్ట్రియాతో పోరాడాడు. 1860లో రెండు సిసిలీల రాజ్యాలపై తన ఎర్రచొక్కాల సైన్యంతో దాడిచేసి, దానిని ఆక్రమించి ఇటలీ ఏకీకరణానికి ప్రజాప్రభుత్వ మార్పులకు ప్రయత్నించాడు.

ఇటలీదేశపు ఏకీకరణంలో సార్డీనియా ప్రధాన మంత్రి కౌంట్ కవూర్ ప్రధాన వ్యక్తి. అతను పత్రికోద్యమ కారుడుగా వుండి ఇటలీదేశ సాహిత్య పునరుజ్జీవనం కోసం ''రిసార్జిమెంటో'' అను పత్రికను ప్రారంభించారు. తన పత్రికా రచనల ద్వారా ప్రజల మనస్సు పైననూ, రాజుల మనస్సు పైననూ, విపరీత ప్రభావాన్ని కలిగించారు.

©KTBS NOT TO BE REPUBLISHED



కౌంట్ కెవూర్

కౌంట్ కెవూర్ ఇటలీనుంచి ఆస్ట్రియాను తరిమికొట్టి సార్డీనియాను ఇటలీ యొక్క అతి పెద్ద అత్యంత బలశాలియైన రాజ్యంగా చేయడానికి నిర్ణయించారు. సార్డీనియా ప్రధానిగా అధికారాన్ని స్వీకరించిన వెంటనే తన గురిని సాధించడం ఆరంభించారు. రాజ్యంలో అనేక మార్పులను అమలులోనికి తెచ్చి, ఇటలీని అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా చేశాడు.

కౌంట్ కెవూర్ ఫ్రాన్స్‌తో రహస్య ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఆస్ట్రియాను యుద్ధానికి ప్రేరేపించి ఫ్రాన్సుతో ఆస్ట్రియాను ఓడించి లంబార్డి నుండి ఆస్ట్రియాను బయటకు పంపడమేకాకుండా సార్డీనియా మరియు లంబార్డీలను తన రాజ్యంలో కలుపుకొన్నాడు. టస్కని, మొడన్న, పార్మ మరియు ఉత్తర పోపుల రాజ్యాల్లో విప్లవాలు ఏర్పడి అవి సార్డీనియాలో ఐక్యమయ్యాయి.

కౌంట్ కెవూర్ రహస్యంగా సిసిలీ మీద దండెత్తి వెళ్లునట్లు గ్యారిబాల్డిని ప్రోత్సాహించాడు. 1861లొ విక్టర్ ఎమ్మాన్యుయేల్‌ను ఇటలీ రాజుగా ప్రకటించారు. ఇటలీకి ఆస్ట్రియానుంచి వెనిషియా లభించింది. అప్పుడు రోమ్ మాత్రం ఇటలీ దేశం నుండి బయట మిగిలింది. 1870లో ఫ్రాన్స్ ప్రష్యాల మధ్య యుద్ధం ప్రారంభమయినప్పుడు ఫ్రాన్స్ తన సైన్యాన్ని రోమ్ నుంచి వెనుకకు పిలించుకొన వలసి వచ్చింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విక్టర్ ఎమ్మ్యాన్యుయేల్ రోమ్‌పై దాడిచేసి, దానిని ఆక్రమించుకొన్నారు. రోమ్ ఇటలీ రాజధాని అయింది. ఇటలీ ఏకీరకణ పూర్తి అయినది.

## జర్మనీ ఏకీకరణ

19వ శతాబ్దం మొదటి భాగంలో జర్మనీ అనేక స్వతంత్ర రాజ్యాలుగా విభజింప బడింది. వాటిలో చాలా పెద్దవి. అత్యంత బలశాలి అయిన దేశాలు కలవు. వానిలో వార్టెంబర్గ్, బవేరియా, బేడన్, హేస్ ముఖ్యదేశాలు. మిగిలినవి చిన్నదేశాలు, అనేక సమాయలలో పరస్పరం పోట్లాడు కొనుచుండేవి. ఈ దేశాలు రాజకీయంగా, బలహీనంగా ఆర్థికంగా వెనుక బడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల వలన ప్రజలు కలతచింది వుండడం వలన ప్రజలు మార్పులకోసం వేచివుండిరి.

NOT TO BE REPUBLISHED @KTBS

ఫ్రెంచి విప్లవం జర్మన్ ప్రజలలో జాతీయత్రను రేకెత్తించింది. దీని వలన రాజ్యాలలోని ప్రజలు దేశ ఐక్యతకు సామాజిక, ఆర్థిక మార్పులను ఆశించారు. ఆస్ట్రియా దేశం నాయకత్వంతో ఒక జర్మన్ దేశాల సంఘం ఏర్పడింది. అయితే ఈ దేశాల పరిపాలనాధికారుల్లో కొందరు స్వాతంత్ర్యాని, అస్తిత్వంతోగల రాజకీయ, సామాజిక వ్యవస్థను నిలుపు కోవడానికి ప్రయత్నించారు.

జర్మనీ దేశ ప్రేమికులు, జర్మనీ దేశ జాతీయ మనోభావం కలవారు, ప్రజాప్రభుత్వ సంస్థల కోసం మరియు జర్మన్ ఏకీకరణ కోసం విప్లవాన్ని ప్రారంభించారు. అయితే ఈ తిరుగుబాటును అణచివేశారు. విప్లవకారులు దేశాన్ని వదిలి వెళ్ళారు. ప్రష్యా ఈ కార్యకలాపాల్లో ఒక ప్రముఖమైన పాత్రను వహించి. ఆర్థికంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది.

**బిస్మార్క్ :** జర్మన్ ఎకీకరణ ప్రధాన శిల్పి ఆట్టోవాన్ బిస్మార్క్. అతడు ప్రష్యాదేశ రాజైన ఒకటవ విలియంకు ముఖ్యమంత్రిగా ఉండెను.

బిస్మార్క్ ప్రభుత్వ ఉద్యోగియై జర్మనీ శాసనసభ ''డయట్'' సభ్యుడై విదేశాలలో రాయభారియైవృత్తిని ప్రారంభించి ప్రసిద్ధికి చెందాడు. ఇతడు ఆస్ట్రియా నాయకత్వంలోని జర్మన్ రాజ్యాల సంఘ కార్యవైఖరుల గురించి సూక్ష్మ పరిచయం పొంది దాని బలహీనతలు ఏవో తెలుసుకున్నాడు. ఆస్ట్రియా, ఫ్రాన్స్ మరియు రష్యా దేశాలలో రాయభారిగా పని చేసి వాటి బలా బలాలను తెలుసుకున్నాడు. జర్మన్ ఏకీకరణాన్నీ సాధించడానికి ప్రష్యా ఒక్కటే సమర్థవంతమైనది. అని భావించి ప్రష్యాను జర్మనీలో అగ్రరాజ్యంగా వుండాలని అపేక్షించాడు. ఈ ఉద్దేశాల సాధనకు అతని లక్ష్యాలు రెండు విధాలుగా వుండేవి ఒకటి ఆస్ట్రియాను జర్మన్ రాజ్యాల సంఘం నుంచి తరిమివేయడం. రెండు జర్మన్‌లో లీనమై తన వ్యక్తిత్వాన్ని పోగొట్టు కొనడం కన్నా జర్మనీ నే ప్రష్యాపరంగా చేయడం అంటే ప్రష్యా సంస్కృతి, సంప్రదాయం, పరిపాలన యంత్రం, సైనిక బలాన్ని జర్మనీ దేశానికంతటికీ విస్తరిం చేయడం.



బిస్మార్క్

బిస్మార్క్ జర్మనీ సమస్యను పరిష్కరించడానికి **''రక్తం మరియు దోపిడీ''** తత్వమేమంచి సాధనమని భావించారు. రక్తం మరియు దోపిడీ తత్వం అంటే యుద్ధ నీతి. దీని సాధన కొరకు అతను ఒక బలమైన సైన్యాన్ని ఏర్పరచారు. అతని తదుపతి లక్ష్యం ఆస్ట్రియాను జర్మనీ రాజ్య సంఘం నుంచి తరిమివేయడం.

డెన్మార్క్ పరిపాలనకు చెందిన రెండు చిన్న రాజ్యాలయిన షేల్స్‌వీగ్ మరియు హోల్ ష్టైన్‌ను బిస్మార్క్ ప్రష్యాలోనికి చేర్చుకోవాలని అనుకున్నాడు. ఆస్ట్రియాతో చేరి డెన్మార్క్ పై యుద్ధం చేసి, వాటిని వశ పరచుకున్నాడు.

తరువాత ఆస్ట్రియాతో యుద్ధం చేయవలసి వస్తే సహాయంకోసం ఇటలీతో ఒప్పందాన్ని చేసుకున్నాడు. శిక్షణ పొందిన జర్మనీ సైన్యాలు ఆస్ట్రియాను ఓడించి 1866లో **''ఉత్తర జర్మన్ రాజ్యాల సంఘాన్ని''** స్థాపించారు. ప్రష్యారాజును వంశపారంపరంగా ఈ రాజ్య సంఘ ముఖ్యస్థునిగా చేసారు.

@KTRS NOT TO BE REPUBLISHED

ఆస్ట్రియాను జర్మనీ దేశంనుంచి తరిమివేసిన తరువాత కూడ జర్మనీ ఏకీకరణ పూర్తి కాలేదు. ఫ్రాన్స్‌కు అనుకూలంగా ఉన్న దక్షిణంలోని పదహారు జర్మన్ రాజ్యాలు రాజ్య సంఘం నుంచి దూరంగా వుండినాయి. జర్మనీని బలహీన పరచడమే ఫ్రాన్స్ చక్రవర్తి మూడవ నెపోలియన్ ఆకాంక్షగా వుండేది. జర్మనీ ఏకీకరణ పూర్తి కావాలంటే, ఫ్రాన్స్‌తో యుద్ధం అనివార్యమని తెలుసున్నాడు. బిస్మార్క్ యుద్ధం తయారీసి సిద్ధమౌతున్నాడు. నెపోలియన్ ప్రష్యాపై యుద్ధం ప్రకటించినపుడు దక్షిణ జర్మనీ రాజ్యాలు అతనిని ఓడించాయి. దీని వలన బిస్మార్క్ మిగిలిన రాజ్యాలను జర్మనీ కూటమిలో చేరునట్లు చేశాడు. జర్మనీ ఏకీకరణ పూర్తి అయింది. ప్రష్యాదేశపు మొదటి విలియం జర్మన్ చక్రవర్తి అను బిరుదును ధరించాడు. అల్సేస్ మరియు లోరేన్ ప్రాంతాలు ఫ్రాన్స్ నుంచి రష్యాకు లభించాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఇంగ్లాండు అట్లాంటిక్ తీరంలో స్థాపించబడిన పదమూడు వలస కాలనీలను _________ అని పిలిచేవారు.
2. 1774లో పదమూడు కాలనీ ప్రతినిధుల సభ _________ లో సమావేశమైనది.
3. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన _________ సంవత్సరంలో జరిగింది.
4. స్పిరిట్ ఆఫ్ లాస్‌ను రచించినది _________ .
5. ''యువ ఇటలీ'' అను పక్షాన్ని ఇటలీలో ఏర్పరచినవారు _________ .
6. ''రక్తం మరియు దోపిడీ (ఇనుము)'' తత్వాన్ని ప్రతిపాదించిన వారు _________.

**II. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.**

7. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలను పేర్కొనండి.
8. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ ప్రాముఖ్యతను తెల్పండి.
9. ఫ్రాన్స్ విప్లవానికి ఆర్థిక అంశాలు ఏ విధంగా కారణమయ్యాయి?

10. ఇటలీ ఏకీకరణంలో గ్యారిబాల్డి పాత్ర ఏమి?

11. జర్మనీ ఏకీకరణ శిల్పి ఎవరు? అతని గురించి రాయండి.

**III. కార్యాచరణాలు :**

1. ఫ్రాన్స్‌లో విప్లవం సమయంలోని విద్వాంసులను గురించి వివరంగా మీ ఉపాధ్యాయులితో చర్చించండి.

2. ఇటలీ ఏకీకరణకు కారణమైన అంశాలను ఉపాధ్యాయుల సహాయంతో గుంపులో చర్చించండి.

**IV. కార్యయోజనాలు :**

1. ఫ్రెంచి విప్లవ సమయంలోని విద్వాంసులను గురించి, చిత్రపటాలతో బాటు ఒక ప్రణాళికను తయారు చేయండి.

2. ఇటలీ ఏకీకరణంలో పాత్ర వహించిన విప్లవకారులను గురించి ఒక ప్రణాళికను తయారు చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం – 21

# ఎన్నికల వ్యవస్థ

T5P9Z1

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతీయ ఎన్నికల సంఘం
- రాజకీయ పక్షాలు
- ప్రచార సాధనాలు మరియు ప్రజాప్రభుత్వం
- ఎన్నికల ప్రక్రియ
- సంకీర్ణ ప్రభుత్వాలు

భారత దేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతం కావడానికి నిష్పక్షపాతమైన, నిర్భయమైన ఎన్నికలు జరగవలసిన అవసరం ఉంది. ఎన్నికల పర్యవేక్షణ, నిర్దేశనం మరియు నియంత్రించడానికి మన రాజ్యాంగంలోని XVవ భాగంలో 324 నుండి 329 వరకు గల విధులలో స్వతంత్రమైన భారతీయ ఎన్నికల సంఘం (ఎన్నికల కమిషన్) (ECI-Election Commission of India) గురించి తెలియజేసారు. ఈ ఎన్నికల కమిషన్ అఖిల భారతీయ సంస్థగా అనగా కేంద్ర మరియు రాష్ట్రాల ఎన్నికల బాధ్యతను కలిగివుంటుంది. రాజ్యాంగంలోని విధి 243K మరియు 243ZA ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**భారతీయ ఎన్నికల సంఘం నిర్మాణం (Composition of Election Commision of India)**

రాజ్యాంగంలోని 324 వ విధి ఎన్నికల కమిషన్ నిర్మాణం గురించి తెలుపుతోంది. భారతీయ ఎన్నికల సంఘం 1950 జనవరి 25 న స్థాపించబడింది. ప్రారంభంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను మాత్రమే కలిగి యుండేది. 1989లో రాజ్యాంగంలోని 61వ సవరణ ప్రకారం సార్వత్రిక ఓటు వేయు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించబడింది. దీని వలన ఎన్నికల సంఘం కార్య నిర్వహణ పెరిగింది. అందువలన ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించారు. 1990లో ఇద్దరు ఎన్నికల కమిషనర్‌ను తొలగించడమైంది. 1993 నుండి ఎన్నికల కమిషన్ ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఇద్దరు ఎన్ని కమిషనర్లను నియమించారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లు సమానమైన అధికారాలను కలిగి వుంటారు. ఎన్నికల కమిషనర్లలో భిన్నాభిప్రాయాలు ఏర్పడినచో మెజారిటి ద్వారా నిర్ణయం తీసుకో బడుతుంది.

రాష్ట్రపతి, ఎన్నికల కమిషనర్‌ను నియమిస్తాడు. వారి అధికారావధి 6 సంవత్సరాలు లేదా వారికి అరవై ఐదు సంవత్సరాల వయస్సు వచ్చేవరకు వాటిలో ఏది ముందుగా వస్తుందో దానిని పరిగణిస్తారు. వారు ఏ సమయంలోనైనా రాష్ట్రపతికి రాజీనామా ఇవ్వవచ్చు. పార్లమెంటు వారి అసమర్థత, మరియు చెడు నడవడిక ఆధారంగా పదవీచ్యుతిని చేయు అధికారం కల్గివుంటుంది.

ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ, లోకసభ, విధాన పరిషత్ మరియు విధాన సభ ఎన్నికలను జరుపుతుంది. ఇది ఎన్నికల తేదీని నిర్ణయించి నప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు గల అవధిలో సంపూర్ణ అధికారాన్ని కలిగియుంటుంది. ఈ అవధిని మాదరి **ఎన్నికల నియమావళి అవధి** (MCC-Model Code of Conduct) అని అంటారు. ఎన్నికలు జరప డానికి ఎన్నికల కమిషన్ తన స్వంత సిబ్బందిని కలిగివుండదు. ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి అనుమతి పొంది రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందిని తన ఎన్నికల సిబ్బందిగా నియమించుకుంటుంది. పంచాయతీ రాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్రఎన్నికల కమిషన్ జరుపుతుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

## ఎన్నికల నియోజక వర్గాలు (Electoral Constituencies)

ఎన్నికల నిర్వహణకోసం దేశం మరియు రాష్ట్రాలను చిన్న చిన్న ఎన్నికల విభాగాలుగా విభజించి, వాటిని ఎన్నికల నియోజక వర్గాలని పిలువబడుతాయి. నియోజకవర్గాలు జనాభా ఆధారంగా విభజింప బడుతాయి. నియోజక వర్గాలంలు రెండు విధాలు కలవు. ఒకటి లోకసభ నియోజక వర్గం రెండవది శాసనసభ నియోజక వర్గం. లోకసభ నియోజక వర్గం పరిధి నుండి ఎన్నికైన వారు లోకసభ సభ్యులని లేదా ఎం.పి (Member of Parliament) అని. విధానసభా నియోజకవర్గం నుండి ఎన్నుకోబడిన ప్రతినిధులను విధాన సభ సభ్యులు లేదా శాసకుడు లేదా ఎం.ఎల్.ఎ (Member of Legislative Assembly) అని పిలుస్తారు. ఈ రెండు నియోజకవర్గాల నియమానుసారంగ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్‌తె గల అభ్యర్థులకు స్థానాలు రిజర్వు చేయ బడుతాయి. 106వ సవరణ చట్టం (నారీ శక్తి వందన చట్టం) అమల్లోకి వచ్చిన తరువాత మహిళలకు లోకసభ మరియు శాసన సభలలో 33% స్థానాలు కేటాయించవలసి ఉంటుంది. వీటిని రిజర్వుడు ఎన్నికల నియోజక వర్గాలని పిలుస్తారు.

## ఓటరు జాబితా (Voters List)

ఓటు వేయు వారి పేరు మరియు కొన్ని వివరాలతో కూడివున్న జాబితాను ఓటరు జాబితా అని పిలుస్తారు. ఓటరు జాబితాను ఎన్నిక కమిషన్‌ను. ఎన్నికలకు పూర్వమే తయారు చేస్తుంది. ఓటరు జాబితా ప్రతి సంవత్సరం పరిష్కరింప బడుతుంది. ఈవిధంగా పరిష్కరింప బడు

సందర్భాలలో ఎవరికి 18 సంవత్సరాలు పూర్తియైనదో వారి పేర్లు క్రొత్తగా చేర్చి మరణించిన వారి పేర్లను పట్టీనుండి తొలగిస్తారు. ఈ ఓటరు జాబితా ఎన్నిక అధికారులకు ఎన్నిక సమయం లో ఓటర్లను గుర్తించుటకు సహాయ పడుతుంది. ప్రస్తుతం ఓటరు జాబితాలో పేర్లు చేర్చడానికి జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1 మరియు అక్టోబర్ 1, చొప్పున అర్హతా తేదీలు నిర్దిష్టపర చడమైనది.

ఓటరు భావ చిత్రం గలిగిన గుర్తింపు కార్డులను (EPIC- Electors Photo Identity Card). అర్హత కలిగిన ఓటరుకు ఎన్నికల కమిషన్ నుండి ఇవ్వబడుతుంది. ఇది వేరే వ్యక్తి ఓటరు యొక్క ఓటుహక్కును వినియోగించుకోవడాన్ని అరికట్టుటకు వీలువుతుంది. ఈ గుర్తింపు కార్డు ఓటరును గుర్తించుటకు సాక్షంగా ఉపయోగపడుతుంది. ఓటరు ఓటుహక్కును ఉపయోగించు నపుడు ఓటరు గుర్తింపుకార్డు లేదా ఇతర సాక్ష్యాలైన శాశ్వత లెక్కసంఖ్య (Permanent Account Number - PAN Card) లేదా డ్రైవింగ్‌లైసెన్సు లేదా ప్రభుత్వంచే సూచింప బడిన ఏదైన ఒక గుర్తింపు కార్డ్‌ను సాక్ష్యంగా అధికారులకు చూపించ వలసి ఉంటుంది.



ఓటరు పోటోతో కూడిన గుర్తింపుకార్డు (EPIC)

@TBS NOT TO BE REPUBLISHED

**ఎన్నికల ప్రక్రియ (Election Process) :** ఎన్నికల ప్రక్రియ ఎన్నికల ప్రకటనచే ప్రారంభమగును. ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదిని, సమయాన్ని దానికి సంబంధించిన పూర్తి వివరాలను పత్రికలయందు, రేడియో, దూరదర్శన్ మొదలైన ప్రచార సాధనాలలో, మరియు ప్రభుత్వం ప్రకటంచే రాజ్య పత్రంలో (గెజెట్) ప్రకటింపబడును.

**అభ్యర్థుల నామినేషన్ (Nomination of the candidates)**

మనదేశంలో ప్రజాప్రతినిధుల వ్యవస్థ ఉండడం వలన ప్రజలు ఎన్నికలయందు పాల్గొనుట, ప్రతినిధులను ఎన్నుకొను హక్కును కలిగి వుంటారు. ఎన్నికలందు పాల్గొనదలచిన అభ్యర్థులు

కొన్ని అర్హతలను కలిగి వుండాలి. అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఈ ఎన్నిక ప్రక్రియకోసం నియమింప బడిన అధికారికి (RO-Returning Officer) ధరఖాస్తును నిర్ణయించిన సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది. ధరఖాస్తుతో పాటు నిర్ధారింప బడిన భద్రతాధనాన్ని (Deposit Amount) చెల్లించవలసి ఉంటుంది.

రాజకీయ పక్షాలు వారి పక్ష ప్రతినిధిగా ఎన్నికలలో వోట్ చేయడానికి అభ్యర్థిని ఎంపిక చేస్తారు. అతనికి పక్షం అనుమతి పత్రం ఇస్తారు. దానిని పక్షం అధీకృత పత్రం (Party ticket) అంటారు ఒక పార్టీ నుండి అధీకృత పత్రం పొందిన అభ్యర్థి ఎన్నికల ప్రచారాలకు ఆ పక్షం గుర్తుపై తనను బలపరచు వ్యక్తులలో పాటు ప్రచారసభల యందు పాల్గొని ఓటర్లను ఓట్లు అడుగుటానికి అనుకూలంగా ఉంటుండి. కొన్ని సందర్భాలలో అభ్యర్థి ఎక్కువ ఓట్లు పొందునట్లు చేయుటకు అభ్యర్తులున్న పక్షం మరియు పక్ష అధికృత పత్రం ప్రధాన పాత్ర వహిస్తుంది ఏ పక్షం నుండి గుర్తింప బడని అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులని పరగణించి వారికి ఎన్నిక కమిషన్ వివిధ గుర్తులను కేటాయిస్తుంది.

**నామినేషన్ల పరిశీలన (Scrutiny of Nominations) :** దరఖాస్తులను సమర్పించు చివరి రోజు ముగిసిన తరువాత నియమింప బడిన అధికారులు ప్రతి ఒక్కరి అభ్యర్థి యొక్క నామినేషన్ ధరఖాస్తుతోటు ఇచ్చిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన, అర్హత లేని అభ్యర్థుల (అనర్హులు) పేర్లను ప్రకటిస్తారు.

**నామినేషన్ ఉపసంహరణ (Withdrawal of Nomination) :** అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటించిన తరువాత అభ్యర్థులు ఇష్టమైతే తమ నామపత్రాన్ని వెనుకకు తీసుకొనుటకు ఒక తేదిని నిర్ణయించి ప్రకటన ఇవ్వబడుతుంది. ఏ అర్హత కలిగిన అభ్యర్థి నామినేషన్ పత్రాలను వాపసు తీసుకున్నచో అలాంటి అభ్యర్థి ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం లేదు.

**ఎన్నికల ప్రచారం (Election Campaign) :** ఎన్నిక రంగంలోగల అభ్యర్థులు చివరి జాజితా ప్రకటించిన తరువాత ఎన్నిక ప్రచార కార్యం ఆరంభమవుతుంది. ఈ ప్రచార కార్యం ఎన్నికలు ముగియని అవధికంటే 48 గంటలు ముందుగా ప్రచారం ముగించాలి. ప్రచార సమయంలో రాజకీయ పక్షాలు. అభ్యర్థులు తమ పక్షానికి తనకు విజియాన్ని చేకూర్చినచో ప్రజలకు ఏ సౌకర్యాలను, అవసరాలను నెరవేరుస్తారో తెలిపి వాగ్దానములు చేయుచు ఓటర్లను తమవైపుకు తిప్పుకొనే ప్రయత్నంచేస్తారు. ఈ వాగ్దానాలనే 'ఎన్నికల ప్రణాళిక' (Election

NOT TO BE REPUBLISHED @KTRS

Manifesto) అని పిలుస్తారు ఈ  అవధిలో సార్వజనిక సభలు, ఇంటింటికి వెళ్ళి ఓట్లను అడుగు పద్ధతి, జెండాలు, ఫ్లెక్సులు, బట్టచే తయారు చేసిన తోరణాలు, గోడ పత్రికలు, కరపత్రాలు, ఘోషణలు మొదలైనవి సర్వసాధారణమైనవి. ప్రతి ఒక అభ్యర్థి కూడ ఎన్నికల కమిషన్ నిర్దేశించబడిన నీతి సంహితను తప్పని సరిగా అనుసరించాలి.

**పోలింగ్ రోజు (Poll Day) :** ఎన్నికల తేది అంటే ఓటరు తన ఓటుహక్కును వినియోగించుకొనుటకు నిర్ణయింప బడిన దినం అని అర్థం. ఈ రోజు ఓటరు ఓటు వేయడానికి నిర్ణయింపబడిన పోలింగ్ కేంద్రానికి వెళ్లవలసి వుంటుంది. పోలింగ్ కేంద్రం అంటే ఓటరు ఓటు వేయు కేంద్రమని అర్థము. అక్కడ తర్ఫీదు పొందిన ఎన్నిక అధికారులు నియమింప బడివుంటారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు నిర్ధారణ అయిన తరువాత అతనికి ఓటు చలాయించడానికి ఓటరు పత్రం (Ballot paper) ఇవ్వబడుతుంది. ఈ ఓటరు పత్రంలో అందరి అభ్యర్థుల పేర్లు వారి వారి పేర్లకు ముందు వారికి ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తులు ముద్రించబడివుంటాయి. అనక్షరాస్యులు కూడ తమ అభ్యర్థిని ఎన్నుకోవడానికి ఈ గుర్తులు వీలుకల్పిస్తుంది.



**బ్యాలెట్ యూనిట్ (BU)    వివి ప్యాట్ (VVPAT)    కంట్రోల్ యూనిట్ (CU)**
**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (EVM)**

ప్రస్తుతం ఓటు వేయడానికి ఎలెక్ట్రానిక్ యంత్రాలను (EVM-Electronic Voting Machine) పాత ఓటరు పత్రాలకు బదులుగా అలవరచుకోవడమైనది. ఓటరు ఈ యంత్రాలలో తమ అభ్యర్థి ఎన్నికను అభ్యర్తి పేరుకు ఎదురుగా ముందున్న గుండీని నొక్కివచో (Button) తన ఓటును వినియోగించినట్లగును. ఓటింగ్ సమయం అయిన తరువాత ఈ యంత్రాన్ని లేదా బ్యాలెట్ పెట్టెను సంబంధించిన కేంద్రాలకు తరలిస్తారు.

దివ్యాంగులు కూడా ఫార్ములా ప్రకారం ఓటు వేయడానికి అవసరమైన సౌకర్యాలను పోలింగ్ కేంద్రంలో ఒదిగించబడుతుంది. దృష్టిదోషం కలవారు కూడా ఓటు వేయడానికి అనుకూలం అగునట్లు ఎలెక్ట్రానిక్ ఓటు యంత్రాల మీద, బ్రైల్ లిపిలో సంకేతాలు ముద్రించబడియుంటాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీరు తెలుసుకోవాలి :**

- **ఎన్నికల అధికారి *(RO-Returning Officer)* :** ప్రతి ఒక్క నియోజనక వర్గంలో ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించుటకు ఒక అధికారిని ఎన్నికల కమిషన్ నియమిస్తుంది. అతనిని రిటర్నింగ్ అధికారి (RO - Returning officer) అంటారు.
- ***వివిప్యాట్ (VVPAT - Voter Verifiable Paper Audit Trail)*** – వివి ప్యాట్‌లను ఎలక్ట్రానిక్ యంత్రాలకు కలుపుతారు. ఇవిఎం లో ఓటు వేసిన వెంటనే ఎవరికి ఓటు వేసారు అన్న విషయం చూపించే చీటి వి.వి.ప్యాట్‌లో చూపుతుంది. అది తాను ఓటు వేసిన అభ్యర్థికి తన ఓటు నమోదు అయిందని ఓటురుకు నిర్ధారిస్తుంది.
- ***నోటా*** *(Nota - None of the Above)* ఎన్నికల వ్యవస్థ ప్రముఖ ఆయుధం అని, నోటా గుర్తును గుర్తించవచ్చు. ఓటుద్వారా దేశం పరిపాలనను మార్చే సామర్థ్యం ఈ ఓటుకు వుంది. ఓటు వేయడం ప్రతి ఒక్కరి హక్కు మరియు కర్తవ్యం. ఏ ఒక్క అభ్యర్థికి ఓటు వేయకుండా తన ఓటు హక్కు కర్తవ్యాన్ని నిభాయించడమే నోటా ఎన్నిక. అంటే ఓటరు పట్టీలోని ఎవ్వరూ తన ఓటుకు అర్హులుకారు అన్న అభిప్రాయాన్ని తెలియ జేసేహక్కు.
- ***మాక్ ఓటింగ్ (Mock Poll) :*** పోలింగ్ రోజు అధికారికంగా పోలింగ్ ప్రారంభం కావడానికి ముందు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో ఎటువంటి ఓట్లు నమోదుకాలేదు మరియు ఓటింగ్ యంత్రం సరిగా పనిచేస్తున్నదని నిర్ధారించుకోవడానికి జరిపెడి ప్రక్రియవే మాక్ ఓటింగ్

**ఓట్ల లెక్కింపు (Counting) :** ఎన్నికలు ముగిసిన తరువాత నిర్ణయించిన రోజు అభ్యర్థులు మరియు వారి మధ్యవర్తుల సమక్షంలో నియమింప బడిన అధికారులచే నిర్దిష్ట ఎన్నికల లెక్కింపు కేంద్రాలలో లెక్కింపు కార్యం జరుగును. ఎలక్ట్రానిక్ యంత్రములు అమలులోనికి వచ్చిన తరువాత ఓట్ల లెక్కింపు అత్యంత సులభమైంది. విశేష సందర్భాలలో తిరిగి ఓట్ల లెక్కింపుకు అవకాశం వుంది. మరియు ఏదైన అవ్యవహారాలు కనిపించినచో అభ్యర్థులు న్యాయస్థానమును ఆశ్రయించవచ్చు. రిటర్నింగ్ అధికారి ఓట్ల లెక్కింపు ఫలితాంశాన్ని ప్రకటిస్తారు.

**రాజకీయ పార్టీలు (Political Parties) :** ప్రజాస్వామ్య మాదిరి పరిపాలనలో రాజకీయ పక్షాల ఆవశ్యకత అనివార్యమైంది. ఈ రాజకీయ పక్షం ప్రతినిధులు, ప్రభుత్వం మరియు జనసముదాయం మధ్య గొలుసులాంటిది. రాజకీయ పక్షాలు సామాజిక మరియు ఆర్థిక ప్రగతికి నియమాలను మరియు చట్టాలను రూపొందించుటలో ప్రముఖ పాత్ర వహిస్తాయి రాజకీయ పార్టీలు కొందరు రాజకీయ ప్రవేశం చేయదలచిన వారికి తర్ఫీదు ఇచ్చు కేంద్రములుగా అవుతాయి. దేశంలో కేంద్ర పార్లమెంట్‌నందు దిగువసభ లేదా లోకసభ, రాష్ట్రంలో దిగువసభ లేదా విధానసభలో మెజారిటి పొందిన రాజకీయ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. ఈ పార్టీని **'పాలకపక్షం' (Ruling Party)** అంటారు.

© KTBS NOT TO BE REPUBLISHED

రెండవ స్థానంలో మెజారిటి 'పొందిన' **పార్టీ ప్రతిపక్షం (Opposition Party)** అని పించుకొని పాలన పక్షం కార్యకలాపాలను విమర్శించు అధికారాన్ని కలిగివుంటారు. మిగిలిన చిన్న చిన్న పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు సమయం వచ్చినప్పుడు తమ స్వంత అభిప్రాయాలచే పాలక పక్షం లేదా ప్రతి పక్షాన్ని సమర్థించు అధికారాన్ని పొందివుంటాయి.

**జాతీయ రాజకీయ పార్టీలు :** భారత దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు కలవు. వీటిలో కొన్ని జాతీయ పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలుగా వర్గాకరించవచ్చు. జాతీయ పార్టీలు మన దేశం లోని అనేక రాష్ట్రాలలో తమ శాఖలను కలిగివుండడాన్ని గమనించవచ్చు. ఈ జాతీయ పార్టీలు కేంద్రంలోకసభ మరియు రాష్ట్ర విధానసభులలో గౌరవాన్ని తమదైన ప్రతినిధుల సంఖ్యను కలిగి వుంటుంది. జాతీయ పార్టీలకు భారతీయ ఎన్నికల కమిషన్ గుర్తింపునిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో 6 జాతీయ రాజకీయ పార్టీలు ఉన్నాయి జాతీయ కాంగ్రెస్ పార్టీ (INC), భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) (CPI-M), బహుజన సమాజ్ పార్టీ (BSP), నేషనల్ పీపుల్స్ పార్టీ (NPP), భారతీయ జనతాపార్టీ (BJP) మరియు ఆమ్ ఆద్మి పార్టీ (APP) జాతీయపార్టీలు గావుండి తమదే అయిన పార్టీ గుర్తులను కలిగి గుర్తింపును పొందాయి.

**ప్రాంతీయ రాజకీయ పార్టీలు :** ప్రాంతీయ రాజకీయ పార్టీలను రాష్ట్రాల రాజకీయ పార్టీలు అని పిలుస్తారు. విధానసభలో గణణీయమైన సంఖ్యలో అభ్యర్థులను లేదా సదస్యులను పొంది ఉన్న రాష్ట్ర పార్టీలను ప్రాంతీయ పార్టీలు అని గుర్తిస్తారు. అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు తమ ప్రతిభచే మెజారిటిని పొంది ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నాయి. ప్రాంతీయ రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని పరిపాలన సాగించిన దానికి ఉదాహరణ తమిళనాడులోని డి.ఎం.కె. మరియు ఎ.ఐ.ఎ.డి. ఎం.కె పార్టీలు, అస్సాంలో అస్సాంగణ పరిషత్, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ మరియు వై.ఎస్.ఆర్., సి.పి, తెలంగాణలో బి–ఆర్.ఎస్. పక్షం మహారాష్ట్రలో శివసేన పక్షం. కర్నాటకలో జనతాదళ (లౌకిక) పార్టీ మరియు సమాజవాది పార్టీ, పశ్చిమ బెం గల్‌లో అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పక్షాలు ప్రముఖమైనవి. ఈ అన్ని ప్రాంతీయ పార్టీలు తమదే అయిన పార్టీ గుర్తును పొందివున్నాయి.

ప్రాంతీయ పార్టీలు లోకసభలో కూడ తమ ప్రతినిధులను పొందివుండవచ్చును. ఏ పార్టీకి నిర్దిష్టమైన మెజారిటి రాని పక్షంలో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్న సందర్భాలలో ఈ ప్రాంతీయ పార్టీలు ప్రముఖ పాత్ర వహించడాన్ని మనమందరం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో చూస్తున్నాము.

**సంకీర్ణ ప్రభుత్వాలు :** ఇటీవల కాలంలో రాజకీయ పార్టీలు అధికారం కొరకు ఎన్నికలలో పాల్గొంటాయి. ఏదైన ఒకపార్టీ స్పష్టమైన మెజారిటి పొందినచో ఆపార్టీ ప్రభుత్వాన్ని రచించుకొని పరిపాలన సాగిస్తుంది. అనేక సందర్భాలలో రాజకీయ పార్టీలకు ప్రభుత్వాన్ని రచించుకొను సంఖ్యాబలం (మెజారిటి) ఉం డదు. ఆ సందర్భాన్ని 'అత్రంత లోకసభ' లేదా 'అతంత్ర విధానసభ' (Hung Parliament or Hung Assembly) అని అంటారు. ఇటువంటి సందర్భాలలో కొన్ని రాజకీయ పార్టీలు కలిసి అవసరమైన

@KTBS NOT TO BE REPUBLISHED

సంఖ్యా బలాన్ని నిరూపించి ప్రభుత్వాన్ని ఏర్పరుచుకొనును. ఈ ప్రకారమైన మైత్రికి 'ఎన్నికల నంతర కూటిమి' (Post-Poll alliance) అని అంటారు. మరి కొన్ని సందర్భాలలో ఎన్నికల ముందే రెండు లేదా రెండకన్నా ఎక్కువ పార్టీలు కలిసి సీట్లను పంచుకొని ఎన్నికలలో కలిసి కట్టుగా పాల్గొం టాయి. ఈ ప్రకార మైన మైత్రిని ''ఎన్నికల పూర్వ కూటమి'' (Pre-Poll alliance) అని పిలుస్తారు. ఈరెండురకాలకూటములుఎప్పుడుఅతంత్రస్థితిఏర్పడుతుందోఅసందర్భాలలోప్రభుత్వంఏర్పాటుకు సహకారి అవుతాయి. ఈ ప్రకారంగా రెండుకంటే ఎక్కువ పార్టీల సహకారంతో ఏర్పడిన ప్రభుత్వాన్ని 'సంకీర్ణ ప్రభుత్వం' అని పిలుస్తారు. సంకీర్ణ ప్రభుత్వంలో మైత్రి కలిగిన పార్టీలు మంత్రి మండలిలో తమ వాటాని పంచు కుంటాయి. కొన్ని సందర్భాలలో మైత్రి కూటమిలోని పార్టీలు అధికారంలో పాలు పంచుకోకుండా ప్రముఖ పార్టీకి తమ మద్ధతు అందించినచో ఆ సందర్భాన్ని 'బాహ్యమద్ధతు' అని పిలుస్తారు. సుమారు 1989వ సంవత్సరం నుండి లోకసభ మరియు కొన్ని విధానసభలలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడడం సామాన్యమైనది.

**సర్వజన అభిప్రాయం :** సామాన్య పౌరుడు తనకు సంబంధించిన నిర్దిష్ట విషయానికి తన అభిప్రాయాన్ని వ్యక్త పరచడమే సర్వజన ప్రజాభిప్రాయం. ఈ అభిప్రాయం అనేక ప్రజల లేదా రాజకీయ వ్యక్తుల అభిప్రాయం మేమి కాదు. ప్రభుత్వం ప్రజాభిప్రాయల ఆధారంపై నియమాలను రూపొందిస్తుంది. ఇటువంటి ప్రజాభిప్రాయలు కాలానుగుణంగా మార్పు చెందు అవకాశంగలదు. ప్రజలు ఏదైన ఒక విషయానికి సంబంధించి జాగృతిని పొంది దానికోసం తమ అభిప్రాయాలను స్వతంత్ర్యంగా ఏ విధమైన భయం లేకుండా వ్యక్తపరచవచ్చు. ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీలు ప్రజాభిప్రాయాలను ప్రోత్సహిస్తాయి. రేడియో, దూరదర్శన్, పత్రికలు, అంతర్జాలం మొదలైన ప్రచార సాధనాలు ప్రజాభిప్రాయాన్ని పంచుకోవడానికి సహకరిస్తాయి.

NOT TO BE REPUBLISHED © KTBS

**ప్రసార సాధనాలు (మీడియా) మరియు ప్రజాస్వామ్యం :** ప్రస్తుతం ప్రతిరోజు జరుగుచున్న ఘటనలు వివరాలను ప్రచార మాధ్యమాలు చేరవేస్తున్నాయి. ప్రచార మాధ్యమాలు ప్రభుత్వం యొక్క ప్రణాళికలు మరియు నియమాలను ప్రజలు తెలుసుకొనునట్లు చేస్తాయి. ప్రచార మాధ్యమాలు ప్రభుత్వ కార్య వైఖరినిగురించి ప్రజలకు తెలియ చేయడమే కాకుండా ప్రముఖ విషయాలపై జనసామాన్యుల అభిప్రాయాలను ప్రభుత్వం గమనించుటకు సహకరిస్తాయి. జన సామాన్యుల నుం డి సేకరింపబడిన విషయాలను ప్రజాప్రతినిధులు సమాధానం ఇవ్వడంమరియు బాధ్యులగు నట్లు సంపర్క మాధ్యమాలు సహకరిస్తాయి. అందువలన ఈ సాధనాలు ఎల్లప్పుడు సత్యమైన, నిర్భయంగా, పక్షపాతం లేని అభిప్రాయాలను సేకరించాలి కాని సూక్ష్మవిషయాలను గొప్పగా చేసి భయ వాతావరణాన్ని సృష్టించరాదు. ప్రచార మాధ్యమాలు విషయాలను ప్రకటంచు నప్పడు ఐక్యత, లౌకిక ప్రజా స్వామ్య సిద్ధాంతాలకు హాని కలగకుండా జాగ్రత్తపడాలి.

పత్రికా రంగంని దిన పత్రికలు మరియు వార, మాస పత్రికలు కలిగి ఉంటుంది. భారత దేశంలో ఈ దిన పత్రికలు, నియమిత కాలిక పత్రికలు తప్పని సరిగా ''నమోదు''

కార్యాలయంలో (Registrar of News papers)రిజిష్టరు చెయించుకొని ఉండాలి. దినపత్రికల నాణ్యాతను పెంచుటకు, పత్రికా స్వాతంత్ర్య రక్షణ కొరకు ''భారతీయ పత్రికా పరిషత్'' (Press Council of India) అను సంస్థను భారతదేశంలో స్థాపించారు.

ప్రచార సాధనాల రంగాలలో దూరదర్శిని, రేడియో, అంతర్జాలం మొదలైన విద్యున్మాన సాధనాలు ఉన్నవి. ఈ సాధనాలు '1962 లోని ప్రసరణ సంహితల క్రింద కార్యాలను నిర్వహింస్తాయి. జన సామాన్యులు, అధికారులు మరియు ఇతర నాయకులు అనేక ప్రసంగాలను విచార వినిమయం చేసుకోవడానికి అవకాశం కల్పించబడింది.

***మీకివి తెలిసుండనీ :***

***1) కర్నాటక రాష్ట్ర ఎన్నికల సంఘం :*** *రాజ్యాంగంలోని 73 మరియు 74వ సవరణ చట్టం 1992కు అనుగుణంగా 243K మరియు 243ZA విభుల (అర్టికల్) ప్రకారం కర్నాటక పంచాయతిరాజ్ సంస్థలు మరియు పట్టణ / నగర స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపడానికి కర్నాటక రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని 26.05.1993న ఉన్నికలోనికి తీవడమైంది. అది రాజ్యాంగపరమైన సంస్థ. దాని కేంద్ర కార్యాలయం బెంగలూరులో ఉంది.*

***2) జాతీయ ఓటర్ల దినోత్సవం : (NVD - National Voters day) :*** *భారతీయ ఎన్నికల సంఘం ఉనికిలోనికి వచ్చిన రోజైన జనవరి 25వ తీదీన జాతీయ ఓటర్ల దినోత్సవంగా 2011 నుండి ఆచరించబడుతోంది.*

***3) స్వీప్ (SVEEP - Systematic Voters education and electoral participation) :*** *క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల్లో పాల్గొనడం. ఓటర్ల విద్యకొరకు 2009లో భారతీయ ఎన్నికల సంఘం జారీచేసిన కార్యక్రమమే స్వీప్.*

***4) రాజకీయ పక్షాల పేరు యొక్క విస్తృత రూపం (Abbrevations)***

*INC - Indian National Congress*

*BJP - Bhartiya Janata Party*

*CPIM - Communist Party of India (Marxist)*

*BSP - Bahujan Samaj Party*

*AAP - Aam Aadmi Party*

*AIADMK- All India Anna Dravida Munnetra Kazhagam*

*DMK - Dravida Munnetra Kazhagam.*

*BRS - Bharat Rashtra Samithi.*

*YSRCP - Yuvajana Sramika Rythu Congress Party.*

**విశేష సూచన :** జనవరి 25న జరిగెడి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులకు జరిపెడి వివిధ రకాల పోటీలలో ఖచ్చితంగా పాల్గొనండి.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. బహిరంగ ఎన్నికల ప్రచారకార్యం ఓటింగ్ ముగియడానికి ________ గంటల ముందుగా ముగుస్తుంది.
2. రాజకీయ పక్షాలకు అనుమతి నిచ్చెడి సంస్థ ________.
3. పత్రికా స్వాతంత్ర్యం కొరకు ఉన్న సంస్థ ________ .

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి.**

4. ఓటర్ల జాబితా గురించి టిప్పణి రాయండి.
5. ఎన్నికల ప్రక్రియ యొక్క దశలు ఏవి?
6. రాజకీయ పక్షాలు ప్రతినిధులు, ప్రభుత్వం మరియు ప్రజా సముదాయం మధ్య గొలును లాంటిది. సమర్థించండి.
7. సంకీర్ణ ప్రభుత్వాలను గురించి రాయండి.
8. ప్రస్తుతం భారతదేశంలో ఉనికిలోగల జాతీయ రాజకీయ పక్షాలు ఏవి?

**III. కార్యాచరణాలు :**

1. ఎన్నికల ప్రక్రియ గురించి వ్యాస రచన పోటీ ఏర్పరచండి.
2. ఎన్నికల కమిషన్ కార్యాలను పట్టీ తయారు చేయండి.
3. నోటా సౌలభ్యం ప్రజాప్రభుత్వానికి సహకరిస్తుందా, లేదా అని చర్చించండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 22

# దేశ రక్షణ

G7I4Z9

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- రక్షణాదళాలలోని భాగాలు వాటి బాధ్యతలు.
- రక్షణాదళ కేంద్ర స్థానాలు మరియు ప్రధానాధికారులు.
- రక్షణారంగంలో దేశ రక్షణకు అయిన అభివృద్ధి.
- రెండవ రకం రక్షణా వ్యవస్థ యొక్క కేంద్రాలు.

మనదేశం మీరు ఇంతకు ముందే తెలుసుకొన్న విధంగా విదేశీయుల ఆక్రమణలకు గురి అయ్యి. అనేక పోరాటాలు, త్యాగాలు, బలిదానాల వలన 1947 ఆగస్ట్ 15 న స్వాతంత్రం పొందింది. ఈ స్వతంత్ర్య భారత దేశం మరొకసారి విదేశాయుల ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడం ప్రథమ కర్తవ్యం. ఇదే సమయంలో మన రక్షణా వ్యవస్థను పటిష్ట పరచుకొని ఇతరుల దాడి నుండి రక్షించు కోవలసివుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

భారత దేశం సుమారు 15,200 కి.మీ. భూ సరిహద్దు, దీవులతో కూడిన 7516.50 కి.మీ. సముద్ర తీరం (పరీవాహక ప్రాంతం) కలిగివుంది. పాకిస్తాన్, చైనా, భూటాన్, నేపాల్, బాంగ్లాదేశ్, మయన్మార్ మరియు శ్రీలంకా దేశాలు సరిహద్దు ప్రక్కలా దేశాలు గావున్నాయి. ఇండోనేషియా, మలేషియా, కాంబోడియా, థాయ్‌ల్యాండ్, వియట్నాం మరియు మాల్దావులు సముద్ర సంపర్కం కలిగివున్న సరిహద్దు ప్రక్కల దేశాలు. మనం శాంతిని కోరుకున్నప్పటికి మన సరిహద్దు దేశాలు మనలను శాంతియుతంగా ఉండడానికి భంగం కలిగిస్తున్నాయి. శాంతి ప్రయత్నాలు, మాట్లాడ్డం మరియు ఒప్పందాల ద్వారా అన్ని సమస్యలకు పరిహారాన్ని పొందు ప్రామాణిక ప్రయత్నాన్ని భారత దేశం చేసిననూ ఈ దిశలో అనుకున్న ఫలితం లభించలేదు. అందువలన మన దేశాన్ని రక్షించు కోవలసి వుంది. దానికి మన రక్షణాదళ పాత్ర అపారమైంది.

**మన రక్షణా దళాల నిర్మాణం :**

మన దేశంలో భూసేన, నౌకాసేన, మరియు వాయు సేనలు కలవు. భారత దేశ రాష్ట్రపతి ఈ రక్షణా దళాలకు ప్రధానాధికారి – భూసేన ప్రధానాధికారిని 'జనరల్' అని నౌకా దళా ప్రధానాధికారిని 'అడ్మిరల్' అని వాయు ప్రధానాధికారిని 'ఏర్ ఛీఫ్ మార్షల్' అని పిలుస్తారు. 2001లో ఈ మూడు

విభాగాల సమన్వయానికి చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ అను అదికారిని నియమించారు. దేశ రక్షణా మంత్రి సమగ్రంగా ఈ మూడు విభాగాల (భూసేన, వాయుసేన, నౌకా సేన) కార్యాలను సమన్వయ పరుస్తారు. అంతే కాకుండా మూడు దళాల కార్యాలను ఆయా దళాల ప్రధానాధికారి (అధిపతి) నిర్వహిస్తారు. రక్షణా దళాలలోని ప్రతి ఒక్క విభాగమూ తనదే అయిన శిక్షణా కేంద్రాలను కలిగివుంది.

### చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS-Chief of Defence Staff) :

భారతీయ మిలిటరికి సంబంధించిన విషయాలలో దేశ రాజకీయ నాయకత్వానికి ఉత్తమ నాణ్యతగల సలహాలివ్వడానికి 2019లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ పదవి సృష్టించబడింది. ఈ పదవికి నియమించబడు వ్యక్తి రక్షణ శాఖ మంత్రి ప్రధాన మిలిటరి సలహాదారుడు కూడా అవుతాడు. జనరల్ బిపిన్ రావత్‌గారు భారతదేశ ప్రప్రథమ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా నియమించ బడ్డాడు.

### రక్షణా సచివాలయం (Ministry of Defence) :

భారతదేశ రక్షణా వ్యవస్థ పూర్తి పర్యవేక్షణ యొక్క బాధ్యతగల సచివాలయమే రక్షణా సచివాలయం. దాని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలోని ఉంది. రక్షణ శాఖామంత్రి దాని ప్రధానాధికారి. సర్దార్ బలదేవ సింగ్ భారతదేశ ప్రప్రథమ రక్షణా శాఖామంత్రి అయ్యారు.

రక్షణా సచివాలయం 5 శాఖలను కలిగియుంది. అవి : (1) రక్షణా శాఖ (2) రక్షణా ఉత్పాదనా శాఖ (3) రక్షణా పరిశోధనా మరియు అభివృద్ధి శాఖ (4) నివృత్తి సేనా సంక్షేమ శాఖ (5) మిలిటరి వ్యవహారాల శాఖ.

### భారతీయ భూసేన (Indian Army) :

దేశ రక్షణలో ప్రముఖ పాత్ర వహించిన భూసేన పరిచయం చేసుకుందాం. భూసేన ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది. భూసేన నినాదం "సేవాపరమోధర్మ" (సొంతాని కంటే ముందుసేవ) వీరి ప్రధానాధికారిని 'కమాండర్-ఇన్-చీఫ్' అని పిలుస్తారు వారికి ఉపప్రధానాధికారి, సేనాపతి, సేనా ప్రధానాధికారి, మేజర్ జనరల్, మిలిటరీ కార్యదర్శి, మిలిటరీ ఇంజనీయర్ మొదలైనవారు సహాయకులుగా కార్య నిర్వహిస్తూ ఉంటారు భూసేనలో పదాతిదళం (సైనిక) అశ్వదళం (క్యావల్రి) ట్యాంకుల దళం, ఫిరంగి దళాలను కూడి వుంటుంది. అంతే కాకుండా రవాణా మరియు ఇంజినిరింగ్ విభాగాలు కలవు. పరిపాలనా దృష్టితో భారతీయ భూసేనను ఏడు కమ్యాండులగా విభజించారు. కమ్యాండ్‌లను ఏరియా (వలయం) మరియు సబ్ ఏరియా (ఉపవలయ)లుగా విభజించడమైనది. లెఫ్టినెంట్ జనరల్ కమ్యాండ్ ప్రధానాధికారిగా, మేజర్ జనరల్ ఏరియా ప్రధానాధికారిగా, బ్రిగేడియర్ సబ్ ఏరియా ప్రధానాధికారిగా పనిచేస్తారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

## భారతీయ భూసేన యొక్క 7 కమ్యాండ్‌లు

| క్ర.సం. | కమ్యాండ్‌లు పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | ఉత్తర కమ్యాండ్ | ఉదాంపూర్ (జమ్ము – కాశ్మీర్) |
| 2. | దక్షిణ కమ్యాండ్ | పూణె (మహారాష్ట్ర) |
| 3. | తూర్పు కమ్యాండ్ | కోల్కత్తా (పశ్చిమ బెంగాల్) |
| 4. | పశ్చిమ కమ్యాండ్ | చాందిమందిర్ (చండీఘర్) |
| 5. | వాయువ్య కమ్యాండ్ | జైపూర్ (రాజస్థాన్) |
| 6. | కేంద్ర కమ్యాండ్ | లక్నో (ఉత్తర ప్రదేశ్) |
| 7. | తర్ఫీదు కమ్యాండ్ | మావ్ (Mhow) (మధ్య ప్రదేశ్) |



భూసేన

## భూసేన శిక్షణా కేంద్రాలు

| క్ర.సం. | శిక్షణ కేంద్రం | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | నేషనల్ డిఫెన్స్ అకాడెమి | ఖడక్ వాస్లా (పూణె సమీపంలో) మహారాష్ట్ర |
| 2. | రక్షణా సేవల సిబ్బంది కళాశాల | వెల్లింగ్‌టన్ – తమిళునాడు |
| 3. | భారతీయ మిలిటరి అకాడెమి | డెహరాడూన్ – ఉత్తరాఖండ్ |
| 4. | కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ | సికింద్రాబాద్ – తెలంగాణ |
| 5. | జాతీయ రక్షణా కళాశాల | న్యూఢిల్లీ |
| 6. | అధికారుల శిక్షణ అకాడెమి | చెన్నై – తమిళునాడు |

© KTBS NOT TO BE REPUBLISHED

*భూ సుమారు 12,37,117 సైనికులు వున్నారు. 9,60,000 మంది రిజర్వ్డ్ సైనికులున్నారు.*
*జనవరి – 15, భారతీయ సైన్య దినోత్సవం*

భూసేన కార్యాలు ఏవనగా బయటి దేశాల దాడి నుంచి దేశ సరిహద్దును, సమగ్రతను కాపాడడం ఇప్పుడున్న మన భోగోళిక, రాజకీయ, సామాజిక, ఆర్థిక మరియు వైజ్ఞానిక పరిసరా పై రక్షణచాలా పెద్ద సవాలుగావుంది. అవేకాకుండా భూసైన్యం ఎల్లప్పుడు ఎటువంటి వాళ్ళనైనా స్వీకరించడానికి సన్నద్ధంగా వుంటుంది. దేశంలో అది తీరప్రాంత రక్షణ, ప్రకృతి వైపరిత్యాలను ఎదురించు మొదలైన కార్యాలను నిర్వహిస్తుంది.

**భూసేన మానవీయ కార్యాలు**

దేశ పరిహద్దు రక్షణతో బాటు ప్రకృతి వైపరిత్యాలయిన భూకంపం, ప్రవాహం, కరువు, భూమి క్రుంగడం, తుఫాను మొదలైన సందర్భాలలో మానవీయ కార్యాలను భూసేన నిర్వహిస్తుంది. భూ సేన వైజ్ఞానికంగా అత్యంత అభివృద్ధి చెందడమే కాకుండ గూఢాచారి వ్యవస్థను కలిగివుంది.

**భారతీయ నౌకాదళం**

దేశ రక్షణ హితదృష్టి వలన భూసేన ఎంత ముఖ్యమైనదో నౌకాదళం కూడా అంతే ముఖ్యమైనది. అందువలన ప్రస్తుతం నౌకాదళ పరిచయం చేసుకుందాం.

భారతదేశం ద్వీపాలతో కలిపి 7516.60 కి.మీ. పొడవైన తీరప్రాంతం మరియు ద్వీపాలు మినహాయించి 6100 కి.మీ. పొడవైన కోస్తా తీరం కలిగియుంది. ఈ కోస్తాతరాన్ని రక్షించడానికి బలమైన నౌకాదళాన్ని భారతదేశం పొందియుంది. దాని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. 'శమ్ నో వరుణ' (జల దేవుడైన వరుణుడు మనల్ని ఆశీర్వదించాలి). అనునది భారతీయ నౌకాదళం యొక్క ధ్యేయ వాక్యం. నౌకాదళం ప్రధానాధికారిని 'అడ్మిరల్' అని అంటారు.

భారతీయ నౌకాదళాన్ని మూడు ప్రాంతీయ (Area) కమాండులుగ విభజించారు. అవి (1) పశ్చిమ నౌకా కమాండ్ (కేంద్ర కార్యాలయం – ముంబై), (2) తూర్పు కమాండ్ (కేంద్ర కార్యాలయం – విశాఖ పట్టణం) (3) దక్షిణ కమాండ్ (కేంద్ర కార్యాలయం – కొచ్చిన్) అని విభజించారు అంతే కాకుండా భారతీయ నౌకాదళానికి రెండు ఫ్లీట్లు ఉన్నాయి. అవి పశ్చిమ ఫ్లీట్ (ముంబై) మరియు తూర్పు ఫ్లీట్. (విశాఖ పట్టణం).

**కార్యాచరణం**

మాజి సైనికులతో మన సేవాదళాల వ్యవస్థ గురించి ఎక్కువ వివరాలు సేకరించండి

©KTBS NOT TO BE REPUBLISHED



ఐఎన్ఎస్ విరాట్

### భారత దేశంలోగల పడవల నిర్మాణ కేంద్రాలు

| క్ర.సం. | పడవల నిర్మాణ కేంద్రం పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | హిందుస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ | విశాఖ పట్టణం – ఆంధ్రప్రదేశ్ |
| 2. | మజగాంవ్ డాక్‌యార్డ్ లిమిటెడ్ | ముంబై – మహారాష్ట్ర |
| 3. | గార్డన్ రీచ్ శిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ | కొల్కత్తా – పశ్చిమ బెంగాల్ |
| 4. | కొచ్చిన్ షిప్‌యార్డ్ | కొచ్చిన్ – కేరళ |
| 5. | గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ | వాస్కోడగామా – గోవా |

**భారతీయ నౌకాదళంయొక్క యుద్ధ నౌకలు**

భారతీయ నౌకాదలం ఫ్రిగేట్‌లు, విమాన వాహక నౌకలు, కార్వెట్‌లు, జలాంతర్గాములు, క్రూజర్ పడవులు, డెస్ట్రాయర్స్ మొదలగు యుద్ధ నౌకలు కలిగియుంది. వాటిలో ముఖ్యమైనవి : INS శివాలిక్, INS గోదావరి, INS త్రిశూల్ మరియు INS బ్రహ్మపుత్ర. (INS - Indian Naval Ship) భారతదేశం అత్యాధునిక యుద్ధనౌకలు కలిగిన దేశాలలో ప్రపంచంలోనే 7వ దేశంగా కీర్తికెక్కింది.

### భారతీయ నౌకాదళ శిక్షణ కేంద్రాలు

| క్ర.సం. | శిక్షణ కేంద్రం పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | ఇండియన్ నావల్ అకాడెమి | ఎజిమల – కేరళ |
| 2. | INS శాతవాహన | విశాఖ పట్టణం – ఆంధ్రప్రదేశ |

@KTBS NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| 3. | INS చిల్కా | చిల్కా – ఒడిశా |
| 4. | INS శివాజి | లోనవాల – మహారాష్ట్ర |
| **డిశంబర్ – 4 భారతీయ నౌకాదళ దినోత్సవం** | | |

**భారతీయ వాయుసేన (వాయు దళం) :**

భూసేన మరియు నౌకాదళంలాగా వాయు సేన కూడా దేశ రక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నది. అందువలన ప్రస్తుతం వాయు దళం పరిచయాన్ని చేసుకుందాం. వాయుదళం ప్రధాన (కేంద్ర) కార్యాలయంలో న్యూఢిల్లీలో ఉంది. **'నభస్పర్శం దీప్తం'** (ఆకాశాన్ని వైభవంతో స్పర్శించండి) అనునది భారతీయ వాయుదలం యొక్క ధ్యేయ వాక్యం భారతీయ వాయుసేన ఆధునీకరణం చెంది, అత్యాధునిక సాంకేతిక జ్ఞానంతో కూడిన బాగా సమతూర్చబడిన (సుసజ్జితమైన) సాధనాలు, ఉపకరణాలు కలిగియుంది. అంతేగాకుండా ఆయుధాల (శస్త్రాస్త్రాలు) వ్యవస్థ, ఉత్తమ సంపర్క వ్యవస్థ, గుర్తించు విధానం, శత్రువులను ఎదుర్కొనెడి మరియు రక్షణాత్మక సామర్థ్యం కలిగియుంది. వాయుదళం యొక్క చాలా ముఖ్యమైన సాధనాలైన యుద్ధ విమానాలు, యుద్ధ హెలికాప్టర్‌లు దేశాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర వహిసున్నాయి.

భారత దేశపు వాయుదళము యుద్ధ మరియు శాంతి సమయాలలో దేశానికి ధైర్యాంగాను, పటిష్టంగాను కార్యాన్ని నిర్వహిస్తుంది. సమగ్ర దేశ రక్షణ, భద్రతా మరియు స్థిరత్వాన్ని కాపాడడంలో యశస్సును సాధించింది.

© KTBS NOT TO BE REPUBLISHED



వాయుసేనా

**భారతీయ వాయుసేన కమ్యాండ్‌లు :**

భారతీయ వాయుసేనా 5 కార్యాచరణా కమ్యాండ్‌లు (Operational) మరియు 2 కార్య నిర్వహణా (Functional) కమాండ్‌లను కలిగివుంది.

### కార్యాచరణ కమ్యాండ్‌లు (Operational Commands)

| క్ర.సం. | పడవల నిర్మాణ కేంద్రం పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | తూర్పు కమ్యాండ్ | షిల్లాంగ్ – మేఘాలయ |
| 2. | పశ్చిమ కమ్యాండ్ | ఢిల్లీ |
| 3. | దక్షిణ కమ్యాండ్ | తిరువంతపురం – కేరళ |
| 4. | కేంద్ర కమ్యాండ్ | ప్రయాగ్‌రాజ్ – ఉత్తర ప్రదేశ్ |
| 5. | నైరుతి ఏయిర్ కమాండ్ | గాంధి నగర – గుజరాత్ |

### కార్య నిర్వహణా కమాండ్‌లు (Functional Commands)

| క్ర.సం. | పడవల నిర్మాణ కేంద్రం పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | తర్ఫీదు కమ్యాండ్ | బెంగళూరు – కర్ణాటక |
| 2. | నిర్వహణా కమ్యాండ్ | నాగపూర్ – మహారాష్ట్ర |

### భారతీయ వాయుసెన యొక్క శిక్షణా కేంద్రాలు

| క్ర.సం. | శిక్షణా కేంద్రం పేరు | స్థలం మరియు రాష్ట్రం |
|---|---|---|
| 1. | ఎయిర్‌ఫోర్స్ అకాడెమి | దుండిగల్ (హైదరాబాద్) – తెలంగాణ |
| 2. | బేసిక్ ఫ్లైయింగ్ ట్రైనింగ్ స్కూల్ | ప్రయాగరాజ్ – ఉత్తర ప్రదేశ్ |
| 3. | ఎయిర్‌మెన్ శిక్షణా పాఠశాల | సాంబ్రా, బెళగావి – కర్నాటక |
| 4. | ఎయిర్‌ఫోర్స్ టెక్నికల్ కాలేజ్ | జాలహళ్ళి, బెంగళూరు – కర్నాటక |
| 5. | కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్‌పేర్ | సికింద్రాబాద్, తెలంగాణ |

NOT TO BE REPUBLISHED @KTBS

ఇవే కాకుండా వాయుదళాలకు తర్ఫీదు నిచ్చు రెండు ప్రముఖ కేంద్రాలు ఏమిటంటే బెంగళూరు మరియు హైద్రరాబాద్. అదే విధంగా వాయుదళానికి ఎన్నిక కాబడి విమానాలను నడిపే తర్ఫీదును పొందడానికి విశేషమైన ఒక శిక్షణ అకాడమిని దుండిఘాట్‌లో ప్రారంభించారు. అదే విధంగా పరిపాలన మరియు సాంకేతిక శిక్షణ నిచ్చు తర్ఫీదు కేంద్రాలు బెంగళూరు మరియు కొయంబత్తూరులో కలవు. మన వాయుదళం ప్రస్తుతం ఒక వేయి కన్న ఎక్కువ విమానాలను మరియు హెలికాప్టరులను కలిగివుంది. అందులో ప్రముఖ విమానా లేవంటే క్యాన్‌బెర్రా, హంటర్, అజీత్, మిగ్ 21, మిగ్ 23, మిగ్ 25, మిగ్ 27, మిగ్ 29 మిరేజ్

2000, సుఖోయ్ – **SU - 30 MKI,** తేజస్, రఫేల్ మరియు జాగ్వార్ మొదలగునవి. రుద్ర, చినోక్, ధ్రువ్ మొదలుగునవి ప్రముఖ హెలికాప్టర్‌లు.

**డిశంబర్ – 8 భారతీయ వాయుసేన దినోత్సవం**

**మీకిది తెలిసుండనీ**

**3 రక్షణా దళాల సేనాధికారులు**

| (1) భూ సేనా | (2) నౌకా దళం | (3) వాయుసేన |
|---|---|---|
| a) జనరల్ | a) అడ్మిరల్ | a) ఏర్ ఛీఫ్ మార్షల్ |
| b) లెఫ్టినెంట్ జనరల్ | b) వైస్ అడ్మిరల్ | b) ఏర్ మార్షల్ |
| c) మేజర్ జనరల్ | c) రియర్ అడ్మిరల్ | c) ఏర్ వైస్ మార్షల్ |
| d) బ్రిగేడియర్ | d) కమడోర్ | d) ఏర్ కమ్యాండర్ |
| e) కర్నల్ | e) కెప్టెన్ | e) గ్రూప్ కమ్యాండర్ |
| f) లెఫ్టినెంట్ కర్నల్ | f) కమ్యాండర్ | f) వింగ్ కమ్యాండర్ |
| e) మేజర్ | e) లెఫ్టినెంట్ కమ్యాండర్ | e) స్క్వాడ్రన్ లీడర్ |
| h) కెప్టెన్ | h) లెఫ్టినెంట్ | h) ఫ్లైట్ లెఫ్టినెంట్ |
| i) లెఫ్టినెంట్ | i) సబ్ లెఫ్టినెంట్ | i) ఫ్లైయింగ్ ఆఫీసర్ |

©KTBS NOT TO BE REPUBLISHED

**సేనా నియామకం :** భారత దేశం ప్రతి ఒక్క పౌరుడు తనే స్వయంగా అతను / ఆమె ఏకులం, మతం, ధర్మం వర్గానికి, మరియు సముదాయానికి చెందిన వారైనా తారతమ్యం లేకుండా సేనలో చేరవచ్చు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన కొన్ని శారీరిక, మానసిక, ఆరోగ్య, విద్య మొదలైన సామాన్య అర్హతలను మరియు ఆ ఉద్యోగానికి కావలసిన సాంకేతిక విద్య వంటి విశేష అర్హతలను కలిగి వుండాలి.

భూసేనాదళంలో క్రింది స్థాయి ఉద్యోగాలకు నియామించునప్పుడు దేశ, కేంద్ర పాలిత ప్రదేశాలలో నియమింప బడుటకు ఇష్టపడు పురుషల సంఖ్యకు అనుగుణంగా (The Recruitable Male Population (RMP) ) నియమించడం జరుగుతుంది. వైమానిక దళానికి అర్హులైన అభ్యర్థులను ఎన్నిక మరియు రిజిస్ట్రేషన్ ద్వారా (Central AiçÜrmen Selection Board (CASB)) అఖిల భారత స్థాయిలో నియమింప బడుతారు. ఇది కేంద్ర వాయుదళం

ఎన్నిక మండలి ద్వారా జరుగుతుంది. నౌకాదళ నావికుల నియామకం నౌకాదళ నియమిత సంఘంద్వారా జరుగు తుంది. (Naval Recruitment Organisation - NRO) దీని బాధ్యత మానవ సంపన్మూలాల యోజన మరియు నౌకాదళ కేంద్ర కార్యాలయ నిర్దేశనాలయం తేసుకుంటుంది. ఈ మూడు దళాలకు మహిళలను నియమించునప్పుడు మహిళల ఎన్నిక నియామక విశేష యోజన ద్వారా జరుగుతుంది. (Women Special Entry Scheme - WSES). ఇటీవల గౌరవ సర్వోన్నత న్యాయాలయం నిర్దేశనం ప్రకారం మహిళలకు సేనా దళాల అన్ని విభాగాలలో అల్పావధి సేవకు (14 సంవత్సరాలకు పరిమితం) బదులుగా దీర్ఘావధి సేవకు అవకాశం కల్పించబడింది.

**అగ్నిపథ్ యోజనం :** భారతీయ యువకులు సేనా దళాలలో సేవ చేయడానికి అవకాశం కల్పించెడి ప్రణాళికే అగ్నిపథ్ యోజనం. ఈ యోజనం 2022లో ప్రారంభమయింది. $17^{1}/_{2}$–21 సంవత్సరాల వయస్సులోపలి యువకులు అగ్నిపథ్ యోజన ప్రకారం అర్జీపెట్టుకొని, అర్హతగాల కాలమానాలను నింపి సేనాదళాలలో చేరవచ్చు, వారిని 'అగ్నివీరులు' అంటారు. వారు 4 సంవత్సరాల కాలం సైన్యంలో సేవ చేయవచ్చు.

**నేషనల్ ఢిఫెన్స్ అకాడెమి మరియు నేవల్ అకాడెమి పరీక్ష :** కేంద్ర లోకసేవా కమిషన్ (UPSC) ఈ పరీక్షను ఏడాదికి 2 సార్లు జరుపుతుంది. ఈ పరీక్షా కలిగియుండాలి. జాతీయ రక్షణా అకాడెమి మరియు జాతీయ నౌకా అకాడెమిలో ప్రవేశం పొందడానికి ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై అకాడెమిలలో నిర్దిష్ట శిక్షణ పూర్తి చేసిన తరువాత భూసేన, వాయుసేన మరియు నౌకాదళాలలో సైన్యాధికారులుగా పదవులు పొందుతారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**రక్షణా ఉత్పాదన :** రక్షణా ఉత్పాదన కార్యకలాపాలను రెండు భాగాలుగా విభజించారు. మొదటిది డిపార్ట్‌మెంట్ చే నడిపించే కర్మాగారాలు మరియు రెండవది సార్వజనిక రక్షణా రంగంలోని కర్మాగారాలు. వీటిలో మొదటది మందుగుండు పదార్థాలు, ఆయుధాలు, ట్యాంకులు మొదలైనవి తయారు చేస్తాయి సార్వజనిక రక్షణరంగం కర్మాగారాలు, ఓడలు, విమానాలు, భూవాహనాలైన బుల్‌డోజర్లు, సబ్ మెరైన్‌లను, క్షిపణులు మొదలైన వాటిని తయారు చేస్తారు.

**మీకిది తెలిసుండనీ**

*ప్రభుత్వ అధీనంలోని రక్షణా ఉత్పాదనా పరిశ్రమలు*

*BEL (Bharath Electronics Ltd. ) - 1954*

*HAL (Hindustan Aeronautics Ltd.) - 1964*

*BEML (Bharath Earth Movers Ltd.) - 1964*

*BDL ( Bharath Dynamics Ltd.) - 1970*

**మనరక్షణా సిద్ధత మరియు పరిశోధన మరియు అభివృద్ధి :** ప్రస్తుతం మన రక్షణాదళం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నది. అందువలన దేశ సరిహద్దను రక్షించడంలో మన సైనికులు ఎల్లప్పడూ సిద్ధంగా వుంటారు. మన సైనికదళం ప్రపంచంలో 4 వ స్థానాన్ని, వైమానిక దళం 3 వ స్థానాన్ని, నౌకాదళం 7వ స్థానాన్ని పొందివుంది.

మన సైన్యాన్ని పటిష్టం చేయడానికి కారవార దగ్గర సీబర్డ్ నౌకా కేంద్రాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా 1958లో రక్షణ పరిశోధనా మరియు అభివృద్ధి సంస్థను (DRDO – Defence Research and Development Organisation) స్థాపించి, భూమి నుండి భూమికి పంపించు క్షిణులయిన పృథ్వి, త్రిశూల్, ఆకాశ్, నాగ, అగ్ని–I, అగ్ని–II, అగ్ని–III, అగ్ని–IV, అగ్ని–V, పృథ్వి–I, పృథ్వి–II, ధనుష్, శౌరి మరియు ప్రహార్. గాలినుండి గాలికి దుమికెడి క్షిపణులైన అస్త్ర, నోవేటర్ K–100, భూమి నుండి ఆకాశానికి ఎగిరెడి క్షిపణులైన ఆకాశ్, త్రిశూల్, బరాక్–8, క్రూజ్ క్షిపణులైన బ్రహ్మోస్ మరియు నిర్భయ్, జలాంతర్గామి బ్యాలిస్టిక్ క్షిపణులైన సాగరిక K–15, యుద్ధ ట్యాంక్ నిరోధక క్షిపణులైన అమోఘ్, నాగ్ మరియు హెలినా క్షిపణులను అభివృద్ధి పరచడమైంది. సబ్‌మెరిన్, ఆంటి సబ్‌మెరిన్, సాంకేతిక జ్ఞానాన్ని అభివృద్ధి పరచడమైనది. భారతదేశం ప్రస్తుతం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ మొదలగు బలమైన దేశాల వరుసలో చేరింది.

బోఫోర్స్ ఫిరంగులను కార్గిల్ యుద్ధంలో (భారత దేశం మరియు పాకిస్తాన్) సమర్థవంతంగా ఉపయోగించాయి. సమయం వస్తే అణ్వస్త్ర పోరాటాన్ని సమర్థవంతంగా ఎదురించగలం అన్న తంత్రజ్ఞానాన్ని పోక్రాన్–I, (1974) మరియు పోక్రాన్–II (1998) ప్రయోగాల ద్వారా తెలియచేశారు. అంతే కాకుండా దేశం వివిధ ప్రదేశాలలో 60 రక్షణా ప్రయోగాలయాలను స్థాపించారు. అందువలన మన దేశం హితాసక్తి, ఉజ్వల భవిష్యత్తుకు మనం సైన్యంలో చేరాలి. మన సైనుకులవలె సర్వత్యాగానికి సిద్ధంగా వుండాలి.

NOT TO BE REPUBLISHED @KTBS

**మీకిది తెలిసుండనీ**

***కార్గిల్ యుద్ధం – 1999*** *భారత పాకిస్తాన్‌ల మధ్య 1999 మే–జూన్ లో కార్గిల్ యుద్ధం జరిగింది. మే 16 న పాక్ సైనికులు కాశ్మీరులోని అత్యంత ఎత్తైన ప్రదేశం మీద వైమానిక దాడిని జరపడం ప్రారంభించారు. దీనికి సమాధానంగా 'ఆపరేషన్ విజయ్' అను పేరుతో భారతదేశం తిరుగు దాడిని ప్రారంభించింది. మొదట భారత సైన్యానికి ఓటమి కలిగింది. ఆ తరువాత పోరాటాన్ని తీవ్రతరం చేసి బోఫోర్సు ఫిరంగులతో జూన్ 14వ ప్రతిదాడి చేయగా పాకిస్తాన్ అవమానకరంగా ఓడిపోయి వెనక్కు తగ్గింది. దీనివలన పాకిస్తాన్‌కు తీవ్ర ముఖభంగమయింది. ఇది ఒక చిన్న ప్రమాణంలో జరిగిన యుద్ధం అయిననూ ప్రపంచ దృష్టికి వచ్చింది. శాంతి ప్రియ దేశమైన భారత దేశంపై దాడి చేసిన పాకిస్థాన్‌ను ఆక్రమణకారి దేశంగా ప్రపంచ మొత్తం నిందించింది. ఈ యుద్ధం భారతీయులలో జాతీయసమైక్యతను ప్రేరేపించింది.*

*ఈ యుద్ధంలో భారత దేశం యొక్క సుమారు 30.000 మంది సైనికులు పాల్గొన్నారు. పాకిస్థాన్ వారి ఆక్రమణకారుల సంఖ్య 5000 అని యుద్ధ తరువాత అంచనా వేశారు. భారత సైనికదళానికి సహాయంగా 'భారతీయ వైమానిక దళం ''ఆపరేషన్ సేఫ్డ్‌సాగర్'' అను కార్యాచరణను ప్రారంభించింది. సాగర్ జూలై చివరి వారంలో భారత సైన్యం చివరి దాడిని ఆరంభించింది జూలై 26 లో పోరాటం నిలిపివేశారు. పాకిస్థాన్ పై విజయాన్ని సాధించిన దినాన్ని కార్గిల్ విజయ దివస్ (కార్గిల్ విజయోత్సవ దినం) అని భారత దేశంలో జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూలై 26వ తేదిని ఈ దినంగా ఆచరిస్తున్నాం.*

**ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థ (Paramilitary Fora)**

మన రక్షణాదళాలకు సహాయం కోసం ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థను వివిధ సంస్థల ద్వారా కల్పించారు. ఆ సంస్థలు :

**ప్రాంతీయ సేన (Territorial Army) :**

1. ప్రాదేశిక సైన్యం (Territorial Army)
2. ఎన్.సి.సి (National Cadet Corps)
3. తీరప్రాంతపు రక్షణాదళం (Coastal Guard)
4. సరిహద్దు భద్రతా దళం (Border Security Force)
5. పౌర రక్షణాదళం (Civil Defence)
6. గృహ రక్షణా దళం (Home Guards)
7. రెడ్‌క్రాస్ (Red Cross)

@KTBS NOT TO BE REPUBLISHED

**ప్రాదేశిక సైన్యం (Territorial Army)**: ఇది స్వల్పకాలిక ఒక సిబ్బంది సంస్థ. దీనిని 1948లో పార్లమెంట్ చట్టం ప్రకారం స్థాపించారు. దీనిలో వృత్తిపరమైన సైనికులుండరు. కేవలం అభిరుచి కలిగిన వ్యక్తులు తమ తీరిక సమయాలలో సైనిక శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించారు. ఉద్యోగస్తులు 18 సంవత్సరాలనుండి 42 సంవత్సరాల వయస్సు కలవారు ఈ సర్వీసులలో చేరడానికి అర్హులు. వీరి కార్యమేమిటంటే అత్యవసర పరిస్థితిని ఎదిరించు సందర్భాలలోను ప్రకృతి వైపరీత్యాల సమయంలోను కార్యాన్ని నిర్వహించడం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 9న ప్రాదేశిక సేనా దినంగా నిర్ణయించారు.



**ఎన్.సి.సి (National Cadet Corps)** : ఎన్.సి.సి దేశంలో ఒక ప్రధాన యువశక్తి సంస్థ అయి 1948లో దీనిని స్థాపించారు. దీనిని పాఠశాలలు, కళాశాలలు విశ్వ విద్యాలయాల విద్యార్థులు స్వయం ఆసక్తితో చేరుటకై ప్రారంభించారు. అయితే దీని ముఖ్య ఉద్దేశ్యం వ్యక్తిగత గుణాలను అభివృద్ధి పరచుకోవడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం, స్నేహభావాన్ని పెంపొందించుకోవడం ఆదర్శ స్నేహభావాలను పెంపొందించుకోవడం. ఇది క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందిన మానవదళాన్ని కలిగి వుండి దేశం యొక్క అత్యవసర పరిస్థితులలో దేశానికి సహాయపడుతుంది. ఎన్.సి.సి.లో రెండు విభాగాలు కలవు. అవి ఏమిటంటే సీనియర్ విభాగం అంటే కళాశాల విద్యార్థులను, జూనియర్ విభాగం అంటే పాఠశాల విద్యార్థులను చేర్చుకోవడం. ఈ క్యాడెట్‌లకు చాలా సౌలభ్యాలు కల్పించారు. అవి ఏవనగా:

- ఎన్.సి.సి శిక్షణ పొందిన వారికి రక్షణా నౌకాదళంలో చేరడానికి విశేష అవకాశం.
- శిక్షణలో ముగించుకొని ప్రమాణ పత్రం పొందిన విద్యార్థులకు వృత్తిపర విద్యా కోర్సులలో రిజర్వేషన్ సౌలభ్యం.
- తర్ఫీదు అవధిలో క్యాడెట్‌లు ఈ కింది సాహసాలు నేర్చుకుంటారు.
- దూరంగా నడవడం (హైకింగ్)
- సాహస ప్రయాణం (ట్రెక్కింగ్)

©KTBS NOT TO BE REPUBLISHED

- జారుడాట (గ్లైడింగ్)
- పర్వతారోహనం (స్కేలింగ్)

**కార్యాచరణం**

మీ పాఠశాలలోని ఎన్.సి.సి స్కౌట్స్ మరియు గైడులను కలిసి ఎక్కువ వివరాలు మరియు ప్రత్యక్ష అనుభవాన్ని పొందండి.

**తీర ప్రాంతపు రక్షణాదళం (Indian Coast Guard) :** ఇది ఒక తాత్కాలిక మిలటరీదళం. ద్వితీయశ్రేణి రక్షణా వ్యవస్థలో ఇది చాలా ముఖ్యమైనది. ఈ మధ్యనే అంటే 1978లో రచింపబడింది. ఇది సముద్ర సంబంధమైన దేశహితాశక్తికి సంబంధించిన రక్షణాదళం అయింది. ఇది 7,516.5కి.మీ. తీరప్రాతంలో ప్రదేశ రక్షణా కార్యాన్ని నిర్వహిస్తుంది. ఈ రక్షణా దళం నౌకలకు వీరోచితమైన పేర్లను పెట్టారు. అవి పృథార్, విక్రమ్, విజయ మరియు వీర. అక్రమ సముద్ర వ్యాపారం, దొంగ రవాణా వంటి అవ్యవహారాలను అరికట్టుటకు ఇది సహాయకారిగా పనిచేస్తుంది. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో కలదు. దీనికి ఒక డైరెక్టర్ జనరల్ ఉంటారు. ఈ విభాగం నాలుగు ప్రాదేశిక కార్యాలయాలను కలిగివుంది. ముంబై, చెన్నై, గాంధీనగర్, అండమాన్ నికోబార్‌లోని పోర్టు బ్లేయర్ (శ్రీ విజయపూర్)లో వీనిని స్థాపించారు.

*తీరప్రాంతపు రక్షణదళం సుమారు 1402 అత్యాధునిక నౌకలు మరియు 381 విమానాలు మరియు 60 హెలికాప్టర్‌లను కలిగివుంది. 12,585 సైనికులు ప్రాంతంలో ఉంటారు.*

**ఫిబ్రవరి 1 – భారతీయ తీరప్రాంత రక్షణా దళం దినోత్సవం**

**సరిహద్దు భద్రతా దళం (Border Security Force) :** సరిహద్దు భద్రతా దళాన్ని 1965లో స్థాపించారు. దళం సైనికులు భారతదేశం పాకిస్తాన్ మరియు బాంగ్లాదేశ్‌లతో కూడిన సరిహద్దును కట్టుదిట్టంగా కాపాడుతున్నది. దీని శిక్షణ కేంద్రం బెంగళూరులోని యలహం కలో ఉంది. సరిహద్దు భాగంలో అతిక్రమణ మరియు అక్రమ ప్రవేశం, దొంగ రవాణాలను అరికట్టడానికి ఇది సహాయపడుతుంది.

**పౌర రక్షణ (Civil Defence) :** దీని ముఖ్యగురి జీవరక్షణ లేదా నాగరిక జీవనాన్ని పరి రక్షించడం. పౌరుల ఆస్తిని నాశనం చేయడాన్ని నియంత్రిచడం, కర్మాగారాల ఉత్పాదన పై జరుగు అక్రమాలను అరికట్టడం. ఇది స్వచ్ఛంధ సంస్థ. ఈ పౌర రక్షణా కార్యకలాపాలు దేశంలో సుమారు 22 భాగాలకు లేదా నగరాలకు నిర్బంధం చేయబడినది. ప్రస్తుతం 13 లక్షల పౌర రక్షణా స్వయం సేవకులు వున్నారు. ప్రస్తుతం 13 లక్షల మంది పౌర రక్షణా స్వయం సేవకులు ఉన్నారు. వారిలో 6.64 లక్ష స్వయం సేవకులకు శిక్షణ నివ్వడం జరిగింది.

**గృహ రక్షణ దళం (Home Guards) :** గృహరక్షణదళం ఒక స్వయం సేవక శక్తిగా వుంది. ఇది 1946లో మొదటి సారిగా అమలు లోనికి వచ్చింది. స్థానిక పోలీసులకు సహాయంగావుంటుంది. ఇది పౌర సమాజంలో మత కలహాలను నియంత్రించడంలో, శాంతి సువ్యవస్థను కాపాడడంలోను,

© KTBS NOT TO BE REPUBLISHED

ఎన్నికల సందర్భాలలో పోలీసులకు సహాయకారిగాను వుంటుంది. ఈ దళాన్ని కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పరచుకున్నాయి. 1962 లో చైనా వల్ల భారత దేశం యొక్క ఆక్రమణ జరిపినప్పుడు అస్థిత్వంలో వున్న స్వయం సేవకులు భారత సైనికుల యూనిఫార్మ్‌లు వేసుకుని వారికి సరిగా యుద్ధంలో పోరాడారు. భారత దేశంలో సుమారు 5,73, 793 మంది హోంగార్డ్ దళంలో ఉన్నారు.

**భారతీయ రెడ్‌క్రాస్ సొసైటి (Indian Red Cross Society) :** రెడ్‌క్రాస్ సంస్థ జాతీయ, అంతర్జాతీయ సంస్థగా వుంది. 1920లో భారత దేశ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా అమలులోనికి వచ్చింది. దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో కలదు.

భారత దేశం యొక్క రెడ్ క్రాస్ సంస్థ మానవీయ స్వయం సంస్థ గావుంటుంది. సుమారు 700 శాఖలను కలిగి వుండి దేశ రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలలో కలదు. భారత దేశ రాష్ట్రపతి దీనికి అధక్షుడు. గవర్నరు రాష్ట్రశాఖకు అధ్యక్షులు. అంతేకాకుండా ఒక సెక్రటరీ జనరల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా వుంటారు. ఈ సంస్థ దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితి సందర్భంలో ప్రజలకు సహాయం చేస్తుంది. ఇది ఏ బేధభావం లేకుండా యుద్ధంలో గాయపడిన వారికి, అనారోగ్యంతో బాధపడేవారికి సేవలు అందిస్తుంది.

**భారతీయ రెడ్‌క్రాస్ సొసైటి ప్రాథమిక సూత్రాలు :** ఈ సంస్థ 7 మూల భూత తత్వాలను కలిగివుంది. అవి (1) మానవీయత (2) నిష్పక్ష పాతం (3) తటస్థం (4) స్వాతంత్ర్యం (5) స్వయం సేవ (6) ఐక్యత (7) విశ్వవ్యాప్తం

NOT TO BE REPUBLISHED ©KTBS

## మే 8 – విశ్వ రెడ్‌క్రాస్ దినోత్సవం

**శౌర్య ప్రశస్తులు :** భారతీయ భూసేన, నౌకాదళం మరియు వాయుసేన మరియు కేంద్ర రిజర్వ్ (ఆర్మ్‌డ్) పోలీస్ దళాల అధికారి అలాగే సిబ్బందికి ఈ కింది శౌర్య ప్రశస్తులు ఇచ్చి, గౌరవించి ప్రోత్సహించబడుతోంది.

**యుద్ధకాలంలో ఇచ్చెడి శౌర్య ప్రశస్తులు :**

1) పరమవీర చక్ర 2) మహావీర చక్ర 3) వీర చక్ర

**శాంతి కాలంలో ఇచ్చెడి శౌర్య ప్రశస్తులు :**

1) అశోక చక్ర 2) కీర్తి చక్ర 3) శౌర్యచక్ర

మన మూడు రక్షణా దళాలతో పాటు రెండవ వరుస రక్షణా దళాలనుండి దేశం సురక్షతంగా ఉంది. మన సైనికులకు మద్దతు నివ్వడం ప్రతి పౌరుని కర్తవ్యం.

*జాతీయ భద్రతా దళం* ***(NSG - National Security Guard) :*** *ఇది భారత దేశంలోని గంభీరమైన తీవ్రవాద కృత్యాలను అరికట్టడానికి అసాధారణ సందర్భాలలో కార్యచరణకు దిగెడి దళం. ఈ సంస్థ 22-09-1986లో ఉనికిలోనికి వచ్చింది. 'సర్వత్ర సర్వోత్తమ సురక్షా' (సర్వత్ర సర్వోత్తమ భద్రత) ఈ సంస్థ యొక్క ధ్యేయ వాక్యం.*

*విశేష రక్షణా గుంపు* ***(SPG - Special Protection Group) :*** *భారతదేశ ప్రస్తుత ప్రధానమంత్రి మరియు మాజి ప్రధాన మంత్రులు అలాగే వారి నికట కుటుంబ సభ్యులకు భద్రత ఒదిగించడానికి ఈ దళాన్ని 1985లో ఉనికిలోనికి తీవడమైనది 'శౌర్యం సమర్పణం సుర్క్షణం' (శౌర్య భక్తి మరియు రక్షణ) ఈ సంస్థ యొక్క ధ్యేయ వాక్యం.*

**రక్షణా దళాలు – అంతర్జాతీయ శాంతి :** మన సైనిక దళాలు కేవలం దేశ రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచ సంస్థయొక్క శాంతి పాలనా దళం (UNPKF-United Nations Peace Keeping Force) విదేశాలలోను శాంతి స్థాపనకు కృషి చేయడం వలన గౌరవాన్ని పొందాయి. ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణలో మనసైనికులు గాఝు, కొరియా, కాంగో, శ్రీలంక మొదలైన దేశాలలో సేవను చేసి పేరు గడించారు. మన సైనికుల సహాయం వలన 1971లో బాంగ్లాదేశ్ స్వతంత్ర దేశమయింది.

ఈ విధంగా యుద్ధ సమయంలో మాత్రమే కాకుండా శాంతి సమయాలలోను మన రక్షణా దళం దేశంకోసం కృషి చేస్తుంది. ప్రవాహం, భూకంపం, కరువు, తుఫాను మొదలైన ప్రకృతి వైపరిత్యాలు సంభవించిన కష్ట సమయాలలో కూడ సహాయం చేస్తుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

మీకిది తెలిసుండనీ

**కేంద్ర సాయుధ (సశస్త్ర) పోలీస్ దళాలు** (CAPF - Central Armed Police Forces)

1) అస్సాం రైఫల్ (AR - Assam Rifles)
2) సరిహద్దు భద్రతా దళం (BSF - Border Security Force)
3) కేంద్రీయ పారిశ్రామిక భద్రతా దళం (CISF - Central Industrial Security Force)
4) కేంద్రీయ రిజర్వు పోలీస్ దళం (CRPF - Central Reserve Police Force
5) ఇండో టిబెటియన్ బార్డర్ పోలీస్ (ITBP - Indo Tibetan Border Police)
6) జాతీయ భద్రతా దళం (NSG - National Security Guard)
7) సాయుధ (సశస్త్ర) సీమాబల్ (SSB - Sashastra Seema Bal)

**మే 29 – ప్రపంచ సంస్థ యొక్క శాంతి స్థాపకుల అంతర్జాతీయ దినోత్సవం**

### మీకిది తెలిసుండనీ

- భూసేన, వాయుసేన, నౌకాదళం, NCC మరియు భారతీయ తీర ప్రాంత కదళంలు పరిపాలనా పరంగా కేంద్ర రక్షణా సచివాలయ వ్యాప్తికి లోబడివుంటాయి.
- కేంద్ర సాయుధ పోలీస్ దళాలు పరిపాలనా పరంగా కేంద్ర హోం సచివాలయ వ్యాప్తికి లోబడివుంటాయి.
- AR భారతదేశం మరియు మయన్మార్‌ల మధ్యగల సరిహద్దును రక్షిస్తుంది.
- BSF - భారతదేశం మరియు పాకిస్తాన్ అలాగే భారతదేశం మరియు బాంగ్లాదేశ్‌ల మధ్యగల సరిహద్దును రక్షిస్తుంది.
- ITBP భారతదేశం మరియు చైనా దేశాల మధ్యగల సరిహద్దును రక్షిస్తుంది.
- SSB భారతదేశం మరియు నేపాల్ అలాగే భారతదేశం మరియు భూటాన్ దేశాల మధ్యగల సరిహద్దును రక్షిస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

### అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. మన మూడు రక్షణా దళాల సర్వసైన్యాధ్యక్షుడు _________ .
2. భూసేన ప్రధానాధికారిని _________ పిలుస్తారు.
3. రక్షణ సచివాలయం ప్రధాన కార్యాలయం _________ లో వుంది.
4. హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం _________ లో ఉంది.
5. సరిహద్దు భద్రతాదళం తర్ఫీదు కేంద్రం _________ లో ఉంది.
6. భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ _________ లో స్థాపించ బడింది.

**II. ఈ కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి.**

7. మన రక్షణా సచివాలయంలోని 5 శాఖలు ఏవి?
8. భారతీయ భూ సేనా నిర్మాణం గురించి వివరించండి?
9. భారతీయ భూసేన కమాండులు ఏవి?
10. భారతీయ వాయుదళం శిక్షణా కేంద్రాలు ఏవి?
11. సైన్యంలో నియమించ బడడానికి అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు ఏవి?

12. ఎన్.సి.సి లక్ష్యా లేవి? ఎన్.సి.సి క్యాడెట్‌లకు లభించెడి సౌకర్యాలు ఏవి?

13. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గురించి రాయండి.

**III. కార్యాచరణాలు :**

1. మనదేశ భద్రత మన సైనిక దళం పై ఆధార పడివుంది. అన్న అంశంపై ఒక వ్యాసరచన పోటీ ఏర్పరచండి.
2. మీకు దగ్గరలో వున్న రెడ్‌క్రాస్ సంస్థకు వెళ్లి అవి నిర్వహించుచున్న కార్య కలాపాలను గురించి తెలుసుకోండి.
3. మాజీ సైనికులను పాఠశాలకు ఆహ్వానించి వారి అనుభవాలను తెలుసుకోండి.

**IV. కార్య యోజనాలు :**

1. మన సైనిక దళం చిత్రాలను గీచి పాఠశాలలో ప్రదర్శించండి.
2. పాఠశాలలో భారతీయ రెడ్‌క్రాస్ సొసైటి కేంద్రం (యూనిట్) తెరచి సర్వజన సేవ చేయండి.
3. యుద్ధ విమానాలు, యుద్ధ నౌకల చిత్రాలను సేకరించండి.

* * * * *

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 23

# జాతీయ సమైక్యత

W3A6V4

**ఈ క్రింది అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- జాతీయ సమైక్యత అర్థం.
- దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగించే అంశాలు.
- జాతీయ సమైక్యతను ప్రోత్సహించె అంశాలు.

**జాతీయత :** దేశం అనుపదంనుంచి 'జాతీయత' అన్న పదం వచ్చింది. ఆధునిక విద్వాంసుల అభిప్రాయంలో జాతీయతను నిర్ణయించు అంశాలు : నేను నివసించు చున్న భూమిని నా మాతృ భూమి అని తెలుసుకోడం. ఆ జన సమూహంలో పరస్పర సోదరులన్న భావన, దేశం సుఖ దుఃఖాలను సమానంగా పంచుకోవడం. ఇటువంటి ప్రజలు దేశ ప్రజలని మరియు ఈ భావనను జాతీయత అని అంటారు.

అనాది కాలంనుండి భారత దేశమంతా నివసించుచున్న ప్రజలలో జాతీయ భావనలు ఉండడం కనబడు తుంది. జాతీయత మనదేశం మీద జరిగిన విదేశీ ఆక్రమణలకు విరుద్ధంగా పోరాడటాన్ని ప్రేరేపించింది. ఈ జాతీయ భావనే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా మన పోరాటానికి మూల స్ఫూర్తినిచ్చింది.

@KTBS NOT TO BE REPUBLISHED



ప్రతి సంవత్సరం జనవరి 26న న్యూఢిల్లీలోని కర్తవ్య పథంలో జరిగెడి గణతంత్ర దినోత్సవం యొక్క పేరేడ్ మన దేశ సమైత్యతను చాటెడి బృహత్ దృశ్యం వైభవంగా ఉంటుంది.

**జాతీయ సమైక్యత :** మన దేశంలోని ప్రజలు అందరూ ఒక్కటే అన్న భావననే జాతీయ సమైక్యత అని అంటారు దీని అర్థం వివిధ జాతి, మతం, సంస్కృతి, వివిధ భాషలు మాట్లాడే ప్రజలందరూ ఒక్కటే మనమంతా ఒక్కటే అని గుర్తించుకోవడం. ఈ విధమైన ఐక్యత శక్తివంతమైన దేశాన్ని కట్ట డానికి చాలా ప్రాముఖ్యతను కలిగిస్తుంది.

భారత దేశం విశాలమైన దేశం. ఈ దేశంలో సుమారు భాషలు మరియు ఉప భాషలు మాట్లాడు ప్రజలు ఉన్నారు. రాజ్యాంగంలోని 8వ అధికారం ప్రకారం ప్రజలు ఉన్నారు రాజ్యాంగంలోని 8వ అధికరణం ప్రకారం దీనిలో 22 భాషలను అధికారిక / అనుసూచిత  భాషలుగా మన రాజ్యాంగం అంగీకరించింది. మన దేశంలో అనేక ధర్మాలు మరియు మతాలు (హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన, సిఖ్ మరియు పార్సి) ఆచరణలో వుండడం ఒక అద్వితీయ లక్షణం. అదే విధంగా వివిధ దుస్తులు, ఆహార పద్ధతి మరియు సామాజిక వ్యవస్థ ఉన్ననూ మన మందరం ఒక్కటే అన్న భావన కలిగివున్నారు. భౌగోళికంగాను మరియు ప్రకృతి సిద్ధంగా వైవిధ్యత ఉన్నప్పటికి రాజకీయంగా ఒక్కటిగా ప్రతి భాగం రాజ్యాంగ పరిధికి లోబడి వున్నాయి.

**భిన్నత్వంలో ఏకత్వం:** భారత దేశం అనేక భిన్నత్వాల మధ్య ఐక్యత అనునది మూలవునాదిని కలిగి వున్నది. భౌగోళిక, సామాజిక, భాష, సంప్రదాయం, రాజకీయం, ధర్మం, ప్రజలు మరియు సంస్కృతులలో అనేక భిన్నత్వాన్ని కలిగి ఉన్ననూ హిమాలయం నుంచి కన్యాకుమారి వరకు భారత దేశం జీవన విధానంలో ఏకత్వాన్ని కలిగివుంది. ఏక రూప పరిపాలనా వ్యవస్థ, సులభ సంపర్క సాధనాలు, ఆధునిక విద్యావిధానం, న్యాయ పరిపాలనా పద్ధతులు మొదలైనవి ఐక్యతా భావాన్ని కలిగిస్తున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

**భిన్నత్వంలో ఏకత్వాన్ని కల్పించే అంశాలు :**

**భౌగోళిక ఐక్యత :** ప్రపంచంలో మన భారతదేశాన్ని ఉత్తరాన హిమాలయ పర్వతాలు, తూర్పున బంగాళాఖాతం, దక్షిణాన హిందూ మహాసముద్రం, పశ్చిమాన అరేబియా సముద్రం ఇతర దేశాల నుండి వేరుచేసి భారత దేశాన్ని నైసర్గికంగా, ఒక్కటిగా చేసింది. భౌగోళికంగా నివసించు చున్న ప్రజలు జాతీయగీతాన్ని పాడడం జాతీయ సమైక్యతను సూచిస్తుంది.

**రాజకీయ ఐక్యత :** అనాది కాలంనుంచి ఏకరూపాన్ని పొందివున్న భారతదేశం ఇప్పటికి ఒకే రాజ్యాంగం, ఏకరూప చట్టం, విద్యాపద్ధతి ఏకరూప న్యాయాంగ వ్యవస్థ ధృడమైన కేంద్ర ప్రభుత్వ పరిపాలన వలన రాజకీయ ఐక్యతను సాధించింది. మనం మనమందరు భారతీయులం అనే

భావనతో కూడిన రాజకీయ పాలనా విధానం, విద్య, చట్టాలు సంపర్క సాధనాలు మొదలగునవి సర్వ సామాన్య కొలమానాలు గా ఉన్నాయి.

**ధార్మిక ఐక్యత :** భారత దేశం అనేక మతాలతో కూడివుంది. హిందూ, బౌద్ధ, జైన్, సిఖ్, క్రిష్టియనులు, ముస్లిం, పార్శి మొదలయిన మతాలు ఇక్కడ స్థిర బడ్డాయి. ప్రతి ఒక్క మతం తనదే అయిన పండుగల సందర్భాలను ఆచరిస్తుంది. ఒక మతం ప్రజలను మరొక మతం ప్రజలతో చేరి జరుపుకోవడం ద్వారా ఐక్యతా భావనను కల్పించడమే సర్వమత సమన్వయం మరియు భారత దేశం అన్ని అన్ని మతాలవారు తమతమ మతాన్ని అనుసరించు సమాన హక్కు పొంది ఉన్నది.

**భాషాఐక్యత :** భారత దేశం వివిధ భాషలకు పుట్టినిల్లు. అనేక భాషలకు సంస్కృత భాష మూలంగా కలదు. వివిధ భాషలను మాట్లాడు ప్రజలు భారత దేశంలో వున్నారు. ప్రతి ఒక్క రాష్ట్రం తనదే అయిన భాషా సాహిత్యాన్ని కలిగివుంది. అయినా భాషా ఐక్యతకు భంగం కలుగలేదు. ఒకే భాష మాట్లాడు ప్రజలు ఇతర భాషలను గౌరవిస్తారు.స

**సాంస్కృతిక ఐక్యత :** భారత దేశంలో వివిధ జాతుల ప్రజలు, ధర్మాలు ఉన్నాయి. సాంస్కృతిక ఐక్యత అన్ని చోట్ల చూడవచ్చు. వివిధ భూభాగాలలో ప్రజలు తమదే అయిన సంప్రదాయం, ఆచార విచారాలు, వేషభూషణ, ఆహార పద్ధతి, జీవన శైలి మొదలైన సాంస్కృతిక వైవిధ్యతను కలిగి వున్ననూ సమైక్యతను కలిగి వున్నారు.

**జాతీయ సమైక్యతను పెంపొందించే అంశాలు : (పోత్సాహించు అంశాలు)**

**లౌకిక వాదం :** భారత దేశం ఒక లౌకిక దేశం. ధర్మవిరోధ దేశంకాదు. దాని అర్థం దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు తనదే అయిన మతాన్ని అనుసరించు ధార్మిక హక్కును పొందివున్నాడు. సర్వధర్మ సమన్వయం కలదు. అందువలన ఇది దేశ ఐక్యతను ప్రోత్సహిస్తున్నది.

**ప్రజా ప్రభుత్వం :** భారత దేశం ప్రజాస్వామ్య దేశం. దేశ ప్రజలందరూ చట్టంలో సమానులు ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలలో దేశంలో ప్రజలందరూ ఒక్కరే అని పరిగణించారు. ప్రజల వివిధ భాష మరియు సంస్కృతి ఆధారంగా బేధభావం చూపించకూడదు, దీనివలన భారతదేశం ఒక ఐక్యత దేశం అని తెలుపబడింది.

**జాతీయ పండుగలు :** జాతీయ పండుగలయిన స్వాతంత్ర్యోత్సవం, గణతంత్ర దినోత్సవం, గాంధి జయంతి మొదలైనవి భారతీయులను ఒక్కటిగా చేర్చుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

ఈ పండుగలను భారతీయ పౌరులందరూ ప్రతి ఒక్క భాగంలోనూ ఆచరిస్తారు. ఏదైన భాషను, సంస్కృతిని పరిగణించకుండా ప్రజలందరూ ఆచరించడం వలన మన జాతీయ పండగలు మనమందరం జాతీయతను గుర్తుచేస్తున్నాయి.

**మన జాతీయ చిహ్నాలు :** మన జాతీయ చిహ్నాలు జాతీయ ముద్ర, జాతీయగీతం, జాతీయ పతాకం, జాతీయ పుష్పం, జాతీయ పక్షి, జాతీయ జంతువు మొదలయినవి కూడ మనమంతా ఒక్కరే అని గుర్తించుకోవడానికి సహాయంగా వున్నాయి. ఈ అంశం సహా ఆచరణ సందర్భాలలోను, విపత్తుల సందర్భాలలోను మనమంతా ఒక్కటే అని కలిసి వుండడానికి ఈ జాతీయ చిహ్నాలు దోహద పడతాయి.



జాతీయ ముద్ర


జాతీయ పక్షి – నెమలి


జాతీయ పుష్పం – కమలం


జాతీయ జంతువు – పులి

© TBS NOT TO BE REPUBLISHED

**పరస్పరం అన్యోన్యత :** కేంద్ర ప్రభుత్వాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ఉద్దేశ్యాలతో కార్యాలను నిర్వహిస్తాయి. దేశంలోని ప్రతి ఒక్క విభాగం ఇంకొక భాగం పై ఆధారపడివుంది. ఆయా భాగాలలోని ఉత్పాదనలు ఆర్థికాభివృద్ధిని కలిగిస్తాయి. ఉదాహరణ : పంజాబ్‌లో గోధుమలు పండిస్తే తమిళనాడులో అమ్మ బడతాయి. పత్తి గుజరాత్‌లో పండిస్తే బిహారులో అమ్మ బడుతాయి. అందువలన ఏభాగమైన ఇతర భాగాలమీద ఆదారపడివుంటాయి. ఏది సంపూర్ణంగా స్వావలంబన కలిగి వుండదు. ఈ అంశం కూడ మనమంతా ఒకే దేశానికి చెందిన వారమని సూచిస్తుంది.

ఇవే కాకుండా ఇతర అంశాలైన సంపర్క విధానం, సమూహ మాధ్యమాలు, నైసర్గిక అంశాలు, వివిధ సంస్కృతులు, ప్రాంతీయ తత్వం, మతం, భాష మొదలైనవి కలిగి వున్ననూ మొత్తం దేశప్రజలు ఒక్కటే అన్న ఐక్యతను చూపుతుంది.

**కార్యాచరణం :**
మీ పాఠశాలలో జాతీయ సమైక్యతను పెంపొందించే సందర్భాల గురించి క్లుప్తంగా రాయండి.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. గణతంత్ర దినోత్సవం __________ పండుగలలో ఒక్కటి.
2. మన రాజ్యాంగంలో అధికారిక / అనుసూచిత అంగీకరించిన భాషలు __________.
3. మన జాతీయ జంతువు __________ .
4. మన జాతీయ పక్షి __________ .

**II. ఈ కింది ప్రశ్నలకు సహ విద్యార్థులతో చర్చించి సమాధానాలు రాయండి.**

5. జాతీయత అంటే ఏమిటి?
6. జాతీయ సమైక్యత అంటే ఏమిటి?
7. భిన్నత్యంలో ఏకత్వాన్ని కల్పించు అంశాలేవి?
8. జాతీయ సమైక్యతను పోత్సహించు అంశాలేవి?

**III. కార్యాచరణాలు :**

1. భిన్నత్వంలొ ఏకత్వాన్ని కలిగించు చిత్రాలను తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించండి.
2. మీ ప్రాతంలో వివిధ మతాలవారు / ధర్మాలవారు ఆచరించు పండుగల పద్ధతి గురించి సంబంధించిన వారి దగ్గర విషయాన్ని సేకరించి, ఒకని వేదిక తయారు చేయండి.

**IV. కార్యయోజనాలు :**

1. జాతీయ సమైక్యతను పెంపొందించే ఛాయా చిత్రాలను సేకరించండి.
2. మీ పాఠశాలలో ఆచరించెడి జాతీయ పండుగల గురించి ఒక వ్యాసం రాయండి.
3. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం గురించి వ్యాసం రాయండి.

* * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 24

# అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం ఒక పరిచయం

S9C5N5

**ఈ అధ్యాయం అభ్యసనం తర్వాత ఈ కింది అంశాలను తెలుసుకొంటారు.**

- అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం
- అంతర్జాతీయ సంబంధాల ముఖ్య వ్యాఖ్యానాలు
- అంతర్జాతీయ సంబంధాల స్వరూపం మరియు వ్యాప్తి
- అంతర్జాతీయ సంబంధాల అధ్యయనపు ప్రాముఖ్యత

NOT TO BE REPUBLISHED
©KTBS

**పీఠిక :** మధ్యయుగపు ప్రపంచంలో 195 సార్వభౌమ దేశాలుకలవు. ఈ దేశాల సర్వతంత్ర స్వతంత్రంగావున్నను స్వయం పరిపూర్ణ (సంపూర్ణ) దేశాలు కాలేదు. వ్యక్తికాని లేదా వారిని ప్రతినిధిస్తున్న దేశంకాని తన ప్రజల లోపదోషాలను నివారించుటకు మరొక దేశంతో సంపర్కసాధించుట అవసరం ఈ విధమైన అనివార్యాలను అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి పరిచయం రాయబడింది.

**అర్థం మరియు వ్యాఖ్యానాలు :** అంతర్జాతీయ సంబంధాలు అనే పదం అర్థం దేశం. రాష్ట్రాల మధ్య అంతర్‌సంబంధం అవుతుంది. 'ఇంటర్ నేషనల్ రిలేషన్స్' అనే పదాన్ని మొట్ట మొదటి సారిగా జెరమిబెంథ్యాయ్ గారు 1789లో ప్రచురించబడిన తనపుస్తకం 'ప్రిన్సిపల్స్ ఆఫ్ మోరల్స్ అండ్ లెజిస్లేషన్' (Principles of Morals and Legislation) అను పుస్తకంలో ఉపయోగించారు.

ఈ కింది ఇవ్వబడిన కొన్ని విద్వాంసుల వ్యాఖ్యానాలు అంతర్జాతీయ సంబంధాలను అర్థంచేసుకోవడానికి సహాయపడుతుంది.

**క్వీన్సి రైట్ :** అంతర్జాతీయ సంబంధాలనునది వివిధ గుంపులు, రాష్ట్రాలు, దేశాలు, ప్రభుత్వాలు, ప్రజలు, ప్రాంతాలు, సంఘాలు మరియు మత పరమైన సాంస్కృతిక మరియు పారిశ్రామిక సంస్థల సంబంధాల గురించి అధ్యయనం చేయడమైంది.

**హ్యాన్స్ జె మార్గంథో :** వీరు అంతర్జాతీయ సంబంధాలను అంతర్జాతీయ రాజకీయాలు అని పిలిచాడు. అంతర్జాతీయ రాజకీయాలు దేశాల మధ్య శక్తికోసం పోరాటం మరియు దాని వినియోగం అవుతుంది.

**శ్వరూపం (స్వభావం) :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయానికి తనదే అయిన ఆకృతి వుంది. దానిని ఈ కింది విధంగా చర్చించబడింది.

**1. మార్పు స్వభావం (స్వరూపం) :** అంతర్జాతీయ సంబంధాల స్వరూపం / స్వభావం చలన శీలనమైంది. ఇది ప్రపంచ రాజకీయాల్లో ఏం జరిగింది? ఏం జరుగుతూవుంది? మరియు తర్వాత ఏం జరుగుతుందో అనే పరిపూర్ణ విశ్లేషణం.

**2. అంతర్ క్రమ శిక్షణ విషయం :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం ఇతర సామాజిక శాస్త్రాల మాదిరిగానే అంతర్ క్రమ శిక్షణ స్వభావం కలిగివుంటుంది. ఇది ఇత సామాజిక శాస్త్రాల పై ప్రభావం చూపింది మరియు వాటినుండి ప్రభావానికిలోనైంది.

**3. దేశ (జాతీయ) రాష్ట్రమే ప్రాథమిక యూనిట్ :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో రాష్ట్రా ప్రవర్తన రాష్ట్రాల సంబంధాల చోదక శక్తి. అందువలన జాతీయ రాష్ట్రాన్ని అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో ప్రాథమిక యూనిట్‌గా పరిగణించబడింది.

**4. జాతీయ ఆసక్తి మరియు జాతీయ శక్తులు (అధికారాలు) ప్రాథమిక అంశాలు :** జాతీయ ప్రయోజనాల పరిరక్షణ రాష్ట్ర ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని మనస్సులో పెట్టుకొనే దేశాలు ఇతర దేశాలతో సంబంధాలను అభివృద్ధి చేసుకొంటున్నాయి. అలాగే ఒక దేశం యొక్క శక్తి ఆ దేశపు ఆసక్తులను నెరవేర్చడంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

**5. అధికారం కోసం పోరాటం :** హ్యాన్స్ జె. మార్గాంథోర్ ప్రకారం అంతర్జాతీయ రాజకీయాలు అధికారం లేదా శక్తికోసం పోరాటం. ఏ దేశం ఎక్కువ అధికారం లేదా శక్తిని కలిగివుంటుందో అది ఇతర దేశాల పై తన ఆసక్తులను నెరంకార్చుకోవడానికి ప్రభావితం చేస్తుంది.

**6. దేశాల మధ్య పరస్పర చర్య మరియు ప్రతిక్రియ :** ప్రస్తుత ప్రపంచంలో ఏ దేశము స్వేయ పరిపూర్ణం కాదు. ప్రతియొక్క దేశముం ఏదో ఒక విధంగా మరొక దేశంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల తమ తమ ఆసక్తుల సంరక్షణకోసం పరస్పరచర్య మరియు ప్రతిక్రియలో పాల్గొనియుం డుట అనివార్యం.

**7. సిద్ధాంత నిర్మాణానికి ప్రాయోగికం మరియు విశ్లేణాత్మక పద్ధతుల ఉపయోగం :** జ్ఞాన శాఖల అధ్యయనానికి ఆధారంగా వున్నాయి. దీని ప్రకారం అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం లో కూడా సిద్ధాంతాలు ఆధారంగా వున్నాయి. ఈ సిద్ధాంతాలు సూత్రప్రాయంగా (Normative) మరియు ప్రాయోగిక (Empirical) స్వభావం / స్వరూపాన్ని పొందియుంది. విశేషంగా అంతర్జాతీయ సంబంధాల విద్వాంసులు దీని అధ్యయనాన్ని వైజ్ఞానీకరణం చేయాలనే కారణంకోసం ప్రాయోగిక మరియు విశ్లేషణాత్మక పద్ధతులను (Analytical Approach) ఉపయోగించియున్నారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**8. అధికారిక మరియు అనధికారిక సంస్థల పాత్ర :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం పై గుర్తింపు పొందిన మరియు గుర్తింపు పొందని సంఘ సంస్థలు ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచ సంస్థ (UN-United Nations) ప్రపంచ బ్యాంక్ (World Bank) అంతర్జాతీయ ద్రవ్య నిధి – (IMF-International Monetary Fund ) – వంటి సంస్థలు అధికారిక సంస్థలు. హింసాత్మక సంఘటనలు ప్రపంచ శాంతి భద్రతకు అపాయం కల్గించేటవంటి అనధికారిక సంస్థలైనవి. ఈ రెండు విధాల సంస్థలు విశ్వరాజకీయాలపై తమదే అయిన ప్రభావం చూపుతున్నాయి.

**వ్యాప్తి :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయానికి తనదే అయిన వ్యాప్తి కలదు. అది ఇలావుంది.

**1. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనపు వ్యాప్తి చాలా విశాలమైనది. అది అంతర్జాతీయ సంబంధాల విషయ వస్తువు, ఉద్భవం, అర్థం, స్వరూపం, వ్యాప్తి, ప్రాముఖ్యత మరియు అభివృద్ధిని కూడివుంది.

**2. అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనం :** అంతర్జాతీయ స్థాయిలో అధికార బలవర్ధనం కోసం వివిధ దేశాల మధ్య ఏర్పడు సహకారం, సంఘర్షణ, చర్చలు మరియు ఎందుకు కొనసాగించుకొని వచ్చారు? వాటి పరిణామాలేమిటి? అనే విషయాలను గురించి సమాలోచన మరియు పరిశోధనాన్ని చేపట్టేవరకు దీని వ్యాప్తి విస్తరించింది.

**3. అంతర్జాతీయ పాత్రధారుల అధ్యయనం :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో వివిధ రకాల అంతర్జాతీయ మరియు అంతరప్రభుత్వ సంఘ సంస్థలు తమదే ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు రెడ్‌క్రాస్ లాంటి (Red Cross), అంతర్జాతీయ మరియు అంతర్ ప్రభుత్వ సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO - World Trade Organisation), ప్రపంచ బ్యాంక్ లాంటి అంతర్ ప్రభుత్వపు సంఘటనలతో (Inter Governamental Organisations) దేశ రాష్ట్రాల పరస్పర క్రియ మరియు ప్రతిక్రియలను ఇచ్చట అధ్యయనం చేయబడుతుంది.

**4. విదేశీ విధానం :** వివిధ దేశాల విదేశాంగ విధానాలే అంతర్జాతీయ సంబంధాలకు మూలాధారాలు. అవి ఆయా దేశాల, ఆకాంక్షలు, లక్ష్యాలు మరియు సాధనలను తెలుపుతుంది. అందులో అంతర్జాతీయ విధేశాంగ విధానం కూడా అంతర్జాతీయ సంబంధాల ఒక అంతర్భాగం.

**5. యుద్ధం మరియు శాంతి :** దేశ–దేశాల మధ్య సంఘర్షణ మరియు యుద్దాల కారణం మరియు పరిణామాల గురించి క్రమబద్ధమైన అధ్యయనాన్ని ఇక్కడ చేయబడుతుంది.

**6. అంతర్జాతీయ సంబంధాల ఆలోచన యొక్క సృష్టి మరియు వ్యాప్తి :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనపు ప్రముఖ ఉద్దేశం దేశాల మధ్య శాంతిని స్థాపించడం మరియు

NOT TO BE REPUBLISHED @KTBS

సంఘర్షణలను అంత్యం చేయడం. ప్రపంచ శాంతి, సుభద్రత మరియు సమృద్ధతను అభివృద్ధి చేసేటువంటి ఆలోచనలను సృష్టించి వ్యాపింప చేయడం కూడా దీని వ్యాప్తికి లోబడింది.

**7. దేశపు శక్తి కేంద్రాల అధ్యయనం :** వాస్తవంగా అంతర్జాతీయ సంబంధం అనునది దేశాల ఆసక్తుల మధ్య సంఘర్షణపు అధ్యయనం జరిగింది. దేశ ఆసక్తులను (ప్రయోజనాలను) పరీక్షించడం లో దేశం యొక్క శక్తి ప్రభావం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అందువలన దేశానికి శక్తిని నింపే ఈ శక్తి కేంద్రాల అధ్యయనం అంతర్జాతీయ సంబంధాల విషయ వస్తువు అవుతుంది.

**ప్రాముఖ్యత :** అంతర్జాతీయ సంబంధాలకు తనదే అయిన ప్రాముఖ్యత గలదు. అంతర్జాతీయ సంబంధాల క్రమబద్ధమైన అధ్యయనం మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రారంభమైంది. అమెరికా, బ్రిటన్ మరియు స్విడ్జర్‌లాండ్ లాంటి దేశాల విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ సంబంధాల వ్యవస్థితమైన అధ్యయనం ప్రారంభమైంది. 1919లో బ్రిటన్ దేశపు వేల్స్ విశ్వవిద్యాలయంలో వుడ్రోవిల్సన్ పీఠాన్ని (Woodrow Wilson Chair) ప్రారంభించడం ద్వారా అది గ్రహించబడింది. ఎకార్త్ జిమ్ (Ekarth Jim) దీని మొదటి అధ్యక్షులుగా పీఠాన్ని కొనసాగించారు. అలాగే 1919లో అమెరికాలోని వాషింగ్‌టన్ యొక్క జార్జ్‌టన్ విశ్వవిద్యాలయంలో మాజీ రాయభారి ఎడ్‌మండ్ ఎ వాల్ష్ (Edmond A Walsh) తన పేరుతో విదేశాంగ సేవకు సంబంధించినట్లు విద్య నివ్వడానికి "స్కూల్ ఆఫ్ ఫారిన్ సర్వీస్" (School of Foreign Service) ను ప్రారంభించారు.

ఇలా వంద సంవత్సరాలు చరిత్రకలిగిన అంతర్జాతీయ సంబందాల అధ్యయనం సమృద్ధిగా అభివృద్ధి అయింది. ప్రపంచంలోని ప్రజాలందరి ఉజ్వల భవిష్యలోను నిర్ధరిస్తున్నది. అందువలనే దీని ప్రాముఖ్యతను తెలుసుకోవడం అవసరం.

**అంతర్జాతీయ సంబంధాల అధ్యయనపు ప్రాముఖ్యత :**

**1. ప్రపంచ రాజకీయాల వాస్తవిక స్వరూపాన్ని పరిచయం చేస్తుంది :** విశ్వ రాజకీయాలు వివిధ దేశాల మరియు సంస్థల మధ్య వాస్తవిక శక్తి సంబంధాల అర్థంచేసుకోవడానికి సహాయ పడుతుంది. వివిధ దేశాల క్రియ – ప్రతిక్రియలు. ఆయా దేశాల విధాన ధోరణులపై ఆధారపడి ఉంది. కావున అంతర్జాతీయ సంబంధం ప్రపంచ రాజకీయ వాస్తవికతను అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది.

**2. జాతీయ ప్రయోజనాలనుగ్రహించడానికి సహాయ పడుతుంది :** దేశ–దేశాల ఆసక్తులే అంతర్జాతీయ సంబంధాల యొక్క ప్రాథమిక ప్రేరణలు. ఆ ఆసక్తుల స్వరూపమే అంతర్జాతీయ సంబంధాల స్వరూపాన్ని నిర్ధరిస్తుంది. ఈ ఆసక్తు నెరవేచర్చడంకోసమే అన్ని దేశాలు తమ తమ సంబంధాలను పెంపొందించుకుంటాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**3. ప్రపంచం ఎదుర్కొటున్న ప్రముఖ సవాళ్ళైన గురించి జ్ఞానాన్నిస్తుంది :** అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం ప్రపంచం ఎదుర్కొంటున్న ముఖ్య సవాళ్ళైన ఆకలి, అపౌష్టికత, పేదరికం, అనారోగ్యం, నిరక్షరాస్యత నిరుద్యోగం, సంఘర్షణం, యుద్ధం, భయోత్పాదన, వాతావరణవైపరీత్యాలు మరియు జైవిక సమస్యలు మొదలగు సమస్యలను ఎదుర్కొనుటకు అంతర్జాతీయ జ్ఞానమే ఆధారం.

**4. ప్రపంచ జ్ఞానాన్ని చైతన్య పరుస్తుంది :** దేశ-దేశాల మధ్య విభిన్న ఆసక్తి మరియు నమ్మకాల మధ్య కారణంకోసం అనేక భిన్నత్వాలున్నాను. చివరిలో మనమందరూ మానవులే అను సమానత్వం మన మధ్య సరిహద్దులను కొట్టి వేస్తుంది. ఈ విధానమైన భావనలు ప్రపంచ శాంతికి సహాయపడుతుంది. మరియు ప్రపంచ జ్ఞానాన్ని చైతన్యపరుస్తుంది. ఈ దిశలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం సహాయ పడుతుంది.

**5. విదేశాంగ విధానపు ప్రాముఖ్యతను ఎత్తి చూపుతుంది :** విదేశాంగ విధానం అధ్యయనం అంతర్జాతీయ సంబంధాల అధ్యయనపు భాగం. వెనుక చెప్పినట్లు విశ్వశాంతికోసం దేశ-దేశాల మధ్య సంబంధల ఉత్తమంగా వుండడం. అత్యంత అవసరమైవుండి, అది సహకారం కావాలంటే విదేశాంగ విధానం యొక్క జ్ఞానపు అవసరం వుంటుంది.

**6. అంతర్జాతీయ సంఘ-సంస్థల ప్రాముఖ్యతను తెలుసుకొనుటకు సహాయకారి :** మానవుని జీవనాన్ని సరతపరుచుటకోసం విభిన్న అంతర్జాతీయ సంఘ-సంస్థల నిర్మాణం అయింది. అలాగే ప్రపంచ స్థాయిలో అనేక సంఘ-సంస్థలు, యూనియన్లు ఉన్నాయి. అవి విశ్వశాంతికోసం కష్టపడుతున్నది. వాటి చురుకుదనం వల్లనే ప్రపంచం కొంత మేరకైనా ప్రశాంతంగా జీవిస్తోంది. ఉదాహరణకు – విశ్వసంస్థ, (ఐక్య రాజ్య సమితి) ప్రపంచ బ్యాంకు, యునెస్కో, యునిసెఫ్ మొదలగు అంతర్జాతీయ సంఘ సంస్థల అధ్యయనం ఇలాంటి సంస్థలను సమగ్రంగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

### అభ్యాసాలు :

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనాన్ని అంతర్జాతీయ రాజకీయాలు అని అన్నవారు __________ .
2. వుడ్రో విల్సన్ పీఠం (చేర్) __________ విశ్వవిద్యాలయంలో ప్రారంభించబడింది.
3. ఇంటర్ నేషనల్ రిలేషన్స్ అను పదాన్ని మొట్ట మొదటి సారిగా ఉపయోగించినవారు __________ .

**II. ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి :**

4. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం అనగా నేమి?
5. అంతర్జాతీయ సంబంధాల క్రమబద్ధమైన అధ్యయనం ఎప్పుడు ప్రారంభమైంది?
6. అంతర్జాతీయ సంబంధాల వ్యవస్థిత (క్రమబద్ధమైన) అధ్యయనం కోసం వేల్స్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన వుడ్రో విల్సన్ పీఠం యొక్క మొదటి అధ్యక్షులు ఎవరు?
7. అంతర్జాతీయ సంబంధాల స్వరూపాన్ని వివరించండి.
8. అంతర్జాతీయ సంబంధాల ప్రాముఖ్యత ఏమిటి?

**III. కార్యాచరణాలు :**

1. అంతర్జాతీయ సంబంధాల పరస్పరావలంబనం యొక్క అవసరం గురించి తరగతి గదిలో చర్చించండి.
2. ప్రపంచ శాంతికి దోహదపడే అంశాలను ఉపాధ్యాయుల సహాయంతో పట్టిక తయారు చేయండి.
3. వుడ్రో విల్సన్ గారి జీవనం మరియు విజయాలను తెలుసుకోండి.
4. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం గురించి రచించబడిన పుస్తకాలను పట్టిక తయారు చేయండి.

**IV. కార్యయోజనాలు :**

1. అంతర్జాతీయ సంబంధాలను మెరుగు పరచడంలో వివిధ దేశాల నాయకుల సమావేశం మరియు ఆలోచనల మార్పిడి యొక్క ప్రాముఖ్యతను చర్చించండి.
2. అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధికి కౌటిల్యుని అర్థశాస్త్రం ఎలా ఉపయోగపడుతుందో ఉపాధ్యాయుల సహాయంతో తెలుసుకోండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

సమాజశాస్త్రం

అధ్యాయం – 25

# సాంఘికీకరణం మరియు కుటుంబ సంబంధాలు

V6X2J8

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- సాంఘికీకరణ యొక్క అర్థం మరియు ప్రాముఖ్యత
- వ్యక్తిపై సాంఘికీకరణ ప్రభావం
- సాంఘికీకరణ ప్రతినిధులు

## సాంఘికీకరణం

మానవుడు సంఘజీవి. మానవుని యొక్క శిశువు ఇతర జీవులలాగే పుడుతుంది. కాలక్రమేణా, సామాజిక జీవిగా ఎదుగుతుంది. ఒక శుశువు పెరిగి క్రమంగా సామాజిక వ్యక్తిగా అభివృద్ధి చెందే ప్రక్రియయే సాంఘికీకరణం.

సాంఘికీకరణ అనేది సార్వత్రికమైనది. మానవుని యొక్క జీవితాంతం జరిగే ప్రకి్రయ. జంతువులు తమ ప్రాథమిక అలవాట్లను అనుసరించడం ద్వారా మాత్రమే ప్రవర్తిస్తాయి. వాటి వైఖరిలో వైవిధ్యం ఉండదు. వాటికి నేర్చుకునే సామర్థ్యం చాలా తక్కువగా ఉంటుంది. కానీ మనిషి అలా కాదు. మానవుడు పుట్టుక నుండే వచ్చేడి సమాజ ప్రవర్తనలు మరియు సంస్కృతులు మానవుడు ప్రభావితం చేస్తాయి. ప్రకృతి సహజమైన అభ్యసన సామర్థ్యాన్ని మానవుడు యథాలాపంగా పొంది ఉంటారు. పర్యావరణం మరియు పరిస్థితులకు అనుగణంగా సర్దుకుని జీవించడానికి ప్రయత్నిస్తాడు. సమాజంలోని ఆయాకాలపు ప్రస్తుత సంప్రదాయాలు, ఆచారాలు, నైతిక నిబంధనలు వంటి అంశాలను అనుసరించడానికి ప్రయత్నిస్తాడు. వాటిని తన సామాజిక ప్రవర్తనలలో అలవరచుకుంటాడు. ఇవన్నియు వ్యక్తి సాంఘికీకరణం అనిపించు కుంటుంది. కాబట్టి సాంఘికీకరణ అనేది మనిషి ప్రత్యేక లక్షణం.

## సాంఘికీకరణ యొక్క ప్రాముఖ్యత / విధులు :

1) మానవుడిని సామూహిక జీవిగా మార్చుతుంది.

2) ఇది వ్యక్తిత్వ వికాసానికి ఉపకరిస్తుంది.

3) జీవితంలో క్రమశిక్షణ అలవరుస్తుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

4) వివిధ నైపుణ్యాలను నేర్చుకోవడానికి మరియు అలవరచుకోడానికి అవకాశాన్ని అందిస్తుంది.

5) సరైన ఆకాంక్షలను అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడుతుంది.

6) సామాజిక అంతరాన్ని తగ్గిస్తుంది.

7) గొప్ప భవిష్యత్తును రూపుదిద్దుకునే అవకాశాన్ని కల్గిస్తుంది.

8) సంస్కృతి నిరంతర కొనసాగింపుకు దోహదపడుతుంది.

9) సామాజిక వ్యవస్థకు భద్రతను కల్పిస్తుంది.

**సాంఘికీకరణ ప్రతినిధులు :**

సాంఘికీకరణంలో పరిణామం కలిగించే అంశాలలో ప్రముఖంగా రెండు ప్రధాన అంశాలు గమనించవచ్చు. మొదటిది వయసు, అనుభవం, పెద్దల ప్రభావం. రెండోది వ్యక్తి సమవయస్కుల ప్రభావం. మొదటి విభాగంలో తల్లి, తండ్రి, పెద్దలు మరియు అధికారులను చేర్చవచ్చును. రెండవ విభాగంలో స్నేహితులు మరియు సమ వయస్కులను చేర్చవచ్చును. వీటి ఆధారంగా ఈ క్రింది అంశాలను సాంఘికీరణ ప్రతినిధులుగా గుర్తించ వచ్చును.

> **కార్యాచరణం :**
>
> మీ కుటుంబం ఆధారంగా మీ అమ్మమ్మ, నాన్న, సోదరి/సోదరుడు, వదిన, అత్త వీరు నిర్వహించే/నిర్వహిస్తున్న కార్యకలాపాల జాబితా తయారు చేయండి.

1. **కుటుంబం:** పిల్లల సాంఘికీకరణలో కుటుంబం పాత్ర చాలా ప్రముఖమైనది. శిశువుకు తల్లి తండ్రి, ప్రత్యక్ష రక్త సంబంధీకులు. తల్లి శిశువుకు మొదటి గురువు, ఇల్లే మొదటి పాఠశాల అనే లోకోక్తి అక్షరాలా నిజం. తల్లిదండ్రుల ప్రవర్తన, కార్యకలాపాలు, వివరించడం, మొదలైన అంశాలు పిల్లల నైతిక మరియు భావోద్వేగ అభివృద్ధిని బాగా ప్రభావితం చేస్తాయి. ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, సహనం, సాంగత్యం మరియు సహకారం వంటి జీవిత విలువలు పిల్లవాడు ఇంట్లో నేర్చుకునే మొదటి పాఠాలు. కుటుంబ ప్రశంసలు వ్యక్తి కార్యకలాపాలకు ప్రోత్సాహాన్నిస్తాయి. తప్పు చేసినప్పుడు శిక్షించడం పిల్లల్ని సరైన మార్గంలో నడిపిస్తుంది. తల్లిదండ్రులు వయస్సులో, అనుభవంలో అధికారంలో పెద్దవాళ్ళు కాబట్టి పిల్లలు విధేయతతో నడుచుకుంటారు. తల్లి తండ్రుల సాంగత్యం వలన ప్రభావితమవుతారు. మల్లె మొగ్గల్లాంటి పిల్లల మనసులు సాంఘికీకరణతో వికసిస్తాయి మరియు పులకిస్తాయి.

2. **సమవయస్కులు :** సాంఘికీకరణ యొక్క అత్యంత ముఖ్యమైన ఏజెంట్లు సహచరులు, తోటి ఆటగాళ్ళు మరియు స్నేహితులు. ఈ సంబంధం, సహకారం మరియు సమన్వయం

© KTBS NOT TO BE REPUBLISHED

పై ఆధారపడి ఉంటుంది. వారందరు దాదాపు ఒకే వయస్సువారై, తమ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ద్వారా తనకు తెలియని విషయాలను స్నేహితుల నుండి నేర్చుకుంటారు. సమాజం దృష్ట్యా ఈ అవగాహన చాలా అవసరం.

3. **మతం:** సాంఘికీకరణ ప్రక్రియలో మతం పాత్ర ముఖ్యమైనది. మతం సామాజిక జీవనానికి ఆదర్శప్రాయమైన పునాదిని వేస్తుంది. నీతివంతమైన జీవితాన్ని గడపడాన్ని బోధిస్తుంది. మతపరమైన స్థలాలకు తల్లి తండ్రులు, పెద్దలు, బంధువులు వెళ్ళడాన్ని పిల్లలు గమనిస్తారు. పూజలు, పండుగలు, జాతరలు వంటి సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వారు మతపరమైన కార్యకలాపాలను వంట బట్టించుకుంటారు. అందువల్ల సమాజసేవలో ఆసక్తి, దానధర్మాలు వంటి ద్వారా సమాజం మంచికి సహాయపడుతారు.

4. **పాఠశాల :** పిల్లల సాంఘికీకరణలో పాఠశాల అత్యంత ప్రముఖమైనది. పాఠశాలలో విద్య ప్రభావంతో పాటు వారి ఉపాధ్యాయులు, తోటి స్నేహితుల వ్యక్తిత్వం ద్వారా ప్రభావితులవుతారు. విద్య వలన పిల్లల ప్రవర్తన, జ్ఞానం, శీలం మరియు మనోభావాలు రూపుదిద్దుకుంటాయి. అతనిలో



నిక్షిప్తమైయున్న శక్తి సామర్థ్యాలు వ్యక్తమవుతాయి. వ్యక్తి జీవితాన్ని విస్తరింపజేసి, సామాజిక జీవితానికి సంసిద్ధులను చేస్తుంది. పిల్లల సాంఘికీకరణలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనది. వారు ఆ వయస్సులో ఉపాధ్యాయలచే మరింత ప్రభావితమవుతారు. సత్ప్రవర్తన, సద్భావన మరియు సమానత్వం ఈ లక్షణాలను ఉపాధ్యాయుల మాట, ప్రవర్తనలో వ్యక్తమై పిల్లల యెడ ప్రేమ, నమ్మకం, సహనం, దయ మొదలైన జీవిత విలువలను అలవరచకునే విధంగా శిక్షణ ఇవ్వాలి. పాఠ్యేతర కార్యకలాపాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ప్రేరేపించాలి. పాఠశాల పాఠ్యాంశాల్లో వృత్తి విద్య, లైంగిక విద్య, ఆధ్యాత్మిక విద్య, శారీరక విద్య, జీవన నైపుణ్యాలు వంటివి సరైన విధానంలో అందుబాటులోకి తీసుకురావాలి. ఈ అంశాలను పిల్లలు నేర్చుకోవడం ద్వారా సాంఘికీకరణ సాధించబడుతుంది.

**మీరే ఆలోచించండి :**

సాంఘికీకరణ నేపథ్యంలో బాలబాలికలు మీరు నిర్వహించే పాత్రల పని తీరు, సామర్థ్యం గురించి ఆలోచించండి.

5. **సమూహ మాధ్యమం:** ఆధునిక సమాజంలో సమూహ మాధ్యమాలు ప్రముఖ పాత్రధారులుగా పనిచేస్తాయి. టెలివిజన్, చలనచిత్రం, వార్తా పత్రికలు, పత్రికలు, నాటకాలు, రేడియో మొదలైనవి. మాధ్యమాలు సాహిత్యాన్ని విస్తృతంగా ఉపయోగించుకుంటాయి. ప్రకటనలు, రేడియో కార్యక్రమాలు, కథలు, కవిత్వం, నవలలు, నాటకం, నృత్యరూపకం, సంగీతం, గోడపత్రిక, గొప్ప వ్యక్తుల సూక్తులు, అమృతవాక్కులు, మరియు అనుభవాత్మకమైన మాటలద్వారా ప్రభావితులవుతారు. వార్తలు, ప్రశ్నావినోద (క్విజ్) కార్యక్రమాలు, సంవాదాలు, సెమినార్లు, వివిధ ప్రదేశాలను వీక్షించడం మరియు అన్వేషించడం వంటి వాటి ద్వారా సమూహ మాధ్యమాలు ఉపయోగపడుతాయి. మంచి సంస్కారం, వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకోడానికి ఉపయోగపడే, విద్యా ప్రాముఖ్యతగల కార్యక్రమాలు మంచి ప్రభావం కల్గిస్తాయి. కానీ ఆధునికత పరిణామంతో పెరిగే యువత, సంస్కృతి మరియు విలువల నుండి దూరమవుతున్నారు.

6. **ఇరుగు పొరుగు (Neighbourhood):** ఇరుగు పొరుగు అంటే ఇంటి ప్రక్కల కుటుంబాలు అని అర్థం. ఇది సమాజపు లక్షణాలను గల్గియున్న చిన్న సమూహం. ఇక్కడి మనుషులు పరస్పరం సంబంధం కలిగి ఉంటారు. స్థానిక ప్రజలు అనేక విధాలుగా సేవలందిస్తుంటారు. ఇరుగు పొరుగు వారి పాత్ర గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో కూడా కనిపిస్తుంది. కానీ రెండు వాతావరణాలలో పాత్ర మరియు స్వభావం భిన్నంగా ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో దీని పాత్ర చాలా ముఖ్యమైనది. అక్కడ ఇరుగు పొరుగువారు కష్టం, సుఖం, ఉత్సాహం తమ దైనందిన కార్యాక్రమాల్లో పరస్పరం పాలుపంచుకుంటూ ఒకే కుటుంబంలాగా నివసిస్తుంటారు. ఆసక్తి, అభిరుచులు, విందులు, వివాహాలు, మతపరమైన వేడుకలలో ఒకరికొకరు స్పందించుకుంటారు. ఎటువంటి సమయంలోనైనా ఇరుగుపొరగు ఉన్నారనే భావనతో నివసించే వారి సంఖ్య గ్రామీణ వాతావరణంలో ఎక్కువగా ఉన్నారు. కానీ పట్టణ వాతావరణంలో ఇలాంటి భావాలకు, కష్టాలకు ఇరుగుపొరుగు వారు ఉన్నారనే భావన ఊహకందనిదే. సాధారణంగా నగరాల్లో పొరుగువారిని మనవారు అని గుర్తించడంకన్న ఒక వ్యక్తిగా గుర్తించడమే గొప్ప.

> **కార్యాచరణం :**
> మీ పొరుగువారితో మీ కుటుంబానికి గల వాతావరణాన్ని విశ్లేషించండి.

**లింగం మరియు సాంఘికీకరణ :** ఇదివరకే తెలిపినట్లు, ప్రతి మనిషికి సాంఘికీకరణ అవసరం. సాంఘికీకరణ ప్రక్రియ అన్ని కుటుంబాలలో ఒకేలా జరగదు. తల్లిదండ్రుల ఆచార–విచారాలు ఇష్టాయిష్టాలు, విద్యార్హతలు, అభిరుచులు, ప్రాధాన్యతలు సాంఘికీకరణ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. దీనివలన సాంఘికీకరణ ప్రక్రియలో తెలిసో తెలియకనో విలువలు, ఆచార విచారాలను

NOT TO BE REPUBLISHED ©KTBS

వేర్వేరు రీతులలో వారి పిల్లలకు తెలుపుతారు. ఉదహారణకు, కొడుకు ఆటలాడుకొని ఆలస్యంగా ఇంటికి వచ్చినపుడు గదిరే విధానానికి, కుమార్తె ఆలస్యంగా ఇంటికి వచ్చినపుడు గదిరే విధానానికి తేడాను గమనించవచ్చును. సాధారణంగా కొడుకును ''వచ్చావ కొడకా'' అని అంటారు. కానీ కూతుర్ని మాత్రం ''ఎందుకింత ఆలస్యం, చీకటి పడేలోపు ఇల్లు చేరుకోవాలి అంటారు. ముఖ్యం గా భారతదేశంలో, ఆడపిల్లల్ని వంటగదిలో సహాయం చేయాలని కోరుకుంటారు. కానీ కొడుకు నుండి ఇది ఆశించరు. అదేవిధంగా ఆడపిల్లలకు అచ్చనగాయలు, మగ పిల్లలకు ''క్రికెట్ బ్యాట్'' ఇస్తారు. ఈ విధంగా లింగాధారంగా సాంఘికీకరణ ప్రక్రియ ఉంటుంది. దీనినే తారతమ్య సాంఘికీకరణం అంటాము.

నేటి ఆధునిక సంక్లిష్ట సమాజంలో మహిళల సామాజిక స్థితి గణనీయంగా మారుతోంది. ఇది కాలానుగుణంగా దేశం నుండి దేశానికి మారింది. భారతదేశంలో జాతీయ మరియు ప్రజాస్వామ్య ప్రజ్ఞ, కొత్త ఆర్థిక వ్యవస్థ, ఆధునిక విద్య మహిళలను ఇతరుల ఆదీనం నుండి విముక్తి చేసి కొత్త రూపాన్ని చ్చింది. పురుషులు మాత్రమే పొందగలిగే కొన్ని స్థాన మానాలను ప్రస్తుతం ఆడవారు కూడా పొందగల్గుతున్నారు. అయినప్పటికీ, లింగ భేదం ఆధారంగా శ్రమ విభజన నేటికీ కొనసాగుతోంది. ఇటీవల మైనింగ్, ఇనుము పరిశ్రమలలో పని, సొరంగం త్రవ్వకాలు, సముద్రలోతుల్లోనుండి వనరులను తీసే పనులు వంటి క్షేత్రాలలో కూడా మహిళలు అవకాశాలను దక్కించుకుంటున్నారు. మహిళలు ఇప్పటికే వైద్య వృత్తి, న్యాయవాద వృత్తి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధన, ఫ్యాక్టరీ పని మరియు సైనిక యుద్ధ పరికరాల ఉత్పత్తి పనులలో పనిచేస్తున్నారు.

స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో సమానత్వ సూత్రం అమలు, బాలికల విద్య కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, ఆర్థికాభివృద్ధి మరియు పట్టణాభివృద్ధి, మారుతున్న సామాజిక వైఖరులు లింగ సమానతను తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించాయి.

> **కార్యాచరణం :**
> ప్రత్యేక విజయాలు సాధించిన నిపుణుల గురించి సమాచారాన్ని సేకరించండి.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. సరైన పదాలతో ఖాళీలను నింపండి.**

1. మానవుడు సామాజిక వ్యక్తిగా మారే ప్రక్రియను ________ అంటాము.
2. తల్లి శిశువు యొక్క మొదటి ________

3. మల్లె మొగ్గల్లాంటి పిల్ల మనస్సు ________ వలన వికసిస్తుంది.

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.**

4. సాంఘికీకరణలో సమవయస్కుల పాత్రను తెలపండి.
5. కుటుంబ వాతావరణంలో పిల్లలు నేర్చుకునే విలువలు ఏమిటి?
6. సాంఘికీకరణ ప్రక్రియలో మతం పాత్ర ఏమిటి?
7. సాంఘికీకరణ ప్రాముఖ్యతను తెలపండి ?
8. సాంఘికీకరణ ప్రక్రియలో పాఠశాల పాత్రను వివరించండి ?
9. ఆధునిక సమాజంలో సాంఘికీరణ ప్రతినిధి సమూహ మాధ్యమం ఎలా కార్య నిర్వహణ చేస్తుంది.

**III. కార్యాచరణాలు :**

1. 'సమాజ నిర్మాణంలో సమూహ మాధ్యమం పాత్ర' – దీనిపై వ్యాస రచన పోటీని నిర్వహించండి?
2. వార్తా పత్రికలలో సాంఘికీకరణకు సంబంధించిన కథనాలను సేకరించండి?

**IV. కార్యయోజనం :**

1. వివిధ రంగాల్లో ఘనవిజయం సాధించిన కర్నాటక మహిళల గురించి సమాచారం సేకరించండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 26

# సముదాయం

B2P4F3

**ఈ అధ్యాయంలో మన క్రింది అంశాలు తెలుసుకుందాం.**

- సముదాయం పదం అర్థం.
- నగరం – పదం అర్థం మరియు నగర సముదాయ లక్షణాలు.
- పారిశ్రామికీరణం – పట్టణీకరణం నడుమ సంబంధం.
- గ్రామీణ మరియు గిరిజన సముదాయాల లక్షణాలు.

**సముదాయం యొక్క అర్థం:**

ఒక నిర్దిష్ఠ భౌగోళిక ప్రాంతంలో సాధారణ నియమాలు, నిబంధనలు, విలువలు మరియు సాధారణ గుర్తింపులతో జీవించే ప్రజల బృందాన్నే సముదాయం అంటారు. ఇదొక సామాజిక అంశం.

**సముదాయం :**

మానవుడు ఒంటరిగా ఉండలేడు. మనిషి సంఘజీవి. మానవుడు తాము నివసించె సమూహంలోని సభ్యులతో అనేక విధాలుగా సంబంధం కలిగి ఉంటాడు. ఒక నిర్ణీత ప్రాంతంలో సహచరులతో కలిసి జీవించడమే కాక సమాజం పట్ల ఆసక్తి, భాద్యతను పెంచుకుంటాడు. అందువల్ల వారిలో కొన్ని సాధారణ ఆలోచన కలుగుతాయి. ఈ విధంగా ఒక నిర్ణీత ప్రాంతంలో సామాజిక జీవనంసాగించే భావనయే సముదాయం అని పిలవబడుతుంది. సముదాయం ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంది.

1. ప్రజల బృందాలు
2. పరిమితమైన నిర్ధిష్ట ప్రాంతం.
3. ఐక్యత యొక్క భావాలు
4. జీవితపు సాధారణమైన దృక్కోణం.
5. చట్టం ద్వారా స్థాపించబడక పోవడం.



నగరం

©KTBS NOT TO BE REPUBLISHED

## నగరం అంటే ఏమిటి?

పరిమాణంలో పెద్దదిగా ఉండి, అధిక జనసాంద్రతను కలిగి ఉండి, సామజికంగా వైవిధ్యతను పొంది ఉన్న వ్యక్తుల యొక్క శాశ్వత నివాస స్థానాన్నే నగరం అని అంటారు. ఒక ప్రదేశాన్ని నగరం అని పరిగణించుటకు 2011 జనాభాలెక్కలు (సెన్సస్) క్రింది అంశాలను సూచిస్తుంది.

1. కనీసం 50,000 మంది జనాభా ఉండాలి.
2. ఒక చదరపు మైలుకు 1000 మంది జనాభా ఉండాలి.
3. ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయేతర కార్యకలాపాలలో నిమగ్నమై ఉండాలి.
4. పౌర సౌకర్యాల లభ్యత ఉండాలి.
5. నగర సముదాయాన్ని పట్టణం, నగరం మరియు మహా నగరాలుగా గుర్తించ బడుతుంది.

**నగర స్వరూప లక్షణాలు :**

(1) సామాజిక వైవిధ్యం (2) అనామకత్వం (3) అధిక సామాజిక చలనశీలత

(4) వ్యక్తివాదం, విలాసవాదం, మరియు వ్యక్తిగతానికి ఎక్కువ ప్రాధాన్యత

(5) సంఘాలు, మరియు సంస్థల పెరుగుదల. (6) చిన్న కుటుంబం.

(7) వేగవంతమైన సామాజిక పరివర్తన.

NOT TO BE REPUBLISHED @KTBS

> **కార్యాచరణం :**
> మీ నివాస స్థలానికి దగ్గరగా ఉన్న నగరం మరియు గ్రామంలో కనపించు తేడాలు (జనాభా, విస్తీర్ణం, వసతులు) కనుగొనండి.

**పారిశ్రామికీకరణ మరియు నగరీకరణం:**

పారిశ్రామికీకరణ అనేది వస్తువులు మరియు సేవల ఉత్పత్తిని పంపాందించే సాంకేతికతలో కలిగే మార్పుల ప్రక్రియ. స్పష్టంగా చెప్పాలంటే, ఉత్పత్తి పరిశ్రమ అభివృద్ధిని సూచించడానికి దీనిని ఉపయోగించబడుతుంది.

బ్రిటిష్‌వారి వేర్పాటువాద విధానం ఫలితంగా, మొదటి ప్రపంచ యుద్ధం వరకు భారతదేశంలో పరిశ్రమలను స్థాపించలేదు. తరువాత పరిశ్రమల స్థాపన పాత కుటీర పరిశ్రమలను నాశనం చేసింది. గ్రామీణ ప్రజలను నగరం మరియు పారిశ్రామిక కేంద్రాలకు తరలించింది. పల్లెలను విడిచి ప్రజలు పారిశ్రామిక నగరాల్లో ఆశ్రయం పొందడమేగాక వారికి దొరకిన ఉద్యోగవకాశాలను అంగీకరించారు.

> **మీరే చేయండి :**
> మీ జిల్లా కేంద్రం వ్యాప్తిలోగల బృహత్ పరిశ్రమలను పట్టికను చేసి, వాటి ఉత్పత్తుల పేర్లు రాయండి.

భౌగోళిక మరియు వృత్తిపరమైన కదలికలు దూర ప్రాంత ప్రజలను మరింత దగ్గర చేశాయి. రైలు మరియు బస్సులు వంటి సౌకర్యాలు అందర్ని కలిపాయి. పారిశ్రామికీకరణ మన సామాజిక వాతావరణాన్ని మార్చివేసి, నగరాలను సృష్టించింది.



పరిశ్రమ

©KTBS NOT TO BE REPUBLISHED

## గ్రామీణ సముదాయం మరియు దాని లక్షణాలు

భారతీయ సమాజానికి గ్రామీణ సముదాయం ఆధారస్తంబం. దీనికి పునాది పల్లెలు. భారతీయ సంస్కృతి మరియు చారిత్రిక అభివృద్ధికి గ్రామాలు ప్రముఖమైన స్థానాన్ని పొంది ఉన్నారు. పరిమిత ప్రదేశంలో నెలకొనే సామాజిక జీవితపు చిత్రాన్ని సముదాయం పరిమిత భూభాగంలో సాధారణ జీవితాలను గడుపుతూ నివసించే ప్రజల సమూహమే గ్రామం. వ్యవసాయాన్ని వృత్తిగా కాకుండ జీవన విధానంగా అనుసరించే కొద్దిపాటి జనాభా సమూహమే గ్రామము.

## గ్రామ సముదాయాల లక్షణాలు

**కార్యాచరణం :**
మీరు నివసించే స్థలాలలోని ఇరుగు-పొరుగు వారి సంబంధం గురించి మీకేమి తెలుసు? మీ పెద్దలనుండి వివరాలు సేకరించండి.

జనాభా, విస్తరణ మరియు జీవనశైలి విధానంలో ఒక గ్రామం మరొక మరొక గ్రామం కంటే భిన్నంగా ఉంటుంది. మైదాన ప్రాంత గ్రామం తీరప్రాంత గ్రామం కంటే భిన్నంగా ఉంటుంది. ఎడారి ప్రాంతం లేదా కొండలలో గల పల్లెల జనజీవన విధానంలో తేడా ఉంటుంది. అనేక వైవిధ్యాలు ఉన్నప్పటికీ, గ్రామాల సాధారణ లక్షణాలు క్రింది విధంగా ఉంటాయి.



గ్రామ సముదాయం

1. చిన్న పరిమాణవు సముదాయం.
2. అన్యోన్యమైన సంబంధాలు కలిగిన సముదాయం.
3. సామాజిక ఐక్యత.
4. అనధికారిక నియంత్రణ
5. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యత.
6. వ్యవసాయానికి ప్రాధాన్యత
7. ప్రకృతి ప్రభావం
8. ఇరుగు పొరుగు ప్రభావం
9. సరళత
10. మతం పై అత్యంత శ్రద్ధ.
11. సాంప్రదాయ అనుసరణ
12. విస్తారమైన జాతి వ్యవస్థ.
13. నిరక్షరాస్యత మరియు పేదరికం మొదలుగునవి

**మీరి తెలుసుకోండి :**
మీ ఊరిలో జరిగే జాతర ఆధారంగా గ్రామీణ సముదాయపు లక్షణాలను గమనించి, ఒక నివేదిక తయారు చేయండి

**గ్రామ సముదాయ సమస్యలు**

1. వ్యవసాయ సమస్యలు
2. చేనేత పరిశ్రమ సమస్యలు
3. నిరక్షరాస్యత మరియు పేదరికం, నిరుద్యోగం
4. ఆరోగ్య వ్యవస్థ కొరత
5. ప్రజా సౌలభ్యాల కొరత

**గిరిజన – ఆదివాసీ సమాజం మరియు దాని లక్షణాలు :**

పౌర సమాజానికి దూరంగా అడువులు, లోయలు, కొండలు మొదలైన ప్రాంతాలలో నివసించే ప్రజల సమూహాలను గిరిజన సముదాయం అంటారు. ప్రపంచవ్యాప్తంగా ఇవి ఒకే విధంగా ఉంటాయి. కొన్ని దేశాల్లో ఈ సముదాయాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఆఫ్రికా తార్వత ప్రపంచంలోని అధిక గిరిజన తెగలలు గల దేశం భారతదేశం. మానవశాస్త్ర పదకోశంలో ఈ

@KTBS NOT TO BE REPUBLISHED

తెగలను "సాధారణంగా ఒక నిర్దిష్ట భూభాగం, భాష, సాంస్కృతిక సారూప్యత మరియు సామాజిక ఐక్యత గల సమూహం" అని వ్యాఖ్యానించబడింది. భారతదేశంలో గల గిరిజన తెగలను నిగ్రిట్, మంగోలియన్ మరియు మేడిటరేనియన్ అను మూడు గుంపులుగా వర్గీకరించవచ్చు.

**గిరిజన తెగల లక్షణాలు :**



గిరిజనతెగలు

1. ఉమ్మడి భూభాగం
2. కుటుంబం/కుటుంబ సమూహాల సమూహం
3. అంతర్గత సంబంధ క్రమం
4. సాధారణ భాష
5. సరళత మరియు స్వయం సమృద్ధి
6. సాధారణ మతం
7. సాధారణ సంస్కృతి
8. సాధారణ పేరు
9. ఐకమత్యం (ఐక్యత భావం బలంగా ఉండటం)
10. నిరక్షరాస్యత

భారతీయ గిరిజన తెగలను భౌగోళికంగా ఈ క్రింది విధంగా విభజించబడ్డాయి.

1. **ఈశాన్య వలయ ఆదివాసులు :** మంగోలు తెగకు చెందిన వీరు నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, త్రిపుర మరియు మణిపూర్‌లలో కనబడుతారు. వారు చైనా టిబెట్ భాషా ఉపవర్గానికి చెందిన భాషలను మాట్లాడతారు. గురుంగ్, లింబి, లెప్చా, అకా, మిషి, గారో, ఖాసీ, చక్మా, నాగా, సేమా, కచారి వంటివి కొన్ని ప్రధాన వర్గాలు.

2. **కేంద్ర వలయ ఆదివాసులు :** కృష్ణా నదికి ఉత్తరాన మరియు గంగానదికి దక్షిణాన గల పర్వతాలు మరియు కనుమల ప్రదేశాల్లో మీరు కనిపిస్తారు. ఈ ప్రాంతాలలో సంతాలురు, ముండాలు, భిల్లులు, గోండాలు, ఒరానులు, బైగాలు, ఖరియాలు, ఖొండులు, కోలరులు, భూమిలు, సవారులు వంటి గిరిజన తెగలు నివసిస్తున్నారు. ఇతర గిరిజన తెగలతో పోల్చినప్పుడు వీరు మరింత అభివృద్ధి చెందినవారు.

3. **దక్షిణ ఆదివాసులు :** కృష్ణా నదికి దక్షిణాన మరియు కన్యాకుమారి నుండి ఉత్తరాన గల ప్రదేశాన్ని దక్షిణ వలయం ఆదివాసులు అంటారు. ఆంధ్రప్రదేశ, కర్ణాటక, కేరళ, తమిళనాడు కొన్ని భాగాలలో సోలిగ, యెరవ, తోడవ, కోటా, చెంచు, పనియ, కాడార్, సిద్దులు, జేనుకురుబులు మొదలైన గిరిజన తెగలు కనబడుతాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

అంతేకాక అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలలో నివసించే గిరిజన తెగల గుంపును నాలుగవ వలయంగా చేర్చవచ్చును. ఈ వలయంలోని ప్రముఖ గిరిజన తెగలేవనగా జార్వాలు, ఓంగేలు, సేన్థినేలులు, అండమానులు మరియు నికోబారులు.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. నిర్ణీత ప్రదేశాలలో సాధారణ సామాజిక జీవితాన్ని గడిపే భావనయే ________ .
2. భారతదేశ సమాజపు ఆధార స్థంభ సముదాయం ________ .
3. ఈశాన్య వలయ ఆదివాసులు ________ వర్గానికి చెందినవారు.

**II. కింది ప్రశ్నలు సమూహంలో చర్చించి జవాబు రాయండి.**

4. నగరం అనగా ఏమి?
5. పరిశ్రామికీకరణం దేనిని సూచిస్తుంది?
6. గ్రామం అను పరికల్పనను తెలపండి?
7. మానవశాస్త్రపు నిఘంటువు 'గిరిజనులు' అను పదానికి ఏ వివరణనిస్తుంది?
8. నగర లక్షణాలను తెలపండి?
9. గ్రామ సముదాయపు లక్షణాలను జాబితా చేయండి?
10. గ్రామీణ సముదాయపు సమస్యలను తెలపండి?
11. గిరిజన తెగల ప్రత్యేక లక్షణాలను గుర్తించండి?
12. భారతీయ గిరిజనులను ఎలా విభజించవచ్చును?

**III. కార్యాచరణాలు :**

1. నగరం–గ్రామీణ జీవనపు అనుకులాలు, అనానుకూలాలు గురించి చర్చను ఏర్పాటు చేయండి.
2. మీకు దగ్గర్లోగల లేదా మీకు తెలిసిన గిరిజన తెగవారి జీవన విధానాన్ని సేకరించండి?

**IV. కార్యయోజనం :**

1. మీ గ్రామం / నగరంలోగల వసతుల కొరతను నివారించుటకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత గ్రామ పంచాయతి / నగరసభ సభ్యులనుండి వివరాలు సేకరించండి.

NOT TO BE REPUBLISHED @KTBS

## <u>భూగోళ శాస్త్రం</u>

### అధ్యాయం – 27

# కర్నాటక – ఖనిజ వనరులు

D5H7A6

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలో లభించే ఖనిజాలు మరియు వాటి ప్రాముఖ్యత.*
- *కర్నాటకలో ఖనిజ సంపద విస్తరణ మరియు ఉత్పత్తి.*

ప్రముఖ ఖనిజాల పంపకం




@KTBS NOT TO BE REPUBLISHED

ఒక దేశం ఒక రాష్ట్రం లేక ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ లభించే విస్తారమైన ఖనిజాలు ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. కర్నాటకలో వివిధ రకాలయిన ఖనిజ నిక్షేపాలు లభించుచున్నాయి. వాటిలో ముడి ఇనుము, బంగారం, మ్యాంగనీసు, సున్నపురాయి, రాగి, బాక్సైట్, క్రోమైట్, అభ్రకం, ఆస్బెస్టాస్ మరియు గ్రానైట్‌లు ముఖ్యమైన ఖనిజాలు. ముఖ్యమైన ఖనిజాల గురించి మరింత తెలుసుకుందాం.

**ఇనుప ఖనిజం :** ఇది ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ యొక్క ముడి పదార్థం. కర్నాటకలో ఉత్తమ శ్రేణి మ్యాగ్నటైట్ మరియు హెమటైట్ అను రెండు రకాల ఇనుము ఖనిజ నిక్షేపాలున్నాయి. భారత దేశంలో ముడి ఇనుము ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో లభించే ముడి ఇనుములో 63% నాణ్యమైన రకానికి చెందిన మ్యాగ్నటైట్ లభిస్తుండగా మిగిలిన భాగము హెమటైట్ రకానికి చెందినది.

**విస్తరణ :** కర్నాటకలో ఎక్కువగా బళ్ళారి, విజయపురం, చిక్కమగళూరు, బాగలకోట, చిత్రదుర్గ, తుమకూరు, శివమొగ్గ, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ మరియు గదగ్ జిల్లాలలో ముడి ఇనువ ు నిక్షేపాలు ఉన్నవి. బళ్ళారి జిల్లాలో అధికమైన నిక్షేపాలు వుండి ప్రథమ స్థానంలో వుంది. విజయనగర జిల్లాలోని హొసపేట, మరియు బళ్ళారి జిల్లాలోని సండూరులలో అధిక ఇనుము నిక్షేపాలు ఉన్నాయి. బళ్ళారి జిల్లాలోని దోణిమలై విభూతిగుట్ట, బెళగాళ, కుమారస్వామి కొం డలు, తిమ్మప్పన గుడి, దేవాద్రి శ్రేణులు మరియు రామదుర్గ కొండలలో ముడి ఇనుమును త్రవ్వి తీయుచున్నారు.

> **కార్యాచరణం :**
> మీ జిల్లాలో దొరకు ఖనిజ వనరులను పట్టిక తయారు చేయండి.

చిక్కమగళూరు జిల్లా ఇనుప ఖనిజ నిక్షేపాల లభ్యతలో ద్వితీయ స్థానంలో ఉన్నది బాబా బుడన్‌గిరి (ఇనామ్ దత్తాత్రేయ పీఠం) కెమ్మణ్ణు గుండి, కుదురెముఖ, గంగామూల, కల్హత్తగిరి, జేనుసురి గుట్టలలో ముడి ఇనుము లభ్యమగను. జీవ వైవిధ్యతను రక్షించుటకై రాష్ట్ర హై కోర్టు జాతీయ ఉద్యానవనం వున్న కుదురె ముఖ్‌లో జరుగుచున్న ముడి ఇనుము వెలికి తీయు కార్యక్రమాన్ని నిలిపివేయ వలసినదిగా ఆజ్ఞాపించినది. చిత్రదుర్గ జిల్లాలోని హొసదుర్గ, సాసలు, బాగలకోటలోని అమీనగడ, తుమకూరు జిల్లాలోని హుళియూరు, చిక్కనాయకన హళ్ళి, శివమొగ్గ జిల్లాలోని కుంసి, శంకరగుడ్డ, సిద్ధరహళ్ళి మొదలగు ప్రాంతాలలో కూడా ముడి ఇనుయు నిక్షేపములు ఉన్నవి.

రాష్ట్రంలో లభించే ఇనుము ఖనిజాన్ని భద్రావతిలోని విశ్వేశ్వరయ్య ఇనుము మరియు ఉక్కు కర్మాగారానికి మరియు బళ్ళారికి దగ్గరలో ఉన్న జిందాల్ విజయనగర ఇనుము మరయు ఉక్కు కర్మాగారాల్లో కొంతభాగం ఉపయోగిస్తూ మిగిలిన భాగాన్ని ఎగుమతి చేస్తున్నారు. భద్రావతిలోని విశ్వేశ్వరయ్య ఇనుము మరియు ఉక్కు కర్మాగారం ప్రస్తుతం పనిచేయడం లేదు.

**మ్యాంగనీసు :** మ్యాంగనీసు ఖనిజాలు ముఖ్యంగా అవక్షేప మరియు రూపాంతర శిలలలో ఆక్సైడు రూపంలో లభించును. దీనిని మిశ్రమ లోహపు ఉక్కు తయారిలో గట్టితనాన్ని పెం చటానికి ఉపయోగిస్తారు. ఈ ముడి ఖనిజాన్ని విద్యుత్ పరిశ్రమల్లోను, పైంట్ల తయారీలోను, రాసాయనాలు, రసాయనిక ఎరువులు, క్యాలికో పైంటింగ్ నందు ఉపయోగించెదరు. కనుక దీనిని ''బహు వినియోగ ఖనిజము'' అంటారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**విస్తరణ :** కర్నాటకలో మ్యాంగనీసు నిక్షేపాలు ఎక్కువగా ఉన్నవి. ఒడిశా తరువాత మ్యాంగనీసు ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్థానంలో ఉన్నది. రాష్ట్రపు మ్యాంగనీసు విస్తరణ ముడి ఇనుము లభించు ప్రాంతాన కనబడును. బళ్ళారిలోని సండూరు ఒక ప్రముఖమైన మ్యాంగనీసు ఉత్పత్తి ప్రాంతము. ఇక్కడ రాష్ట్రపు మ్యాంగనీసు ఉత్పత్తిలో 90% వరకూ ఉత్పత్తి అవుతుంది. ఇతర ముఖ్య మ్యాంగనీసు గనుల ప్రాంతాలేవనగా శివమొగ జిల్లాలోని కుంసి, శంకరగుడ్డ, హొసహళ్ళి, చిత్రదుర్గ జిల్లాలోని సాదరహళ్ళి, తుమకూరు జిల్లాలోని చిక్క నాయకనహళ్ళి, ఉత్తర కన్నడ జిల్లాలోని శిరసి, సూపా, లోండ, ఉస్కాండ మరియు ధారవాడ, విజయపురం, చిక్కమగళూరు జిల్లాలు, రాష్ట్రమ్యాంగనీసు ఉత్పాదనలో ఎక్కువ భాగాన్ని జపాను, చైనా మొదలగు దేశాలకు ఎగుమతి చేయబడుతోంది.

**బాక్సైట్:** బాక్సైట్ ముడి పదార్థాన్ని ముఖ్యంగా అల్యూమినియం లోహం తయారు చేయుటలో ఉపయోగించు చున్నారు. దీనిని సిమెంటు, ఉక్కు మరియు విద్యుత్ వైర్లు మొదలగు వాటి తయారీలో ఉపయోగించుట వలన, బాక్సైట్‌కు రోజు రోజుకూ డిమ్యాండ్ పెరుగుచున్నది.

**విస్తరణ :** కర్నాటకలో బాక్సైట్ ముడి ఖనిజం నిక్షేపాలు బెళగావి, చిక్కమగళూరు, చిత్రదుర్గ, దక్షిణకన్నడ మరియు ఉడుపి జిల్లాలలో విస్తారంగా లభించును. బెళగావి జిల్లా ప్రముఖంగా బాక్సైట్ ఉత్పత్తి చేయు ప్రాంతము బెళగావి మరియు భానాపుర తాలూకాలలో బాక్సైట్ గనులు వున్నాయి. ఈ లోహాన్ని బెళగాంలోని ఇండియన్ అల్యూమినియం కర్మాగారం ఉపయోగిస్తుంది.

**బంగారం :** ఇది అపురూపమైన, మెరసే, ఎక్కువ కాలం మన్నికగల పసుపురంగు లోహము. దీనిని ఆభరణాల తయారీ, గడియారాల తయారీ మొదలగు విలువైన వస్తువుల తయారీలో అధికం గా ఉపయోగిస్తారు. బంగారం వాడుక, డిమ్యాండు రెండూ పెరుగుతున్నందువలన దీని ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతున్నది.

భారత దేశంలో బంగారు ఉత్పత్తిలో కర్నాటక ప్రథమ స్థానంలో ఉంది. మొత్తం బంగారు ఉత్పాదనను కర్నాటకలోని గనులనుండి ఉత్పత్తి చేయబడుతున్నది. దీనివలన కర్నాటకకు 'బంగారు భూమి'' అని పేరు. పురాతన కాలంనుండి కర్నాటకలోని బంగారును గనుల నుండి తీస్తున్నారు. అయితే పెద్ద ప్రమాణంలో బంగారు గని త్రవ్వకాలు 1880సంలో జాన్‌టేలర్ ఆనునతడు ప్రారంభం చేసి 1885లో కె.జి.ఎఫ్ స్థాపించబడింది. కోలారు బంగారు గనుల ప్రదేశంలో నాలుగు ముఖ్యమైన గనులు ఉన్నవి. అవి ఏవనగా నందిదుర్గ, ఉరిగాం,

NOT TO BE REPUBLISHED ©KTBS

చాంపియన్ రీఫ్ మరియు మైసూరు గని వీటిలో చాంపియన్ రీఫ్ గని ఎక్కువ లోతైన గని (3217 మీ) చాలా సంవత్సరాలుగా నిరంతరం ఈ గనుల్లో త్రవ్వకాలు జరుగుచూ ఉన్నం దువలన ఈ గనుల్లో ఉన్న బంగారం నిక్షేపాలు క్రమేణ తగ్గిపోతూ ఉన్నవి. ఇప్పుడు త్రవ్వకాలు నిలిచిపోయింది. హట్టి గని ప్రాంతంలో త్రవ్వకాలు కొనసాగుతోంది.

ప్రస్తుతం రాయచూరు జిల్లాలోని హట్టి భారత దేశంలోని అతి పెద్ద బంగారపు గని. ఇక్కడ అధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. తుమకూరు జిల్లాలోని బెళ్ళార, శిరా సమీపాన వున్న అజ్జన హళ్ళిలలో కూడా బంగారం ఖనిజాలను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం గనుల త్రవ్వకం నిలిజపివేయబడింది. బంగారం నిక్షేపాలున్న ప్రాంతాలయిన గదగ్ జిల్లాలోని ముళగుంద, కప్పత్తగుట్ట, హాసన జిల్లాలోని కెంపిన కోటలలో కూడా బంగారం ఉత్పత్తి జరుగుచున్నది.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలలో సరైన జవాబుతో నింపండి :**

1. కుదురే ముఖ్‌లో ________ ఖనిజం లభించును.
2. నాణ్యమైన ఇనుప ఖనిజం ________ లో దొరుకుతుంది.
3. కర్నాటకలో చాలా ఎక్కువ మ్యాంగనీసు ఉత్పత్తిచేయు ప్రదేశం ________ .
4. బాక్సైటు ఖనిజం నుండి ________ లోహాన్ని ఉత్పత్తి చేస్తారు.
5. కె.జి.ఎఫ్ లో చాలా లోతైన బంగారు గని ________ .

**II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి :**

6. కర్నాటకను 'బంగారు భూమి' అని ఎందుకు అంటారు?
7. కర్నాటకలో లభించు ముఖ్యమైన ఖనిజాలు ఏవేవి?
8. మిశ్రమ లోహంగా ఉపయోగించు ఖనిజం ఏది?
9. మన రాష్ట్రంలో ఇనుప ఖనిజం లభించు ప్రాంతాలు ఏవేవి?
10. బాక్సైట్‌ను ఉత్పత్తి చేసే ముఖ్యమైన జిల్లా ఏది?
11. కర్నాటకలోని ముఖ్యమైన బంగారు గనులను తెల్పండి.

**III. జతపరచండి :**

| అ | ఆ |
|---|---|
| i) మ్యాంగనీస్ | (ఎ) అల్యూమినియం |
| ii) హట్టి | (బి) ఇండియన్ అల్యూమినియం కంపెని |
| iii) బాక్సైట్ | (సి) కె.జి.ఎఫ్. |
| iv) బెళగావి | (డి) కర్నాటకలోని అతిపెద్ద బంగారు గని |
| | (ఇ) బహుఉపయోగ ఖనిజం |

**IV. కార్యాచరణాలు :**

1. కర్నాటకలో లభించే ఖనిజాల నమూనాలను (శ్యాంపక్) సేకరించండి మరియు టిప్పణి రాయండి.
2. ఖనిజాల విస్తరణను కర్నాటక భూపటంపై గుర్తించి వాని పేర్లు రాయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం – 28

# కర్నాటకలో రవాణా వ్యవస్థ

P7B7YZ

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- కర్నాటకలో రవాణా ప్రాముఖ్యత.
- రోడ్డు రవాణా – రకాలు, ప్రధాన రహదారులు.
- రైలు రవాణా ప్రాముఖ్యత, ముఖ్యమైన రైలు మార్గాలు.
- జల మార్గం మరియు వాయు మార్గం.




రవాణా అంటే వస్తువులను, మానవులను ఒక చోటనుండి మరొక చోటకు చేరవేయటం అని అర్థం. వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, వ్యాపార, అభివృద్ధి, రవాణా, సమాచార వ్యవస్థలు దేహంలోని నాడివ్యవస్థ లాంటిది. కర్నాటక అనేక సహజవనరులను కల్గిన రాష్ట్రము ఖనిజాలు, వాణిజ్య పంటలు, ఆటవిక వస్తువులు, శక్తి మొదలగునవి ఈ రాష్ట్రంలో సమృద్ధిగా లభించును. వీటన్నిటి వినియోగంతో ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే రాష్ట్రంలో సరి అయిన రవాణా వ్యవస్థ అత్యవసరం కర్నాటక వ్యవసాయ ప్రాధాన్యత కల్గిన రాష్ట్రం. ఆహార ధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించటానికి ఎరువు, వ్యవసాయ సాధనాలు, వ్యవసాయ భూములకు తరలించటానికి, గనుల నుండి ఖనిజాలను ఫ్యాక్టరిలకు, ఫ్యాక్టరీలనుండి ఉత్పత్తి అయిన వినియోగ వస్తువులను మార్కెట్‌కు తరలించటానికి, ప్రజలను ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేయటానికి, అనేక సందర్భాలలో వివిధ రకాలయిన

NOT TO BE REPUBLISHED @KTBS

రవాణా సౌకర్యాలు చాలా ముఖ్యం. కర్ణాటకలో అభివృద్ధి చెందిన రహదారులు, రైలు మార్గాలు, జలమార్గాలు, వాయు మార్గాల వ్యవస్థలు కలిగియుంది.

**రోడ్డు మార్గాలు :**

**ప్రాముఖ్యత :** కర్నాటకలోని ఎక్కువ మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నందువలన పట్టణాలకు పల్లెలకు మరియు ఇతర జనవసతులను సంపర్కించడంలో రహదారులు మహత్తరమైన పాత్రవహిస్తున్నవి. రహదారులను తక్కువ వ్యయంతో, సులభంగా నిర్మించవచ్చును. దీని వలన ప్రజలను, వస్తువులను సులభంగా రాష్ట్రంలోని ఒక మూలనుండి మరొక మూలకు తరలించవచ్చును. రాష్ట్రపు వ్యవసాయ, పరిశ్రమలు, ఖనిజాలు వెలికి తీసే పరిశ్రమలు, వాణిజ్య మరియు వ్యాపారం మొదలగు వాటి అభివృద్ధి రహదారుల అభివృద్ధి పై ఆధార పడి ఉండను.

**రహదారుల అభివృద్ధి :** పురాతన కాలం నుండి కర్నాటకలో రహదారుల నిర్మాణం ప్రాముఖ్యత పొందినది. రాజులు, చక్రవర్తులు వారి సైనికుల కొరకు, పరిపాలనా సౌకర్యాల కొరకు రహదారులు నిర్మించారు. ఆరోజుల్లో ప్రయాణీకుల కొరకై నీడనిచ్చే ఆశ్రయాలు విశ్రమించటానికై తాత్కాలిక ఆశ్రయాలు, తోటలు, సత్రాలు కూడా వుండేవి. తరువాత తీర ప్రాంతాల నుండి, మైదాన ప్రాంతాలకు రహదారులు నిర్మించబడినవి.

> **మీరే చేయండి :**
> మీ జిల్లాలో పోవు జాతీయ రహదారులను, అవి మీ జిల్లాలోని ఏ ఏ తాల్లూకాల గుండా వెళ్తాయా పట్టిక చేయండి.

స్వాతంత్ర్యానికి పూర్వం కర్నాటకలో రహదారుల నిర్మణాం, అభివృద్ధి తక్కువగా ఉండేవి పాత మైసూరు ప్రాంతంలో, బెంగళూరు మరియు జిల్లా కేంద్రాలకు సంపర్కం ఏర్పరచు రహదారులు వుండేవి. అయితే అవి ఒక క్రమంలో ఉండేవికావు స్వాతంత్ర్యానంతరం 1961 సంలో విశాల మైసూరు రాష్ట్రం ఏర్పడిన తరువాత 43,182 కి.మీ. నిడివిగల రహదారుల నిర్మాణం జరిగినది. ప్రస్తుతం మొత్తం రహదారుల నిడివి రాష్ట్రంలో 332743.15 కి.మీ. వీటిలో 35.70% పక్కా రహదారులు 64.30% కచ్చా రహదారులు. ఈ మధ్య కాలంలో రహదారుల నిర్మాణంలో నాణ్యతను కూడా చూడవచ్చును.

**రహదారుల్లో రకాలు :** కర్నాటక రహదారులను నాలుగు రకాలుగా విభజించవచ్చును. అవి ఏవనగా:

(1) జాతీయ రహదారులు (2) రాష్ట్ర రహదారులు

(3) జిల్లా రహదారులు (4) గ్రామీణ రహదారులు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**జాతీయ రహదారులు (National Highways) :** ప్రధాన నగరాలు, రాష్ట్ర రాజధానులు మరియు ఓడరేవులను కలిపే రహదారులను ''జాతీయ రహదారులు'' అని అంటారు. ఇవి విశాలంగా వుండి, రెండు వరుసలు, నాల్గు వరుసలు, ఆరు వరుసల రహదారులను కలిగి ఉంటాయి. ఇవి కేంద్ర ప్రభుత్వపు ఆధీనంలో ఉండును. వీటి నిర్వహణ బాధ్యత నేషనక హైవేస్ అథారిటి ఆఫ్ ఇండియా (NHAI-National Highways Authority of India) చేపట్టినది. ప్రస్తుతము కర్నాటకలో 14 జాతీయ రహదారులు ఉన్నవి. వాటి మొత్తం నిడివి 7332 కి.మీ. ఉత్తర కన్నడ, విజయపురం, బెళగావి, శివమొగ్గ, బెంగళూరు గ్రామాంతరం, తుమకూరు, దక్షిణ కన్నడ మరియు బళ్ళారి జిల్లాలలో ఎక్కవ జాతీయ రహదారులు ఉన్నది. కానీ, రాయచూరు, కొడగు జిల్లాలలో జాతీయ రహదారులు లేవు.

> కర్నాటకలో వెళ్ళు అతి పెద్ద జాతీయ రహదారుల సంఖ్య – 13.
> మంగళూరు – మూడబిద్రి, కొప్పళ, శివమొగ్గ, చిత్రదుర్గ, ఇలికల్, హొసపేట, విజయాపురం మీదుగా సోలాపురానికి చేరుతుంది.

కర్నాటకలో సాగిపోయే జాతీయ రహదారి–48న (NH - 48) మరియు జాతీయ రహదారి - 44 (NH - 44) ఈ రెండు రహదారులు జాతీయ రహదారి యాజమాన్యము యొక్క ''సువర్ణ చతుష్కోణ'' ''జాతీయ రహదారి ప్రణాళిక'' మరియు ''కారిడార్ ప్రాజెక్టులకు చెందినవి. ఇవి నాలుగు, ఆరు వరసల రహదారులు కలిగియున్నాయి.

**2. రాష్ట్ర రహదారులు (State Highways) :** రాజధాని బెంగళూరును జిల్లా కేంద్రం, ముఖ్య పట్టణాలు మరియు జాతీయ రహదారులను కలిపే రహదారులను ''స్టేట్ హైవేలు'' అంటారు. వీటి నిర్మాణం, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానిది. కర్నాటక రాష్ట్రంలో 20,905 కి.మీ. పొడవుగల రాష్ట్ర రహదారులు ఉన్నవి. బెళగావి జిల్లా అతి పొడవు రాష్ట్ర రహదారిని కలిగిన జిల్లా. బెంగళూరు అతి తక్కువ పొడవుగల రాష్ట్ర రహదారిని కలిగి వున్నది ఎందుకనగా ఇక్కడ పట్టణ రహదారులు ఎక్కువగా ఉన్నవి.

**3. జిల్లా రహదారులలు (MDR - Major District Roads) :** జిల్లా కేంద్రాలనుండి అన్ని తాలూకా కేంద్రలకు, ప్రముఖ పట్టణాలు, గ్రామాలు, రైలు మార్గం మరియు రహదారులకు సంపర్కం కల్పించు రహదారులను జిల్లా రహదారులంటారు. వీటి నిర్మాణం నిర్వహణల బాధ్యత జిల్లా పంచాయతీలది. రాష్ట్రంలో మొత్తం 56,115 కి.మి. పొడవైన జిల్లా రహదారులు ఉన్నాయి. తుమకూరు జిల్లా ఎక్కువ జిల్లా రహదారులను కలిగి వున్నది. రాయచూరు జిల్లా తక్కువ జిల్లా రహదారులను కలిగి వున్నది.

NOT TO BE REPUBLISHED @KTBS

**4. గ్రామీణ రహదారులు (Rural Roads) :** తాలూకా కేంద్రాలనుండి ప్రతి ఒక్క గ్రామాన్ని అన్ని జిల్లా రహదారులకు సంపర్కం కల్పించు రహదార్లే గ్రామీణ రహదారులు. వీటి నిర్మాణం, నిర్వహణ తాలూకా పంచాయితి మరియు గ్రామ పంచాయతి వ్యవస్థకు చెందుతుంది. కర్నాటక రాష్ట్రంలో మొత్తం 1,97,331.61 కి.మీ. పొడవుగల గ్రామీణ రహదారులు ఉన్నాయి.

పైనపేర్కొన్న రహదారులు కాకుండా బహుళ ప్రయోజనాల కొరకు స్థలీయ పరిపాలనా ఆధ్వర్యంలో రహదారులు చేయ బడినవి. అవి లోకోపయోగి రహదారులు (PWD) అటవీ శాఖ రహదారులు, నీటిపారుదల విస్తరణ శాఖకు సంబంధించిన రహదారులు మరియు పట్టణ-మున్సిపాలిటి నగర పాలన రహదారులు.




© KTBS NOT TO BE REPUBLISHED

## రైలు మార్గాలు

కర్నాటకలో రహదారుల రవాణా తరువాత రైలు రవాణా ముఖ్యమైనది. ఇది సరుకులను, మనుష్యులను రవాణా చేయును. అంతేకాక రైలు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో వెళ్ళవచ్చును.

> **కార్యాచరణం :**
> రోడ్డు మార్గాలు, రైలు మార్గాలు ప్రయాణంలో మీకు కల్గిన అనుభవాలను గుంపులలో చర్చించి ఏ మార్గం ఉత్తమ మైనదో నిర్ధరించండి.

కర్నాటకలో ప్రథమంగా రైలు ప్రయాణం 1864లో ప్రారంభించబడినది. ఇది బెంగళూరు మరియు మదరాసు నగరాల మధ్య మదరాసు రైల్వే నిర్మాణ కంపెని చేత నిర్మించబడినది. 1956 నాటికి మొత్తం 2596 కి.మీ రైలు మార్గం దక్షిణ రైల్వే విభాగానికి చెందింది. ఇప్పుడు నైరుతి రైల్వే కేంద్రం ఆధీనంలోనికి వచ్చినది. దీని పరిపాలనా కేంద్రం హుబ్బళ్ళీలో వున్నది. కర్నాటకలో ఇప్పుడు మొత్తం 3244 కి.మీ. పొడవుగల రైలు మార్గాలు ఉన్నవి.

కర్నాటకలో అన్ని జిల్లాలకూ రైలు మార్గాలు సమానంగా విస్తరించ బడలేదు. బెంగళూరు నగరం, బెంగళూరు గ్రామీణ, బళ్ళారి, బెళగావి, హాసన్, ఉత్తర కన్నడ, చిత్రదుర్గ, ఉడిపి, బెంగళూరు దక్షిణ (రామనగర), దక్షిణ కన్నడ జిల్లాలు సరాసరి 150–200 కి.మీ. పొడవు గల రైలు మార్గాలను కలిగి వున్నవి. కొడగు జిల్లాకు రైలు మార్గము నిర్మించబడలేదు.

**కొంకణ్ రైలు మార్గం :** ఇది ముఖ్యమైన పశ్చిమ తీర ప్రాంతపు రైలు మార్గం. ఇది మంగళూరు – ముంబాయిల మధ్యన ప్రయాణించే సమయాన్ని 41 గంటలనుండి 18 గంటలకు తగ్గించినది. దీని పొడవు కర్నాటకలో 273 కి.మీ. దీనిలో 13 ముఖ్యమైనది మరియు 310 ఇతర వంతెనలు ఉన్నవి. వాటిలో శరావతి వంతెన (2.2 కి.మి.) ఎక్కువ పొడవు గలది. కాళి నది వంతెన (1.2 కి.మీ) కూడా ముఖ్యమైనది. అనేక సొరంగ మార్గాలు మరియు దాటుకొని పోయే ఈ మార్గం అత్యంత రమణీయంగా, సహజ సౌందర్యాన్ని కలిగి వుండి ప్రయాణికులను ఆహ్లాద పరచును.




**మెట్రో రైలు :** బెంగళూరు నగరం విపరీతంగా విస్తరించుట వలన ట్రాఫీక్ సమస్య తీవ్రమయినది. దీనిని అధిగమించుటకై "నమ్మ మెట్రో" నగర రైలు ప్రణాళికను అమలు పరచుట జరిగినది. దీనివలన అక్టోబర్ 20, 2011 లో మొట్ట మొదటి మెట్రో రైలు బెంగళూరు పట్టణం లోని బైయప్పన హళ్ళినుండి యం.జి. రోడ్డు వరకు ప్రారంభించబడి, ప్రస్తుతం లక్షలాది మంది ప్రయోణిస్తున్నారు. ఇప్పుడు వైట్‌ఫీల్డ్ (కాడుగోడి) నుండి చల్లఘట్ట వరకు మరియు మాదావర నుండి సిల్క్ ఇన్స్టిట్యూట్ వరకు మెట్రో రైలు సంపర్కం ఉంది. దానివలన త్వరంగా ఒక స్థలం మరొక స్థలానికి చేరవచ్చు. ఇంకా కొన్ని మెట్రో రైలు మార్గాలు నిర్మాణ దశలో ఉన్నాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

## వాయు మార్గాలు

వాయు మార్గ రవాణా అత్యంత వేగవంతమైన రవాణా మార్గము. ఇది ప్రయాణీకులను తపాల మరియు ఖరీదైన తేలికైన వస్తువులను తక్కువ సమయంలో ఎక్కువ దూరం రవాణా చేయుటకు ఉపయోగపడును. వాయుమార్గ రవాణా ప్రకృతి సహజమైన విపత్తులు సంభవించినపుడు, యుద్ధ సమయాలలోనూ మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు అందించుటకు ఎంతో ఉపయోగపడును అయితే ఇది ఎక్కువ ఖరీదైన రవాణా సౌకర్యం కనుక మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వుండదు.

కర్నాటకలో మొదటి విమానయాన సౌకర్యాన్ని 1946లో బెంగళూరు, హైదరాబాదుల మధ్య ''డక్కన్ ఏర్‌వేస్' అనే సంస్థ ప్రారంభించినది. భారతీయ విమానయాన రవాణా 1953లో జాతీయం చేయబడినది. ఇండియన్ ఏర్‌లైన్స్ సంస్థ ప్రారంభమయిన తరువాత బెంగళూరు నుండి వివిధ నగరాలు, రాష్ట్రం కేంద్రాలకు, దేశమంతటా వాయు మార్గ రవాణా సౌకర్యం కల్పించబడినది. కర్నాటక రాజధాని అయిన బెంగళూరులోని విమానాశ్రయంన్ని 1996 లో అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించబడినది. మంగళూరులో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం ఉంది. హుబ్బళ్ళి, బెళగావి, కలబుర్గి, శివమొగ్గ, మైసూరు, బీదర్ మరియు బళ్ళారి (జిందాల్ విజయనగర విమానాశ్రయం)లో దేశీయ (జాతీయ) విమానాశ్రయాలున్నాయి.

గతంలో బెంగలూరు నగరంలోని కొంతకాలము HAL అంతర్జాతీయ విమానాశ్రయం అది 24.05.2008లో 34 కి.మీ. దూరాన ఉన్న దేవనహళ్ళికి మార్చబడినది. HAL విమానాశ్రయాన్ని పైలట్‌ల తర్ఫీదు కోసం ఉపయోగిస్తున్నారు. కొత్తగా నిర్మించిన దేవనహళ్ళి విమానాశ్రయం భారత దేశం మొదటి ''హరిత రంగ విమానాశ్రయం'' (Green field Airport) ఇది అన్ని సౌకర్యాలతో కూడిన అత్యాధునిక విమానాశ్రయం.

@KTBS NOT TO BE REPUBLISHED

## జలమార్గాలు

కర్నాటకలో లోతట్టు మరియు సముద్ర తీర ప్రాంతాలలోనూ కూడా జలమార్గ రవాణా జరుగుచున్నది.అయితేవాటిలభ్యతఅతితక్కువగాఉండుటవలన,అదిచెప్పుకోదగినస్థాయిలోలేదు వెనుకటి రోజులలో రాష్ట్రీయ జల రవాణా చిన్న పడవలు, తెప్పలకు సీమితమైంది. ప్రస్తుతం మోటారు బోట్లు జలరవాణాలో ప్రవేశించినాయి. ఇవి ఉత్తర కన్నడ, ఉడుపి మరియు దక్షిణ కన్నడ జిల్లాలలో గల జల మార్గాలలో ఉపయోగపడుచున్నవి. ఈ జిల్లాలలో ప్రవహించెది గంగావళి, కాళి, హోళాడి, చక్ర, కొల్లూరు, ఉద్యావర, శరావతీ, నేత్రావతి నదులు జలమార్గ రవాణాకు అను కూలంగా వున్నవి. కృష్ణానదిని దాటటానికి కొన్నిచోట్ల పడవలను ఉపయోగిస్తున్నారు. రహదారుల రవాణా, రైలు మార్గ రవాణాలు ఎక్కువగా అభివృద్ధి చెందటం వలన జల రవాణా తక్కువ స్థాయిలో జరుగుచున్నది.

**ఓడరేవులు :** ఓడలు నిలబడే సముద్ర తీర ప్రాంతాలను ఓడరేవులు అంటారు. చేపలు పట్టటం, వ్యాపారం, ప్రజలు వస్తువులను రవాణా చేయటానికి ఇవి ఎంతో ఉపయోగ కరంగా ఉన్నవి. కర్నాటకలో చాలా చిన్న, పెద్ద ఓడరేవులు కలవు. 1957 లో ఓడ రేవుల అభివృద్ధి

సంస్థ ఏర్పడినది (పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటి) మరియు జలరవాణా వ్యవస్తను విస్తరించడమైనది. నవ మంగళూరు రేవు 4.5.1974 లో భారత దేశంలోని పెద్ద ఓడ రేవులలో 9 వ స్థానాన్ని పొందిన ప్రముఖ ఓడరేవు అని ప్రకటించబడినది. దీనిని ''కర్నాటక ముఖద్వారం'' అని పిలుస్తారు. ఈ ఓడరేవు నుండి ఇనుప ఖనిజం, కాఫీ, మసాలా దినుసులు, జీడిపప్పు, శ్రీగంధం, పెంకులు, క్రోమైడ్, గ్రానైట్ శిల మరియు సంస్కరించిన పండ్లు, చేపలను ఎగుమతి చేస్తారు. పెట్రోలును ఓడల ద్వారా దిగుమతి చేసుకుంటారు. మంగళూరు ఓడరేవుతో పాటుగా 13 చిన్న ఓడరేవులు అభివృద్ధి చెందినవి. అవి ఏవనగా – పాత మంగలూరు ఓడరేవు, మాల్పే హంగర్ కట్టె, కుందాపుర, పడుబిద్రి, భట్కళ, హొన్నావర బేలేకేరి, తదడి మరియు కారవార మొదలగునవి వీటిలో కారవార రేవు అందమైన రేవుగా పేరుగాంచింది. ఇది అన్ని ఋతువుల ఓడ రేవుగా ప్రసిద్ధి గాంచి, ఇనుప ఖనిజం, మ్యాంగనీసు, గ్రానైటు మరియు వ్యవసాయ ఉత్పత్తులను ఈ రేవునుండి ఎగుమతి చేయబడను.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ప్రతి ఒక్క పట్టణాన్ని, గ్రామాన్ని ________ రవాణా సౌకర్యం కలుపు తుంది.
2. కర్నాటకలో మొట్ట మొదటి రైలు సంచారం ప్రారంభమైన సంవత్సరం ________ .
3. కర్నాటకలో చాలా తక్కువ జిల్లా రోడ్లు కలిగియున్న జిల్లా ________ .
4. కర్నాటక ముఖద్వారం అని ________ ఓడరేవును అంటారు.
5. పశ్చిమ తీర ప్రాంత రైలు మార్గాన్ని ________ అని అంటారు.

**II. క్రింది ప్రశ్నలు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

6. రహదారుల రవాణా ప్రాముఖ్యతను వివరించండి?
7. కర్నాటకలోని వివిధ రకాల రహదారులను పేర్కొనండి?
8. వాయు మార్గ రవాణా వలన కలుగు లాభాలు ఏవి?
9. కర్నాటకలోని వివిధ ఓడరేవులను పేర్కొనండి?

NOT TO BE REPUBLISHED
@KTBS

**III. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| i) సువర్ణ చతుష్కోణ | (ఎ) మంగళూరు – ముంబై |
| ii) శరావతి సేతువు | (బి) బెంగళూరు |
| iii) విమాన మార్గాల జాతీయం | (సి) NH - 44 |
| iv) కొంకణ్ రైల్వే | (డి) విమానాశ్రయం |
| v) నమ్మమెట్రో | (ఇ) కొంకణ్ రైల్వే |
| | (ఎఫ్) 1953 |

**IV. కార్యాచరణం :**

1. కర్నాటక గుండా సాగిపోవు జాతీయ రహదారులను భూపటంలో గుర్తించి వాటి పేర్లు రాయండి.

**V. కార్యయోజనాలు :**

1. మీ రైలు ప్రయాణపు అనుభవాలను గురించి రాయండి.
2. మీ ప్రాంతీయ రవాణా సదుపాయాల గురించి క్లుప్తంగా రాయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 29

# కర్నాటక పరిశ్రమలు

K3T4M2

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- కర్నాటకలోని పరిశ్రమల ప్రాముఖ్యత
- కర్ననాటకలోని ప్రముఖ ప్రరిశ్రమల వలయాలు
- ఇనుము మరియు ఉక్కు పరిశ్రమల విస్తరణ మరియు ఉత్పాదన.
- నూలు బట్టలు, చక్కెర, సిమెంట్ మరియు కాగితపు పరిశ్రమలు.
- బెంగళూరు భారత దేశపు ముఖ్యమైన సమాచార సాంకేతిక పరిశ్రమల కేంద్రం.

దేశంలోని ఏ రాష్ట్రపు అభివృద్ధిలో అయిన పరిశ్రమల అభివృద్ధి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మన రాష్ట్రంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినవి. దీనికి కారణము విస్తారమైన ఖనిజ వనరులు, ముడి సరుకులు, అనుకూల వాతావరణం, తగిన నీటి వసతి, సరియైన రవాణా వ్యవస్థ, నైపుణ్యం కల్గిన కార్మికులు, విశాలమైన మార్కెట్టు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము మొదలగునవి మన రాష్ట్రంలో పుష్కలంగా లభించటమే. వ్యవసాయ ఆధార చిన్నతరహా పరిశ్రమలనుండి, ఆధునిక ఫ్యాక్టరీలు వరకూ మన రాష్ట్రములో ఉన్నవి.

కర్నాటకలో పరిశ్రమల అభివృద్ధికి సర్.ఎం.విశ్వేశ్వరయ్య కృషి అపారమైనది ''పారిశ్రామికీకరణం లేక వినాశం'' అన్న నినాదాన్ని నమ్మిన శ్రీవిశ్వేశ్వరయ్య రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలకు పునాదులు వేశారు. 1902లో శివనసముద్రం, జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారం భమయిన తరువాత నిత్యావసర వస్తువులను ఉత్పత్తి చేయు పరిశ్రమలు, అనేక ఇతర వస్తువుల తయారీ పరిశ్రమలు ప్రారంభించబడినాయి. బియ్యం మిల్లులు, పెంకుల తయారి, బీడి, సిగరేటు, ఇనుము మరియు ఇత్తడి లోహపు పరిశ్రమలు కూడా స్థాపించ బడినాయి. 1923 సం తరువాత రాష్ట్రంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు, సబ్బులు తయారి, ప్రత్తి మరియు పట్టు మిల్లులు, కాగితం, సిమెంట్ రంగులు, పంచదార, శ్రీగంధంపు మానె మొదలగు ఆధునిక పరిశ్రమలు నెలకొల్పబడినవి. అప్పటి మైసూరు రాజ్యం స్వాతంత్రానికి పూర్వమే పరిశ్రమల విషయంలో మాదిరి రాష్ట్రంగా ఉండేది. దీనికి కారణం అప్పటి బ్రిటిష్‌వారు మరియు మైసూరును పరిపాలించిన రాజులు ఆసక్తిని చూపటమే.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వము యొక్క పారిశ్రామిక పాలిసీ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి మరింత చేయూతనిచ్చింది. దీని ఫలితంగా మరెన్నో ఇతర పరిశ్రమలు రాష్ట్రంలో నెలకొల్పబడినవి. ఉదా: విమానాల తయారీ పరిశ్రమలు, ఇంజినీరింగ్, మెషిన్ టూల్స్,

©KTBS NOT TO BE REPUBLISHED

గడియారాలు, ఇనుము మరియు ఉక్కు , అల్యూమినియం, సమాచార సాంకేతిక పరిశ్రమలు మరియు జీవ సాంకేతిక పరిశ్రమలు.

**ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ**

మొదటిసారిగా దక్షిణ భారత దేశంలో ఇనుము – ఉక్కు పరిశ్రమను స్థాపించిన ఘనత కర్నాటకకు దక్కినది. సర్.ఎం.విశ్వేశ్వరయ్య దూరదృష్టివలన బాబా బుడన్‌గిరి కొండల (ఇనామ్ దత్తాత్రేయ పీఠం)లో లభించే శ్రేష్టమైన అపారమైన ఇనుప ఖనిజాలను ఉపయోగించుటకై శివమొగ్గ జిల్లా భద్రావతిలో 1923 సం లో ఇనుము మరియు ఉక్కు కర్మాగారం స్థాపించబడినది. అది కర్నాటకలోని మొట్ట మొదటి ఇనుము మరియు ఉక్కు కర్మాగారం. ఈ ఫ్యాక్టరీకి మైసూరు ''ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్'' (MISL-Mysore Iron and Steel Industries Limited) అని పేరు పెట్టబడినది. తదనంతరం ఈ ఫ్యాక్టరీ 1989 సంలో భారత ఉక్కు అధికార సంస్థ (SAIL-Steel Authority of India Limited) ఆధీనంలోనికి వెళ్లింది. ఇప్పుడు దానిని విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ ( VISL-Vishveshwaraiah Iron and Steel Limited) అని అంటారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన ఇనుప ఖనిజాన్ని కెమ్మనగుండి నుండి, సున్నపురాయి బండిగుడ్డనుండి నీటివనరులు భద్రానది నుండి మ్యాంగనీసు సండూరు నుండి సరఫరా చేయబడును. ప్రారంభం లో కొలిమిని మండించటానికి వంటచెరకును ఉపయోగించేవారు. శరావతి జలవిద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని స్థాపించిన తరువాత, జలవిద్యుచ్ఛక్తిని ఉపయోగించటం ఆరంభించారు. ప్రస్తుతం ఇక్కడ ఒక ప్రత్యేకమైన ఉక్కు, దుక్క ఇనుము ఉత్పత్తిచేయ బడుతున్నది. కర్నాటకలో మరొక ముఖ్యమైన ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ ప్రైవేటు రంగంలోని జిందాల్ విజయనగర ఉక్కు లిమిటెడ్. ఇది బళ్ళారి జిల్లా తోరణగల్‌లో 2001లో అత్యాధునిక కోరెక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోంగించి స్థాపించబడినది. ఇది ఇనుము మరియు ఉక్కును ఉత్పత్తి చేయును.

**ప్రత్తి బట్టల పరిశ్రమ :**

నూలు వస్త్ర పరిశ్రమ ప్రథమంగా ఆరంభించబడిన ఆధునిక పరిశ్రమలలో ఒకటి. ఇది వ్యవసాయ ఆధార పరిశ్రమ. ప్రాచీన కాలంనుండి చేతి మగ్గాలచే నూలు వస్త్రాలను నేయటం కర్నాటకలో వాడుకలో ఉన్నది. ఇది ఇప్పడు కూడా వాడుకలో వున్నది. కృత్రిమమైన నూలును ఉపయోగించి వస్త్రాలు ఉత్పత్తి చేసినా, విదేశీ నూలు వస్త్రాలు లభిస్తున్నా, నూలు వస్త్ర పరిశ్రమలకు చాలా డిమాండు ఉన్నది.

ఆధునిక పత్తి మిల్లులు 19వ శతాబ్దం చివరిలో స్థాపించబడినవి. ప్రత్తినుండి గింజను వేరుచేసే మిల్లు (ginning) నూలు నుండి దారాన్ని తయారు చేసే మిల్లులు (spinning mills) ఉత్తర జిల్లాలో ప్రారంభించ బడినవి. మొట్ట మొదటి యం.ఎస్.కె ప్రత్తి బట్టల మిల్లు 1884లో కలబురగి (గుల్బర్గా) జిల్లాలో స్థాపించబడినది. తరువాత హుబ్బళ్ళిలో నూలు వస్త్ర మిల్లులు స్థాపించబడినవి. వీటిలో బెంగళూరులోని బిన్నిమిల్, మినర్వమిల్, మైసూరులోని కె. ఆర్. మీల్, దావణగెరెలో కాటన్ మిల్ మొదలగునవి స్వాతంత్ర్యానికి పూర్వమే స్థాపించబడినవి.

© KTBS NOT TO BE REPUBLISHED

స్వాతంత్ర్యానంతరం ఉత్తర మైదాన ప్రాంతంలో మిల్లులు అభివృద్ధి చెందినవి. దావణగెరె రాష్ట్రపు ముఖ్యమైన నూలువస్త్ర పరిశ్రమల కేంద్రంగా మారినది. దీనిని ''కార్నాటక మ్యాంచెస్టర్'' అని అంటారు. హుబ్బళ్ళి, ఇళికల్, గుళేద్ గుడ్డ, రబకవి, బాగలకోట, మొళ కాల్మూరు, గదగ – బెట్టగేరి, బాదామి, బెళగాం, నరగుంద, గోకాక్, బళ్ళారి, హుణసూరు, నంజనగూడు, పెరియ పట్టణం మరియు చామరాజనగరాలలో గిన్నింగ్ మరియు స్పిన్నింగ్ మిల్లులు ఉన్నవి. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక నూలు వస్త్ర పరిశ్రమలు ఉన్నవి. కొన్ని మిల్లులు ఈ మధ్య కాలంలో మూసివేయ బడినవి. దీనికి ముడి పత్తి కొరత, పాతయంత్రాలను ఉపయోగించుట, విద్యుత్ కొరత, ఉత్పత్తి వ్యయం పెరుగుట, కృత్రిమ నూలు వస్త్రాల ఉత్పత్తి వలన తీవ్రమైన పోటీని ఎదుర్కొని రావలసి రావటం వంటి కారణాలు.




NOT TO BE REPUBLISHED @KTBS

కర్నాటకలోనూలు పరిశ్రమల పరిస్థితిని సంస్కరించడానికి ప్రభుత్వం ''సువర్ణ టెక్స్‌టైల్ నీతి'' 2008–13లో ప్రణాళికను ప్రారంభించి పూర్తి అయిన వస్తువుల పార్కులను 11 జిల్లాలలో నెలకొల్పినది. ఈ కార్యక్రమం ముఖ్యమైన ఉద్దేశ్యం ఏమనగా ఈ పరిశ్రమల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడం. కర్నాటక విదేశాలు ఎగుమతి చేయడంలో దేశంలోనే ద్వితీయ స్థానంలో ఉన్నది. పార్కులు దొడ్డ బళ్ళాపూరం, ఆనేకల్, బెళగాం, మైసూరు మరియు రామనగరాలలో ఉన్నవి.

## పంచదార (చక్కర) పరిశ్రమ

పంచదార పరిశ్రమ కర్నాటకలోని ముఖ్యమైన పెద్ద తరహ పరిశ్రమ లలో ఒకటి. ఇది కూడా వ్యవసాయ ఆధారితమైనది. దీని అభివృద్ధికి అవసరమైన అన్ని పరిస్థితులు రాష్ట్రంలో వున్నవి. ఉదా: చెరకు ఉత్పత్తికి, ప్రముఖమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి లభ్యత, ప్రాంతీయ మార్కెట్టు, రవాణా సదుపాయాలు. ఆర్థిక పరిస్థితిలో ఈ పరిశ్రమ ముఖ్యమైన పాత్రను వహిస్తున్నది. 19వ శతాబ్దం ప్రథమ భాగంలోనే శ్రీరంగ పట్టణంలోని పాలళ్ళి (అష్టగ్రామ) మరియు చిక్క బళ్ళాపురంలో పంచదార ఉత్పత్తి చేయటాన్ని సర్ ప్రాన్సిస్ బుచనాన్ వ్రాత పూర్వకంగా ప్రస్తావించటం జరిగినది. ఈ పట్టణంలో 1847 సంలోనే పంచదారను ఉత్పత్తి చేసి లండన్‌వస్తు ప్రదర్శనశాలలో కూడా ప్రదర్శించబడి ఉత్తమ బహుమానం పొందినది. అన్ని దస్తావేజులలో ప్రస్తావించ బడినది. మొదటి ఆధునిక పంచదార పరిశ్రమ 1933 లో మండ్యలో ''మైసూరు పంచదార పరిశ్రమ'' (Mysugar) అను పేరుతో ప్రారంభించబడినది. 1951 వరకూ రాష్ట్రంలో ఒకే కర్మాగారం ఉండేది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారుగా 71 చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. భారతదేశం మొత్తం చక్కర ఉత్పాదనలో 16% కర్నాటక రాష్ట్రం ఉత్పత్తి చేస్తుంది. కర్నాటక, భారత దేశంలో పంచదార ఉత్పత్తిలో మూడవ స్థానంలో వున్నది.

©KTBS NOT TO BE REPUBLISHED

**విస్తరణ :** కర్నాటక పంచదార పరిశ్రమ ముఖ్యంగా చెరకు పెరిగే ప్రదేశాలలో విస్తరించ బడినది. కావేరి, కృష్ణ మరియు తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతపు జిల్లాలలో కేంద్రీకృత మైనవి. బెళగావి మరియు బాగలకోటె జిల్లాలలో ఎక్కువ పంచదార పరిశ్రమలు ఉన్నవి. అంతేకాక మండ్య, మైసూరు, బీదరు, విజయాపురం, కలబురగి, బళ్ళారి మరియు దావణగెరె జిల్లాలలో ప్రముఖ మైనవి.

చెరకు పిప్పి మరియు బెల్లపుపాకం ఈ పరిశ్రమలో లభించే ఉప పదార్థాలు. చెరకు పిప్పిని కాగితం తయారీలోనూ. వంట చెరకుగానూ ఉపయోగపడును. బెల్లపు పానకాన్ని మద్యపానం తయారీలో ఉపయోగిస్తారు.

> **మీరు తెలుసుకోండి**
>
> కర్నాటకలోని చక్కర నగరం – మండ్య, కర్నాటకలోని చక్కెర జిల్లా – బెళగావి.

### కాగితం పరిశ్రమ :

కాగితం ఆధునిక ప్రపంచంలో ఒక గొప్ప వస్తువు. ఇది విద్య, ముద్రణ, దిన పత్రికలు మరియు మన సంస్కృతిని ప్రచారం చేయటానికి ఎంతగానో ఉపయోగపడును. కాగితం పరిశ్రయ అరణ్యాలపై ఆధారపడివున్నది. ఈ పరిశ్రమలో వెదురు, కలప గుజ్జు, చెరకు పిప్పి, గుడ్డముక్కలు మరియు పాతకాగితాలు మొదలగు వాటిని ముడి పదార్థాలుగా

> **కార్యాచరణం :**
>
> మీకు సమీపంలోని ఒక పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించండి. అక్కడ ఉపయోగించు ముడి పదార్థాలను ఎలా నిల్వ చేయాలో తెలుసుకోండి.

వాడుతున్నారు. మొదటిసారిగా కర్నాటకలోని శివమొగ్గ మరియు చిక్కమగళూరు జిల్లాలోని దట్టమైన అరణ్యాలను దృష్టిలో ఉంచుకొని భద్రావతిలో ''మైసూరు పేపర్ మిల్ లిమిటెడ్'' పేపరు మిల్లు 1936లో ప్రారంభించ బడినది. తురవాత దాండేలిలో ''వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్'' అను ఒక ప్రవేటు పేపరు మిల్లు స్థాపించ బడినది వెదురు, నీలగిరి చెట్ల కలప గుజ్జు, కాళీనది నీరు, జోగ్ జలపాతం నుండి విద్యుచ్ఛక్తి మొదలగునవి ఈ మిల్లుకు సరఫరా చేయబడును. నంజనగూడు, కృష్ణరాజసాగర్ సత్యగాల, ముండగోడ్, మునిరాబాద్, యడియూరు, బెంగళూరులలో మరికొన్ని పేపరు మిల్లులు ఉన్నవి. భారత దేశంలో కర్నాటక కాగితపు ఉత్పత్తిలో నాలుగవ స్థానంలో ఉన్నది.

**సిమెంటు పరిశ్రమ :**

కర్నాటకలో నగరీకరణ, పారిశ్రామికీకరణ అధికం కావటం వలన నిర్మాణ కార్య కలాపాలకై సిమెంటుకు డిమాండు పెరుగుచున్నది. భవనాలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలు, రోడ్లు, నదుల ఆనకట్టలు, వంతెనలు మొదలైన వాటి నిర్మాణానికి సిమెంటు అవసరం చాలా వుంది.

సిమెంటు పరిశ్రమ స్థాపనకు అవసరమైన సున్నపురాయి రాష్ట్రంలో పుష్కలంగా లభిస్తుంది. ఇదేకాక బాక్సైట్, జిప్సం కూడా లభించును. రాతిబొగ్గును మాత్రం ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకోవలిసివస్తున్నది. నీటి లభ్యత, ఇసుక, రవాణా, విద్యుచ్ఛక్తి సరఫరా, బంకమట్టి మరియు విశాలమైన మార్కెట్టు సిమెంటు పరిశ్రమ అభివృద్ధికి సహాయ పడుచున్నవి.

రాష్ట్రంలో మొదటి సిమెంటు ఫ్యాక్టరీ 1939లో భద్రావతిలో స్థాపించడమైనది. తరువాత బాగలకోట, తుమకూరు జిల్లాలోని అమ్మసంద్ర, కలబురగి జిల్లాలోని శహబాద్‌లలో కూడా సిమెంటు పరిశ్రమలు స్థాపించబడినవి మరికొన్ని సిమెంటును ఉత్పత్తి చేయు కేంద్రాలు ఏవనగా: వాడి, లోకాపురం, ఇట్టిగెహళ్ళి, మడకెరె, కంచిపుర, కలాదగి, కురకుంటె, సేడం, చిత్తాపురం, ముద్దాపుర, అమ్మసంద్ర, కుడితిని, తొండేబావి మరియు కల్లూరు. దేశ సిమెంట్ ఉత్పాదనకు కర్నాటక గణనీయమైన సేవ చేస్తుంది.

**సమాచార సాంకేతిక పరిశ్రమలు :**

భారత దేశంలో కర్నాటక ఒక ముఖ్యమైన సమాచార మరియు సాంకేతిక కేంద్రంగా ఉన్నది. ఇక్కడ సమాచార మరియు సాంకేతిక పరిశ్రమలు ఉత్తమ ప్రగతిని సాధించినవి. ఎన్నో ఇంజినియరింగ్ కళాశాలలు, పరిశోధనా

**కార్యాచరణం :**
మీ జిల్లాలోని వివిధ పారిశ్రామిక ఘటకాల పట్టిక సిద్ధం చేయండి. సమీపంలోని పారిశ్రామిక కర్మాగారాన్ని సందర్శించి వాని ఉత్పత్తి గురించి తెలుసుకోండి.

© KTBS NOT TO BE REPUBLISHED

కేంద్రాలు, కంప్యూటర్ ఆధారమైన సాంకేతిక కోర్సులకు అధిక ప్రాముఖ్యతనిచ్చుట ప్రావీణ్యం పొందిన అపార మానవశక్తి ఇక్కడ వున్నది. దీనివలన ఎన్నో సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు స్థాపించబడి, ప్రస్తుతం కర్నాటక భారత దేశంలోనే అత్యున్నతమైన స్థానంలో వున్నది.

**బెంగళూరు – భారతదేశపు ముఖ్యమైన సమాచార సాంకేతిక కేంద్రం.**

బెంగళూరు పట్టణం భారత దేశపు ''సిలికాన్ లోయ'' అని ప్రసిద్ధి పొందినది. సాఫ్ట్‌వేర్ లేదా కంప్యూటర్ ప్రోగ్రాంలను ఉపయోగించు వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి ఎగుమతి చేయుటలో కర్నాటక రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నది. బెంగళూరు ప్రపంచపు పది ప్రముఖ ఆధునిక సాంకేతిక హైటెక్ నగరాలలో ఒకటిగా వున్నది. సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు బెంగళూరు సమీపంలో ఉన్న ఇతర నగరాలకు కూడా వ్యాపించింది. ఈ నగరంలోనే అనేక ఐ.టి. (Information Technology) బి.టి. (Bio-Technology) పరిశ్రమలు ఉన్నవి. ఇవి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించినవి. బెంగళూరులో ఎన్నో పేరు ప్రఖ్యాతలు గాంచిన ప్రపంచపు కంపెనీలు తమ శాఖలను స్థాపించినవి. దీనికి కారణం ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి సరఫరా, సాంకేతిక నైపుణ్యాలు పెట్టుబడిని సమకూర్చు ఆర్థిక సంస్థలు, విశాలమైన మార్కెట్టు మరియు మూల సౌకర్యాల వలన బెంగళూరు భారత దేశపు ప్రతిష్ఠాత్మక ఆధునిక సమాచార సాంకేతిక కేంద్రంగా ప్రపంచ ఖ్యాతిని గడించినది.

బెంగళూరులో ఇన్ఫోసిస్, విప్రో మొదలగు ప్రఖ్యాత కంపెనీలున్నవి. వీటి శాఖలు రాష్ట్రంలోని ఉత్తర నగర కేంద్రాలలో కూడా చూడగలము. ఉదా: మైసూరు, హుబ్బళ్ళి, కలబురగి, శివమొగ్గ, మంగళూరు మొదలగునవి, మానవ వనరులు, సమాచారం, ఉద్యోగ నియామకం, శిక్షణ, పాఠ్యాంశాలు మొదలగునవి. తెలుసుకోవటానికి ఈ పరిశ్రమ ఎంతో అనుకూలముగా ఉన్నది.

**కర్నాటక – పారిశ్రామిక మండలాలు:**

పరిశ్రమల విస్తరణ ఆధారంగా కర్నాటక ఐదు పారిశ్రామిక ప్రాంతాలుగా విభజించబడింది.

1. బెంగళూరు – కోలారు – తుమకూరు పారిశ్రామిక కేంద్రం. ఇది అత్యధిక సంఖ్యలో పరిశ్రమలను కలిగియున్న పారిశ్రామిక కేంద్రం.
2. బెళగావి – ధారవాడ పారిశ్రామిక ప్రాంతం
3. దక్షిణ కన్నడ – ఉడుపి పారిశ్రామిక ప్రాంతం
4. బళ్ళారి – రాయచూరు – కొప్పళ పారిశ్రామిక ప్రాంతం
5. మైసూరు – మండ్య పారిశ్రామిక ప్రాంతం

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలలో సరైన పదాలతో పూరించండి.**

1. కర్నాటకలో మొట్ట మొదటిగా ఇనుము మరియు ఉక్కు కర్మాగారాన్ని స్థాపించిన ప్రాంతం __________ .
2. చెరకు నుండి __________ ఉత్పత్తి చేస్తారు.
3. 'వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్' ఉన్న స్థలం __________
4. తొండెబావిలో __________ పరిశ్రమ వున్నది.
5. ''సిలికాన్‌లోయ' అని __________ నగరాన్ని పిలుస్తారు.

**II. క్రింది ప్రశ్నలు గుంపులలో చర్చించి జవాబులు రాయండి.**

6. కర్నాటకలో ఉన్న ఇనుము, ఉక్కు పరిశ్రమ గురించి వివరించండి.
7. నూలు వస్త్ర పరిశ్రమల విస్తరణను తెల్పండి.
8. కాగిత పరిశ్రమకు కావలసిన ముడిపదార్థాలను తెల్పండి.
9. కర్నాటకలోని పారిశ్రామిక మండలాలను పేర్కొనండి.
10. బెంగళూరులో సమాచార సాంకేతిక పరిశ్రమలు కేంద్రీకృతం కావటానికి గల కారణాలు తెల్పండి.

**III. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| i) భద్రావతి | (ఎ) మైసూరు చక్కెర కంపెని |
| ii) తోరణగల్ | (బి) పారిశ్రామికీకరణం లేదా నాశనం |
| iii) సర్.ఎం. విశ్వేశ్వరయ్య | (సి) మైసూరు పేపర్‌మిల్ లిమిటెడ్ |
| iv) మండ్య | (డి) రాష్ట్ర మొదటి పత్తిబట్టల పరిశ్రమ |
| | (ఇ) జిందాల్ విజయనగర ఉక్కు లిమిటెడ్ |

**IV. కార్యాచరణం.**

1. మీ జిల్లాలోగల పరిశ్రమల వివరాలు సేకరించండి

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 30

# కర్నాటక – ప్రముఖ పర్యాటక కేంద్రాలు

B4S6T9

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- కర్నాటక సమాజ మరియు సాంస్కృతిక స్థళాల పరిచయం వాని ప్రాముఖ్యత.
- ముఖ్యమైన పర్యాటక కేంద్రాల గురించి వివరాలు మరియు వాటి జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత.
- ముఖ్యమైన కొండలు జలపాతాలు, చారిత్రాత్మక ప్రాంతాలు.

''దేశం తిరగండి, పుస్తకాలు చదువు' అన్నది కన్నడిగుల సామెత. ప్రజలు తమ వ్యాపారం, కుతూహలాన్ని సంతృప్తిపరచటానికి, ఆధ్యాత్మిక పండుగలు ఆచరించటానికి, మనశ్శాంతి కొరకు, విశ్రాంతిని పొందటానికి, రమణీయమైన దృశ్యాలుగల ప్రాంతాలు చూడటానికి, సంతోషాన్ని పొందటానికి. ఆరోగ్యం మెరుగు పరుచుకొనటకు వివిధ ప్రదేశాలు సందర్శిస్తూ ఉంటారు. దీనినే పర్యాటక లేదా విహారయాత్ర అని అంటారు. పర్యాటక కేంద్రాలలో విడిది చేయటానికి, భోజనానికి తగిన సౌకర్యాలు ఉండును. దాని వలన ప్రజలు అక్కడ విడిది చేసి ప్రకృతి దృశ్యాలను చూస్తారు. ఆధునిక ప్రపంచంలో పర్యటన అన్నది మానవ జీవితంలో ఒక తప్పని సరి భాగంగా మారినది. ప్రయాణం చేయటం వలన మనం విజ్ఞాన సముపార్జనతో పాటుగా ఆ ప్రాంతం యొక్క సంస్కృతి, నాగరికత, జీవన విధానాల గురించి తెలుసుకోగలం.

కర్నాటక భారతదేశంలోని ముఖ్యమైన అనేక రమణీయ ప్రాంతాలు గల రాష్ట్రాలలో ఒకటి. కర్నాటకలో ఎన్నో సహజమైన ప్రకృతి సౌందర్యాలు కలిగిన ప్రదేశాలు ఉన్నవి. ఉదాహరణకు సదాహరితంగా ఉండే పశ్చిమ కనుమలు, వాటిలో గల నదులు, జలపాతాలు, అందమైన లోయలు, క్రూర మృగాలు, శ్రీగంధపు అడవులు మొదలగునవి. సుందరమైన సముద్ర తీరాలు, చారిత్రాత్మక ప్రాంతాలు, ఆలయాలు, వాటి శిల్పకళావైభవం, అనేక మత ధర్మాలకు చెందిన అధ్యాత్మిక కేంద్రాలు, యాత్రా స్థళాలు దేశ విదేశ ప్రజలను. ఆకర్షిస్తూ వుండును. పర్యాటన ప్రాముఖ్యతను గ్రహించి కర్నాటక ప్రేక్షణీయ స్థలాలను సందర్శించుటకు ప్రభుత్వం 1971లో వ్యవస్థిత ప్రవాస మరియు నిర్వహణకోసం ''కర్నాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థను (KSTDC-Karnataka State Tourism Development Corporation) స్థాపించి యాత్రికులకు అవసరమైన మూల సౌకర్యాలను అయినటువంటి టూరిస్ట్ హోమ్స్, అతిథి గృహం, విశ్రాంతి భవనాలు, ఉపహార కేంద్రాలు మొదలగునవి వివిధ ప్రాంతాల్లో ఏర్పరచినది.

NOT TO BE REPUBLISHED ©KTBS

కర్నాటక పర్యాటకుల పాలిట స్వర్గమై, అనేక వైవిధ్యమయమైన సుందరమైన ప్రాంతాలను కలిగి వుండి, లక్షల మంది పర్యాటకులను ఆకర్షించు చున్నది. యునెస్కో సంస్థవారు (UNESCO) హంపి స్మారక సమూహాలు, పట్టదకల్లు లోని స్మారకాల సమూహం ఈ మధ్యన పశ్చిమ కనుమలను ''ప్రపంచపు తరతరాల వారసత్వపు ప్రాంతాలు'' అని గుర్తించినది. దీనివలన ఈ ప్రాంతాలు ప్రపంచ ప్రఖ్యాతిని పొందినది. 'ఒక రాష్ట్రం అనేక ప్రపంచాలు' **(One State Many worlds)** ఇది కర్నాటక పర్యాటక శాఖ యొక్క ధ్యేయ వాక్యం.

కర్నాటక ప్రభుత్వం ఒక పర్యాటక చట్టం – 2024–2029ని అమలు చేసింది దాని ప్రకారం ప్రైవేటు వారికి పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరిచే అవకాశం మరియు ప్రోత్సాహాన్ని కల్పించినది. 1996–97లో కర్నాటక ''ఉత్తమ పర్యాటక నిర్వహణ రాష్ట్రం'' అన్న ప్రశస్తి పొందినది.

**కర్నాటకలోని ప్రముఖ సందర్శనీయ ప్రదేశాలు :**

**కర్నాటక హిల్ స్టేషన్లు :** కర్నాటక వైవిధ్యమయమైన భూగోళ లక్షణాలను కలిగి వుండి అనేక ఎత్తైన పర్వత ప్రాంతాలు కలిగి వున్నది. దీనివల్ల ఆనేక గిరిధామాలను కలిగి ఉన్నది. చిక్కమగళూరు జిల్లాలోని కుదురేముఖ కొండప్రాంతము ముఖ్యమైన హిల్ స్టేషన్ ఇది దట్టమైన పచ్చటి అడువులు, గుట్టలు, కాఫి తోటలు జలపాతాలతో నిండి అందమైన ఆకర్షణీయమైన ప్రాంతం గా ప్రసిద్ధి చెందిడి.

చిక్కబళ్ళాపూరు జిల్లాలోని నందికొండ సముద్ర మట్టానికి సుమారు 1492 మీ ఎత్తులో ఉండటమే కాక ఆహ్లాదరమైన చల్లటి వాతావరణాన్ని కలిగివుంది. ఇది బెంగళూరు నగరానికి సమీపాన ఉండుట వలన లక్షలాది యాత్రికులను ఆకర్షించుచున్నది. ఇక్కడ వసతి మరియు ఉపహార వ్యవస్థ వుండి విశ్రాంతి తీసుకోనుటకు అవకాశం కలదు. మహాత్మా గాంధి ఆరోగ్యం మెరుగు పరచుకొనటానికి కొంతకాలం విశ్రాంతి తీసుకోవటం జరిగింది. దీనికి గుర్తుగా 'గాంధీభవన్' నిర్మించినారు.

అదే విధంగా బిళిగిరి రంగన కొండ, ఆగుంబె సూర్యాస్థమయ ప్రదేశం, కెమ్మనగుండి, దేవరాయదుర్గ, చిత్రదుర్గా జిల్లాలోని జోగి కొండలు, కొడచాద్రి, హిమవద్ గోపాలస్వామి కొండలు, రామనగర జిల్లాలోని రాతికొండలు, మధుగిరి ఏకశిలా కొండ మంత్ర ముగ్ధులను చేసే యాణ, మడికేరి, మొదలగు ప్రాంతాలు వేసవి విశ్రాంతి గృహాలై చల్లని వాతావరణం కలిగి యాత్రికులను ఆకర్షించును.

©KTBS NOT TO BE REPUBLISHED

## కర్నాటకలోని జలపాతాలు :

కర్నాటక రాష్ట్రం జలపాతాలకు నిలయం. మలెనాడు అనేక జలపాతాలను కలిగి వున్నది. వర్షాకాలంలో నీరు తీవ్రమైన వేగంతో ప్రవహిస్తూ వుంటుంది. ఉత్తర కన్నడ జిల్లా ఎక్కువ జలపాతాలను కలిగి వున్నది

భారత దేశంలోని అత్యంత ఎత్తైన జోగ్ జలపాతం శివమొగ్గ జిల్లాలో వున్నది. సుమారు 253 మీటర్ల ఎత్తునుండి శరావతి నది నాలుగు పాయలుగా దుంకును. వీటిని రాజ, రాణి రోరర్, రాకెట్ అని పిలుస్తారు. ఇది వర్షాకాలంలో అత్యధిక నీటిని కలిగి వుండి శబ్దం చేస్తూ దూకుతూ యాత్రికులకు కన్నుల పండుగగా వుండును.

కావేరి నది, మండ్య జిల్లాలోని శివన సముద్ర సమీపాన గగన చుక్కి మరియు భరచుక్కి అను జంటి జలపాతాలను సృష్టించినది. మడికేరి సమీపాన ఆహ్లాదకరమైన ''అబ్బే జలపాతం'' ఉన్నది. కెమన్నగుండి హిల్‌స్టేషన్‌లో హెబ్బె జలపాతం వున్నది. కల్హత్తగిరి జలపాతం, ఉత్తర కన్నడ జిల్లాలోని ఉంచళ్ళి జలపాతం, మాగోడు జలపాతం బెళగావి జిల్లాలో గోకాక్ జలపాతాలున్నవి. ఘటప్రభా నదిమండి నిర్మాణమైన గోకాక్ జలపాతాన్ని ''కర్నాటక నయాగర'' అని అంటారు.

## కర్నాటక – వన్యజీవి అభయారణ్యాలు :

కర్నాటకలో దట్టమైన పచ్చటి అడవులు ఉన్నవి. అడవుల సంరక్షణకై మరియు వన్య మృగాల సంరక్షణకై కర్నాటక ప్రభుత్వం అనేక వన్యమృగ అభయారణ్యాలు, పక్షి సంరక్షణా కేంద్రాలు, జాతీయ ఉద్యానవనాలు, పులుల సంరక్షణా కేంద్రాలు, (Tiger Reserves) జీవ వైవిధ్య ప్రాంతాలు నెలకొల్పినది.

> **కార్యాచరణం**
> **మన ఊరి గురించి తెలుసుకుందాం:**
> మన రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాంతానికి ఒక ప్రాముఖ్యత ఉన్నది. మీ ప్రాంతపు చరిత్ర ప్రాముఖ్యతల గురించి మీ పెద్దలను అడిగి తెలుసుకోండి.

కర్నాటకలో ఐదు వన్యమృగ అభయారణ్యాలు ఉన్నవి. అవి ఏవనగా నాగరహొళెలో ''రాజజీవ్ గాంధి జాతీయ ఉద్యానవనం'' బండీపుర, బన్నేరుఘట్ట, కుదురే ముఖ మరియు అన్షి జాతీయ ఉద్యానవనం.

వన్య జీవు వాటి సహజ నివాస ప్రాంతాలలోనే సంరక్షించుటకు రాష్ట్రంలో 36 వన్యజీవి అభయారణ్యాలను గుర్తించటం జరిగినది. వాటిలో ముఖ్యమైనవి ఏవనగా ముత్తోడి, బండీపుర,

NOT TO BE REPUBLISHED @KTBS

నాగరహొళె, దాండేలి, భద్రా వన్యజీవుల అభయారణ్యం, రంగన తిట్టు, కొక్కరె బెళ్ళూరు, మండగద్దె, గుడవి పక్షిధామం మొదలైనవి.

కర్నాటకలో సుందరమైన తీరప్రాంతాలు వున్నవి అవి ఏవనగా గోకర్ణలోని ఓం బీచ్ ఉళ్ళాల బీచ్, మురుడేశ్వర, మరవంతె, మల్పె మొదలైన బీచ్‌లు అనేక పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి.

ఉడుపి సమీపాన సేంట్ మేరిస్ ద్వీపంలో స్తంభాకారపు రాతి శిలాకృతులు చాలా ఆకర్షణీయంగా ఉన్నవి. మురుడేశ్వరలోని నేత్రాని ద్వీపం, కారవార జిల్లాలోని దేవగడ మరియు కూర్మగడ ద్వీపాలు సౌందర్యానికి ప్రసిద్ధి గాంచినవి.

**చారిత్రాత్మక ప్రాంతాలు :** మన రాష్ట్రాన్ని పరిపాలించిన కదంబులు, హొయ్సళులు, చాళుక్యులు మరియు విజయనగర రాజులు వారు నిర్మించిన అద్భుత శిల్పకళా సౌందర్య భరిత జనాకర్షణ ప్రాంతాలను వదిలి వెళ్లిపోయారు. అవి ఏవనగా – హంపి, బేలూరు, హళేబీడు, సోమనాథపుర, బాదామి, పట్టదకల్లు, ఐహొళె, విజయాపురం (బిజాపురం)లోని గోల్ గుమ్మటం, లక్కుండి, బనవాసి, బసరాళు, బళ్ళిగావె, మైసూరు, శ్రీరంగపట్టణం విజయాపురం (బిజాపురం) మొదలైన చారిత్రాత్మక ప్రాంతాలు. ఇవి జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని పొందాయి.

> **కార్యాచరణం**
> మీ ఊరి ఇరుగు పొరుగు గ్రామాల్లో ఉన్న చారిత్రాత్మక కట్టడాలను, దేవాలయాలను తెలుసుకోండి.

**తీర్థయాత్రా ప్రాంతాలు :** కర్నాటకలో అనేక తీర్థయాత్ర స్థలాలు కలవు. ధర్మస్థళ, ఉడుపి, శృంగేరి, హొరనాడు, కొల్లూరు, గోకర్ణ, ఉళవి, సిర్సి, శ్రావణబెళగోళ, కూడల సంగమ, మేలుకోట, ఆదిచుంచనిగిరి, కార్కళ, దేవరగుడ్డ, మైలారక్షేత్రం, కలబురగిలోని ఖ్వాజా బందీ నవాజ్ దర్గా, విజయ పురలోని ఇబ్రహీం రోజా, శిరలోని మల్లిఖాన్ దర్గ గుల్బర్గాలోని బందే నవాజ్ దర్గా, మైసూరులోని సెయింట్ ఫిలోమినా చర్చి, మంగళూరులోని రోజారియో కెథెడ్రల్ చర్చి మొదలగునవి.

> **కార్యకలాపం**
> మీ పాఠశాలలో జిల్లా సందర్శనాన్ని ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రాల గురించి సంక్షిప్తంగా రాయండి.

**కర్నాటక కోటలు:**

అనేక చారిత్రాత్మక, బలిష్టమైన కోటలు కర్నాటకలో ఇప్పటికే ప్రముఖమైన పర్యాటక కేంద్రాలు అయినవి. బీదర్ కోట, విజయాపురం, కలబురగి, విజయనగర, (హంపి) కోట, కెళది, చిత్రదుర్గ కోట, మధుగిరి, నందికొండ, పావగడ, మంజరాబాద్, ఉచ్చంగి దుర్గ, కవలేదుర్గ,

©KTBS NOT TO BE REPUBLISHED

పారథగడ, శ్రీరంగపట్టణం, తీరప్రాంత కోటలయిన బహద్దూర్ గడ, బసవరాజదుర్గ, దేవగడ, కూర్మగడ మొదలగునవి ముఖ్యమైన కోటలు.

పైన పేర్కొన్న అన్ని ప్రేక్షణీయ స్థళాలు కర్నాటక రాష్ట్ర గొప్పదనాన్ని చాటుతున్నాయి. మన రాజధానియైన బెంగళూరు నగరం ఈ మధ్య కాలంలో ఎందరో పర్యాటకులను ఆకర్షించు చున్నది. ఇక్కడ ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణం, విధానసౌధ వంటి అద్భుతమైన భవనాలు, కబ్బన్ పార్క్, లాల్‌బాగ్ వంటి ఉద్యానవనాలు ఉండుటవలన ఈ నగరాన్ని ఉద్యాన నగరం'' అని పిలుస్తారు. ఇది కర్నాటకలోని అతి పెద్ద నగరం మరియు భారత దేశంలోని మహా గొప్ప నగరాలలో ఒక్కటిగా ఉన్నది.

అదే విధంగా మైసూరు ''రాజభవనాల నగరం'', అంబా విలాస రాజభవనం (అరమనె), జగన్మోహన్ రాజభవనం మొదలగు అందమైన రాజభవనాలు కలిగియుంది. అక్కడ జరిగెడి దసరా ఉత్సవం దేశ-విదేశాల లక్షలాది పర్యాటకులను ఆకర్షిస్తున్నది. చాముండి కొండ, జయచామరాజేంద్ర మృగాలయం, కబిని జలాశయం, నుగు వన్యజీవుల అభయారణ్యం, శుకవన, బైలుకుప్పె, మొదలగు ప్రముఖ దర్శనీయ స్థలాలను మైసూరు నగరం మరియు చుట్టు ప్రక్కలా చూడవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలలో సరైన పదాలతో పూరించండి.**

1. నందికొండ విడిది ప్రాంతం ________ జిల్లాలో వున్నది.
2. అబ్బి జలపాతం ________ నగరపు సమీపాన ఉన్నది.
3. కర్నాటక నయాగర అని ________ జలపాతాన్ని అంటారు.
4. గోకర్ణ సమీపంలో ________ బీచ్ ఉన్నది.
5. రాజ భవనాల నగరం అని ________ ను పిలుస్తారు.

**II. క్రింది ప్రశ్నలు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.**

6. విహార యాత్ర చేయుట వలన కలుగు లాభాలు ఏమి?
7. యునెస్కో యొక్క విశ్వ పరంపర పట్టికలో చేర్చబడిన కర్నాటక స్థలాలు ఏవి?

8. బెంగళూరులోని ఆకర్షణీయ స్థలాలను పేర్కొనండి.

9. కర్నాటకలోని వన్యజీవుల సంరక్షణా కేంద్రాలను పేర్కొనండి?

10. కర్నాటకలోని ప్రముఖ జలపాతాలను పేర్కొనండి.

11. కర్నాటక పర్యాటక శాఖ యొక్క ధ్యేయ వాక్యం ఏది?

**III. జతపరచి రాయండి.**

| అ | ఆ |
|---|---|
| i) బిళిగిరి రంగన కొండ | (ఎ) రాజీవ్ గాంధి జాతీయ ఉద్యానవనం |
| ii) గాంధీ భవన్ | (బి) చామరాజ నగర జిల్లా |
| iii) నాగరహొళె | (సి) సెయింట్ మేరీస్ దీవి |
| iv) మైసూరు | (డి) నంది కొండ |
| v) ఉడుపి | (ఇ) చాముండి కొండ (బెట్ట) |
| | (ఎఫ్) నెమలి సంరక్షణా కేంద్రం |

**IV. కార్యాచరణాలు :**

1. కర్నాటకలోని గిరిధామాలు, వన్యజీవి ధామాల పట్టిక తయారు చేయండి.

2. కర్నాటకలోని ముఖ్యమైన దర్శనీయ స్థళాలను ప్రాంతాలను సందర్శించిన మీ అనుభవాల గురించి రాయండి.

**V. కార్య యోజనం :**

1. పర్యాటక స్థలాల ఛాయా చిత్రాలు సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 31

# డబ్బు మరియు ఋణం

N1E1I5

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- డబ్బు యొక్క వికాసం మరియు విధుల మరియు ప్రాముఖ్యత.
- దేశీయ బ్యాంకులు మరియు ఋణాల రకాలు
- బ్యాంకుల వికాసం మరియు వాటి రకాలు.
- బ్యాంకుల వివిధ డిపాజిట్ల పరిచయం.
- భారతదేశ కేంద్ర బ్యాంకు స్థాపన మరియు దాని విధులు.

©KTBS NOT TO BE REPUBLISHED

డబ్బు మానవుని అద్భుతమైన ఆవిష్కరణ. ఇది రోజువారీ వ్యవహారాలలో వినిమయ మాధ్యమంగా ఉపయోగించబడుతుంది. ''వస్తువులు – సేవల'' విలువ నిర్ణయం, సంపద సంగ్రహించుట మరియు భవిష్యత్ వ్యాపారాన్ని సులభతరం చేసింది. డబ్బు వల్ల మానవ వాణిజ్య వ్యవహారాలు పెరిగాయి.

డబ్బు వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేస్తుంది. సాధారణంగా దీనిని కొలత మరియు వాల్యుయేషన్ మాధ్యమంగా విస్త ృతంగా ఆమోదించబడింది. రాబర్ట్సన్ ప్రకారం ''సరకులకై చెల్లింపు చేయడంలో లేదా ఇతర వవహారాల అప్పు తీర్చడంలో విస్తృతంగా స్వీకరించబడిన ఏదేని వస్తువు డబ్బుగా పరిగణించబడును.

డబ్బుకు పర్యాయపదంగా ఉపయోగించబడే 'మని' (Money) అనే ఆంగ్ల పదం రోమన్ భాషయొక్క 'మొనెట జునో' (Moneta Juno) అను పదం నుండి వచ్చింది. భారతదేశ రూపాయి సంస్కృత పదం 'రుప్యా' (Rupya) నుండి వచ్చింది. 'వెండి నాణెం' అనేది దీని అర్థం.

**డబ్బు వికాసం :** నేడు మనం కాగితపు నోట్లు మరియు నాణేలను డబ్బుగా ఉపయోగిస్తున్నాము. కానీ ఈ స్థాయి పరిణామం ఒక్క రాత్రిలో జరగలేదు. ఈ స్థితికి చేరుకోవడానికి వేల సంవత్సరాలు పట్టింది. డబ్బు యొక్క పరిణామంలో అనేక దశలు ఉన్నాయి. 'వస్తు వినిమయం'అను విధానం ప్రారంభ మరియు పురాతన దశ. డబ్బు పరిణామం యొక్క వివిధ దశలను ఇప్పుడు చర్చిద్దాం.

**వస్తు వినియమ పద్ధతి:** ప్రజలు ప్రాచీన కాలంలో ప్రజ డబ్బును ఉపయోగించకుండా వస్తువులను పరస్పరం వినిమయం చేసుకునేవారు. వస్తు మార్పిడి అనేది అతి కష్టమైన వ్యాపార విధానం. ఇందులో సమయం మరియు కాలం వృధా అయ్యేది. **ఉదా:** A అను వ్యక్తి ఆవును కలిగి ఉండి, వినిమయంలో గొర్రె కావలసివస్తే, అప్పుడు A వ్యక్తి గొర్రెతో ఉన్న వ్యక్తిని వెదకాల్సి వచ్చేది. అంతే కాదు వినిమయంలో ఆవు అవసరం గల వాడిని వెదకాల్సి వచ్చేది. A అలాంటి వ్యక్తిని వెదికితే, అప్పుడు ఒక ఆవుకి ఎన్ని గొర్రెలు సమానం? అనే ప్రశ్న ఎదురయ్యేది. కాబట్టి, వస్తువుల మార్పిడికి, పరస్పర అవసరాల సర్దుబాటుకు సార్వత్రిక మూల్యాంకనం, వస్తువుల అవిభాజ్యత, సంపద కూడబెట్టుట సమస్య వంటి అనేక అనానుకూలాలు ఉండేవి. అభివృద్ధికి తదుపరి దశ వస్తు రూపమైన డబ్బు.

**వస్తురూప డబ్బు :** ఒక నిర్ణీత పరిమాణం మరియు బరువు ఉన్న వస్తువును డబ్బుగా పరిగణించబడింది మరియు దానిద్వారా ప్రతియొక్కదాన్ని విలువకట్టేవారు. వివిధ ఆర్థిక వ్యవస్థలలో, వివిధ వస్తువులను డబ్బుగా ఉపయోగించబడింది. ఉదా: గ్రీస్‌లో ఆవు, రోమ్‌లో గొర్రెలు, చైనాలో దంతాలు మొదలైనవి. డబ్బును లెక్కబెట్టే విభాగంగా ప్రవేశపెట్టడం వల్ల వస్తు మార్పిడి వ్యవస్థ అన్ని సమస్యలను పరిష్కరించలేక పోయింది. డబ్బు అభివృద్ధికి తదుపరి దశ లోహ రూప డబ్బు.

**లోహరూప డబ్బు :** లోహరూప డబ్బుకై ప్రత్యేకంగా బంగారం, వెండి, రాగి, కంచు వంటి విలువైన లోహాలు ఉపయోగించేవారు. ప్రామాణిక బరువుగల బంగారు లేదా వెండితో చేసిన నాణాలు, వానిపై ముద్రించబడిన సోగసైన బిళ్ళల మార్పిడి విధానం ఉపయోగానికి తేబడింది. వాటిని వివిధ విభాగాలుగా సులభంగా విభజించడానికి, రవాణాకు, మరియు చెల్లించుటకు అనువుగా వుండేది. డబ్బు అభివృద్ధి యొక్క తదుపరి దశ కాగితం డబ్బు.

> **గుర్తుంచుకోండి:** చరిత్రలో అనేక మంది రాజులు అమలు చేసి, ఉపయోగించుచున్న నాణ్యాల గురించి మనకు తెలుసు.



లోహపు నాణెములు

©KTBS NOT TO BE REPUBLISHED

**కాగితపు డబ్బు :** లోహ డబ్బును ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకెళ్లడం సురక్షితం కాదు. కాబట్టి వ్యాపారులు తమకు తెలిసిన లావాదేవీదారులు తమ డబ్బు మొత్తానికి ప్రతిగా ఇస్తున్న రాతపూర్వక పత్రాలను తమతో తీసుకుపోడానికి ప్రారంభిచారు. ఈ రాతపూర్వక పత్రాలు నిజమైన డబ్బు కాదు, కానీ వారు డిమాండ్ మేరకు డబ్బు మార్పిడికి సిద్ధంగా ఉన్నందున వారు అంగీకరించారు. ప్రజలు క్రమంగా బ్యాంక్ నోట్లకు అలవాటుపడ్డారు మరియు వాటిని డబ్బు ప్రత్యామ్నయాలుగా ఉపయోగించకుండా, నిజమైన డబ్బుగా స్వీకరించారు. ఎందుకంటే ప్రభుత్వాలు తమ కేంద్ర బ్యాంకులకు నోట్లను జారీ చేసే గుత్తాధిపత్యాన్ని మంజూరు చేశాయి. నోటు చట్టబద్ధమైన డబ్బుగా పూరించింది. ఏదైనా వ్యక్తి సంబంధిత దేశంలో వ్యాపారంలో చట్టబద్ధమైన డబ్బును తిరస్కరించకూడదు. భారతదేశంలో రూపాయి చట్టబద్ధమైన డబ్బు. వాటిలాగే యు.ఎస్.ఎ డాలర్, యు.కె పౌండ్, జర్మనీ-మార్క్, జపాన్-యెన్, చైనా-యువాన్ రెన్మింబి మొదలైనవి.



కాగితపు డబ్బు

**బ్యాంకు డబ్బు :** వ్యాపారం మరియు వాణిజ్యం అభివృద్ధి చెందడంతో బ్యాంకు డబ్బు ఉనికిలోకి వచ్చింది. చెక్కులు, డ్రాఫ్టులు, డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు మొదలైనవి కొన్ని బ్యాంకు డబ్బుకు ఉదాహరణలు. చెక్కుల సహాయంతో డబ్బును డిపాజిట్ నుండి డిపాజిట్‌కి లేదా డిపాజిట్ నుండి నగదుకు బదిలీ చేయవచ్చు. వస్తువులు మరియు సేవల వ్యాపారంలో చెక్కులను ఉపయోగించవచ్చు. వీటిని సమీప నగదు ఆస్తులు అంటారు.





చెక్ లీఫ్

NOT TO BE REPUBLISHED @KTBS

**క్రెడిట్ కార్డ్ మరియు డెబిట్ కార్డ్ :** క్రెడిట్ కార్డ్ గలవారు నిర్ణీత సరఫరాదారుల నుండి అప్పు పై వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయవచ్చు. ఆ తర్వాత క్రెడిట్ కార్డ్‌ను ఎలక్ట్రానిక్ మెషీన్‌లో నొక్కిలాగబడుతుంది. డెబిట్ కార్డ్ కూడా అదే విధంగా పనిచేస్తుంది. కానీ డెబిట్ కార్డ్ లోని డబ్బు కొనుగోలుదారుని పొదుపు ఖాతా నుండి చెల్లింపు జరుగుతుంది.



డెబిట్ కార్డ్

**డబ్బు విధులు:** ప్రధానంగా డబ్బు విధులు మూడు గుంపులుగా వర్గీకరించారు. అవి ఏవనగా,

1. ప్రాథమిక లేదా ప్రధాన విధులు
2. అనుబంధ విధులు
3. ఇతర విధులు

**1. ప్రాథమిక లేదా ప్రధాన విధులు క్రింది విధంగా వర్గీకరించబడ్డాయి:**

(అ) **మార్పిడి మాధ్యమం లేదా చెల్లింపు సాధనం :** వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి డబ్బును మధ్యవర్తి సాధనంగా ఉపయోగించబడుతుంది. డబ్బు వినియోగం వ్యాపారాన్ని రెండు భాగాలుగా విభజించింది. ముందుగా, మార్కెట్లో వస్తువులు మరియు సేవలనువిక్రయించడం ద్వారా డబ్బు అందుబాటులో ఉంటుంది. రెండవది, డబ్బును ఉపయోగించుకొని మార్కెట్ నుండి వస్తువులు మరియు సేవలు కొనుగోలు చేయబడతాయి.

(ఆ) **మూల్యాంకనం :** డబ్బు వస్తు వినిమయ పద్ధతి యొక్క అతిపెద్ద అనానుకూలతను అధిగమించింది. ఇది ధరల రూపంలో అన్ని వస్తువులు మరియు సేవల విలువను వ్యక్తపరుస్తుంది. దీనివలన వివిధ రకాల వస్తువులు మరియు సేవల మార్పిడి రేటును నిర్ణయించడం సులభం అయ్యింది.

**2. అనుబంధ విధులు : డబ్బు అనుబంధ విధులు మూడు, అవి**

(అ) **ఆలస్యంగా చెల్లింపు ప్రమాణం :** డబ్బు భవిష్యత్తులో చెల్లింపులకు సహాయపడుతుంది. రుణ గ్రహీత భవిష్యత్ ఒప్పంద గడువు తేదీలో కొంత మొత్తాన్ని రుణంగా తీసుకోవచ్చు. అదే విధంగా ఒక వ్యక్తి ప్రస్తుత సమయంలో వస్తువులను కొనుగోలు చేయవచ్చు మరియు గడువు తేదీలో వాటిని చెల్లించవచ్చు.

©KTBS NOT TO BE REPUBLISHED

(ఆ) **విలువ సంగ్రహం లేదా కొనుగోలు శక్తి సంగ్రహం:** వస్తు వినిమయ పద్ధతి ఉన్నప్పుడు ఆదా చేయడం సాధ్యం కాలేదు. కొన్ని వస్తువులు పాడయ్యేవి. డబ్బు ఉపయోగం రాగానే, అది నాశనం కాకుండా భవిష్యత్తు కోసం ఆదా చేయడానికి వీలుపడింది. కానీ ద్రవ్యోల్బణం ప్రవృత్తికి అనుగుణంగా డబ్బు విలువ పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. పొదుపు డబ్బును మూలధనంగా ఉపయోగించుకోడానికి వీలుకలదు.

(ఇ) **విలువ బదిలీ లేదా కొనుగోలు శక్తి బదిలీ:** డబ్బుద్వారా సంపదను ఒక వైపు నుండి మరొక వైపుకు అలాగే విదేశాలకు బదిలీ చేయవచ్చు. దీనివల్ల కొనుగోలు శక్తిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి బదిలీ చేసే అవసరం ఏర్పడింది. డబ్బు రూపంలో అప్పు తీసుకోవడం మరియు అప్పు ఇవ్వడం వంటి లావాదేవీలు జరుగుతున్నాయి. డబ్బు యొక్క ఈ కార్యం వలన వ్యక్తి తనవద్దగల అదనపు డబ్బును ఉత్పత్తి ప్రయోజనాల కోసం ఇతరులకు అప్పుగా ఇచ్చి, వడ్డీని సంపాదించవచ్చును.

3. **ఇతర విధులు :** ప్రాథమిక మరియు ద్వితీయ కార్యాలతో పాటు, డబ్బు విలువగల మరికొన్ని ఇతర విధులను కూడా నిర్వహిస్తుంది. అవి ఏవనగా,

(అ) **అప్పు ఆధారితం:** డబ్బు రుణానికి ఆధారం కల్గిస్తుంది. చెక్ విధానం బ్యాంకులకు అప్పలను ఇచ్చేందుకు వీలు కల్పించింది.

(ఆ) **పెట్టుబడి ఉత్పాదకత పెంపు:** పెట్టుబడి రూపంలోని డబ్బును వివిధ ఉపయోగాలలో ఉపయోగించబడుతుంది. డబ్బు ద్రవ్యత లక్షణం మూలధనాన్ని తక్కువ ఉత్పాదకత నుండి ఎక్కువ ఉత్పాదక వినియోగానికి బదిలీ చేయడానికి సహాయ పడుతుంది.

**అప్పు / రుణాల రకాలు :**

రుణం అనేది, అప్పు ఇచ్చేవాడు అప్పు తీసుకునేవాడినుండి తనదగ్గర తీసుకునే డబ్బు, వస్తువులు లేదా సేవలను భవిష్యత్తులో తిరిగి చెల్లింపు / వాపసు చేస్తానని వాగ్దానం తీసుకుని వాటిని అందజేసే ఒక ఒప్పందం. భారతదేశంలో రుణాలు రెండు రకాలుగా ఉన్నాయి. అవి అధికారిక రుణాలు మరియు అనధికారిక రుణాలు.

1. **అనధికారిక ఋణాలు :** భారతదేశంలో, పురాతన కాలం నుండి, దేశీయ బ్యాంకుల ద్వారా అనధికారిక ఋణ వ్యవస్థ ఉంది. అనధికారిక ఋణ వలయపు లావాదేవీదారులను ష్రాఫ్‌లు, మహాజనులు, శేటులు, షాహుకార్లు చెట్టియార్ మొదలగువారి నుండి లభ్యమవుతుంది.

19 వ శతాబ్దం మధ్యకాలం వరకు, దేశీయ బ్యాంకులు భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థలో కేంద్ర భాగంగా ఉండేవి. యూరోపియన్ బ్యాంకర్ల రాకతో దేశీయ బ్యాంకర్ల గుత్తాధిపత్యానికి ఆటంకం ఏర్పడింది. ఎందుకంటే యూరోపియన్ బ్యాంకర్లు భారతదేశంలో ప్రభుత్వ

©KTBS NOT TO BE REPUBLISHED

రక్షణను పొందారు. అయినా ఋణదాతలు ఋణం ఇవ్వడంలో ముఖ్యమైన పాత్ర పోషిం చేవారు. స్వాతంత్ర్యం తరువాత, భారత ప్రభుత్వం డబ్బు లావాదేవీదారుల పట్టీనుండి వారిని విడిపించేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. ప్రభుత్వం 1969లో 14 వాణిజ్య బ్యాంకులను, 1980లో ఆరు వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసింది. గ్రామీణ ప్రజల ఋణ అవసరాలను తీర్చడం కోసం ప్రత్యేకంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (RRBలు) ఏర్పాటు చేయబడ్డాయి. కానీ గ్రామిణ లావాదేవీదారులు ఇప్పటికీ గ్రామీణ ఋణ సాయం లో గణనీయమైన వాటాను అందచేస్తున్నారు.

2. **అధికారిక ఋణాలు :** అధికారిక ఋణ రంగం బ్యాంకులు మరియు సహకార సంఘాలను కలిగి ఉంది. వారు అధిక వడ్డీ రేట్లు వసూలు చేయరు. వారి లక్ష్యం లాభమే కాదు, సామాజిక బాధ్యత కూడా. అవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియంత్రణ మరియు పర్యవేక్షణకు లో బడి ఉంటాయి.

**బ్యాంకులు మరియు డిపాజిట్లు :** ఆర్థిక అభివృద్ధి ప్రక్రియలో బ్యాంకులు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. **బ్యాంక్** పదం మూలం పై ఏకాభిప్రాయం లేదు. ఆంగ్లంలో బ్యాంక్ అనే పదం ఇటలి భాష పదం **బాంకో** (**Banco**) నుండి వచ్చిందని కొందరు భావిస్తారు. బ్యాంక్ అంటేబెంచి అని కొందరు, ఇది జర్మన్ భాష బ్యాంక్ (**Banck**) నుండి వచ్చిందని మరికొందరు అంటారు. 'ఇచ్చే మూలధన నిధి' లేదా ఒక '**సాధారణ నిధి**' అని దీని అర్థం.

1949లోని ఇండియన్ బ్యాంక్స్ రెగ్యులేషన్ యాక్ట్‌లో నిర్వచించినట్లుగా, ''భారతదేశంలోని బ్యాంకింగ్ వ్యవహారాలు నడిపే ఏదైనా కంపెనీ బ్యాంకింగ్ కంపెనీ అనుబడుతుంది'', ''బ్యాంకింగ్'' అంటే ''అప్పులు ఇవ్వడం లేదా పెట్టుబడి పెట్టే ఉద్దేశంకోసం ప్రజలనుండి డబ్బును డిపాజిట్ గా స్వీకరించడం, డిమాండు లేదా ఇతర ప్రాతిపదికన తిరిగి చెల్లించడం మరియు చెక్కులు, డ్రాఫ్టులు, ఆర్డర్‌ల వంటి వాటి ద్వారా డబ్బు ఉపసంహరణ'' చేయడం అని అర్థం.

**బ్యాంకుల ప్రాముఖ్యత :** ఆర్థికాభివృద్ధిలో బ్యాంకులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బ్యాం కులు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందించడం ద్వారా ప్రజల పొదుపులను సేకరిస్తాయి మరియు నిధుల సేకరణ ప్రక్రియలో తోడ్పడుతాయి. బ్యాంకులు చెక్కుల విధానం ద్వారా అనుకూలకరమైన డబ్బును జమ చేసే మార్గాలను కల్పించింది. ఇవి ప్రస్తుత మార్కెట్ వడ్డీ రేటుకే రుణాలను అందిస్తాయి. తద్వారా వారి వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగాల అభివృద్ధిని సులభతరం చేస్తాయి. అలాగే, బ్యాంకులు మార్పిడి బిల్లును (Bill of Exchange) బదిలీ చేస్తాయి. బ్యాంకులు డిమాండ్ డ్రాఫ్ట్, క్రెడిట్ కార్డ్ మరియు డెబిట్ కార్డ్‌లను కూడా అందిస్తాయి. బ్యాంకుల షేర్లలో పెట్టుబడి పెడతాయి. ఋణ సృష్టిలో (Credit creation) ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

**బ్యాంకుల రకాలు :** బ్యాంకులలో అనేక రకాలు ఉన్నాయి. ప్రతి బ్యాంకు సాధారణంగా ఒక నిర్ణీతమైన విధంగా వ్యాపారంలో ప్రత్యేకతను కలిగి ఉంటుంది.

1. **పారిశ్రామిక బ్యాంకులు :** పారిశ్రామిక బ్యాంకులు పరిశ్రమలకు స్వల్ప మరియు దీర్ఘకాలిక ఋణాలను అందిస్తాయి. ఇవి పరిశ్రమకు అవసరమైన స్థిరమైన పెట్టుబడులను అందించడానికి దీర్ఘకాలిక రుణాన్ని అందిస్తాయి. ఉదా: ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ క్రెడిట్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు వివిధ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లు.

2. **వినిమయ బ్యాంకులు :** దేశం యొక్క విదేశీ వ్యాపారానికి ఆర్థిక సహాయం చేస్తాయి మరియు విదేశీ డబ్బుతో లావాదేవీలు చేస్తాయి. ఇక్కడ డ్రాఫ్ట్‌లు ప్రధాన ఋణ సాధనాలు. ఇవి కూడా సాధారణ బ్యాంకుల వ్యాపారాన్ని నడుపుతాయి కానీ వాటా తక్కువ.

3. **సేవింగ్స్ బ్యాంకులు :** ఈ బ్యాంకులు తక్కువ ఆదాయం ఉన్నవారిలో కూడా పొదుపు అలవాట్లను ప్రోత్సహిస్తాయి. ఇవి వ్యక్తుల చిన్న పొదుపుల సేకరణకు సంబంధించినవి. భారతదేశంలోని సేవింగ్స్ బ్యాంకుల వ్యాపారం పోస్టాఫీసులు మరియు వాణిజ్య బ్యాంకులచే నిర్వహించబడుతుంది.

4. **సహకార బ్యాంకులు :** సహకార బ్యాంకులు సహకార సూత్రాల పై కొనసాగుతున్నాయి. ఇవి సహకార సంఘాల చట్టం క్రింద నమోదు కాబడి ఉంటాయి. ఇవి తమ కార్యకలాపాలను తమ సభ్యులకు మాత్రమే పరిమితం చేస్తాయి. ఈ బ్యాంకులు సభ్యుల నుండి డిపాజిట్లను స్వీకరిస్తాయి మరియు వారికి సరసమైన ధరలతో ముందస్తుగా ఋణాలు ఇస్తాయి.

5. **భూమి తాకట్టు బ్యాంకులు :** ఇవి కూడా సహకార బ్యాంకులే. ఇవి రైతులకు భూమి ఆధారితంగా కాలువల నిర్మాణం, నీటిపారుదల, తోటల పెంపకం మరియు ఇతర శాశ్వత అభివృద్ధి పనులకు దీర్ఘకాలిక ఋణాన్ని అందిస్తాయి. వీటిని భూ అభివృద్ధి బ్యాంకులు అని కూడా అంటారు.

**వాణిజ్య బ్యాంకులు :** ప్రజల నుండి డిపాజిట్లను సేకరించడం అనేది వాణిజ్య బ్యాంకుల ప్రముఖ మరియు ప్రాథమిక కర్తవ్యం వాణిజ్య బ్యాంకులు సేకరించే ప్రధాన రకాల డిపాజిట్లు ఏవనగా వాడుక/కరెంట్ ఖాతా, పొదుపు / సేవింగ్స్ ఖాతా, మెచ్యూరిటీ లేదా మెచ్యూరిటీ డిపాజిట్.

**వాడుక / కరెంట్ ఖాతా డిపాజిట్లు :** వాడుక / కరెంట్ ఖాతా డిపాజిట్లు సాధారణంగా వ్యాపార సంస్థలు, వ్యాపారులు మరియు ప్రభుత్వ అధికారులకు తెరచి ఉంటారు. వారు వడ్డీని పొందడం కంటే కూడా చెక్కుల ద్వారా డబ్బు జమా చేసే సౌలభ్యం కోసం ఖాతా తెరచి ఉంటారు. కరెంట్ ఖాతా తరచుగా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించడానికి సహాయపడుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**పొదుపు / సేవింగ్స్ ఖాతా డిపాజిట్లు :** సేవింగ్స్ డిపాజిట్లు వినియోగదారులు వారి ప్రస్తుత ఆదాయపు ఒక భాగాన్ని ఆదా చేయడానికి తెరపబడుతుంది. వినియోగదారులకు అవసరమైనప్పుడు వారు తమ ఖాతా నుండి తమ డబ్బును వెనుకకు (విత్ డ్రా) తీసుకోవచ్చు. బ్యాంక్ సేవింగ్స్ డిపాజిట్‌కు కొద్ది మొత్తంలో వడ్డీ ఇస్తుంది.

**టర్మ్ డిపాజిట్లు :** మేచ్యురిటి డిపాజిట్లు పెట్టుబడిదారులకు వారి మూలధనానికి భద్రత మరియు ఎక్కువ రాబడిని అందించే సాధనాలు. మెచ్యూరిటీ డిపాజిట్లు నిర్దిష్ట కాలావధి డిపాజిట్లు అయినందున వీటిని వాయిదాల డిపాజిట్లును అని కూడా అంటారు.

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ కేంద్ర బ్యాంకు. ఇది ఏప్రిల్ 1, 1935న స్థాపించబడింది. ఇది మొదట షేర్ హోల్డర్ బ్యాంక్‌గా ప్రారంభమైంది. జనవరి 1, 1949 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను జాతీయం చేయబడింది. ఇప్పుడు ఇది భారత ప్రభుత్వ యాజమాన్యం మరియు నియంత్రణంలో ఉంది.



భారతీయ రిజర్వ్ బ్యాంక్

@KTBS NOT TO BE REPUBLISHED

**మీరిది తెలుసుకోండి**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రతిపాదనలో, రిజర్వ్ బ్యాంక్ యొక్క విధులు క్రింది విధంగా ఉన్నాయి: ''బ్యాంకు నోట్ల జారీని నియంత్రించడం మరియు భారతదేశ ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించడానికి సెక్యూరిటీలను భద్రపరచడం మరియు సాధరణంగా దేశం యొక్క డబ్బు మరియు ఋణ వ్యవస్థను నిర్వహించడం.''

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెంట్రల్ బ్యాంక్) విధులు :**

1. **రిజర్వ్ బ్యాంక్ గుత్తాధిపత్యం :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూ. 2 మరియు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన నోట్లను ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యాన్ని కలిగిఉంది. అది రూ. 2, 5, 10, 20, 50, 100, 200 మరియు 500 విలువగల నోట్లను ప్రింట్ చేసి చలామణిలోకి తెస్తుంది. RBI కేంద్రం ప్రభుత్వం తరపున ఒక 'రూపాయి ముద్రించి చలామణిలోకి తెస్తుంది. అయినా ఒకటి, మరియు రెండు రూపాయల నాణ్యాలను చలామణికి తీసుకోచ్చే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

2. **ప్రభుత్వ బ్యాంకుగా పని చేయడం :** RBI కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి డిపాజిట్లను స్వీకరిస్తుంది. ఇది ప్రభుత్వం తరఫున పన్నులు మరియు ఇతర ధరల డబ్బును

సంగ్రహిస్తుంది. ఇది నిర్దిష్ట సూచనలపై ప్రభుత్వం తరపున ప్రజలకు డబ్బు జమా చేస్తుంది. RBI ప్రభుత్వం ఋణ పత్రాలు మరియు ఖజానా డ్రాఫ్టులను విక్రయిస్తుంది మరియు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా వ్యవహరిస్తుంది.



నోటుల ముఖ విలువ

RBI కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గాలు మరియు పద్ధతులను విస్తరిస్తుంది. ''వేసే అండ్ మీన్స్ అడ్వాన్స్'' (WMA) రాబడి వసూళ్ళ సదుపాయం ప్రభుత్వ ఆదాయ వ్యయాల మధ్య తాత్కాలిక సర్దుబాటుకు అందించబడింది. అటువంటి అడ్వాన్సుల గరిష్ట మొత్తం మరియు చెల్లించాల్సిన వ్యవధి RBI మరియు సంబంధిత ప్రభుత్వం మధ్య ఒప్పందాల ద్వారా నియంత్రించబడుతుంది.

3. **బ్యాంకరుల బ్యాంకు యొక్క :** దేశంలోని అన్ని బ్యాంకులు RBI బ్యాంకు అదినంలో పనిచేస్తాయి. దేశంలోని అన్ని బ్యాంకులను నియంత్రిస్తుంది. దేశంలోని బ్యాంకులన్ని తమ డిపాజిట్ డబ్బులో ఒక భాగాన్ని ఆర్‌బీఐలో రిజర్వు చేయాలి. బ్యాంకులకు అదనపు డబ్బు అవసరమైనప్పుడు వారికి ఆర్‌బిఐ ఋణాలు అందిస్తుంది. ఆర్.బి.ఐ బ్యాంకుల యొక్క ఆర్థిక నిర్వహణ గురించి మార్గదర్శకత్వం చేస్తుంది.

4. **జాతీయ చెల్లింపు కార్యాలయంగా పని చేయడం:** బ్యాంకుల లావాదేవీలను మిత వ్యయంగా పరిష్కరించడం కోసం జమ కార్యాలయ సదుపాయాన్ని కల్పించింది. ఈ కార్యం బ్యాంకులు తమ మధ్య పరస్పర హక్కు, బాధ్యతలను సులువుగా పరిష్కరించుకోడానికి అనువుగా ఉంటుంది.

5. **ఋణ నియంత్రణకై కార్య నిర్వహణ:** దేశంలో ఆర్థిక పరిస్థితిని బట్టి వాణిజ్య బ్యాంకుల ఋణ సృష్టిని నియంత్రిస్తుంది లేదా పొడిగిస్తుంది. ఇది రుణ నియంత్రణ మరియు విస్తరణ కోసం పరిమాణాత్మక మరియు గుణాత్మక పద్ధతులు రెండింటిని ఉపయోగిస్తుంది.

**మీకిది తెలియాలి:**

- అతి పురాతన కేంద్ర బ్యాంకు స్వీడన్ యొక్క 'రిక్స్ బ్యాంక్'. ఇది 1668 లో స్థాపించబడింది.
- బ్రిటన్ కేంద్ర బ్యాంక్ : బ్యాంక్ ఆఫ్ ఇంగ్లెండ్ ను 1694 లో స్థాపించబడింది.
- USA కేంద్ర బ్యాంక్ 'ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్' ను 1913 లో స్థాపించబడింది.

©KTBS NOT TO BE REPUBLISHED

6. **విదేశీ వినిమయ సంగ్రహణపు పర్యవేక్షణ :** విదేశీ వినిమయ సంగ్రహణపు పర్యవేక్షకుడిగా పనిచేస్తుంది. తగినంత మారక నిల్వలను విదేశీ మారకపు రేట్లను నిర్వహించడానికి సహకరిస్తుంది. విదేశీ మారకపు ధరలలో అన్యాయమైన హెచ్చుతగ్గులను తగ్గించడానికి, పరిస్థితులను బట్టి RBI విదేశీ కరెన్సీని కొనుగోలు చేయవచ్చు మరియు విక్రయించవచ్చు.

7. **ఆర్థిక గణాంకాలు మరియు ఇతర వివరాలను ప్రకటించడం:** ఆర్థిక మరియు డబ్బు విషయాలకు సంబంధించిన గణాంకాలను సేకరిస్తుంది. మరియు ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది. ఇది డబ్బు మరియు ఆర్థిక, ఆర్థిక స్థితిగతులు, వార్షిక నివేదిక, ఆర్థిక నీతి సమితి నివేదిక రాష్ట్ర ఆర్థిక గణాంకాల చిన్న కరదీపిక వంటి వాటిని కూడా ప్రచురిస్తుంది.

8. **బ్యాంకింగ్ అభిరుచి అభివృద్ధి:** ప్రజలలో బ్యాంకింగ్ వ్యాపార అభిరుచిని అభివృద్ధి చేయడం ద్వారా పొదుపు సంస్కృతిని కలిగించింది. బ్యాంక్ రహిత ప్రాంతాల్లో బ్యాంకింగ్ వ్యవస్థను విస్తరించింది.

9. **వ్యవసాయానికి సౌకర్యాలు :** పరోక్షంగా వ్యవసాయానికి ఆర్థిక సహాయం అందించడం కొనసాగించింది. ఇది నబార్డ్ NABARD ద్వారా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు స్వల్ప కాలిక మరియు దీర్ఘకాలిక ఆర్థిక సౌకర్యాన్ని అందిస్తుంది.

RBI భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వ్యూహంలో ఆర్‌బీఐ కీలక పాత్ర పోషిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల సేకరణ, శక్తివంతమైన ఆర్థిక పరిశోధన చేపట్టడం మరియు జ్ఞానాన్ని పంచుకోవడం వంటి గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. దేశం అనేక ఆర్థిక సంక్షోభాలను అధిగమించడానికి రిజర్వ్ బ్యాంక్ చర్యలు దోహదపడ్డాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. సరైన జవాబుతో ఖాళీలను నింపండి :**

1. భారతదేశం 'రూపాయి' ________ పదం నుండి వచ్చింది.
2. చెక్కులు ________ డబ్బు యొక్క సాధనం.
3. విదేశీ డబ్బుతో వ్యవహరించే బ్యాంకులను ________ అని అంటారు.
4. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ________ సంవత్సరంలో స్థాపించబడింది.
5. జపాన్ దేశం డబ్బు / కరెన్సీ పేరు ________
6. భారతదేశ ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను ________ సం.లో జాతీయ కరణం చేసింది.

**II. ఈ క్రింది ప్రశ్నలను గుంపులలో చర్చించి జవాబు రాయండి.**

7. వస్తు వినిమయ పద్ధతి అంటే ఏమిటి?

8. డబ్బు యొక్క అర్థం తెలపండి?

9. భారతదేశ కేంద్ర బ్యాంకు ఏది?

10. డబ్బు విధులను వివరించండి ?

11. వివిధ రకాల బ్యాంకులను పేర్కొనండి ?

12. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధులను వివరించండి ?

**III. కార్యాచరణాలు :**

1. వాణిజ్య బ్యాంకుల కార్యకలాపాలపై సంక్షిప్త నివేదికను సిద్ధం చేయండి?
2. మీ సమీపంలో బ్యాంక్ శాఖను సందర్శించి, బ్యాంక్ ఏయే కార్యాలను నిర్వర్తిస్తుందో గమనించి గుర్తించండి?

**IV. కార్యయోజనం :**

1. డబ్బు వికాసం గురించి సంపూర్ణ వివరాలలో చిత్రాల ద్వారా వివరించండి.

* * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 32

# శ్రమ మరియు ఉద్యోగం

G9V3F3

**ఈ అధ్యాయంలో మన క్రింది అంశాలు తెలుసుకుందాం.**

- శ్రమ యొక్క అర్థం, లక్షణాలు, ప్రాముఖ్యత మరియు దానిలోగల రకాలు
- శ్రమ విభజన అనుకూలాలు అనానుకూలాలు.
- ఉత్పాదక, పునరుత్పాదక రంగాల్లో శ్రమ.
- భారతదేశంలో స్త్రీల పాత్ర మరియు స్త్రీ పురుషుల అసమానత.
- నిరుద్యోగం మరియు దాని రకాలు.
- కూలి కార్మికుల మరియు బాల కార్మిక పద్ధతుల నిర్మూలన నియమాలు.

శ్రమ చాలా ముఖ్యమైనది మరియు ఇది ఆవశ్యకమైన ఉత్పాదన భాగం. వివిధ రకాల ఉద్యోగాలకు వివిధ రకాల శ్రమ అవసరం. శ్రమ అనునది భూమి మరియు మూలధనంతోపాటు ఒక ప్రధాన ఉత్పాదన రంగం. శ్రమ సహాయం లేకుండా ఏ ఉత్పాదన చేయలేము. కష్టపడి పని చేస్తే తప్ప సంపద సృష్టించబడదు.

@KTBS NOT TO BE REPUBLISHED

**తెలుసుకోండి: శ్రమ అర్థం :**

వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేసే ఉద్దేశ్యంతో శారీరకంగా లేదా మానసికంగా పని చేసే సామర్థ్యాన్ని శ్రమ అంటారు. ఈ సందర్భంలో కేవలం 'మానవ శ్రమ' మాత్రమే పరిగణించబడుతుంది. జంతువుల శ్రమను శ్రమగా పరిగణించబడలేదు.

శ్రమ అను పద అర్థంలో జీవనోపాధి కోసం చేసే శారీరక మరియు మానసిక ప్రయత్నాలన్నీ ఉంటాయి. ఫలితంగా, వస్తువులు లేదా సేవలు లేదా రెండూ ఉత్పత్తి చేయబడతాయి. ఇది ఒకరు తన స్వంత ఆనందం లేదా సానుభూతి కోసం చేసే ఏ పనిని కలిగి ఉండదు. వైద్యుడు, ఉపాధ్యాయుడు, న్యాయవాది, బ్యాంకు ఉద్యోగి జీతం కోసం చేసే సేవలను శ్రమ అంటారు. కానీ అనారోగ్యంతో ఉన్న తన బిడ్డను చూసుకోవడానికి తల్లి చేసే సేవ శ్రమగా పరిగణించబడదు.

**తెలుసుకోండి:** సంతోషం కోసంచేసే శ్రమ కాకుండ ఉత్పత్తి దృష్టితో దేహం, మనస్సు చేసే ఏదైనా పాక్షిక లేదా పూర్తి ప్రయత్నాన్ని శ్రమ అని అంటారు. **అల్ఫ్రెడ్ మార్షల్**

**శ్రమ లక్షణాలు :** శ్రమ ప్రధాన లక్షణాలు ఏవనగా:

1. శ్రామికుల నుండి శ్రమను వేరు చేయలేము.
2. శ్రమను సంగ్రహించడం సాధ్యం కాదు.
3. శ్రమ అవసరం అనేది కాలానుగుణంగా మారుతుంది.
4. శ్రమ శక్తిలో వైవిధ్యం ఉంది.
5. శ్రమ ప్రయత్నం ఒక కృత్యం యొక్క భాగం.
6. శ్రమ తక్కువ చలనాత్మకమైనది

**శ్రమ యొక్క ప్రాముఖ్యత:** శ్రమ అనేది ఉత్పన్న కారక ఉత్పత్తిలో ఒక భాగము. ఇది కేవలం ఉత్పన్నకారకం అన్న కారణం వలన దీని ప్రాముఖ్యతను పరగణించబడలేదు. కానీ ఇది ఇతర ఉత్పాదనాంగాలను ఉత్తేజపరుస్తుంది మరియు వాటిని ఉత్పత్తి ఉద్దేశాలకై ఉపయోగకరంగా చేస్తుంది. అందువల్ల ఒక దేశంలోని శ్రామిక శక్తి పరిమాణం 15 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తుల సంఖ్యను బట్టి నిర్ణయించబడుతుంది. 15 ఏళ్లలోపు పిల్లలు మరియు 60 ఏళ్లు పైబడిన వృద్ధులు ఉత్పాదకత కార్యకలాపాలలో పాల్గొనరు. 2011లో భారతదేశ శ్రామిక శక్తి దాదాపు 40 శాతం ఉండేది.

**శ్రమ రకాలు :** శ్రమను అనేక రకాలుగా విభజించవచ్చు అవి ఏవనగా

1. **పని స్వభావం :** శారీరక మరియు మానసిక శ్రమ.
2. **నైపుణ్యం :** నైపుణ్యం సహిత శ్రమ, పాక్షిక నైపుణ్య శ్రమ మరియు నైపుణ్యం లేని శ్రమ.
3. **శిక్షణ :** వృత్తిపరమైన మరియు పరిపాలనా శ్రమ.
4. **ఆదాయం సంపాదన :** ఉత్పాదక మరియు పునరుత్పాదక శ్రమ.

**శ్రమ విభజన (Division of Labour)**

శ్రమ విభజన అనేది మానవ ప్రపంచంతో పాటే ప్రాచీనమైనది. పురాతన కాలం నుండి కూడా మానవ జీవితంలో స్త్రీ పురుషుల మధ్య ప్రాథమిక శ్రమ విభజన ఉండేది. పురుషులు వేటాడుట, చేపలు పట్టే పని చేయుట, స్త్రీలు వంట చేయడం, బట్టలు తయారు చేయటం మరియు పిల్లల ఆలన పాలన చూడటం వంటివి.

ఉత్పత్తి ప్రక్రియలోని వివిధ భాగాలను వేర్వేరు కార్మికులు లేదా వేర్వేరు శ్రామిక సమూహాలుగా విభజించడాన్ని శ్రమ విభజన అంటారు. ఏదైనా ఆధునిక ఆర్థిక వ్యవస్థ శ్రమ విభజన చమత్కార లక్షణాలను కూడి ఉంటుంది. వాస్తవానికి, దాదాపు ప్రతి ఒక్క వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం ఒకే రకమైన ఉత్పత్తి విధానంలో నిగమ్నమై ఉంటారు. ప్రత్యేక నైపుణ్యం అనేది శ్రమ యొక్క నియమం ఆక్షేపణకాదు.

NOT TO BE REPUBLISHED @KTBS

**తెలుసుకోండి:**

**ఆడమ్ స్మిత్ గారి ఉదాహరణ: ఆర్థికశాస్త్ర పితామహుడనిపించుకున్న ఆడమ్ స్మిత్** తమ ''దేశాల సంపద'' (1776) అనే పుస్తకంలో శ్రమ విభజన ప్రయోజనాల గురించి ఒక ఉదాహరణ తెలిపాడు. ''ఒకగుండుసూదినితయారుచేసేప్రకియలో,ఒకడుతీగనులాగుతాడు,మరొకడుతీగనునిఠారుగాచేస్తాడు, మూడవవాడు దానిని కత్తరిస్తాడు, నాలుగవ వాడు కొనకు పదును పెడతాడు, ఐదవవాడు దాని తలను గుండ్రంగా సానచేస్తాడు. ఇలా ఆడమ్ స్మిత్ ఒక గుండు సూది తయారీలో 18 రకాల పనులను జాబితా చేశాడు. అతని ప్రకారం 10 మంది శ్రమ విభజనను ఉపయోగించి ఒక రోజులో 48,000 గుండు సూదులను ఉత్పత్తి చేయవచ్చును. శ్రమ విభజన మరియు ప్రత్యేక నైపుణ్యంగల ప్రతి వ్యక్తి ఒక రోజులో కేవలం 10 గుండు సూదులను మాత్రమే ఉత్పత్తి చేయగలరు.''

**శ్రమ విభజన అనుకూలతలు**

1. **శ్రమ దక్షత :** ఇది శ్రామికుల దక్షతను పెంచుతుంది.

2. **ఉత్పాదన నాణ్యత :** శ్రమ దక్షతలో పెరుగుదల ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచడమే కాక, ఉత్పత్తి చేసిన సరుకులు మరియు సేవల నాణ్యతను పెంచుతుంది.

3. **లాభం :** ఉత్పత్తి ప్రమాణం మరియు నాణ్యతలో పెరుగుదల ఎక్కువ లాభాన్ని అందిస్తుంది.

4. **సరాసరి ఖర్చు :** శ్రమవిభజన వలన మొత్తం ఉత్పత్తి పెరుగుతున్నంత వరకు ఉత్పాదక సరుకుల సరాసరి ఖర్చు తక్కువ అవుతూ ఉంటుంది. అప్పుడు కొనుగోలుదారులు తక్కువ ధరలో సరుకులను పొందగలరు.

5. **పరిశోధన మరియు అభివృద్ధి:** శ్రమ విభజన అనునది దీర్ఘ వ్యవధిలో పరిశోధన మరియు అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది వివిధ రకాల ఉత్పత్తుల ఉత్పత్తికి అనువు కలిగిస్తుంది.

**శ్రమ విభజన అనానుకూలతలు లేదా ప్రతికూలాలు :**

1. **శ్రమ యాంత్రికత :** శ్రమ విభజనలో ఒక పనివాడు సంవత్సరం పొడువునా ఒకే రకమైన పని చేయగలడు. దీనివలన శ్రామికులను పనిలో యాంత్రికతను అనుభవించి విసుగు చెందుతారు.

2. **జవాబుదారితనం కొరత :** ఉత్పత్తి సరుకు నాణ్యత జవాబుదారిని ఎవరూ కూడా స్వీకరించరు.

3. **పెరిగిన అవలంబన :** ఉత్పాదనను అనేక ప్రక్రియలు వేరువేరు శ్రామికులచే నిర్వహించ బడినపుడు, ఇది శ్రామికుల మధ్య ఎక్కువ ఆధారపడటానికి వీలు కల్పిస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

4. **నిరుద్యోగం :** శ్రమ విభజన వృత్తి నైపుణ్యాలకు దారితీస్తుంది. ఒక శ్రామికుడు ఒక సూక్ష్మ భాగం తయారిలో నైపుణ్యాన్ని కలిగి ఉంటాడు. ఆ శ్రామికుడిని ఉద్యోగం నుండి తీసివేసినప్పుడు ఆ శ్రామికుడు అదే రకమైన పనిని వెతకాల్సి వస్తుంది మరియు అటువం టి పని దొరకే సమయం వరకు అతను నిరుద్యోగి అవుతాడు.

5. **వర్గ కలహం :** శ్రమ విభజన వల్ల బృహత్ ప్రమాణంలో ఉత్పాదనకు అనుకూల పడడమే కాక ఉత్పత్తిదారులు ఎక్కువ లాభం పొందుటకు వీలుకలిగిస్తుంది. ఉత్పత్తిదారులు శ్రామికులకు తక్కువ జీతం ఇవ్వడం ద్వారా వారు శ్రీమంతులు అవుతారు. ఇది సమాజాన్ని ధనిక మరియు పేదలుగా వర్గీకరిస్తుంది.

**శ్రమ లింగ ప్రమాణం (Gender dimension of labour)**

దేశ శ్రామిక శక్తిలో గ్రామీణ ప్రదేశాలలో సుమారు 31 శాతం మరియు నగర ప్రదేశాలలో 20 శాతం మహిళలు ఉన్నారు. పురుషులతో పోల్చినపుడు మహిళల శ్రామిక శక్తి శాతంలో తక్కువ ఉన్నది. అయితే ఇటీవల దేశంలో మహిళా శ్రామిక శక్తి ప్రమాణం పెరుగుతూ ఉందిఈ ఒక దేశం ఎదుగుదల మరియు అభివృద్ధిలో పురుషులతో పాటు స్త్రీల పాత్ర కూడ సమాన ప్రాముఖ్యతను కలిగి ఉన్నారు. ఆర్థిక ప్రగతితో పాటు, మహిళలు కుడా శక్తివంతమై భారతదేశపు ఒక శక్తిగా కనబడుతున్నారు. అయితే దురదృష్టవశాత్తు భారతదేశంలో మహిళా కార్మికుల సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటం లేదు. సమాజంలో మహిళలు ఏదో రకంగా వేధింపులకు గురి చేయబడుతూ ఉన్నారు.



**వివిధ రంగాలలో స్త్రీలు**

భారతదేశ 2011 జనాభా లెక్కల ప్రకారం, 587 మిలియన్ల మంది మహిళలు ఉన్నారు. దేశంలో లింగ వివక్ష మరియు లింగ అసమానత ఎక్కువగా ఉన్నందున, లింగ సంబంధిత ఆసక్తుల ప్రాముఖ్యత పెంపొందుతున్నది. ప్రభుత్వం బడ్జెట్‌లో లింగ సంబంధిత బడ్జెట్ రూపొం దించడానికి నిర్ణయించుకుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**లింగ వివక్షత :** లింగ వివక్షత అనే పదాన్ని మహిళలు ఆర్థికంగా వెనుకబడిన మరియు అవకాశ వంచితులగుటను సూచించడానికి ఉపయోగిస్తారు. స్త్రీలకు పురుషులతో సమాన హోదా మరియు అవకాశాలు దొరకనప్పుడు, దానిని ''లింగ అసమానత'' అంటారు.

భారతదేశంలో స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు విస్తృతంగా ఉన్నాయి. జీవనపు జీవన స్థాయిలలో స్త్రీలను అసమానతతో చూడడం జరుగుతుంది. వీటిలో అసమాన లింగ నిష్పత్తి, క్రింది స్థాయిలో ఉన్న స్త్రీ అక్షరాస్యత రేటు, పనిలో స్త్రీ భాగస్వామ్య రేటు తక్కువగా ఉండడం ఆర్థిక కార్యకలాపాలలో మహిళా రేటు తక్కువ, ఉండడం, ఉద్యోగాలలో పురుషులతో పోల్చు కుంటే ప్రభుత్వంలో ఉన్నత అధికార స్థానా (IAS, IPS & IFS) ల్లో మహిళా భాగస్వామ్యం తక్కువగా ఉండటం, అసెంబ్లీ మరియు లోకసభ లలో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువుగా ఉండడం గమనించవచ్చు.

మహిలల మీద ఇంటిలోపల మరియు కొన్ని స్థలాలలో దౌర్జన్యాలు ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. బాల్యవివాహాలు మరియు చిన్న వయస్సులో గర్భధారణ తగ్గినప్పటికీ పూర్తిగా నిలిచిపోలేదు.

పురుషుల కంటే మహిళలు ఎక్కువ పనిభారాన్ని మోస్తున్నారు. వీరు ఇంటి పనిలో ఎక్కువ బాధ్యత గలిగి ఉండటం వల్ల శ్రామిక మార్కెట్లో ప్రవేశించడానికి చాలా కష్టమైనది. ఈ ద్విముఖ పనిని గణాంకాలలో కుడా గుర్తించడం లేదు. సామాజిక నియమాల విషయంలో కూడా పరిగణించుటలేదు.

**ఉత్పాదక శ్రమ :** ఏ శ్రమ సంపదను ఉత్పత్తి చేస్తుందో లేదా ఆదాయాన్ని ఉత్పత్తి చేయడంలో నిమగ్నమై ఉన్నదో అదే 'ఉత్పాదక శ్రమ'. సమాజ విఘాతుక కృత్యాలను ఉత్పాదక శ్రమగా పరిగణించబడదు. ఎందుకంటే వారు ఇతరుల సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆడం స్మిత్ ప్రకారం, ''ఏ శ్రమ భౌతిక వస్తువులను లేదా ఆస్తులను ఉత్పత్తి చేసే ప్రయత్నం చేస్తుందో అది మాత్రమే ఉత్పాదక శ్రమ''.

**పునరుత్పాదక శ్రమ :** పునరుత్పాదక శ్రమ ఇంటిలో నిర్వహించే శ్రమ. దీనిని సంసారిక శ్రమ అని కుడా అంటారు. ఇది మహిళలు ఇంటిలో నిర్వహించే కూలి లేని పని. పిల్లలకు జన్మనివ్వడం, పెంచడం, పరిశుభ్రతను కాపాడటం, వంట చేయడం వంటివి పునరుత్పాదక శ్రమకు ఉదాహరణలు. పునరుత్పాదక శ్రమలన్నీ మహిళలే నిర్వహించాల్సిన పనులు అని ముద్రవేశారు

©KTBS NOT TO BE REPUBLISHED

మరియు అది స్త్రీ-పురుషుల మధ్యగల అసమానతలతో పాటు పురుషులచే మహిళలు వేధింపులకు గురవుతున్నారనడానికి ఆధారంగా పరిగణించబడుతుందన్న విషయం. ఇది పురుష ప్రాధాన్యత, నిరక్షరాస్యత, అజ్ఞానం మరియు మూఢనమ్మకాల ద్వారా ప్రోత్సహించబడింది.

**జీత కార్మిక పద్ధతి :** భూస్వామి ఇంట్లో నిర్ణీత సమయానికి లేదా చేసిన ఋణాన్ని చెల్లించే వరకు పని చేయడానికి ఒప్పుకున్న వాడిని జీత కార్మికుడు అంటారు. అతను తీసుకున్న అప్పు వలన తనన తానుగా జమీందారునికి పట్టాపెట్టుకొని ఉంటాడు. జమీందారు తక్కువ జీతం ఇచ్చి ఎక్కువ పని చేయంచు కోవడం ద్వారా జీతగాళ్లను వేధిస్తారు. ఇది బానిస పద్ధతికి మరొక రూపం. భారత ప్రభుత్వం 1976లో జీత కార్మిక పద్ధతిని రద్దు చేసింది. ఈ సామాజిక దురాచార పద్ధతి తక్కువ అయినప్పటికీ, దేశంలో అనేక భాగాలలో ఇది ఉంది.

**బాల కార్మిక పద్ధతి :** 14 సంవత్సరాల లోపు పిల్లలు సంపాదన కోసం కూలీలుగా మారడాన్ని బాల కార్మకులు అని పిలువబడుతారు. భారత దేశంలో ఇది ఒక గంభీరమైన సమస్య. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సుమారు 90 శాతం పిల్లలు వ్యవసాయ మరియు దాని అనుబంధ కార్యాకలాపాలలో పనిచేస్తున్నారు. నగర ప్రదేశాలలో వారు చిన్న పరిశ్రమలు, అగ్గిపెట్టెల పరిశ్రమలు, గ్యారేజీలు, హోటల్ వంటి వాటిలో పనిచేస్తున్నారు. ఇది పిల్లల్ని విద్య నుండి వంచితులను చేస్తుంది. వారి ఆరోగ్యంపై వ్యతిరేక పరిణామం కల్గిస్తుంది మరియు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుంది. భారత ప్రభుత్వం 1986లో బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలను అపాయకరమైన ఉద్యోగాలలో నియమించుకోవడాన్ని నిషేధించింది.

@KTBS NOT TO BE REPUBLISHED

**ఉద్యోగం :** ప్రజలు జీవనోపాధి కోసం వివిధ ఉత్పాదక కార్యకలాపాలలో నిరంతరం పాల్గొనే సన్నివేశాన్ని 'ఉద్యోగం' అంటారు.

**నిరుద్యోగం :** అనగా పనిచేసే వయస్సు, సామర్థ్యం, ఆసక్తి, అర్హత ఉన్నప్పటికీ ఉద్యోగం దొరకని పరిస్థితి అని అర్థం.

భారతదేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. వారిలో విద్యావంతులు, నైపుణ్యం కలిగినవారు, గ్రామీణ మరియు పట్టణ ప్రజలు ఉన్నారు.

> **మీకిది తెలుసా?**
>
> మొత్తం శ్రామిక శక్తి = పనిచేస్తున్న శ్రామిక శక్తి – నిరుద్యోగం
> *Labour force – workforce = Unemployment.*

**యువత నిరుద్యోగం :** 15-30 సంవత్సరాల వయస్సు గల వ్యక్తుల సమూహంలో గల నిరుద్యోగాన్ని యువత నిరుద్యోగం

అంటారు. ఇది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో కనిపిస్తుంది మరియు ఎక్కువగా శ్వేత వస్త్ర ఉద్యోగాల (శారీరక శ్రమ లేని ఉద్యోగం – White-collar job కోసం వేచి వున్న) విద్యావంతులలో కనిపిస్తుంది.

**నిరుద్యోగం రకాలు :**




**గ్రామీణ నిరుద్యోగపు రకాలు**

**1) మరుగున గల నిరుద్యోగం :** ఇది వాస్తవ అవసరానికంటే అదనపు మానవశక్తి కలియున్న లేదా కొందరు కార్మికుల ప్రాదేశిక ఉత్పత్తి సున్నాగా గల నిరుద్యోగ సన్నివేశం. అందువల్ల, అదనపు కార్మికులు తొలగించబడినప్పటికీ, మొత్తం ఉత్పత్తి ప్రమాణం తగ్గదు. దీనినే ఇంటేన్సివ్ లేబర్ అని కూడా అంటారు. ఉదా: ఒక చక్కని వ్యవస్థీకృత కుటుంబ పొలంలో నలుగురు వ్యక్తులు పనిచేస్తున్నారని అనుకుందాం. అదే భూమిలో ఇంకా మరో ఇద్దరు కార్మికులను నియమించుకున్నా, మొత్తం ఉత్పత్తిలో ఎటువంటి మార్పు లేకుంటే, ఆ ఇద్దరు కార్మికులు మరుగున గల నిరుద్యోగులు అనిపించుకుంటారు. ఈ రకమైన నిరుద్యోగం భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల గ్రామీణ రంగంలో ఒక సాధారణ లక్షణం. సంక్షిప్తంగా, ఉపాధిలో ఉన్న వ్యక్తుల అధిక ఒత్తిడి మరుగున గల నిరుద్యోగానికి దారితీస్తుంది.

**2) కాలానుగుణ నిరుద్యోగం :** వ్యవసాయం మరియు కొన్ని పరిశ్రమలలో వృత్తులు కాలానుగుణంగా ఉంటాయి. అవి సంవత్సరంలో ఒక నిర్దిష్ట సీజన్‌లో మాత్రమే ఉద్యోగం కల్పిస్తాయి. ఈ రకమైన పని లో లేదా కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులు మిగిలిన సీజన్‌లలో నిరుద్యోగులుగా ఉండవలసి ఉంటుంది. దీనినే కాలానుగుణ నిరుద్యోగం అంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**ఐచ్ఛిక నిరుద్యోగం :** ఇది వ్యక్తి స్వతహాగా ఎంపిక చేసుకునే నిరుద్యోగం. ఎవరికి ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారో మరియు ఎలాంటి కష్టం లేకుండా సుఖంగా జీవిస్తున్నారో, వారు ఆనాటికి ఉన్న కూలీకి పని చేసేందుకు ఇష్టపడరు. వీరే ఐచ్ఛిక నిరుద్యోగులు.

### నగర నిరుద్యోగపు రకాలు

**1) పారిశ్రామిక నిరుద్యోగం :** పారిశ్రామిక రంగాలలో జరిగిన మార్పుల వలన ఒక వ్యక్తి ఒక నిర్దిష్ట అవధిలో నిరుద్యోగి అయినచో ఆ స్థితిని పారిశ్రామిక నిరుద్యోగం అంటారు.

**2) విద్యావంత నిరుద్యోగం :** విద్యావంతులు పని చేసే కోరిక కల్గినప్పటికీ ఉద్యోగం పొందలేని స్థితిని విద్యావంత నిరుద్యోగం అంటారు.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలలో సరైన జవాబుతో నింపండి.**

1. ఆడం స్మిత్ గారి ప్రముఖ గ్రంథం ________ .
2. బంధిత (జీత) కార్మికుల రద్దు చట్టం ________ సంవత్సరంలో అమలులోకి వచ్చింది.
3. శ్రామికుని ప్రాదేశిక ఉత్పత్తి శూన్యం అయినప్పుడు దానిని ________ అంటారు.
4. శ్రమ విభజన ________ పెంచుతుంది.
5. బాల కార్మిక పద్ధతి నిర్మూలన చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం ________.

**II. సమూహంలో క్రింది ప్రశ్నలను చర్చించి సమాధానాలు రాయండి.**

6. శ్రమ విభజన అనగానేమి?
7. బాల కార్మికులు అంటే ఏమిటి?
8. నిరుద్యోగాన్ని నిర్వచించండి ?ఎ
9. శ్రమ విభజన వలన కలిగే ప్రయోజనాలను వివరించండి ?
10. శ్రమ విభజన వల్ల కలిగే ప్రతికూలతలను పట్టిక చేయండి ?
11. ఉత్పాదకత మరియు పునరుత్పాదక అర్థాలను తెలపండి?

NOT TO BE REPUBLISHED @KTBS

12. నిరుద్యోగం రకాలు ఏవి?

13. మరుగున గల నిరుద్యోగం మరియు కాలానుగుణ నిరుద్యోగంలో గల తేడాలు ఏవి?

14. పారిశ్రామిక నిరుద్యోగం విద్యావంత నిరుద్యోగాని కంటే విలా భిన్నమైనది.

**III. కార్యాచరణం :**

1. ఒక పరిశ్రమను సందర్శించండి, అక్కడ కార్మికుల శ్రమ విభజన సహజ పనిని పరిశీలించి ఒక నివేదికను తయారు చేయండి ?

**IV. కార్యయోజనాలు :**

1. వివిధ నిరుద్యోగాలపై ఒక ప్రణాళికను సిద్ధం చేసి, ప్రస్తుతం భారతదేశమలొ దాని స్థానాన్ని తెలియ చేయండి ?

2. భారతదేశంలో లింగ పరిమాణపు శ్రమ గురించి ఒక నివేదికను రాయండి ?

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 33

M6L7H5

# మార్కెట్ నిర్వహణ

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మార్కెట్ – అర్థం మరియు రకాలు.
- మార్కెట్ వ్యవస్థ – అర్థం, కార్యం మరియు ప్రాముఖ్యత.
- మార్కెట్ వ్యవస్థ మిశ్రమం – ఉత్పత్తి, ధర, స్థానం, ప్రవర్తన.
- ఉత్పత్తిదారులు – మధ్యవర్తులు – వినియోగదారులు.
- వినియోగదారుల హక్కులు మరియు వినియోగదారుల వేదికలు / ఫోరమ్‌లు.

©KTBS NOT TO BE REPUBLISHED

**మార్కెట్ – అర్థం :** మార్కెట్ అనే పదం లాటిన్ ''మర్కటస్'' (Mercatus) అనే పదం నుండి వచ్చింది. దీని అర్థం వ్యాపారం లేదా వ్యాపార స్థలం. సాధారణ అర్థంలో మార్కెట్ అంటే అమ్మకందారులు మరియు కొనుగోలుదారులు కొనెడి మరియు అమ్మెడి ప్రక్రియను రూపొందించడానికి ఒకరితో ఒకరు కలుసుకునే ప్రదేశం.

**మార్కెట్ల రకాలు :** మార్కెట్లు క్రింది విధంగా వర్గీకరించబడ్డాయి. అవి ఏవనగా

1. **భౌగోళిక ప్రాంతం ఆధారంగా:**

   **స్థానిక మార్కెట్లు :** సాధారణంగా ఒక స్థానిక ప్రాంతంలో వస్తువులను విక్రయించడం మరియు కొనుగోలు చేసే ప్రక్రియ జరుగుతుంది.

   **ప్రాంతీయ మార్కెట్లు :** ఈ మార్కెట్లు ఒక ప్రాంతానికి పరిమితం.

   **జాతీయ మార్కెట్లు :** ఈ రకమైన మార్కెట్లు అమ్మకం మరియు కొనుగోలు లావాదేవీలు ఒక దేశంలోనే నిర్వహించబడతాయి.

   **అంతర్జాతీయ మార్కెట్లు :** ఈ మార్కెట్ల కొనుగోలు మరియు అమ్మకం లావాదేవీలు అనేక దేశాల మధ్య జరుగుతుంది.

**2. సరుకులు / వస్తువుల ఆధారంగా :**

**సరుకుల మార్కెట్ :** ఈ మార్కెట్లు ముడి పదార్థాలు, సిద్ధపరచిన వస్తువులు, పెట్టుబడి సరుకులు అనేక రకాల వస్తువుల అమ్మకం మరియు కొనుగోలు లావాదేవీలతో వ్యవహరిస్తాయి.

**ఫైనాన్షియల్ మార్కెట్లు :** ఈ మార్కెట్లు వ్యాపార సంస్థలకు అవసరమగు డబ్బును కొనుగోలు మరియు విక్రయ లావాదేవీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఉదా: స్టాక్ మార్కెట్, లావాదేవి మార్కెట్.

క్యాపిటల్ మార్కెట్ : ఇది ఒక ప్రత్యేకమైన మార్కెట్, వ్యాపారం సంస్థలకు దీర్ఘకాలిక ఋణాలు అందిస్తాయి. ఇవి సాధారణంగా మనీ లాండరింగ్ సంస్థలు. ఉదా: స్టాక్ మార్కెట్.

**3. సంపర్కస్థానం ఆధారంగా (On the basis of Link):**

**ప్రాథమిక మార్కెట్ :** ఈ రకమైన మార్కెట్‌లలో, తయారీదారులు తమ వస్తువులను టోకు (హోల్‌సేల్) వ్యాపారులకు విక్రయిస్తారు. (ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తులు).

**ద్వితీయ మార్కెట్ :** ఈ రకమైన మార్కెట్లలో, టోకు వ్యాపారులు తమ వస్తువులను చిల్లర వ్యాపారులకు విక్రయిస్తారు.

**అంతిమ మార్కెట్:** ఈ రకమైన మార్కెట్లలో చిల్లర వ్యాపారులు తమ వస్తువులను అంతిమ వినియోగదారులకు విక్రయిస్తారు.

**4. వాణిజ్య పరిమాణం ఆధారంగా :**

**టోకు/హోల్‌సేల్ మార్కెట్:** ఈ మార్కెట్‌లలో తయారీదారులు పెద్ద మొత్తంలో వస్తువులను టోకు వ్యాపారులకు విక్రయిస్తారు.

**చిల్లర / రిటైల్ మార్కెట్:** ఈ రకమైన మార్కెట్‌లలో వస్తువులను చిన్న పరిమాణపు వినియోగదారులకు విక్రయిస్తారు.

**5. లావాదేవీల లక్షణాల ఆధారంగా:**

**స్థానిక (Spot) మార్కెట్ :** ఇక్కడ అమ్మకపుదారులు వస్తువులను కొనుగోలుదారులకు యథా స్థితిలో, అవి ఉన్న ప్రదేశంలోనే విక్రయిస్తారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**భవిష్యత్ మార్కెట్:** ఇక్కడ సరకులను తక్షణం సరఫరా చేయబడువు. రాబోవు రోజుల కోసం అమ్మకాలు మరియు కొనుగోలు ఒప్పందాలు జరుగుతాయి.

6. **వస్తువుల సహజ స్థితి ఆదారంగా :**

**వినియోగదారు మార్కెట్ :** ఇక్కడ వినియోగదారుడు తమ స్వంత ఉపయోగం కోసం వస్తువులను కొనుగోలు చేస్తారు.

**తయారీదారుల మార్కెట్ :** తయారీ ప్రక్రియల కోసం ఇక్కడ వస్తువుల విక్రయం జరుగుతుంది.

7. **నియంత్రణ ఆధారంగ:**

**నియంత్రిత మార్కెట్లు :** ఇక్కడ అమ్మకం మరియు కోనుగోలు చట్టబద్ధమైన నిబంధనల ద్వారా నియంత్రించబడి ఉంటాయి.

**నియంత్రణ లేని లెదా స్వేచ్ఛా మార్కెట్ :** ఇక్కడ ఎలాంటి లావాదేవీలకు అయినా ఎలాంటి నిబంధనల నియంత్రణ ఉండదు. లావాదేవిలు స్వేచ్ఛగా జరుగుతాయి.

8. **సాంద్రపాయ మరియు సాంప్రదాయేతర మార్కెట్లు:**

**సాంప్రదాయ మార్కెట్లు :** పురతాన కాలం నుండి అనుసరించబడి వస్తున్న మార్కెట్లు ఇవి. అంటే ముందుగా నిర్ణయించబడిన నిర్ణయాలతో వస్తువులు లేదా సేవల మార్పిడి జరుగుతుంది. నిర్దిష్ట ప్రాంతానికి పరిమితమై ఉంటాయి. ఒక స్థలం, కొనుగోలుదారులు, విక్రయ/అమ్మకదారులు, వస్తువుల స్థితి, పరిమాణం వంటివి ఒక నిర్దిష్ట విధానంలో నిర్వహించబడుతాయి.

**సంప్రదాయేతర మార్కెట్లు :** ఈ మార్కెట్లకు నిర్దిష్ట స్థలం ఉండదు. అమ్మకాలు మరియు కొనుగోలు ఎక్కడి నుండైనా జరుగుతాయి. ముఖ్యమైన ఉదాహరణలు:

- తపాలా ద్వారా అమ్మేడి సంస్థలు (Mail order Houses)
- టెలిఫోను ద్వారా కొనుగోలుచేయడం (Tele shopping)
- కాల్పనిక దుకాణాలు (Virtual shops)
- విషయం మరియు ధర జాబితా ఆధారంగా అమ్మకాలు (Catalogue market)
- అంతర్జాల మార్కెటింగ్ వ్యవస్థ (Online market)

NOT TO BE REPUBLISHED ©KTBS

## అమ్మకాల వ్యవస్థ (Marketing)

**అర్థం మరియు నిర్వచనం :** అమ్మకాల వ్యవస్థ అనగా వస్తువులు మరియు సేవలు తయారీదారుల నుండి వినియోగదారుని వరకు జరిగే అన్ని కార్యకలాపాలను కలిగి ఉంటుంది.

అమేరికన్ మార్కెటింగ్ అసోసియేషన్, అమ్మకాల వ్యవస్థను ఇలా నిర్వచించింది. ''వస్తువులు, మరియు సేవలు నేరుగా తయారీదారుల నుండి వినియోగదారులు లేదా కొనుగోలుదారులకు జరిగే వ్యాపార కార్యకలాపం''.

అమ్మకాల వ్యవస్థ అనేది భౌతిక స్థితిలో వస్తువులు మరియు సేవలను వినియోగదారులకు కేటాయించబడే పని కాకుండా కొనుగోలుదారులకు మార్గదర్శనం చేసే ఒక అమ్మకపు వ్యవస్థ.

అమ్మకాల వ్యవస్థ యొక్క విధులు :

1. కొనుగోలు & కూర్పు (Buying & Assembling)
2. అమ్మకం లేదా విక్రయించడం (Selling)
3. రవాణా (Transportation)
4. నిల్వ మరియు గిడ్డంగి వ్యవస్థ (Storage & Ware housing)
5. మార్కెట్ పరిశోధన (Market Research)
6. ప్రమాణీకరణం (Standardisation)
7. వర్గీకరణ (Grading)
8. ముద్ర వేయుట (Branding)
9. భీమా (Insurance)

1. **కోనుగోలు చేయడం మరియు కూర్పు** : కోనుగోలు చేయడం అంటే ఉత్పత్తిదారులు విడి వస్తువులను ఉత్పాదనకై కొనుగోలు చేయడం, కొనుగోలు చేసిన తరువాత ఆ విడి వస్తువులను కూర్చి (అసెంబ్లింగ్) వస్తువులుగా చేయడం ప్రారంభించడం.

@KTBS NOT TO BE REPUBLISHED

2. **అమ్మకం :** వస్తువులను విక్రయించే విక్రేతలు, కొనుగోలుదారుకు లాభం కోసం వాటిని విక్రయిస్తారు.

3. **రవాణా :** రవాణా స్థలం మరియు సమయాన్ని ఉపయోగించుకుంటుంది. మరియు వస్తువుల విలువను పెంచుతుంది.

4. **నిల్వ మరియు గిడ్డంగి :** సేకరణ అనేది ఉత్పత్తి చేసనప్పటినుండి విక్రయించేవరకు వ స్తువులను నిల్వచేయడం. ఈ కార్యం గిడ్డంగులు నిర్వహిస్థాయి.

5. **మార్కెట్ పరిశోధన :** ఈ వ్యవస్థ అమ్మకం / మార్కెట్ పరిస్థితుల గురించిన సమాచారాన్ని సేకరించడం. అనగా వినియోగదారుల సంఖ్య, వారి స్థావరం, వారి అవసరాలు, వారి కొనుగోలు శక్తి వంటి వాటిపై పరిశోధన చేసి సమాచారాన్ని సేకరించే వ్యవస్థ.

6. **ప్రమాణీకరణం :** ఏకరూపత, తేమ, ప్రమాణం మరియు చక్కని నాణ్యత వంటి భౌతిక లక్షణాల ప్రకారం తయారు చేయబడిన వస్తువులను వర్గికరించడమే ప్రమాణీకరణం అంటారు. ఇది పదార్థాల అమ్మకం మరియు కొనుగోలును సులభతరం చేస్తుంది.

7. **వర్గీకరణ :** ముందుగానే నిర్ణయించిన ప్రమాణాల ఆధారంగా సరకులను వివిధ వర్గాలు లేదా గ్రేడింగ్ క్రమాలుగా క్రమబద్ధీకరించే ప్రక్రియ.

8. **ముద్ర వేయుట :** ముద్ర వేయుట అనేది అమ్మకపు సరుకులను గుర్తించే ఒక సాధనం. వస్తువుల ముద్ర వస్తువుల సద్భావనను (Goodwill) పెంచుతుంది మరియు విక్రేతకు గుర్తింపును ఇస్తుంది. ఉదా: రీబాక్ షూస్, కోల్గేట్ పేస్ట్, రిన్ సోప్. పార్కర్ పెన్ వంటివి చట్టం ప్రకారం నాణ్యతకు తక్కట్టుగా నమోదు చేయబడి ఉండాలి. వీనియొక్క దుర్వినియోగం నుండి ''ట్రెడ్ మార్క్ ఆక్ట్'' చట్టపరమైన రక్షణ కలిస్తుంది. వ్యాపార ముద్రను / ట్రేడ్‌మార్క్ నమోదు చేయబడితే, ప్రతి ప్యాకేట్ పైన లేదా ఉత్పత్తిపైన ® అక్షరం ముద్రించి ఉంటారు. లేని వస్తువులకు ఈ గుర్తు ఉండదు.

9. **భీమా :** వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేసినప్పుడు లేదా గిడ్డంగులలో నిల్వ చేసినప్పుడు నాశనమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. వీటిని తప్పించడానికి భీమా కంపెనీలు వస్తువులకు భీమా సౌకర్యాన్ని కల్పిస్తాయి. భీమా చేయబడిన వస్తువులు ధ్వంసమైతే భీమా కంపెనీలు నష్టాలను భరిస్తాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**మార్కెట్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత : (Importance of Marketing)**

ఒక దేశ ఆర్థిక వృద్ధిలో మార్కెట్ వ్యవస్థ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

- **జీవన స్థాయి పెరుగుదల :** అనేక రకాల వస్తువులు మరియు సేవలు అందుబాటులో ఉన్నందువల్ల ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుంది.
- **వినియోగదారుల కోరికలు నెరవేర్చుట :** వినియోగదారులు/కస్టమర్లు కొత్త రకాల వస్తువులు మరియు సేవలను ఉపయోగించుకునే అవకాశాన్ని పొందుతారు. దీనివలన కస్టమర్‌లు తమ కోరికలను నేరుగా తీర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.
- **ఉద్యోగ అవకాశాలు :** మార్కెట్ ప్రక్రియలలో అనేక సంస్థలు పాల్గొంటాయి. ఉదా: తయారీదారులు, టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు, వస్తువులు సరఫరాచేసే గొలుసు నెట్‌వర్క్‌లు వంటివి. ఈ సంస్థలన్నింటిలో అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయి.
- **వనరుల వినియోగం :** అమ్మకపు విజ్ఞానం/సేల్స్ సైన్స్ వివిధ కార్యకలాపాలు దేశం యొక్క వనరులను, వివిధ వస్తువులు మరియు వివిధ సేవల ఉత్పత్తికి ఉపయోగ పడతాయి. వీటివలన వినియోగాదారులు సంతృప్తిని పెంచుతారు.
- **అంతర్జాతీయ మార్కెట్ :** అంతర్జాతీయ మార్కెట్ కారణంగా విదేశీ మారకం అందుబాటులో ఉండటమే కాకుండా, దేశాల మధ్య సంబంధాలు ఏర్పడుతాయి.
- **ఆర్థిక పురోగతి :** వనరులను ఒక ప్రణాళిక రూపంలో చేర్చడం వలన అనేక ఉద్యోగాలకు బాటలు వేస్తాయి. దీనివల్ల ప్రజల జీవన స్థాయిలు మరియు ఆదాయ ప్రమాణాలు పెరిగి దేశం పురోగతి సాధించడానికి వీలుపడుతుంది.

**క్రయవిక్రయాల కలయిక :**

**అర్థం:** క్రయ విక్రయ కార్యకలాపాలను తెలపడం, అమలు చేయడం మరియు ఒకటిచేయడం అనేది క్రయవిక్రయాల కలయిక అనుబడుతుంది.

క్రయవిక్రయాల కలయికను పరిచయం చేసిన మొదటి వ్యక్తి హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ప్రో.ఎన్.హెచ్. బోర్డెన్ గారు. ఈయన ప్రకారం, క్రయవిక్రయాల కలయిక రెండు జాబితాలతో కూడి ఉంటుంది.

NOT TO BE REPUBLISHED @KTRS

కార్యకలాపాలను జాబితా చేయడం.

క్రయవిక్రయాల కలయిక ప్రాథమిక అంశాలు (1) ఉత్పత్తి మిశ్రమం (2) ధర మిశ్రమం (3) స్థల మిశ్రమం (4) ప్రవర్తన మిశ్రమం

1. **ఉత్పత్తి మిశ్రమం :** ఉత్పత్తి మిశ్రమం అనేది విక్రయించే వస్తువులు – సేవల గురించి ప్రత్యేక లక్షణాలుగల వివిధ మార్గాల కలయిక. తయారీదారులు అధిక నాణ్యత గల వస్తువులను–సేవలను ఉత్పత్తి చేయడం, వాటిని వర్గీకరించడం, వారి ఉత్పత్తులకు ముద్ర వేయడం (branding) మరియు వాటిని ఆక ర్షణీయమైన ప్యాకేజింగ్‌గా ప్యాక్ చేసే సేవల కలయికలు ఇందులో ఉంటాయి.

2. **ధర మిశ్రమం:** వినియోగదారుడు తనకు కావాల్సిన వస్తువులు లేదా సేవలను కొనుగోలు లేదా బదిలీ చేసుకోడానికి ఇచ్చే విలువ నిధర అంటారు. ఉత్పత్తిదారుడు అమ్మకాన్ని నిర్ణయించడానికి మునుపే వస్తువు ధర, తగ్గింపు ఏంత చూపాలా మరియు అమ్మకపు వెల చెల్లిండానికి చూపాల్సిన నిర్ణీత అవధి, వెల, ఏవిధంగా చెల్లించాలి, అనెడి విషయాలు దృష్టిలో ఉంచుకోవాలి.

3. **స్థల మిశ్రమం:** ఈ మిశ్రమం మార్కెట్‌లో వస్తువులు అందుబాటులోకి వచ్చే వరకు ఒక సంస్థ తప్పనిసరిగా తీసుకోవాల్సిన వివిధ చర్యలను కలిగి ఉంటుంది. ఇందులో భౌతిక సరఫరా యొక్క అన్ని మార్గాలు మరియు స్థలానికి వస్తువులను వినియోగదారుని ఇష్టానుసారం రవాణా చేసే ప్రక్రియను కలిగి ఉంటుంది.

4. **ప్రవర్తన మిశ్రమం (Promotion)** : ఈ మిశ్రమాన్ని సంపర్క సందేశ మిశ్రమం (కాంటాక్ట్ మెసేజ్ మిక్స్) అని కూడా అంటారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే వరకు విక్రేతలు తీసుకోవాల్సిన అన్ని కార్యకలాపాలను పొంది ఉంటుంది. ఈ మిశ్రమంలో వస్తువుల గురంచి ప్రకటనలు, సేల్స్ ప్రమోషన్, ప్రచారం మొదలైనవాటిని కలిగి ఉంటుంది. సాధారణంగా చేప్పాలాటే, ప్రమోషనల్ మిక్స్‌లో వినియోగదారుడు వస్తువులను కొనుగోలు చేయాలనే ప్రేరణ కూడా ఉంటుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**వస్తువుల సరఫరాలో ఉత్పత్తిదారులు – మధ్యవర్తులు మరియు వినియోగదారుల పాత్ర Role of Producers-Middle Men and Consumers in the Exchange of Goods)**

అమ్మకం వ్యవస్థ ప్రక్రియలో సరకులు తయారీదారు నుండి వినియోగ దారులకు చేరేవరకు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

వస్తువుల పంపిణికి రెండు మార్గాలు ఉన్నాయి.

ఎ. నేరుగా లేదా ప్రత్యక్ష విక్రయాలు.

బి. పరోక్ష విక్రయాలు

**ఎ. నేరుగా లేదా ప్రత్యక్ష విక్రయాలు :** ఈ రకమైన విక్రయంలో, వస్తువులు తయారీదారు నుండి వినియోగదారులకు నేరుగా విక్రయించబడతాయి. ఉదా: బాటా షూస్, రేమండ్ బట్టల దుకాణాలు మొదలైనవి.

**బి. పరోక్ష విక్రయాలలో :** వస్తువుల పంపిణీ క్రింది ప్రవాహంలో పంపిణీ చేయబడును.

1. తయారీదారు → చిల్లర వ్యాపారి → వినియోదారుడు

2. తయారీదారు → టోకు వ్యాపారి → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు

3. తయారీదారు → ఏజెంట్లను → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు

4. తయారీదారు → ఏజెంట్ – టోకు వ్యాపారి → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు

1. **తయారీదారు → చిల్లర వ్యాపారి → వినియోదారుడు :** ఈ రకమైన విక్రయ ప్రక్రియలో, తయారీదారులు వస్తువులను చిల్లర వ్యాపారులకు/రిటైలర్‌లకు విక్రయిస్తారు మరియు రిటైలర్లు నేరుగా వినియోగదారులకు వస్తువులను విక్రయిస్తారు. సాధారణంగా ఈ రకమైన డెలివరీ విధానంలో ఎక్కువ విలువైన మరియు ఎక్కువ మన్నికైన వస్తువులు ఉంటాయి. ఉదా: రెడీమేడ్ వస్త్రాలు, మోటారు వాహనాల విడి భాగాలు మొదలైనవి. ఇక్కడ చిల్లర వ్యాపారులు మాత్రమే మధ్యవర్తులు కుడా.

2. **తయారీదారు → టోకు వ్యాపారి → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు :** ఈ రకమైన విక్రయ ప్రక్రియలో, తయారీదారులు పెద్ద మొత్తంలో వస్తువులను టోకు వ్యాపారులకు విక్రయిస్తారు. టోకు వ్యాపారులు చిల్లర వ్యాపారులకు తక్కువ మొత్తంలో విక్రయిస్తున్నారు. చివరికి చిల్లర వ్యాపారులు వినియోగదారులకు అవసరమైన మేరకు విక్రయిస్తారు.
ఉదా: నిత్యావసర వస్తువులు, మందులు, ఇనుప సామగ్రి, లేఖన సామగ్రి మొదలైనవి.

NOT TO BE REPUBLISHED @KTBS

3. **తయారీదారు → ఏజెంట్లను → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు :** తయారీదారులు ఈ విక్రయ ప్రక్రియలో ఏజెంట్లను (ప్రతి నిధులు) నియమిస్తారు. ఈ ఏజెంట్లు చిల్లర వ్యాపారుల వద్దకు వెళ్లి నేరుగా వారికే సరుకులు విక్రయిసారు. తరువాత చిల్లర వ్యాపారులు కస్టమర్లకు వస్తువులను విక్రయిస్తారు. ఇటువంటి ప్రవాహ మార్గం (Channel) పారిశ్రామిక, వ్యవసాయ పరికరాల విక్రయానికి ఉత్తమమైనది.

4. **తయారీదారు → ఏజెంట్ – టోకు వ్యాపారి → చిల్లర వ్యాపారి → వినియోగదారుడు:** ఈ విక్రయ ప్రక్రియ అనేది వస్తువులను సరఫరా చేయడానికి సుదీర్ఘమైన మరియు అత్యంత పరిపూర్ణ మార్గం. ఇక్కడ తయారీదారులు మొదట ఏజెంట్లకు వస్తువులను విక్రయిస్తారు. ఈ ఏజెంట్లు తమ కమిషన్ లేదా లాభాన్ని కలుపుకుని తమ వస్తువులను టోకు వ్యాపారులకు విక్రయిస్తారు. టోకు వ్యాపారులు తమ లాభాలను కలుపుకుని చిల్లర వ్యాపారలకు విక్రయిస్తారు. చివరికి చిల్లర వ్యాపారులు తమ లాభాలను కలుపుకుని వినియోగదారులకు సరకులు విక్రయిస్తారు.

## వస్తువులు, సేవల పంపిణీలో మధ్యవర్తుల పాత్ర

ఒక వస్తువు సరఫరాలో తయారీదారు మొదటి బంధం/లింక్ మరియు వినియోగదారు చివరి బంధం/లింక్. ఇద్దరి మధ్య చాలా మంది మధ్యవర్తులు ఉంటారు. వీరు తయారీదారుల నుండి వస్తువులను కొనుగోలు చేసి వినియోగదారులకు విక్రయిస్తారు. దీనిని ఒప్పందం ద్వారా తీర్మానిస్తారు. టోకు వ్యాపారులు మరియు చిల్లర వ్యాపారులు వస్తువులపై యాజమాన్య హక్కు పొందుతారు. అయితే ఏజెంట్లు (మధ్యవర్తులు) విక్రయం మరియు కొనుగోలు ప్రక్రియను ఒప్పందం జరుపుతున్నందున సరుకుల పంపిణీలో వారు కూడా ఉంటారు. పంపిణి మార్గాలను ఎన్నుకునేటప్పుడు మధ్యవర్తులు లభ్యత, వారి మనోధోరణి, కూర్పు మరియు సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయినా, వినియోగదారులు మోసపోయిన సందర్భాలెన్నో. అందుకే వినియోగదారుల సంరక్షణా చట్టం అమలు చేయబడింది. మీరు దీని గురించి తదుపరి తరగతిలో నేర్చుకుంటారు.

### వినియోగదారుల హక్కులు, కార్యాలు మరియు వినియోగదారుల న్యాయాలయాలు

**వినియోగదారు పదానికి అర్థం :** వ్యక్తిగత ఉపయోగం కోసం వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేసే వ్యక్తిని వినియోగదారుడు అని అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**వినియోగదారుల రక్షణ :** వినియోగదారుల రక్షణ అనేది తయారీదారులు మరియు వ్యాపారుల దోపిడి నుండి వినియోగదారులను రక్షించే ప్రక్రియ. వినియోగదారుల అభిమతాలను రక్షించే హక్కులు మరియు వాగ్దానాలు ఇవ్వబడ్డాయి. ఈ వాగ్దానాలను వినియోగదారుల హక్కులు అంటారు.

**వినియోగదారుల హక్కులు :** వినియోగదారులు తమ సమస్యలకు పరిష్కారం పొందడానికి మన దేశంలో అనేక నియంత్రిత చట్టాలు అమలుచేయబడ్డాయి.

1. ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872.
2. కమోటిడి సేల్స్ యాక్ట్ 1930
3. ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూషన్ 1952
4. ఎసెన్షియల్ మెటీరియల్స్ యాక్ట్ 1955
5. వినియోగదారుల రక్షణ చట్టం 1986
6. వినియోగదారుల రక్షణ చట్టం 2019

©KTBS
NOT TO BE REPUBLISHED

ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా మన కేంద్ర ప్రభుత్వం 1986లో వినియోగదారుల రక్షణ చట్టాన్ని ఆమోదించి 1987లో అమలులోకి తెచ్చింది. ఈ చట్టం 1992, 1993 మరియు 2002లో సవరణ చేయబడింది.

వినియోగదారుల రక్షణ చట్టం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా వర్తింపచేసింది. (జమ్ము మరియు కాశ్మీర్ మినహా) ప్రస్తుత వినియోగ దారుల సంరక్షణా చట్టం 2019లో అమల్లోకి వచ్చింది. ఇది అన్ని వస్తువులు మరియు సేవలకు వర్తిస్తుంది.

**చట్టంలోని ముఖ్యాంశాలు :**

- **రక్షణ హక్కు :** వినియోగదారుల జీవితాలు మరియు ప్రయోజనాలకు హాని కలిగించే వస్తువుల అమ్మకాల నుండి రక్షించబడే హక్కు.
- **సమాచార హక్కు:** వస్తువులు మరియు సేవల నాణ్యత, శక్తి సామర్థ్యం, స్వచ్ఛత మరియు ధరలకు వ్యతిరేకంగా వివరాలు పొందగలిగే హక్కు.
- **వస్తువులను ఎంపికచేసుకునే హక్కు :** స్పర్ధాత్మక ధరలలో వైవిధ్యమయమైన సరకులను ఎంపికచేసుకునే లేదా ఎన్నికునే హక్కు.

- **వస్తువుల గురించి తెలుసుకునే హక్కు:** వినియోగదారుల ఇష్టాలను అడిగి తెలుసుకుని వాటిని సరైన రీతిలో పరిగణించెడి హక్కు.
- **దోపిడీకి వ్యతిరేకంగా పరిహారం కోరే హక్కు:** వినియోగదారులను వంచించే లేదా మోసపూరిత పద్ధతులపై వ్యతిరేకంగా పొందే హక్కు.
- **వినియోగదారుల విద్య హక్కు:** వినియోగదారుల హక్కుల పై సరైన అవగాహన పొందడానికి గల హక్కు.
- వంచన లేదా మోసానికి వ్యతిరేకంగా క్లెయిమ్ చేసే హక్కు.
- వినియోగదారులకు మెరుగైన ఆరోగ్యం మరియు భౌతిక పరిసరాన్ని కల్పించి వారి జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే హక్కు.

వినియోగదారుల రక్షణ చట్టం జాతీయ స్థాయిలో నేషనల్ కన్జర్వేషన్ ఫోరమ్, రాష్ట్రస్థాయిలో స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం మరియు జిల్లా స్థాయిలో వినియోగదారుల రక్షణ మండలి స్థాపించింది. ఈ మండళ్ళు/బోర్డులు వాటి పరిమితిల్లో పనిచేస్తాయి. జిల్లా వినియోగదారుల మండలి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ ఉంటారు.

**వినియోగాదారుల వివాదాల పరిహార సంస్థలు (Consumer Grievances Redressal Agencies)**

1. **జిల్లా వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్ :** జిల్లా మండలికి జిల్లా న్యాయమూర్తిగా అర్హులైన వ్యక్తి అధ్యక్షులుగా ఉంటారు. ఈ మండలి ఒక కోటి రూపాయలకు మించని వినియోగదారుల ఫిర్యాదులను అనుతమిస్తుంది. ఇందులో ఇద్దరు సభ్యులు ఉండగా వారిలో ఒకరు మహిళా సభ్యురాలు.
2. **రాష్ట్ర వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్ :** రాష్ట్ర హైకోర్టు రిటైర్ న్యాయమూర్తి లేదా ప్రస్తుత న్యాయమూర్తి కాని ఈ కమిషన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఇందులో సార్వజనిక వ్యవహారాల క్షేత్రంలో సామర్థ్యంగల ఇద్దరు సభ్యులుంటారు. వారిలో ఒకరు మహిళా సభ్యురాలు. ఈ కమిషన్ ఒక కోటి నుండి పది కోట్ల రూపాయల వరకు విలువగల వినియోగదారుల ఫిర్యాదులను అంగీకరిస్తుంది.
3. **జాతీయ వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్ :** ఈ కమిషన్‌కు కేంద్ర ప్రభుత్వం నియమించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షత వహిస్తారు. ఇక్కడ మరో నలుగురు సభ్యులుంటారు. వీరు ప్రజా వ్యవహారాలలో లేదా పరిపాలనలో నైపుణ్యం కలిగి ఉండాలి. వారిలో ఒక మహిళా సభ్యురాలు ఉంటారు. ఈ కమిషన్ పది కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువ గలిగిన ఫిర్యాదు ఉంటే కమిషన్ విచారణను పరిష్కరిస్తుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. సరైన జవాబుతో ఖాళీలను నింపండి :**

1. సాధారణంగా వస్తువుల క్రయ విక్రయాలను చేసే వారు కలిసే స్థలాన్ని ________ అంటారు.
2. ఒక భౌగోళిక ప్రాంతానికి పరిమితమైన మార్కెట్‌ను ________ మార్కెట్ అంటారు.
3. చట్టాల నియంత్రణలో అమ్మడం మరియు కొనడం చేసే మార్కెట్‌లను ________ అంటారు.
4. వస్తువుల తయారీ అవధి నుండి విక్రయించే ఆవధి వరకు వస్తువులను సంగ్రహించి పెట్టిన స్థలాన్ని ________ అన్ని అంటారు.
5. వస్తువులను కొనుగోలు చేయడానికి వినియోగదారులను ప్రేరేపించే కృత్యం ________ మిశ్రమం అంశానికి చెందినది.
6. తయారీదారులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించే వస్తువులకు ________ ఒక ఉదాహరణ.
7. ఉత్పత్తుల ముద్ర/ట్రేడ్‌మార్క్ నమోదు చేయబడితే ప్యాకెట్ పై ________ అనేడి అక్షర సంకేతాన్ని ముద్రిస్తారు.
8. వస్తువుల ప్రామాణీకరణం (standardisation) వినియోగదారులకు ________ వస్తువుల శ్రేష్టతను చూపుతుంది.

**II. ఈ క్రింది ప్రశ్నలను ప్రతి ప్రశ్నను సమూహాలలో చర్చించి వాటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం రాయండి.**

9. ఒక ప్రదేశానికి అనుగుణంగా విభజించబడిన నాలుగు రకాల మార్కెట్‌లను తెలపండి?
10. ఆర్థిక/ఫైనాన్షియల్ మార్కెట్లు అంటే ఏమిటి? ఇవి పెట్టుబడి/క్యాపిటల్ మార్కెట్ల కంటే ఎలా భిన్నంగా ఉన్నాయి?
11. వినియోగదారు మార్కెట్‌లు మరియు తయారీదారుల మార్కెట్‌లు అంటే ఏమిటి?

©KTBS NOT TO BE REPUBLISHED

12. స్థానిక మార్కెట్ అంటే ఏమిటి? ఇది భవిష్యత్ మార్కెట్ కంటే ఎలా భిన్నంగా ఉంటుంది?

13. ఏవైనా నాలుగు రకాల అసాంప్రదాయ మార్కెట్‌లను పేర్కొనండి?

14. మార్కెట్ మిశ్రమం అంటే ఏమిటి?

15. వినియోగదారుల రక్షణ ఎందుకు అవసరం?

16. వస్తువులకు ముద్ర వేయడం అంటే ఏమిటి?

**III. క్రింది ప్రతి ప్రశ్నను సమూహాలలో చర్చించి ఎనిమిది లేదా పది వాక్యాలలో సమాధానం రాయండి.**

17. మార్కెట్ వ్యవస్థయొక్క కార్యాలేవి? ఏదేని ఒకదానిని వివరించండి ?

18. మార్కెట్ మిశ్రమం యొక్క ప్రాథమిక అంశాలు ఏమిటి? ఏదేని ఒకదానిని వివరించండి?

19. మార్కెట్ వ్యవస్థయొక్క ప్రాముఖ్యత ఏమిటి? ఇది ప్రజల జీవన ప్రమాణాలను ఎలా మెరుగుపరుస్తుంది?

@KTBS
NOT TO BE REPUBLISHED

**IV. కార్యాచరణాలు :**

1. ఏవేని పది వస్తువుల ప్యాకెట్‌లను సేకరించి, ఈ ప్యాక్‌ల వివరాలను క్రింది జాబితాలో సిద్ధం చేయండి.

| క్ర. సం. | వస్తువు లేదా సరకు పేరు | వివరాలు | తయారుచేసిన, ఉపయోగించాల్సిన చివరి తేది (Date of expiry) వస్తువు (MFG) గరిష్ఠ ధర (MRP) |
|---|---|---|---|
| | | | |

2. వినియోగదారులకు జరిగిన శోషణ గురించి వార్తా పత్రికలలో వచ్చేడి సమాచారాలు సేకరించండి వినియోగదారుల వేదికలు వాటికి ఎలా పరిహారం ఇచ్చాయో రాయండి.

* * * * *